సాహితీ
గత వారం పుస్తకాలపై వెలుగు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం : fb.com/vaartha Digital

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
KAPIL GROUP కపిల్ చిట్స్ 45 years
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

23-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 322 పేజీలు: 16 వెల: 6.50



## 'శాంతి' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

### అణు విద్యుదుత్పత్తిలో ప్రైవేటు భాగస్వామ్యానికి అవకాశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** అణు రంగంలో ప్రైవేట్ భాగస్యామాన్ని అనుమతించే సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. శాంతి బిల్లుకు ఇటీవల రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారని కేంద్రం తాజాగా ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ బిల్లు పౌరఅణురంగాన్నినియంత్రించే ప్రస్తుత చట్టాలన్నింటినీ విలీనం చేయడం సహా >>2

## రాష్ట్రపతి ముర్ము శీతాకాల విడిది పూర్తి 2లో

### ఢిల్లీకి పయనం

## రేపు 'బ్లూబర్డ్' ఉపగ్రహ ప్రయోగం

ఇస్రో చరిత్రలోనే భారీ ప్రాజెక్టు: చైర్మన్ నారాయణన్ 2లో



## నేషనల్ హెరాల్డ్ కేసు: సోనియా, రాహుల్‌కు నోటీసులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలకు ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి దాఖలు చేసిన పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని ఆ నోటీసులలో వారిని కోరింది. ఈ కేసుకు సంబంధించి గతంలో మనీలాండరింగ్ ఆరోపణలతో ఇడి ట్రయల్ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అయితే ఆ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరించింది. దాంతో ట్రయల్ కోర్టు నిర్ణయాన్ని ఇడి >>2

## సైబర్ ఉచ్చులో మాజీ ఐజీ

### రూ. 8.10 కోట్లు పోగొట్టుకొని ఆత్మహత్య

**అమృత్‌సర్, డిసెంబరు 22:** పంజాబ్ రాష్ట్రానికి చెందిన రిటైర్డ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీ) అమర్ సింగ్ చాహల్ కన్నుమూశారు. భారీ సైబర్ మోసంలో రూ.8.10 కోట్లు నష్టపోయిన ఆయన, తీవ్రమనస్తాపంతో సోమవారం తన నివాసంలో తుపాకీతో కాల్చుకున్నారు. సిబ్బంది పోలీసులు ఆయన్ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా సుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన మరణించారు. ఈ ఘటన పోలీసు వర్గాల్లో తీవ్ర కలకలం రేపింది. పాటియాలాలోని తన నివాసంలో సెక్యూరిటీ గార్డుకు చెందిన రివాల్వర్‌తో ఆయన కాల్చుకున్నట్లు పోలీసులు తెలిపారు. >>2

రాష్ట్ర అభివృద్ధి కోసం

# ఎన్ని ఎత్తులైనా వేస్తా

**విజయవాడ, డిసెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాప్రతినిధులు రాజ్యాంగానికి కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేసినపుడు భారతదేశానికి సంబంధించిన ప్రతి సమస్య మన సమస్యే అని జనసేన అధ్యక్షుడు.డీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఏ పార్టీకి అయినా సమున్నతమైన భావజాలం, సిద్ధాంతం ఉండాలి. సరైన ఆలోచన విధానం ఉండాలి. జనసేన పార్టీ ఐడియాలజీ, సిద్ధాంతాలు బలమైనవి. పదిమందికి ఉపయోగపడేవి. నేను బతికే భావజాలమే పార్టీకి అన్వయించాను. రెండు మూడు కులాలతో కూర్చొని పార్టీని నడపలేం. అన్ని కులాలు కలిస్తేనే సమాజం. నేను ఏనాడు కులం కోసం పార్టీని పెట్టలేదు. నన్ను కులానికి పరిమితం చేసి మాట్లాడితే బాధగా ఉంటుంది. జనసేన పార్టీ తరపున నామినేటెడ్ పదవులు పొందిన వారితో పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ " పద విబాధ్యత కార్యక్రమం నిర్వహించారు. మంగళగిరి సీకే కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి జనసేన ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవులు పొందిన నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పదవులు పొందిన 3,400 మందికి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే



### రాజ్యాంగ పరిధిలోనే ఏ పనులైనా చేయాలి

### నన్ను ఓ కులానికి పరిమితం చేయొద్దు

### పోలవరానికి అమరజీవి పేరు బాగుంటుంది: డిసిఎం పవన్

వారిని గుర్తించి గౌరవించాం. ఎన్నికల్లో ఓడిపోయినా కొందరు పార్టీ కోసం బలంగా నిలబడ్డారు. మరో 60 మంది జనసేన నేతలకు పదవులు ఇవ్వాలని ప్రతిపాదనలు పంపాం. అనేక సామాజికవర్గాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం. రెల్లి సామాజికవర్గానికి >>2

రాజధాని అమరావతిలో..

# సాంస్కృతిక కేంద్రం

**విజయవాడ, డిసెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంతంలో ఆధునిక కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు త్వరితగతిన భూమిని గుర్తించాలని సూచించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో 56వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశం వివిధ అంశాలను అథారిటీ ఆమోదించింది. అలాగే రాజధాని నిర్మాణానికి సంబంధించిన విషయాలపై సీఆర్డీఏ, ఏడీసీ అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలో కల్చరల్ సెంటర్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వానికి సంబం ధించిన వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం అమరావతిలో ఇప్పటికే ఓ వేదికను నిర్మించి ఉంటే బాగుండేది. దీని కోసం అనువైన ప్రాంతాన్ని గుర్తించండి. ఏర్పాటు చేయబోయే కల్చరల్ సెంటర్‌కు ఏ పేరు పెడితే బాగుంటుందో ఆలోచించండి. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా కల్చరల్ సెంటర్ నిర్మాణం చేపట్టాలి. నిర్దేశిత గడువులోగా అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయాలి. భూములిచ్చిన రైతులకు కేటాయించే ప్లాట్లకు లే అవుట్ల వద్ద పూర్తి స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించాలి. రాజధాని రైతుల సమస్యలపై జాప్యం లేకుండా పరిష్కరించాలి. రాజధాని పరిధిలో ఉన్న అటవీ ప్రాంతాలను అభివృద్ధి చేయాలి. అటవీ సంపద, నదీ పరివాహకం, కొండలు వంటివి అమరావతికి ప్రకృతి శోభను తీసుకొస్తాయి. వివిధ రకాల పూల మొక్కలను రాజధాని ప్రాంతంలో నాటి



### రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా నిర్మాణం

### నిర్దేశిత గడువులోగా క్వాంటం కంప్యూటింగ్ సెంటర్

### సిఆర్‌డిఎ అథారిటీ సమావేశంలో సిఎం చంద్రబాబు

పర్యాటకులను ప్రకృతి ప్రేమికులను ఆకర్షించాలి. అదే విధంగా పార్కులను ఏర్పాటు చేయాలి. అమరావతికి వచ్చే వారికి అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో హోటళ్లు ఉండేలా చూడాలి. ఈ మేరకు వాటి నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి" అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, సీఎస్ విజయానంద్ సహా సీఆర్డీఏ, ఏడీసీ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

56వ సీఆర్డీఏ అథారిటీ ఆమోదించిన అంశాలు: అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ప్రాంగణంలో 2 ఎకరాల్లో రూ.103.96 కోట్లతో రీసెర్చ్ సెంటర్, అఖిల భారత సర్వీసు అధికారుల భవనాలకు అదనపు సౌకర్యాల కల్పనకు రూ.109 కోట్ల కేటాయింపు, శాఖమూరు గ్రామంలో 23 ఎకరాల్లో ఆయుష్ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో భవనాల >>2

# రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్లు

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** యువతకు ఉపాధి కల్పనలో ఆంధ్రప్రదేశ్ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు (ఏపీకేవీఐబీ) కీలక పాత్ర పోషిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. స్వయం ఉపాధి యూనిట్ల మంజూరులో స్థానిక ప్రజాప్రతినిధులు, ఏపీకేవీఐబీ అధికారులు సమన్వయంతో పనిచేసి, అర్హులైన నిరుద్యోగ యువతకు మేలు జరిగేలా చూడాలన్నారు. రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు కృషి చేయాలని మంత్రి ఆదేశించారు. తాడేపల్లిలో తన క్యాంపు కార్యాలయంలో ఏపీకేవీఐబీ సీఈవో కె.సింహాచలం, ఇతర అధికారులతో మంత్రి సవిత సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏడాదిలో ఏపీకేవీఐబీ ఆధ్వర్యంలో ఏర్పాటైన యూనిట్ల వివరాలను మంత్రి సవితకు ఏపీకేవీఐబీ సీఈవో సింహాచలం వివరించారు. 202526లో కేంద్ర ప్రభుత్వం 1,060 యూనిట్ల ఏర్పాటుకు టార్గెట్ పెట్టగా, లక్ష్యానికి మించి 3,595 యూనిట్లు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ యూనిట్ల ఏర్పాటుకు 39.20 కోట్లను మార్జిన్ మనీగా అందించామన్నారు. 3,595 యూనిట్లతో 39,545 మంది ఉపాధి పొందుతున్నారన్నారు. ప్రస్తుతం టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్స్, కొవ్వొత్తుల తయారీ, ఆకులతో కప్పులు, ప్లేట్ల తయారీపై శిక్షణ అందజేస్తున్నామన్నారు. లక్ష్యానికి మించి యూనిట్లు ఏర్పాటు చేయడంపై ఏపీకేవీఐబీ సిబ్బందిని మంత్రి సవిత అభినందించారు. స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ఏపీకేవీఐబీ ఆధ్వర్యంలో ప్రైమ్ మినిస్టర్స్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ (పీఎంఈజీపీ) ద్వారా యూనిట్ల ఏర్పాటుపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. స్థానిక ఎమ్మెల్యేలతో ఏపీకేవీఐబీ సిబ్బంది సమన్వయం చేసుకోవాలని, ఆయా యూనిట్ల ఏర్పాటుపై మీడియా సమావేశాలు, అవగాహన సదస్సులు నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశించారు. యూనిట్ల ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలపై ఆయా సమావేశాల్లో, సదస్సుల్లో వివరించాలన్నారు. సోషల్ మీడియాలోనూ స్వయం ఉపాధి పథకాల యూనిట్ల ఏర్పాటుపై ప్రచారం చేయాలన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దాలన్న సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాల్సి ఉందన్నారు. ఇంతవరకూ యూనిట్ల లబ్ధిదారులతో త్వరలో భారీ సమావేశం నిర్వహిద్దామన్నారు. లబ్ధిదారులు ఏ మేరకు లబ్ధిపొందారో ఆ సమావేశంలో చెప్పడం ద్వారా మరింత మంది యువత పీఎంఈజీపీ యూనిట్ల ఏర్పాటుకు ముందుకొచ్చే అవకాశముందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను వీలైనంత ఎక్కువగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని మంత్రి సవిత స్పష్టంచేశారు.

### లక్ష్యానికి మించి పిఎంఇజిపి యూనిట్లు

### ఉపాధి కల్పనలో కెవిఐబి సేవలు భేష్

### స్వయం ఉపాధి రుణాలపై అవగాహన సదస్సులు: మంత్రి సవిత



**ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు కృషి**

రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని ఏపీకేవీఐబీ సీఈవో సింహాచలాన్ని మంత్రి సవిత ఆదేశించారు. అవసరమైతే, తాను కూడా ఢిల్లీ వచ్చి కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలిసి, రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్ల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కేంద్ర >>2



## క్వాంటం వ్యాలీలో 2 భవనాలకు రూ.103.96కోట్లు

### మంత్రి నారాయణ

**సచివాలయం,డిసెంబరు 22,ప్రభాతవార్త :** రాజధాని అమరావతి ప్రాంతంలో క్వాంటం వ్యాలీలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.103.96కోట్లు కేటాయింపుకు ఆమోదం తెలిపిందని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 56వ సిఆర్డీఏ అథార్టి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి ఏపి సచివాలయంలోని ప్రచార విభాగంలో సోమవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సంద >>2

## ఆదాయం కాదు.. ఆరోగ్యం ముఖ్యం

**విజయవాడ. డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మద్యం విధానాన్ని వ్యాపారంలా చూడ కుండా, ఆరోగ్యకరమైన వృద్ధి సాధించేలా చూడా లని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధికారులకు సూచించారు. ఆదాయమే లక్ష్యంగా విధా నాలు ఉండ కూడదని, మద్యాన్ని కూడా ఒక ఉత్పత్తిలానే పరిగణించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రస్తుతం అనుసరిస్తున్న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు, అప్లికేషన్ ఫీజు, ఇంకా లిక్కర్ ఐడెం టిఫికేషన్ నెంబర్, రిటైలర్ మార్జిన్ పెంపు తదితర అంశాలపై మరింత కసరత్తు చేయాలని సూచించారు. బార్ ఏఆర్ఈటీ (అడిషనల్ రిటెయిల్ ఎక్సైజ్ టాక్స్) మినహాయింపు ఇచ్చే విష యాన్ని పరిశీలించాలని సీఎం నిర్దేశించారు. అక్రమ మద్యాన్ని అరికట్టడం, బెల్టుషాపుల నియంత్రణ, డిజిటలైజేషన్, పర్యావరణ పరి రక్షణకు సంబంధించి సంస్కరణలు తీసుకురావాల్సిందిగా అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. సచివాలయంలో సోమ వారం ప్రొహి బిషన్, ఎక్సైజ్‌శాఖపై ముఖ్య మంత్రి సమీక్ష నిర్వహించారు. దీనికి మంత్రులు కొల్లు రవీంద్ర, >>2

### మద్యం విక్రయాల్లోనూ సంస్కరణలు తేవాలి

### బెల్ట్‌షాపుల నియంత్రణకు హర్యానా మోడల్ అధ్యయనం

### ఎక్సైజ్ సమీక్షలో సిఎం చంద్రబాబు

## క్రైస్తవుల భద్రతకు భంగం రానివ్వం

### రేపు సాయంత్రంలోగా పాస్టర్లకు రూ.51కోట్ల గౌరవ వేతనం: సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** క్రీస్తు త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన బాటను అనుసరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. క్రైస్తవులకు సంక్షేమం, ఆర్థిక చేయూత అందించింది తమ ప్రభుత్వమేనని అన్నారు. విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి మత పెద్దలకు తినిపించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉంది. ఏసు ప్రభువు ఈ లోకంలో జన్మించిన రోజును మనం క్రిస్మస్ గా జరుపుకుంటాం. ప్రపంచంలో జరిగే అతిపెద్ద పండుగ క్రిస్మస్. మేరీ మాత కడుపున ఏసు ప్రభువు జన్మించిన పవిత్రమైన రోజు మన అందరికీ పండుగైంది. ప్రపంచానికి ప్రేమ, శాంతి, సేవ అనే శాశ్వత విలువలను అందించిన ఏసు సందేశం ఎప్పటికీ మార్గదర్శకం. క్రీస్తు బోధనల్ని ఆయన చూపిన బాటను అంతా అనుసరించాలి. పశువుల పాకలో >>2



సోమవారం విజయవాడలో క్రిస్మస్ కేక్ కట్ చేస్తున్న సీఎం చంద్రబాబు

# టిడిపి, జనసేనకు భారీగా విరాళాలు

### ఈ పార్టీలకు పెద్దమొత్తంలో నిధులు సమకూర్చిన వివిధ కంపెనీలు

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఫార్మా, సోలార్, రియల్ ఎస్టేట్ రంగాల నుంచి పెద్ద మొత్తంలో విరాళాలు అందాయి.వీటిలో కొన్ని పార్టీలకు ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి విరాళాలు లభించినట్లు సమాచారం.టీడీపీకి ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్‌నుంచి రూ.40 కోట్ల భారీ విరాళం అందినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న తెలుగుదేశంపార్టీ (టీడీపీ), జనసేనపార్టీలకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి భారీగా విరాళాలు అందాయి. ఫార్మా, పునరుత్పాదక ఇంధన (సోలార్), రియల్ ఎస్టేట్ రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీలతో పాటు పలువురు వ్యక్తులు ఈ పార్టీలకు పెద్ద మొత్తంలో నిధులు సమకూర్చారు. 2024 జూన్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, పార్టీలు తమ విరాళాల వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించాయి. ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసిన నేపథ్యంలో ఈ వివరాలకు ప్రాధాన్యత ఏర్పడింది.

**టీడీపీకి రూ.83.03 కోట్లు:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టీడీపీకి 2024-25లో మొత్తం రూ.83.03 కోట్ల విరాళాలు అందాయి.గతేడాది వచ్చిన రూ.100.18 కోట్లతో పోలిస్తే ఇది రూ.17.15 కోట్లు తక్కువ. ఈ నిధులలో రూ.38కోట్లను పేదల ఆరోగ్య పథకం వంటి కార్యక్రమాలకు కేటాయించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. 'మాకు అందిన ప్రతీ రూపాయికి జవాబుదారీగా ఉంటాం' అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. టీడీపీకి విరాళాలు ఇచ్చిన వారిలో ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.40 కోట్లతో అగ్రస్థానంలో నిలిచింది. హైదరాబాద్‌కు చెందిన నాట్కో ఫార్మా రూ.7 కోట్లు, బెంగళూరుకు చెందిన వర్సిటీ ఎడ్యుకేషన్ మేనేజ్‌మెంట్ రూ.5 కోట్లు,ఏబీ జనరల్ ట్రస్ట్ రూ.5 కోట్లు, ట్రయంఫ్ ట్రస్ట్ రూ.4కోట్లు అందించాయి. ప్రకాశం జిల్లాకు చెందిన ప్రియా ఆక్వా ఫార్మ్స్, బెంగళూరుకు చెందిన యునైటెడ్ టెలీ లింక్స్ చెరో రూ.2 కోట్లు ఇచ్చాయి. సోలార్ విద్యుత్ రంగానికి చెందిన పలు కంపెనీలు కూడా టీడీపీకి >>2



## దేశభద్రతలో యువత భాగస్వాములు కావాలి

### స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**విజయవాడ, డిసెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** టెక్నాలజీ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో, అంతే స్థాయిలో సైబర్ నేరాల ముప్పు కూడా పెరుగుతోందని, దీనిని >>2

23-12pg2exHMNWJQE.qxd OK:23-12pg2exHMNWJQE.qxd 1/1/02 6:54 AM Page 1





సోమవారం హకీంపేట ఎయిర్‌ఫోర్స్‌లో రాష్ట్రపతి ముర్ముకు వీడ్కోలు పలుకుతున్న తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, తెలంగాణ సిఎం రేవంత్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మంత్రి సీతక్క తదితరులు

# రాష్ట్రపతి ముర్ము శీతాకాల విడిది పూర్తి

## ఢిల్లీకి పయనం, వీడ్కోలు పలికిన సిఎం, గవర్నర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 22:** హైదరాబాదులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది సోమవారంతో ముగిసింది. సాయంత్రం హైదరాబాద్ పర్యటనను ముగించుకుని ఆమె ఢిల్లీకి వెళ్లారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, మంత్రిసీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్‌రావు తదితరులు ఆమెకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డిజిపి బి.శివధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నత స్థాయి సివిల్, రక్షణ శాఖ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రపతి ప్రయాణం సందర్భంగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయం నుంచి హకీంపేట ఎయిర్‌బేస్ వరకు పోలీసులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి, పలుచోట్ల ట్రాఫిక్‌ను మళ్లించారు. శీతాకాల విడిది కోసం డిసెంబరు 17న హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి, బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డిసెంబరు 19న రామోజీ ఫిల్మ్ సిటీలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ఛైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ప్రారంభించారు. 20న బ్రహ్మకుమారీల శాంతి సరోవర్ 21వ వార్షికోత్సవ సభలో ప్రసంగించారు. 21న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోమ్ విందును ఏర్పాటు చేశారు.

## 'శాంతి' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

>> ప్రైవేట్ భాగస్వామ్యానికి మార్గం సుగమం చేయనుంది. దీంతో దేశంలో అణు అభివృద్ధికి అడ్డంకిగా ఉన్నాయని కేంద్రం భావిస్తోన్న 1962 నాటి అణుశక్తిచట్టం, 2010నాటి అణు బాధ్యత సంబంధిత చట్టాలు రద్దయాయి. కొత్త చట్టం ప్రకారం ప్రైవేట్ కంపెనీలు సహా జాయింట్ వెంచరు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నూతన అణు విద్యుత్ ప్లాంట్లను నిర్మించవచ్చు. అంతేకాకుండా వాటిని నిర్వహించుకునే వెసులుబాటు సహా సొంతం చేసుకునే లేదా తొలగించే అవకాశం కూడా ఉంటుంది. అయితే.. వ్యూహాత్మక, సున్నితమైన కార్యకలాపాలు మాత్రం రాష్ట్ర నియంత్రణలోనే ఉంటాయనే విషయాన్ని ఈ బిల్లు స్పష్టం చేస్తుంది. యురేనియం , థోరియం వంటి తవ్వకాలు, ఐసోటోపిక్ విభజన, పునరుత్పాదక ఇంధనాలు, అధిక స్థాయి రేడియోధార్మిక వ్యర్థాల నిర్వహణ, భారీ నీటి ఉత్పత్తిని కేంద్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వ యాజమాన్య సంస్థలు నిర్వహిస్తాయి. ఈ శాంతి బిల్లు అమలు దేశ పౌర అణు వ్యవస్థలో కీలక భూమిక పోషించనుంది. ప్రభుత్వం అణు ఇంధనానికి సంబంధించిన కీలక అంశాలను నియంత్రిస్తూనే విద్యుత్ ఉత్పత్తికి ప్రైవేట్ భాగస్వామ్యం కల్పించేందుకు వీలుంటుంది. ఈ బిల్లు ద్వారా ప్రైవేట్ రంగాలు సహా యువతకు అనేక అవకాశాలు కల్పిస్తాయని ఇటీవల ప్రధాని నరేంద్ర మోడీ చెప్పిన విషయం తెలిసిందే. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు, నవకల్పనల మార్గంలో ముందడుగు వేసేందుకు, నిర్మాణాలు చేపట్టేందుకూ అత్యంత అనుకూలమని కూడా ఆయన అన్నారు.

## క్రైస్తవుల భద్రతకు భంగం రానివ్వం

>> పుట్టి గొర్రెల కాపరిగా పెరిగిన ప్రజా రక్షకుడు ఏసు. నమ్మిన సిద్ధాంతం కోసం బలి దానానికి సైతం వెనుకాడని క్రీస్తు గొప్పదనం నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలి. ప్రభువు త్యాగాన్ని స్మరించుకోవాలి. శాంతి మార్గాన్ని అనుసరించాలి. ప్రేమ తత్వాన్ని పెంచాలి. ఈర్ష్య, ద్వేషాలకు దూరంగా ఉండి పాపులను సైతం క్షమించాలని బైబిల్ చెబు తోందని ముఖ్యమంత్రి అన్నారు. గత ఐదేళ్లలో అసమర్థ పాలన వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. నేను ఎంత లోతుకు పోతే అన్ని ఎక్కువ సమస్యలు కనపడుతున్నాయి. ఇలాంటి విధ్వంసం నా జీవితంలో చూడలేదు. మనో సంకల్పంతో లక్ష్యాన్ని సాధిస్తున్నాము. 18 నెలల్లో రాష్ట్రం నిలదొక్కుకునే పరిస్థితికి తీసుకొచ్చాము. ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ విజయవంతంగా అమలు చేశాం. క్రైస్తవుల్లో పేద కుటుంబాలు ఉన్నాయి. వారందరికీ ఆర్థిక భరోసా కల్పించాం. ప్రత్యేకంగా క్రైస్తవ సమాజం కోసం రూ. 22 కోట్లు ఖర్చు చేసి, 44,812 మంది క్రైస్తవ సోదర సోదరీమణులకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చాం. రాష్ట్రంలోని 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ.5,000 చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నాం. మే 2024 నుంచి నవంబర్ 2024 వరకు...మొత్తం రూ.30 కోట్లు విడుదల చేశాం. డిసెంబర్ 2024 నుంచి నవంబర్ 2025 వరకు రూ.51 కోట్ల సాయాన్ని ఈ నెల 24వ తేదీ లోగా వారి ఖాతాల్లో వేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

**సేవా కార్యక్రమాలకు స్ఫూర్తి క్రైస్తవ మిషనరీలు:** సమాజ సేవలో క్రైస్తవ సంస్థలు ముందున్నాయి. క్రిస్టియన్ పాఠశాలలు, కాలేజ్ లు, ఆసుపత్రులు దశాబ్దాలుగా చేస్తున్న సేవలు వెలకట్ట లేనివి. లక్షల మంది జీవితాల్లో మార్పు తెస్తున్నాయి. మిషనరీ పాఠశాలల్లో చదివి ఎంతోమంది ఎంతో ఉన్నత స్థానాలకు వెళ్లారు. క్రమశిక్షణ, సేవ, నాలెడ్జ్ కు మిషనరీ విద్యా సంస్థలు కేంద్రంగా ఉన్నాయి. గుంటూరు ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీ, ఆంధ్ర లయోలా కాలేజీ వంటి క్రిస్టియన్ విద్యా సంస్థలు రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నతికి సేవ చేశాయి. ఎన్టీఆర్ కూడా మిషనరీ కాలేజ్ లోనే చదువుకున్నారు. పేదరికం లేని సమాజమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకోసం నిర్దుష్ట ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. మైనార్టీ సంక్షేమశాఖా మంత్రి ఫరూక్, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య,ఎంఎల్ఏలు గద్దె రామ్మోహనరావు,.బొండా ఉమామహేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సైబర్ ఉచ్చులో మాజీ ఐజీ

>> సమాచారం అందిన పది నిమిషాల్లోనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, కొన ఊపిరితో ఉన్న చాహల్‌ను పార్క్ ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స ఫలించక ఆయన మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. ఘటనా స్థలం నుంచి 12 నుంచి 16 పేజీల సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డిజిపి గౌరవ్ యాదవ్‌ను ఉద్దేశించి రాసిన ఈ లేఖలో, తాను మోసపోయిన తీరును, ఆర్థిక ఇబ్బందులను ఆయన వివరించారు. గత అక్టోబర్‌లో ఓ మోసపూరిత కంపెనీలో చాహల్ పెట్టుబడులు పెట్టడం ప్రారంభించారు. మొదట తన సొంత డబ్బు రూ.1 కోటి పెట్టుబడిగా పెట్టగా, ఆ తర్వాత కంపెనీ డిమాండ్ల మేరకు స్నేహితులు, బంధువుల నుంచి అప్పులు చేసి మిగతా మొత్తాన్ని చెల్లించారు. ఈ మోసంపై ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలకు కూడా ఆయన లేఖలు రాసినట్లు సమాచారం. అమర్ సింగ్ చాహల్ కెరీర్‌లో వివాదాలు కూడా ఉన్నాయి. 2015లో జరిగిన బెహబల్ కలాన్, కోట్‌కపురా కాల్పుల ఘటనల్లో ఆయన నిందితుడిగా ఉన్నారు. ఈ కేసులో మాజీ ముఖ్యమంత్రి ప్రకాశ్ సింగ్ బాదల్, ఆయన కుమారుడు సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌తో పాటు పలువురు పోలీసు అధికారులపై సిట్ చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఉన్నత హోదాలో పనిచేసిన అధికారి సైతం సైబర్ నేరగాళ్ల బారిన పడి ప్రాణాలు తీసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

## నేషనల్ హెరాల్డ్ కేసు: సోనియా, రాహుల్‌కు నోటీసులు

>> ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసింది. ఈ క్రమంలో హైకోర్టు రాహుల్‌గాంధీ, సోనియా గాంధీతోపాటు ఈ కేసులోని ఇతరులకు నోటీ సులు జారీచేసింది. నేషనల్ హెరాల్డ్ పత్రికను నడిపే ఎజెఎల్‌కు కాంగ్రెస్ పార్టీ రూ.90 కోట్ల రుణం అందించింది. అందుకు బదులుగా ఎజెఎల్ కంపెనీ ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకుంది. ఈ వ్యవహారంలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీతోపాటు ఇతర కాంగ్రెస్ నేతలు మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే తదితరులు మనీలాండరింగ్‌కు పాల్పడినట్లు ఈడీ ఆరోపిస్తోంది. ఏజేఎల్ కంపెనీ ఆస్తులను స్వాధీనం చేసుకున్న యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో సోనియా గాంధీ, రాహుల్‌గాంధీ ప్రధాన వాటాదారు లుగా ఉన్నారు. ఈ సంస్థ కేవలం రూ.50 లక్షలు చెల్లించి ఎజెఎల్‌కు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల విలువైన ఆస్తులు పొందిందని ఇడి తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నది.

## ఎన్ని ఎత్తులైనా వేస్తా

>> కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. పట్టణ, గ్రామీణ ప్రాంతాల వారికీ అవకాశాలు ఇచ్చాం. బాలినేని అనేక ఇబ్బందులు పడ్డారు, నిజమైన రాజకీయ నాయకుడు ఆయన. పోలీసులు కొడుతున్నా పార్టీ జెండా వదలని మహిళకు పదవి ఇచ్చాం. సామాజిక మాధ్యమాల్లో స్వచ్ఛందంగా పనిచేసే వారికి అండగా ఉన్నాం. ఎన్నికల్లో ఓడిపోయినా కొందరు పార్టీ కోసం బలంగా నిలబడ్డారు. ఓడిపోయినా నిలబడినందుకే మీ అందరికీ పద వులు వచ్చాయి. మనం ఏం పని చేసినా రాజ్యాం గానికి లోబడే పని చేయాలి. యువతకు సరైన వేదికగా మారాలనే పార్టీ పెట్టా. కొత్త పంథాను నమ్ముకుని అనేకమంది యువత నక్సల్స్‌లో చేరారు. సిద్ధాంతాలు వదల్లేక వేలమంది యువత చనిపోయారు. ఐడియాలజీ సరైంది కాకుంటే అనేక ఇబ్బందులు వస్తాయి. అందరూ కలిస్తేనే సమాజం తయారైందని తెలుసుకోవాలి. కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా. ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షి ంచేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం. దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం. పర్యావరణాన్ని పరిరక్షి ంచే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం" అని పవన్ కల్యాణ్ తెలిపారు. అనేక భాషాప్రయుక్త రాష్ట్రాలకు మూలపురుషుడు పొట్టి శ్రీరాములు. మహనీయుడు అంబేద్కర్‌కు కూడా కులం ఆపాదించడం సరికాదని" పవన్ కల్యాణ్ వెల్లడించారు. తెలుగువారికి ఉనికి ఇచ్చిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. ప్రాణత్యాగం చేసిన వ్యక్తి చనిపోయాక తీసుకెళ్లేందుకు ఎవరూ లేరు. నాడు ఘంటసాల ముందుకు వచ్చి పొట్టి శ్రీరాములు మృతదేహాన్ని ఖననం చేశారు. తెలుగుజాతి, ఆత్మగౌరవం అని మాట్లాడేందుకు మూల కారకుడు పొట్టి శ్రీరాములు. నాయకులకు కులాలు అంటగడితే కులాల సమూహంలానే ఉంటాం. కులం చూడకుండా ఆకలితో వచ్చిన వారికి డొక్కా సీతమ్మ అన్నం పెట్టారు. ఉచిత మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ పేరు పెట్టడం సంతోషం. పొట్టి శ్రీరాములు గౌరవార్థం అమరజీవి జలధార పేరు పెట్టాం" అని పవన్ కల్యాణ్ తెలిపారు. పొట్టి శ్రీరాములు పేరు చిరస్థాయిగా నిలిచిపోవాలని జలధార పెట్టాం. మళ్లీ అధికారంలోకి వస్తాం, అంతు చూస్తామని బెదిరిస్తున్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రతిపక్షాలు బెదిరింపులకు దిగితే సహించం. సోషల్ మీడియా ద్వారా బెదిరిస్తే సహించం, చర్యలు తీసుకుంటాం. నా ఆశయ సాధన కోసం ప్రాణాలు పోయినా బాధపడను. ప్రజల భవిష్యత్తు కోసమే తగ్గి పని చేశా. అమ్ముడు పోయానంటూ అనేక నిందలు వేశారు. ప్రజల కోసం నేను తగ్గి పనిచేయకపోతే అభివృద్ధి సాధ్యమేనా. నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవన్నారు. పదవి అనేది చిన్నదా? పెద్దదా? అని కాకుండా వచ్చిన పదవిని ప్రజలకు సేవ చేయడానికి, సమస్యలు పరిష్కరించడానికి లభించే గొప్ప అవకాశంగా భావించాలి. ప్రాంతీయ పార్టీలకు జాతీయ దృక్పథం తక్కువగా ఉంటుంది. కేవలం ఎలక్షన్ కోణంలోనే ప్రాంతీయ పార్టీల ఆలోచన విధానం ఉంటుంది. దానికి విభిన్నంగా జాతీయ దృక్పథంతో ఉన్న ప్రాంతీయ పార్టీ ఉండాలని జనసేన పార్టీని స్థాపించాను. యువతకు ఈ పార్టీ వేదిక కావాలని అనుకున్నాను. ఈరోజు మనకు 21మంది ఎమ్మెల్యేలు, ఇద్దరుఎమ్మెల్సీలు ఇంతమంది కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు ఉన్నా రంటే దానికి పవన్ కళ్యాణ్ ఒక్కడే కారణంకాదు. మనందరి భావజాలం, పోరాటశక్తి, పోరాట పటిమ. పోలవరం ప్రాజెక్టుకు పొట్టి శ్రీరాములు పేరు పెడితే బాగుంటుంది. నా మనసులోని కోరికపై కూటమి ప్రభుత్వం చర్చించాలి. మా ఇంట్లో ఎప్పుడూ కులాల ప్రస్తావన రాలేదు. కుల ప్రస్తావన అనేది వాస్తవిక దృక్పథం. నేను కులాలను సమగ్రంగా అధ్యయనం చేశా. రౌడీలకు అండగా ఉన్నవారు రాజకీయ నేతలు ఎలా అవుతారు. నాకు ఎవరూ శత్రువు లేరు, విధివిధానాలపైనే నా యుద్ధం. ఎలాంటి సమస్యలు ఎదురైనా అడుగు ముందుకే వేస్తాం. ఎలాంటి కష్టం వచ్చినా ప్రజాస్వామ్య పరిధిలోనే పోరాటం చేస్తాం. రౌడీలను వెనకేసుకొస్తాం, గంజాయికి అండగా ఉంటామంటే ఊరుకోం. నేరగాళ్లను శిక్షి ంచకూడదంటే శాంతిభద్రతల పరిరక్షణ ఎలా అని ప్రశ్నించారు. ఒకే కుటుంబం కోసం అందరం ఆలోచించామన్నారు. మీరు ఎవరిని ఆరాధిస్తారో వారిలాగే తయారవుతారన్నారు. నేను పొట్టి శ్రీరా ములు, బూర్గుల, చంద్రశేఖర్ ఆజాద్‌ను ఆరాధించా. నేను క్రిమినల్స్, దోపిడీ, దగాకోరులను ఆరా ధించలేదు. నేను హక్కుల కోసం పోరాడేవారిని ఆరాధించాను. రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరగాలని నేను తగ్గి ఉన్నాను. నాకు స్వార్థం లేదు అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

## రూ.103.96కోట్లు

>> ర్భంగా మంత్రి మాట్లాడుతూ క్వాంటం కంప్యూటింగ్ ఎక్విప్‌మెంట్ అమరావతి చేరుకోనున్న దృష్ట్యా యుద్ధప్రాతిపదికన రెండు భవనాలను 43వేల చదరపు అడుగుల్లో నిర్మించాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. భవనాల నిర్మాణానికి టెండర్ పిలిచి ఎల్1 కూడా చేయడం జరిగిందన్నారు. సీఆర్డీఏ అథార్టి భవనాల నిర్మాణాలను వెంటనే ప్రారంభిస్తారని మంత్రి వివరించారు. అలాగే అఖిల భారత సర్వీసు అధికారుల నివాసాల ఇంటీరియర్ పనుల కోసం రూ.109కోట్లు విడుదల చేయడం జరిగిందన్నారు. నాబార్డ్ మంజూరు చేసిన రూ.7500కోట్లలో రూ.1502కోట్లు రిలీజ్ చేయడం జరిగిందన్నారు. వాటిలో రూ.100కోట్లు ఏపిసీఆర్డిఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పాలనా వ్యయం మంజూరుకు పర్మిషన్ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ నిర్ణయం ప్రకారం మినిస్ట్రీ ఆఫ్ ఆయుష్ యూనివర్సిటీ ఏర్పాటుకు 23.127ఎకరాలు శాఖమూరు గ్రామ పరిధిలో కేటాయించడం జరిగిందన్నారు. యూనివర్సిటీకి 60సంవత్సరాలు రూ.1/- లీజ్‌తో ఇవ్వడం జరిగిందన్నారు. వర్సిటీ నిర్మాణానికి ఆయుష్ సంస్థ రూ.750కోట్లకు పైగా వ్యయం చేయనుందన్నారు. జరీబు, నాన్ జరీబు భూములపై రైతుల్లో నెలకొన్న అపోహలను తొలగించడానికి రాష్ట్రస్థాయి కమిటీని ఏర్పాటు చేయాలన్న నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. జరీబు భూముల భూములపై గతంలో మండలం, కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాస్థాయి కమిటీలు 18ఎకరాలు తప్ప మిగిలిన భూములు నాన్ జరీబు అని తేల్చారని వివరించారు. అయితే రైతు సోదరులు విజ్ఞప్తి మేకు వివిధ డిపార్ట్‌మెంట్‌ల అధికారులతో రాష్ట్రస్థాయి కమిటిని వేయడం జరుగుతుందన్నారు. 2014డిసెంబర్ 8న తీసిన శాటిలైట్ చిత్రాలను ఆధారంగా జరీబు భూములను నిర్ణయం ఉంటుందని మంత్రి తెలిపారు.

## ఆదాయం కాదు.. ఆరోగ్యం ముఖ్యం

>> కొండపల్లి శ్రీనివాస్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్, ప్రొహి బిషన్‌ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ శ్రీధర్, ఎక్సైజ్ ఈడీ రాహుల్ దేవ్ శర్మ హాజరయ్యారు. కొత్త ఎక్సైజ్ విధానాల అమలు, వాటి ప్రభావంపై సమీక్షలో సమగ్రంగా చర్చించారు.

**పెరిగిన మద్యం విక్రయాలు:** అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు రూ.8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష ్యం పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారులు ముఖ్య మంత్రికి వివరించారు. 2025-26 ఆర్థిక సం వత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) విక్రయాలు 19.08 శాతం, బీర్ విక్రయాలు 94.93 శాతం పెరిగాయని అధికా రులు వెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ. 8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు అధికారులు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరు గుదల చూపి స్తామని అధికారులు చెప్పారు. అంతర్జాతీయ బ్రాండ్‌లు తీసుకురావడం, నాణ్యమైన మద్యం అందుబాటు ధరకు అందివ్వడంతో ఐఎంఎఫ్ఎల్, బీర్ విక్రయాల్లో ఆంధ్రప్రదేశ్ దక్షి ణ భారతదేశంలోనే అత్యధిక వృద్ధి కనబరిచిందని అధికారులు వెల్లడించారు. అయితే తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్‌లో తలసరి మద్యం వినియోగం తక్కువ ఉందని... తెలంగాణలో తలసరి 4.74 లీటర్ల మద్యం వినియోగిస్తుంటే, ఏపీలో తలసరి వినియోగం 2.77 లీటర్లుగా ఉందన్నారు.

**35 శాతం డిజిటల్ చెల్లింపులు:** మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులు 34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 40-47 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు నమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి... డిజిటల్ చెల్లింపులు జరిగేలా అందరిలో అవగాహన పెంచాలని అధికారులకు సీఎం సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్‌కు ప్రత్యేక లిన్ (లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్) త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజలు కూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు. లిన్‌లో బ్రాండ్, బ్యాచ్, లైన్‌తో పాటు తయారైన తేదీ, గంటలు, నిమిషాలు, సెకన్లు సహా వివరాలు ఉండాలన్నారు.

## టిడిపి, జనసేనకు భారీగా విరాళాలు


>> నిధులు అందించాయి. ఇక వ్యక్తుల పరంగా శరత్ బాబు బొల్లినేని, కృష్ణ మోహన్ బొల్లినేని తలా రూ.2 కోట్లు విరాళంగా ఇచ్చారు. **జనసేనకు రూ.25.33 కోట్లు:** ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీకి ఇదే ఆర్థిక సంవత్సరంలో రూ.25.33 కోట్ల విరాళాలు అందాయి. పార్టీకి ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి ఎలాంటి నిధులు అందకపోవడం గమనార్హం. జనసేనకు వ్యక్తులు, కార్పొరేట్ సంస్థల నుంచి విరాళాలు అందాయి. హైదరాబాద్ షాద్‌నగర్‌కు చెందిన రవికుమార్ ఆకుల అత్యధికంగా రూ.5 కోట్లు విరాళం ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన ఆర్వీఎం కన్‌స్ట్రక్షన్స్ రూ.3 కోట్లు, డీవీకే కన్‌స్ట్రక్షన్స్ రూ.2 కోట్లు, నాట్కో ఫార్మా రూ.1 కోటి, ఉద్దరాజు శ్రీరామ లక్ష్మీ ౖమపతి భోగరాజు రూ.1 కోటి చొప్పున విరాళాలు అందించారు. "రూ.10, రూ.20 ఇచ్చే చిన్న దాతలు, పెన్షనర్లు, పార్టీ కార్యకర్తల మద్దతు మరువలేనిది" అని జనసేన అధికార ప్రతినిధి అజయ్ కుమార్ వేములపాటి కృతజ్ఞతలు తెలిపారు. **బీజేపీకి రూ.6,088 కోట్లు** ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి ఏకంగా రూ. 6,088 కోట్ల విరాళాలు అందాయి. అంతకుముందు ఏడాదితో (రూ. 3,967 కోట్లు) పోలిస్తే ఇది 53 శాతం అధికం. గత ఆరేళ్లలో బీజేపీకి ఇదే అత్యధిక విరాళాల సేకరణ కావడం గమనార్హం. బీజేపీకి అందిన విరాళాలు, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌కు వచ్చిన నిధుల (రూ. 522.13 కోట్లు)కంటే దాదాపు 12 రెట్లు ఎక్కువ. డజనుకు పైగా ప్రతిపక్ష పార్టీ లకు అందిన మొత్తం విరాళాలతో పోల్చినా, బీజేపీకి వచ్చిన నిధులు 4.5 రెట్లు అధికంగా ఉన్నాయి. బీజేపీకి అందిన మొత్తం విరాళాల్లో 61 శాతం, అంటే రూ. 3,744 కోట్లు ఈ ట్రస్టుల ద్వారానే వచ్చాయి. దేశంలోని అతిపెద్ద కార్పొరేట్ సంస్థలైన టాటా గ్రూప్, ఎల్ టీ, మేఘా ఇంజినీరింగ్, ఓపీ జిందాల్ గ్రూప్, మహీంద్రా వంటివి ఈ ట్రస్టులకు భారీగా విరాళాలు అందించాయి. అత్యధికంగా టాటా గ్రూప్ నిధులు సమకూర్చిన సంస్థగా నిలిచింది. సీరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, వేదాంత లిమిటెడ్ వంటి సంస్థలు కూడా బీజేపీకి భారీగా విరాళాలు ఇచ్చాయి.



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్

## రేపు 'బ్లూబర్డ్' ఉపగ్రహ ప్రయోగం

### ఇస్రో చరిత్రలోనే భారీ ప్రాజెక్టు: ఛైర్మన్ నారాయణన్



**సూళ్లూరుపేట, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ఇస్రో బాహుబలి రాకెట్ ఎల్‌విఎం3-ఎం6 ద్వారా అమెరికాకు చెందిన భారీ ఉపగ్రహం బ్లూబర్డ్‌ను ప్రయోగించేందుకు మంగళవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రారంభం కానుంది. కౌంట్‌డౌన్ 24 గంటల పాటు కొనసాగి బుధవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు రాకెట్ ప్రయోగం జరగనుంది. ఈ ప్రయోగం మూడు దశల్లో ఉంటుంది. నింగిలోకి ఎగిసిన అనంతరం 520 కిలోమీటర్లు ప్రయాణించి 15 నిమిషాల 7 సెకన్లలో బ్లూబర్డ్ బ్లాక్-2 ఉపగ్రహాన్ని నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెడుతుంది. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలో శాస్త్రవేత్తలు రాకెట్ అనుసంధాన ప్రక్రియ, ఇంధనం నింపు ప్రక్రియను పూర్తి చేశారు. ఎంఆర్ఆర్ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. దీంతో రాకెట్ ప్రయోగానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లవుతుంది.

**ఇస్రో చరిత్రలో భారీ వాణిజ్య ఉపగ్రహ ప్రయోగం: ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడి**

భారత భూభాగం నుంచి ఇస్రో చరిత్రలో భారీ ఉపగ్రహ వాణిజ్య ప్రయోగాన్ని ఈ నెల 24న శ్రీహరికోట వేదికగా నిర్వహించనున్నట్లు ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. సోమవారం శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవిని దర్శించుకున్న అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మంగళవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమై 24 గంటల పాటు కొనసాగి బుధవారం ఉదయం 8 గంటల 54 నిమిషాలకు శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి ఎల్‌విఎం3-ఎం6 రాకెట్ ప్రయోగం జరుగుతుందన్నారు. ఈ రాకెట్ ద్వారా అమెరికాకు చెందిన 6,500 టన్నుల బరువు గల బ్లూబర్డ్ బ్లాక్2 ఉపగ్రహాన్ని రోదశిలోకి ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఈ ఉపగ్రహం టెలి కమ్యూనికేషన్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తుందని, 4జి, 5జి సిగ్నల్స్‌ను నేరుగా నెట్‌వర్క్ లేని చోట కూడా మొబైల్‌కు అందజేసే సామర్థ్యం వస్తుందని అన్నారు.



సోమవారం న్యూఢిల్లీలో డిఆర్‌డిఒ మరియు ఆర్ఆర్‌యూ మధ్య రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలో ఎంఒయు కుదిరిన దృశ్యం

## సాంస్కృతిక కేంద్రం

>> నిర్మాణం, హోటళ్లు, కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు తుళ్లూరులో 6 ఎకరాలు కేటాయింపు. 8400క్యూసెక్కుల కెపాసిటీతో రూ.444కోట్లతో ఫ్లడ్ పంపింగ్ స్టేషన్ ఏర్పాటు. ఎల్పీఎస్ జోన్8లో లేఅవుట్ల అభివృద్ధికి రూ.1358 కోట్లు కేటాయింపు. 202 ఎకరాల భూమి జరీబు లేదా మెట్ట ప్రాంతమా అని నిర్ధారణకు రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు. వ్యవసాయం, ఉద్యానవనం, భూగర్భ జలాలు, రెవెన్యూ, సర్వే విభాగాలకు చెందిన అధికారులతో కమిటీ ఏర్పాటు కీలకంగా ఉన్నాయి.

## రాష్ట్రంలో ఖాదీ క్లస్టర్లు

>> ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టడడంలో నిరక్ష ్యం చూపొద్దన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఛైర్మన్ కేకే చౌదరి, బోర్డు సభ్యులు తిరుపతి కుమార్, సాంబశివరావు, శ్రీనివాసరావు, శిరీష్ దేవి, ఏపీకేవీఐబీ అధికారులు పాల్గొన్నారు.

## దేశభద్రతలో యువత భాగస్వాములు కావాలి

>> సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సాంకేతిక నైపుణ్యంతో పాటు ప్రజల్లో అవగాహన కూడా చాలా ముఖ్యమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం పౌరులకు కొన్ని బాధ్యతలను అప్పగించిందని, వాటిలో సామాజిక వ్యవస్థను పటిష్టంగా ఉంచడం ఒక అంశమన్నారు. నేరపూరిత సామాజిక శక్తులకు దూరంగా ఉండటం కనీసంశంగా యువత గుర్తించాలన్నారు. సోమవారం విజయవాడలోని సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో, కే.వి. రావు గారి సహ కారంతో నూతనంగా ఏర్పాటు చేసిన "కే.వి. రావు సెంటర్ ఫర్ సైబర్ సెక్యూరిటీ మరియు డిజిటల్ ఫోరెన్సిక్" విభాగాన్ని స్పీకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ దేశం డిజిటల్ యుగంలోకి అడుగుపెడుతున్న తరుణంలో బ్యాంకింగ్, ఆరోగ్యం, పాలన వంటి ప్రతి రంగం టెక్నాలజీపై ఆధారపడి ఉందన్నారు. నేరం జరిగిన తర్వాత నిజాన్ని వెలికితీయడానికి డిజిటల్ ఫోరెన్సిక్, నేరం జరగకుండా అడ్డుకోవడానికి సైబర్ సెక్యూరిటీ కీలకమని తెలిపారు. విద్యార్థులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా, ప్రాక్టికల్ నాలెడ్జ్ సంపాదించి దేశ భద్రతలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పోలీస్, న్యాయ వ్యవస్థ, ఐటీ రంగాల్లో సైబర్ నిపుణులకు భారీ డిమాండ్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణ రాజు, సిద్ధార్థ అకాడమీ మేనేజ్మెంట్ సభ్యులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

23-12-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం
హేమంత ఋతువు, శుక్లపక్షం
తదియ మ.12.11
శ్రవణ పూర్తి, మూల కార్తె
వర్జ్యం : ఉ.9.48-11.30
దు.ఉ.8.48-9.32, 2) రా.10.09-10.54
శుభసమయం : ఉ.6.30-7.15
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** వాహనాలు నడిపేటప్పుడుల అప్రమత్తత కలిగి ఉండండి. వృత్తిపరంగా అభివృద్ధి సాధిస్తారు. కాంట్రాక్టులు దక్కుతాయి.

**వృషభం:** వీసా, పాస్‌పోర్ట్ అంశాలు ఒకింత పురోభివృద్ధి సాధిస్తారు. తనఖాలు విడిపిస్తారు. ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు తొలుగుతాయి.

**మిథునం:** మీ వారెవరో మీకు అపకారం చేసే వారెవరో స్పష్టంగా తెలుస్తుంది. వాహన సౌఖ్యం. ముఖ్య వ్యవహారాలలో ఆచితూచి నిర్ణయాలు తీసుకొంటారు.

**కర్కాటకం:** ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టడంలో కాస్త జాప్యం జరుగుతుంది. నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. వాహన సౌఖ్యం.

**సింహం:** మీ మేధస్సు నలుగురిలో ప్రశంసించ బడుతుంది. బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించండి. సభలలో పాల్గొంటారు.

**కన్య :** ఆర్థిక ఒడిదుడుకులు కొంత చికాకు గురిచేస్తాయి. పనులు నిదానంగా పూర్తి చేస్తారు. క్రయ విక్రయాలకు దూరంగా వుండండి.

**తుల :** ఇంటా బయటా సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఉద్యోగులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. నూతన విద్యావకాశాలు లాభిస్తాయి.

**వృశ్చికం:** దూరప్రాంత ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. వస్తులాభం.

**ధనుస్సు:** కోర్టు కేసులు ఓ కొలిక్కి వస్తాయి. బాధ్యతలు సమర్థవంతంగా పూర్తి చేస్తారు. వస్త్రాలు కొనుగోలు.

**మకరం:** సంతానం కోసం అధికంగా ఖర్చు చేస్తారు. నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. బంధువుల కలయిక. ఇంటా బయటా ప్రోత్సాహం.

**కుంభం:** నూతన పెట్టుబడులకు అనుకూల కాలం. జీవిత భాగస్వామి ద్వారా ధనలాభం పొందుతారు. వాహనయోగం.

**మీనం:** కొత్త కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయుటానికి విఫలయత్నం చేస్తారు. చర్చాగోష్టులలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

23-12Pg3exHMNWJQEPKL.qxdO/P:23-12Pg3exHMNWJQEPKL.qxd 1/1/02 7:09 AM Page 1





బైకర్ జెన్‌వాగ్లర్ స్వాతి రోజాను అభినందించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

## బైకర్, ఆధ్యాత్మిక ప్రచారకర్త జెన్‌వాగ్లర్ స్వాతి రోజాను అభినందించిన డిసిఎం పవన్ కళ్యాణ్

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా బైక్ పై ఒంటరిగా ప్రయాణిస్తూ ఆధ్యాత్మిక అంశాలను అందరికీ పంచుకుంటున్న జెన్‌వాగ్లర్ స్వాతి రోజాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందించారు. ఆమె చేస్తున్న సాహస యాత్ర గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్ యాత్రలు విజయవంతం కావాలని ఆకాంక్షి ఒచారు. సోమవారం జనసేన క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ యువ ట్రావెల్ వ్లాగర్ స్వాతి రోజా మర్యాదపూర్వకంగా కలిశారు. దేశవ్యాప్త పర్యటనలో భాగంగా కొద్ది వారాల క్రితం ఆమె శ్రీశైలంలో పర్యటించి నప్పుడు వసతి, భద్రతకు సంబంధించిన సమస్యలు తలెత్తాయి. విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ ఆమెకు శ్రీశైలంతోపాటు, తిరుమల, శ్రీకాళహస్తి, విజయవాడ కనకదుర్గ ఆలయాల్లో ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. దుర్గమ్మ దర్శనం అనంతరం శ్రీ పవన్ను కలిసి.. ఆయన చూపిన శ్రద్ధకు ధన్యవాదాలు తెలియజేశారు. శ్రీశైలంలో గతంలో ఎదురైన అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బైక్ రైడింగ్, బైకులపై తనకున్న ఆసక్తిని పవన్ కళ్యాణ్ పంచుకున్నారు.

## ఐపిఎస్ అధికారి అమ్మిరెడ్డికి శాసనమండలి నోటీసులు

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ఐపీఎస్ ఆఫీసర్ అమ్మిరెడ్డికి రాష్ట్ర శాసన మండలి సోమవారం నోటిసులు పంపింది.. ఆయన.. గుంటూరు అర్బన్ ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ను కించపరిచేలా ట్వీట్ చేశారనే కారణంతో ఈ నోటీసులు ఇస్తున్నట్టు స్పష్టం చేసింది.

శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ మంగళవారం మధ్యాహ్నం సమావేశం కానుంది. అదే సమావేశంలో మధ్యాహ్నం 2:30 గంటలకు ఐపీఎస్ అధికారి అమ్మిరెడ్డి హాజరు కావాలని నోటీసులో ప్రివిలేజెస్ కమిటీపేర్కొంది.

# వైకుంఠద్వార దర్శనాలకు ఏర్పాట్లు పూర్తి

- కేటాయించిన సమయానికే భక్తులు క్యూలైన్ల వద్దకు చేరుకోవాలి - సూచించిన మార్గాల్లోనే భక్తులు ప్రవేశించాలి - వైకుంఠద్వార దర్శనాలకు సకల ఏర్పాట్లు - మంత్రుల సబ్‌కమిటీ విజ్ఞప్తి

**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి తొలిమూడురోజులు (డిసెంబర్ 30,31,జనవరి 1)ఆన్‌లైన్‌లో టోకెన్లు అందుకున్న భక్తులు కేటాయించిన సమయానికి తిరుమలకు చేరుకుని క్యూలైన్లలో రావాలని రాష్ట్రమంత్రులు విజ్ఞప్తి చేశారు. సామాన్య భక్తులకు దర్శనాలు చేయించేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు సూచనలతోనే ఆన్‌లైన్‌లో టోకెన్లు జారీచేయడం జరిగిం దన్నారు. భక్తులు ప్రశాంతంగా ,సంయమనంతో కేటాయించిన సమయానికి ప్రవేశమార్గాల వద్దకు చేరుకుని భక్తితో వైకుంఠద్వార దర్శనాలు చేసుకోవాలని మంత్రులు సూచించారు.గత ఏడాది వైకుంఠద్వార దర్శనాల సందర్భంగా చోటుచేసుకున్న అపశృతిని దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది ప్రశాంతంగా భక్తులకు వైకుంఠ దర్శనాలు చేయించేందుకు ముఖ్యమంత్రి ఆదేశాలతో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, దేవాదాయశాఖ మంత్రి ఆనంరామ నారాయణరెడ్డి, తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి, రాష్ట్రరెవెన్యూశాఖల మంత్రి అనగాని సత్యప్రసాద్ ముగ్గురు కలసి సోమవారం రాత్రి తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ సలిజామల వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు , సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ టిటిడి విభాగాల ఉన్నతాధికారులు, పోలీసు అధికారులతో కలసి అన్ని కోణాల్లో సమీక్షించారు. ఈ ఏడాది పదిరోజుల వైకు:ఠద్వార దర్శనాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఎక్కడా చిన్నపాటి అసౌకర్యం, ఇబ్బందులు లేకుండా భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. భక్తులు కూడా టోకెన్లు ఉన్నవారే ఆలయంలోనికి చేరుకునేలా భద్రత సిబ్బంది చర్యలు తీసుకుంటారన్నారు. పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. భక్తులను కూడా తిరుమలలో మూడుప్రాంతాల నుండి అనుమతించడం జరుగుతుందని, ఆయా రోజుల్లో సమయం ప్రకారం క్యూలైన్ల వద్దకు రావాల్సి ఉంటుందన్నారు. ఉదయం,మధ్యాహ్నం, సాయంత్రం టోకెన్లు ఉన్న భక్తులు ఎక్కడ నుండి క్యూలో ప్రవేశించాలని రూట్‌మ్యాప్ పోలీసుశాఖ సిద్దంచేసిందన్నారు. ఆ ప్రదేశాల్లోనే మొదటిమూడురోజులు స్లాట్ టోకెన్లు ఉన్న



భకుత్లను ఆలయంలోనికి అనుమతి ఉంటుందన్నారు. భక్తులకు వైకుంఠద్వార దర్శనాలు కల్పించేందుకు టిటిడి సర్వం సిద్దమైందన్నారు. 30,31,జనవరి 1మూడు రోజులు టోకెన్లు ఉన్నవారికి మాత్రమే దర్శనం ఉంటుందని స్పష్టం చేశారు. ఉదయం స్లాట్ టోకెన్లు భక్తులను తిరుమలలోని కృష్ణతేజ కూడలి నుండి, మధ్యాహ్నం స్లాట్ భక్తులను ఏటిజిహెచ్‌నుండి, సాయంత్రం స్లాట్ టోకెన్ భక్తులను శిలాతోరణం కూడలి నుండి దర్శనానికి అనుమతించనున్నట్లు తెలిపారు. ఎటువంటి టోకెన్ లేని భక్తులను జనవరి 1వరకుఅనుమతించడం జరగదన్నారు. భక్తులు కూడా టిటిడి కేటాయించిన స్లాట్ సమయానికి దర్శనానికి రావాలని కోరారు. పోలీస్,టిటిడి సిబ్బంది ఇచ్చే ఆదేశాలను భక్తులు పాటించాలని మంత్రులు తెలిపారు.

# తిరుమల సమాచారం

## ధనుర్మాసానికి విశేష ప్రాధాన్యం

- ఏకాంతంగా తోమాల, అర్చన ఆర్జితసేవలు



**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి అత్యంత ముఖ్యమైన ధనుర్మాసానికి విశేష ప్రాధాన్యం ఉంది. ఈ మాసంలో శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహిస్తారు. బిల్వపత్రాలతో సహస్రనామార్చన చేస్తారు. విల్లిపుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష ప్రసాదాలను నివేదిస్తారు.పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నరగంట ముందుగా నిద్రలేచి బ్రహ్మముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. అందువల్ల ఈ మాసానికి సౌరమానంలో ప్రత్యేక ప్రాధాన్య ఉంది. డిసెంబర్ 17వతేదీ నుండి స్వామివారికి సుప్రభాతసేవ స్థానంలో తిరుప్పావై పాశుర పారాయణాన్ని నివేదిస్తున్నారు. 12మంది ఆళ్వారులలో ఆండాళ్ గోదాదేవి ఒకరు. ఈమెను నాచియార్ అని పిలుస్తారు. శ్రీవేంకటేశ్వరస్వామిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఈ మాసంలో ఆలయంలో సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామికి ఏకాంతసేవ నిర్వహిస్తారు. తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది. ధనుర్మాసంలో ఆలయంలోపల స్వామివారికి నిర్వహించే తోమాల,అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కారణంగా జనవరి 14వరకు ఆర్జితసేవలు కూడా రద్దుచేశారు. అదేగాక ఈనెల 29వతేదీ నుండి జనవరి 1వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దుచేయడం జరిగింది. అదేవిధంగా జనవరి 2వ తేదీ నుండి 8వరకు స్వామివారి కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. భక్తులను అనుమతించరు.

## విద్యాధీశతీర్థశ్రీపాదరుస్వామికి చిన్నమర్యాద



**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** ఉడిపి బండారుకేరిమఠం పీఠాధిపతి విద్యాధీశతీర్థశ్రీపాదరు స్వామికి టిటిడి చిన్నమర్యాద చేసింది. సోమవారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ ,అర్చకులు ఇస్తికఫాలత్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపల తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించిన స్వామి ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# యువత వాజ్‌పేయి గురించి తెలుసుకోవాలి

### కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**భీమవరం, డిసెంబర్ 22 ప్రభాతవార్త** నేటి యువతరం వాజ్‌పేయి గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని కేంద్ర పౌర విమానయ శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు అన్నారు. సోమవారం అటల్ మోడీ సుపరిపాలన యాత్రలో భాగంగా ఉండి బైపాస్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ తన పూర్వజన్మ సుకృతమన్నారు. ఏ దేశానికి వెళ్ళినా తాము భారతదేశం నుంచి వచ్చామని అంటే సెల్యూట్ చేసే పరిస్థితి ఉందన్నారు. నేటి యువతరం వాజ్‌పేయి గురించి తెలుసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. ఒక్క ఓటుతో పదవి పోతుంటే ప్రజాస్వామ్యంగా బ్రతకాలని పార్లమెంటులో చెప్పిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. మన హైవేలను నాలుగు లైన్ల స్వర్ణ చతుర్భుజిగా మార్చిన ప్రధాని వాజ్‌పేయి అని చెప్పుకొచ్చారు. వాజ్‌పేయి నార్త్ ఈస్ట్ అభివృద్ధి చెందాలని మొట్టమొదటగా మినిస్ట్రీ పెట్టారని గుర్తు చేశారు. 25న వాజ్‌పేయి 101 జయంతి సందర్భంగా విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విగ్రహావిష్కరణ చేస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ ఎలైన్స్ అంటే పెద్ద పార్టీ అయినా చిన్న పార్టీ అయినా సముచిత స్థానం ఇచ్చిన వ్యక్తి వాజ్‌పేయి అని అన్నారు. గతంలో ఐదు సంవత్సరాలు పళ్ళు వచ్చే విధంగా చెట్టును పెంచితే, చెట్టును నరికేసే కసాయి వచ్చిన పరిస్థితి వచ్చిందని పరోక్షంగా జగన్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడు అని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. భీమవరం అంటే పల్లెటూరి ఆప్యాయత ఉన్న పట్టణమని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస మాట్లాడుతూ అటల్ జీ రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గౌరవించే మహోన్నత వ్యక్తి అని నైతిక విలువల కోసం ఒక్క ఓటు తక్కువైనా ప్రధాని పదవిని త్యాగం చేసిన గొప్ప సంస్కృతి ఆయనది అన్నారు. 1996లో 13 రోజులు, 1998లో 13 నెలలు, ఆ తర్వాత పూర్తి కాలం ప్రధానిగా దేశానికి దిశానిర్దేశం చేశారు అన్నారు. పాకిస్థాన్‌తో శాంతి కోసం లాహోర్ బస్సు యాత్ర చేపట్టిన శాంతి కార్మికుడు అటల్ అన్నారు. అదే సమయంలో దేశ రక్షణ కోసం ప్రపంచ దేశాల హెచ్చరికలను లెక్కచేయకుండా పోఖ్రాన్ అణుపరీక్షలు నిర్వహించిన ధీశాలి వాజ్ పేయి అన్నారు. తన లాంటి సామాన్య కార్యకర్తకు సైతం కేంద్ర మంత్రిగా అవకాశం దక్కిందంటే అది బీజేపీ కల్పించిన స్ఫూర్తి అని. 25వ తేదీన అమరావతిలో సీఎం, డిప్యూటీ సీఎంల ఆధ్వర్యంలో అటల్ జీ విగ్రహ ఆవిష్కరణ అంగరంగ వైభవంగా జరగబోతోంది అని ఆయన పేర్కొన్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ మాట్లాడుతూ 70 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క అవినీతి మచ్చ కూడా లేని అజాతశత్రువు వాజ్ పేయి అని, పార్లమెంటులో ఆయన గర్జన చూసి నెహ్రూ సైతం భిభవిష్యత్తు ప్రధానిఖి అని కొనియాడారు అని చెప్పారు. చైనా దురాక్రమణను ఎదిరించడంలో ఆయన చూపిన ధైర్యం చిరస్మరణీయం అన్నారు. కూటమి ప్రభుత్వం నేడు ఆయన ఆశయాలకు అనుగుణం గానే సుపరిపాలన అందిస్తోంది అని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ వాజ్ పేయి కనెక్టివిటీ విప్లవాన్ని తెస్తే, నేడు మోడీ దానిని ఎక్స్‌ప్రెస్ హైవేలుగా మారుస్తున్నారు అని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసినా, కూటమి ప్రభుత్వం.

## ఎల్‌విఎం3-ఎం6 ప్రయోగం విజయవంతమవ్వాలి

- శ్రీవారి సేవలో ఇస్రో ఛైర్మన్ నారాయణన్



**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** భారత అంతరిక్షపరిశోధనాసంస్థ (ఇస్రో)భారీ ప్రయోగం ఎల్‌విఎం3-ఎం6 రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ కోరారు. శ్రీహరికోటలోని షార్ కేంద్రం నుండి రేపు (బుధవారం)ప్రయోగించనున్న బాహుబలి రాకెట్ ప్రయోగం ముందు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నారు. సోమవారం ఉదయం బాహుబలి రాకెట్ నమూనాకు శ్రీవారి పాదాలచెంత ఉంచి పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మహాత్ముని పై విద్వేషం వెళ్లగక్కుతున్న బిజెపి : వామపక్షాలు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు కొనసాగించాలి : వామపక్షాలు

నూతన చట్టంతో గ్రామీణ పేదల ఉపాధి పై దెబ్బ, రాష్ట్రాల పై భారాలు..




విజయవాడలో ఆందోళన చేస్తున్న వామపక్షాలు

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ మోడీ సర్కార్ నూతనంగా తీసుకువచ్చిన జి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వామపక్ష పార్టీల నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎం జి నేరేగా) స్థానంలో మోడీ సర్కార్ కొత్తగా తీసుకొచ్చిన వి బి జి రాం జి 2025 (వికసిత్ భారత్‌గ్యారెంటీ రోజ్ గార్ అండ్ ఆజివికా మిషన్ ( గ్రామీణ) బిల్లును వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సిపిఎం, సిపిఐ, వామపక్ష పార్టీల జాతీయ నాయకత్వం దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చిన క్రమంలో విజయవాడ వన్ టౌన్ లోని హెడ్ పోస్ట్ ఆఫీస్, గాంధీ విగ్రహం వద్ద ఆయా పార్టీల నగర శాఖలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశ స్వాతంత్రోద్యమ కాలపు జాతి నేతల పేర్లను నిస్సిగ్గుగా తొలగించేందుకు వెనకాడటం లేదంటూ మండిపడ్డారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో కొత్త చట్టం వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకురావటం దుర్మార్గమన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో బిజెపి ప్రభుత్వం మహాత్ముని పై విద్వేషం వెళ్లగక్కుతుందన్నారు. మతోన్మాదం ప్రతిబింబించేలా కొత్త చట్టాలకు పేర్లు పెడుతుందన్నారు. ఇది భారత లౌకిక రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమన్నారు. ఈ చర్యను బిజెపి అప్రజాస్వామిక పాలనకు పరాకాష్టగా పేర్కొనవచ్చన్నారు. వర్షాభావంతో కరువు కోరల్లో చిక్కుకున్న రైతు కూలీలకు ఉపాధి కల్పించేందుకు చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బిజెపి ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చిందన్నారు. నూతన చట్టం రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం మోపనుందన్నారు. మన రెండు తెలుగు రాష్ట్రాలు సుమారు రూ.4 వేల కోట్ల భారాన్ని మోయాల్సి వస్తుందన్నారు. 60 రోజులపాటు ఉపాధి పనులపై నిషేధం రాష్ట్రాలపై భారం వేయడంతో ఉపాధి పని రోజులు తగ్గిపోతాయన్నారు. వ్యవసాయ సంక్షోభం పెరిగి మరిన్ని ఆత్మహత్యలకు దారితీస్తుంది అన్నారు. ఓవైపు మహాత్మా గాంధీ పేరు తొలగింపు, మరోవైపు రాష్ట్రంపై అదనపు భారం పడుతున్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నోరు మెదపకపోవటం చూస్తుంటే కేంద్రం వద్ద చేతకాని పిరికిపందల్లా మారారా ? అన్నట్లు అనిపిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల ఆగ్రహానికి గురికాకముందే నూతన చట్టాన్ని రద్దు చేయాలని వామపక్షాల తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ ..ఆర్ఎస్ఎస్ తో అంటకాగుతున్న మోడీ ప్రభుత్వం మరోసారి మహాత్ముని హత్యగావించిందని ఆరోపించారు. ఓట్ల కోసం మతాల మధ్య విద్వేషం సృష్టించింది చాలదన్నట్లుగా మరోసారి మతాలను ప్రతిబింబించే విధంగా చట్టాలకు పేర్లు పెడుతూ బీజేపీ ప్రజల్లో మరోసారి మత వైషమ్యాలను సృష్టించాలని చూస్తుందన్నారు. మహాత్మున్ని అవమానిస్తున్న బిజెపినీ నిలదీయడంలో కూటమి ప్రభుత్వంతో పాటు వైసిపి వైఫల్యం చెందిందన్నారు.

## తిరుచానూరు శ్రీనివాస ఆలయానికి వెండికాసులహారం



**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి అనుబంధ ఆలయం తిరుచానూరు లోని శ్రీనివాస ఆలయానికి దాత వెండ కాసుల హారం విరాళంగా అందించారు. తిరుచానూరుకు చెందిన దాత డి.సాంబ శివరావు 600 గ్రాముల వెండి కాసుల హారాన్ని సోమవారం విరాళంగా అందించారు. ఈ వెండికాసుల హారాన్ని టిటిడి అర్చకుడు బాబుస్వామి,అధికారులు ముని చంగల్‌రాయలు, ప్రసాద్‌కు దాత అందించారు.

## ఆ పదిరోజులు నిబంధనలు పాటించండి

- తిరుమలలోట్యాక్సీలను పార్కింగ్ స్థలాల్లో ఉంచవద్దు

- రవాణా,పోలీసు అధికారులు ఆదేశం

**తిరుమల,డిసెంబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి,ద్వాదశిరోజులతోబాటు జనవరి 8వతేదీ వరకు పదిరోజులుపాటు తిరుమలలో ట్యాక్సీడ్రైవర్లు, ప్రైవేట్ వాహనాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని తిరుపతి జిల్లా రవాణాధికారి కొర్రపాటి మురళీమోహన్ తెలిపారు. ఆ పదిరోజులు తిరుమలలోని పార్కింగ్ స్థలాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు పార్కుచేయరాదని, ఔటర్‌రింగు రోడ్డులోనే వాహనాలను తిప్పుకోవాలని సూచించారు. తిరుపతినుండి తిరుమలకు వీలైనంతవరకు దర్శన టోకెన్లు, టిక్కెట్ ఉన్న భక్తులను మాత్రమే తిరుమలకు తీసుకు రావాలన్నారు.ఘాట్‌రోడ్లలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.ఈనెల 30, 31తేదీల్లో తిరుమలకు ప్రముఖులు వస్తున్నారని, ఈకారణంగా ట్యాక్సీడ్రైవర్లు, ప్రైవేట్‌వాహనాలను తిరుమలలోని పార్కింగ్ ప్రాంతాలనుండి తీసివేయాలని ఆదేశించారు. సామాన్యభక్తులకు, ప్రముఖులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వాహనాలను ఔటర్‌రింగురోడ్డులోనే నడపాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

**GOVERNMENT OF INDIA, MINISTRY OF FINANCE, DEPARTMENT OF FINANCIAL SERVICES COURT OF THE RECOVERY OFFICER DEBTS RECOVERY TRIBUNAL-2 - AT HYDERABAD, 1st Fooor, Triveni Complex, Abids, HYDERABAD-500 001. Ph:040-24756467**

**FORM - ITCP29**
**(See rule 85 of the Second Schedule to the Income Tax Act, 1961)**
**Notice to legal representative**
**R.P.334 of 2020**
**IN**
**O.A.No.2964 of 2017**

**Between**
**State Bank of India,** SAMB Secunderabad, D.No.6-2-915,5th Floor, Rear Block, HMWSSB Compound, Khairatabad, Hyderabad-500004. Rep by its Assistant General Manager.
**....Certificate Creditor**

**And:**
1.**M/s Andhra Ferro Alloys Ltd** Rep by its Managing Director, Regd Office: D.No.10-1-25, 3rd Floor, Plot No.37, Opp:Siva Rama Sweets, Asilmetta JN, Visakhapatnam-500003.
**....Certificate Debtors No.1**
2.**Brajendra Khandelwal** D.No.10-1-25, 3rd Floor, Plot No.37, Opp:Siva Rama Sweets, Asilmetta JN, Visakhapatnam, Andhra Pradesh-500003.
**.....Certificate DebtorsNo.2/ Legal Heirs of CD No.3**
3. **Mrs Manjubala Khandelwal (Died)** W/o Brajendra Khandelwal D.No.10-1-25, 3rd Floor, Plot No.37, Opp:Siva Rama Sweets, Asilmetta JN, Visakhapatnam, Andhra Pradesh-500003
**......Certificate Debtors No.3**
4. **Garvit Khandelwal** S/o Brajendra Khandelwal D.No.10-1-25, 3rd Floor, Plot No.37, Opp:Siva Rama Sweets, Asilmetta JN, Visakhapatnam, Andhra Pradesh-500003
**....Certificate Debtors No.4/Legal Heirs of CD No.3**
5.**Babu Khandelwal** S/o Sri MP Khandelwal R/o B-99, Derawal Nagar, New Delhi-110009
**Also at**
**Sri Babu Khandelwal** S/o Sri M.P.Khandelwal, D.No.10-1-25, 3d Floor, Plot No.37, Opp:Siva Rama Sweets, Asilmetta JN, Visakhapatnam, Andhra Pradesh-500003 **......Certificate Debtors No.5**
6. **IDBI Bank Ltd** Specialized Corporate Branch, Rep by its Authorised officer #30-15-35, Ground Floor, Near Saraswati Park, Daba Gardens, Visakhapatnam **.....Certificate Debtors No.6**

**(Legal Heirs/ Representatives of Late Mrs Manjubala Khandelwal (Certificate Debtor No.3)**

Whereas Certificate **RC. No. 334 of 2020 dated 16-06-2020** has been forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Officer Tribunal-2, Hyderabad in **OA 2964 of 2017** to the undersigned for recovery of a sum of **Rs. 48,66,22,153.81/- (Rupees Forty Eight Crore Sixty Six Lakh Twenty Two Thousand One Hundred Fifty Three And Paise Eighty One Only) along with cost, expenses and future interest @ 12% p.a. from the date of filing of the O.A. i.e., 10-03-2017 till the date of realization in full, jointly and severally from the Certificate Debtors no 1 to 5.**

That an amount of **Rs. 48,66,22,153.81/- (Rupees Forty Eight Crore Sixty Six Lakh Twenty Two Thousand One Hundred Fifty Three And Paise Eighty One Only)** is to be recovered from the Certificate Debtors along with interest and costs as above: And whereas the said **Mrs Manjubala Khandelwal (Certificate Debtor No.3)** has since died.

You are hereby given notice that steps will be taken under all or any of the provisions of Recovery of Debts and Bankruptcy Act 1993 and the second schedule to the income- tax Act, 1961 to recover the said amount from you together with the interest payable along with costs, charges and expenses incurred in respect of warrants and other processes issued and all other proceedings taken for realizing the specified amount,unless the amount of **Rs. 48,66,22,153.81/- (Rupees Forty Eight Crore Sixty Six Lakh Twenty Two Thousand One Hundred Fifty Three And Paise Eighty One Only)** and the interest aforesaid along with costs, charges and expenses is paid by you within fifteen days from the date of service of this notice.


The matter is next posted on **07-01-2026** for further proceedings.

Given Under My Hand And The Seal Of This Tribunal At Hyderabad On This 17 Day Of December, 2025.

**Recovery Officer**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT2)**

# నేడు చంద్రబాబు క్వాంటం టాక్

- టెక్ విద్యార్థులతో సిఎం చారిత్రాత్మక లెక్చర్..



**విజయవాడ, డిసెంబర్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి క్వాంటం కంప్యూటర్ కేంద్రం ఏర్పాటుతో సాంకేతికంగా భారీ ముందడుగు వేస్తున్న ఏపీ ప్రభుత్వం ఆ రంగంలో నైపుణ్యాలు పెంచేందుకు కార్యక్రమాలను చేపట్టింది. క్వాంటం టాక్ పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు రేపు టెక్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. క్వాంటం ఐటీ కంపెనీలు క్యూబిట్, వైసర్ సంస్థలతో సంయుక్తంగా ఏపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న క్వాంటం ప్రోగ్రామ్‌లో భాగంగా సీఎం ముఖ్యమంత్రి విద్యార్థులతో మాట్లాడనున్నారు. ఈ క్వాంటం ప్రోగ్రామ్ కోసం 50 వేల మందికి పైగా టెక్ విద్యార్థులు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. దేశంలోనే అతిపెద్ద క్వాంటం విద్యా సదస్సులో డిజిటల్ మాధ్యమం ద్వారా రేపు ఉదయం 9.30 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో క్వాంటం టెక్నాలజీ అభివృద్ధికి సంబంధించిన దీర్ఘకాలిక రోడ్ మ్యాప్‌ను సీఎం వివరించనున్నారు. భవిష్యత్తులో క్వాంటం టెక్నాలజీ ద్వారా సాధించనున్న లక్ష్యాల గురించి ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేయనున్నారు. క్వాంటం ప్రోగ్రామ్ నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం క్యూబిట్ వైసర్ మధ్య అవగాహనా ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి కేవలం 10 రోజుల వ్యవధిలోనే 50 వేలకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదు అయ్యాయి. ప్రత్యేకించి ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నవారిలో 51 శాతం మంది మహిళలే ఉండటం విశేషం. అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్ గా తీర్చిదిద్దటంతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం ఉన్న మానవ వనరుల్ని తీర్చిదిద్దేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఈ క్వాంటం ప్రోగ్రామ్ ను చేపట్టింది. ఈ కార్యక్రమంలో భాగంగా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకున్న వారిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన 3 వేల మందికి తదుపరి స్థాయి శిక్షణ కూడా ఇవ్వనున్నారు. అలాగే ఎంపిక చేసిన 100 మంది విద్యార్థులకు ఐబీఎం, టీసీఎస్, సహా కేంద్ర ప్రభుత్వ సంస్థలు సీఎస్ఐఆర్, సీడాక్, నేషనల్ క్వాంటం మిషన్‌లలో ఇంటర్న్‌షిప్ అవకాశాలను కూడా కల్పించనున్నారు.నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగా వచ్చే మూడేళ్లలో ఏపీ నుంచి లక్ష మంది క్వాంటం నిపుణుల్ని తయారు చేయటమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. క్వాంటం ప్రోగ్రామ్ కు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి అభయ్ కరాండికర్, ఐఐటీ చెన్నై డైరెక్టర్ ప్రొఫెసర్ కామకోటి, వైసా డైరెక్టర్ ప్రాచీ వఖారియా తదితరులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు.

**pnb Housing Finance Limited** Ghar Ki Baat

నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22 K.G మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్లు: 011-23357171, 23357172, 23705414, వెబ్.: www.pnbhousing.com, బ్రాంచి చిరునామా: 39-3-2, RK ప్లాజా, 2వ అంతస్తు, లబ్బీపేట, విజయవాడ-520010.

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 తేదీన సవరింపు ప్రకారం సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 3(1)తో చదువబడే విధంగా దాని యొక్క ఛాప్టర్ III యొక్క సెక్షన్ 13(2) క్రింద ప్రకటన. మేము, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ("PNBHFL"గా ఇటుపై దిగువ చేయబడును) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క ఛాప్టర్ III యొక్క 13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/ సహరుణగ్రహీతలు/హామీదారులందరికీ మీ అకౌంట్ ఇన్‌స్టాల్‌మెంట్లు/వడ్డీ తిరిగి చెల్లించకపోవడం కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా/నేషనల్ హౌసింగ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం ఆస్తులను నిరర్థక ఆస్తులుగా (NPA) వర్గీకరించబడటం వలన మా అధీకృత అధికారి ద్వారా సదరు డిమాండు నోటీసు జారీ చేయబడినది. ప్రిన్సిపల్, వడ్డీ వగైరాల యొక్క వాయిదాల చెల్లింపులో మీచే చేయబడిన డిఫాల్ట్ దాని సారాంశమై ఉన్నది. తదుపరి సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) సెక్షన్ క్రింద మీరు డిమాండు నోటీసు సర్వీసును తప్పించుకొంటున్నారని కారణాలతో మేము భావిస్తుండటం వలన మేము మీ డిమాండ్ నోటీసును సదరు చట్టం యొక్క 13(2) సెక్షన్ ప్రకారం ప్రకటన ప్రచురించవలసి వచ్చింది. మీరు ఇందుమూలముగా PNBHFL కు డిమాండు నోటీసు ప్రచురింపబడిన తేదీ యొక్క 60 రోజులలోగా అప్ టు డేట్ వడ్డీ మరియు ఛార్జీలతో పైన పేర్కొన్న సొమ్ము చెల్లించవలసి ఉండి, విఫలమైతే సదరు చట్టం యొక్క 13(4) సెక్షన్ యొక్క అన్ని లేదా ఏదైనా ఏర్పాట్ల ప్రకారం PNBHFL అవసరమైన చర్య సెక్యూరిటీ ఆస్తుల యొక్క అందరూ లేదా ఎవరైనా ఒకరు లేదా ఎక్కువమందిపై రుణగ్రహీత మరియు హామీదారులపై అవసరమైన చర్య తీసుకొనబడుతుంది. సెక్యూరిటీ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క ఏర్పాట్లు మీద దృష్టికి తమను PNBHFL ను ఈ ప్రచురణ యొక్క తేదీ వరకు మాత్రమే అయిన అన్ని ధరలు, ఛార్జీలు మరియు ఖర్చులు కలిపి బకాయి రుణాలు నిమిత్తం సొమ్ము మీరు చెల్లించవలసి ఉన్నదని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

| క్ర సం | బ్రాంచి | రుణ ఖాతా నం(లు) | రుణగ్రహీత పేరు & సహ-రుణగ్రహీత/హామీదారు | తనఖా పెట్టిన ఆస్తి(లు) వివరణ | డిమాండ్ నోటీసు తేదీ | బకాయి మొత్తం |
|---|---|---|---|---|---|---|
| 1 | విశాఖపట్నం | HOU/VSKP/0818/564512 | "శ్రీ జంపాల వంశీ కృష్ణ" S/o రామకృష్ణ జంపాల, ఫ్లాట్ నం.68, ఇ.నం.1 82 4/1, MVP కాలనీ, సెక్టార్ 3, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530017. "వద్ద కూడా అందుబాటులో" ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, VI అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్, విశాఖపట్నం డిపార్ట్‌మెంట్, ఆంధ్రప్రదేశ్-530002. "శ్రీమతి సౌజన్య లక్ష్మి Y" W/o జంపాల వంశీ కృష్ణ, ఫ్లాట్ నం.68, ఇ.నం.1 82 4/1, MVP కాలనీ, సెక్టార్ 3, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530017. "ఇద్దరూ అందుబాటులో వద్ద" పొట్లూరి అర్కిడ్ హోమ్స్, 3వ అంతస్తు, బక్కన్నపాలెం, గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్-530001. | "షెడ్యూల్-A" మధురవాడ యొక్క రిజిస్ట్రేషన్ ఉప జిల్లాలోని గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ యొక్క పరిధిలోని బక్కన్నపాలెం గ్రామం యొక్క సర్వే నం.84/2వ కవర్డ్ అక్కడి Zl పట్టా నం.82 కలిగిన 2952.40 చ.గ. లేదా 2460.332 చ.మీ. కొలత స్థలం మొత్తం అదంతా, మరియు సరిహద్దులు ఈ విధంగా: తూర్పు: కాల్వ, దక్షిణం: LP నం.32/06లోని రాజేశ్వరినగర్ లేఅవుట్, మరియు రోడ్, పడమర: కాల్వ, ఉత్తరం: సర్వే నం. 68/Pలోని భూమి. "షెడ్యూల్-B" 61.60 గ. లేదా 51.422 చ.మీ. యొక్క అవిభాజ్య మరియు అనిర్దేశిత వాటా (డెవలపర్ అవిభాజ్య వాటా యొక్క 1715.44 చ.గ.లోనిది) అవుట్ ఆఫ్ ది షెడ్యూల్. పై వాటిచే హద్దులు కలిగిన ఒక ఆస్తి, మూడవ అంతస్తులో నగం పూర్తయిన ఫ్లాట్ నం.401తో కలిపి (షెడ్యూల్-A భూమిలో నిర్మించబడింది) కొలత 1375 చ.అ. (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలు కలుపుకొని) మరియు "పొట్లూరి అర్కిడ్ హోమ్స్" యొక్క సెల్లార్ ఫ్లోర్‌లోని 80 చ.అ. యొక్క కార్ పార్కింగ్, ఈ క్రింది సరిహద్దులతో: తూర్పు: మెట్ల వరుస మరియు కామన్ కారిడార్, దక్షిణం: బహిరంగం, పడమర: బహిరంగం, ఉత్తరం: లిఫ్ట్ మరియు తర్వాత అక్కడ ఫ్లాట్ నం.402. | 11/12/2025 | రూ.27,42,915.77 (రూపాయలు ఇరవై ఏడు లక్షల నలభై రెండు వేల తొమ్మిది వందల పదిహేను మరియు డెబ్బై ఏడు పైసలు మాత్రమే) 11-12-2025 నాటికి |

తేది: 18.12.2025, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

మానవజాతిని మార్చాలని ప్రతివాడూ చూస్తాడు.
కాని తనను తాను మార్చుకోవాలని మాత్రం
ఎవరూ చూడరు.

-లియో టాల్‌స్టాయ్

# 'అణు శాంతి' మంత్రం!

ఎదుటి వాడి వద్ద చేర్నకోల ఉండి మన వద్ద చిన్న చేతి కర్రయినా లేకుంటే అవతలి వానికి మన మీద స్వారీ చేయాలనిపిస్తున్నది నానుడి. అందుకే శత్రువు దగ్గర ఆయుధాలున్నప్పుడు మనకు ఎంతో కొంత బెరుకు తప్పదు. దాయాది దేశాల పోరు సల్పాల్సి వచ్చినప్పుడు అణుయుద్ధానికి వెనుకాడమంటూ పాక్ వంటి దేశాలు బడాయి హెచ్చరికలు చేస్తూంటే మనమూ జాగ్రత్త పడాలేమోననే భయం ఉండడం సహజం. అన్నింటా సమర్థులమై ఉంటే అవతలి వారి గర్జనలను లెక్కపెట్టబోము. ఆయుధాలు వాళ్ళ ఒక్కరి దగ్గరే ఉంటే మనకెప్పుడూ ప్రాణ భయమేనన్న విషయం గుర్తుంచుకోదగినదే! అగ్రదేశాలన్నీ అణుశక్తిని ఇప్పటికే కూడగట్టుకున్నాయి. భారతదేశం తన ఇంధన అవసరాల కోసం శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించి, స్వయం సమృద్ధి సాధించే దిశగా ఒక చారిత్రాత్మక అడుగు వేసింది. దేశ భవిష్యత్తును మార్చే ఉద్దేశంతో తీసుకువచ్చిన సస్టెయినబుల్ హార్నెసింగ్ అండ్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ న్యూక్లియర్ ఎనర్జీ ఫర్ ట్రాన్స్ఫార్మింగ్ ఇండియా (శాంతి) చట్టం, అణుశక్తిని కేవలం విద్యుత్ ఉత్పత్తికే కాకుండా దేశ సమగ్ర అభివృద్ధికి ఒక సాధనంగా మారుస్తుంది. పర్యావరణానికి హాని చేయని నిరంతరాయంగా లభించే ఈశక్తివనరు ద్వారా మనం ప్రపంచ వేదికపై ఒక శక్తివంతమైన దేశంగా ఎదగడానికి అవకాశం ఉంది. ఈచట్టం ముఖ్యంగా దేశంలోని పారిశ్రామిక రంగానికి పెద్ద పీటవేస్తుంది. ఇప్పటివరకు ప్రభుత్వ నియంత్రణలో ఉన్న అణుశక్తి రంగాన్ని ప్రైవేటు భాగస్వామ్యానికి తెరవడమే కాకుండా, విదేశీ సాంకేతికతను మన అవసరాలకు అనుగుణంగా మార్చుకునే వీలు కల్పిస్తుంది. దీని వల్ల రానున్న కాలంలో విద్యుత్ కొరత పూర్తిగా తొలగిపోతుందన్న అంచనాలున్నాయి. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని, సురక్షితమైన పర్యావరణాన్ని అందించే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి. అణు విజ్ఞానాన్ని శాంతియుత ప్రయోజనాల కోసం వాడుకుంటూనే, దేశ రక్షణ, ఇంధన భద్రతను పటిష్టం చేయడంలో ఈ చట్టం కీలక పాత్ర పోషిస్తుంది. కేవలం పట్టణాలకే కాకుండా మారుమూల గ్రామాలలోని చిన్నతరహా పరిశ్రమలకు కూడా చౌకగా విద్యుత్ అందించడం ఈ వ్యూహలక్ష్యం. గ్లోబల్ వార్మింగ్ వంటిసవాళ్లను ఎదుర్కోవడానికి కర్బన ఉద్గారాల నియంత్రణకు అణుశక్తిని మించిన ప్రత్యామ్నాయంగా మరొకటి కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో భారతదేశం తన అణుశక్తి సామర్థ్యాన్ని ప్రస్తుతమున్న స్థాయి నుండి రాబోయే రెండు దశాబ్దాలలో పది రెట్లు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. అణుఇంధన రంగంలో ప్రయివేట్ భాగస్వామ్యాన్ని ఆహ్వానించేందుకు నిర్దేశించిన 'శాంతి' బిల్లును పార్లమెంటు ఆమోదించింది. ఈ రంగంలో భారత్ స్వయం సమృద్ధి సాధించేందుకు ఇతర ఇంధన వనరులపై ఆధారపడటాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అణు ఇంధన రంగంలోకి ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ఆహ్వానించే చర్యలను విపక్షాలు కూడా స్వాగతిస్తున్నాయి. కాగా భద్రతా ప్రమాణాల విషయంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ రాజీపడకూడదని మాత్రమే గట్టిగా చెబుతున్నాయి. 'శాంతి' బిల్లు ప్రస్తుతం ఉభయ సభల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ఈబిల్లు 2025పై చర్చనడుస్తోంది. పర్యావరణ పరిరక్షణవిషయమై స్పష్టత కావాలని పలువురు సభ్యులుకోరారు. అణువ్యర్థాల నిర్వహణ, పర్యావరణంపై ఎలాంటి ప్రభావం ఉంటుందో వాటిని ఏ విధంగా పరిష్కరిస్తామన్న విషయంలో స్పష్టత లేదన్నది వారివాదన. వాటికి ఎవరు ఏ స్థాయిలో బాధ్యత వహించడంలో ప్రత్యేకంగా ప్రస్తావనలేదనే అనుమానాలు లేకపోలేదు. నల్లమలలో తవ్వకాలు పరిశోధనల రీత్యా గిరిజన ప్రాంతాల్లో అణుపరీక్షల కారణంగా గిరిజనులు క్యేన్సర్ వంటి రోగాల భారిన పడుతున్నందున భద్రతా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాజ్యసభ్యులు వివిధ అంశాలపై స్పష్టత కావాలని కోరుకున్నారు. తగినభద్రత, రక్షణపర మైన అంశాలను చర్చించకుండా అణుఇంధన వ్యవస్థను ఏర్పాటు చేయడమంటే అంతర్గత భద్రతకు ప్రమాదం ఏర్పడే అంశంపై ఉదాసీన వైఖరి అవలంబించడమేనని విపక్షాలు వాదిస్తున్నాయి. తీవ్రమైన భద్రతా అంశాలపై బిల్లులో ప్రస్తావనలేదని అనుమానాలు లేవనెత్తారు. అణు ఇంధన పరికరాలను సరఫరాదారుని జవాబుదారీతనాన్ని ఈ బిల్లు ద్వారా బలహీనపరచడమేనని వాదిస్తున్నారు. వాతావరణ మార్పులను దృష్టిలోపెట్టుకుని అణు ఇంధన కేంద్రాలు సురక్షితంగా ఉంచే చర్యలు తీసుకోవాల్సి ఉంది. విదేశీ రెగ్యులేటరీ వ్యవస్థల ప్రమేయం నిమిత్తం లేకుండా విదేశీ ప్రైవేట్ అణుఇంధన నమూనాను నేరుగా దిగుమతి చేసుకుంటున్నారని 'ఆప్' ఎంపి ఒకరు వ్యాఖ్యానించడం లో వాస్తవాలు ఉన్నాయి. అదే జరిగితే దేశానికి మంచిది కాదనే వాదనలున్నాయి. దీని కారణంగా స్థానికులకుఉద్యోగ భరోసా ఆయా రాష్ట్రాలకు విద్యుత్ కేటాయింపులో స్పష్టత, ప్రాధాన్యత, సామాజిక అభివృద్ధి వంటి అంశాలకు బిల్లులో చోటులేదని కొన్ని విమర్శలు ప్రస్ఫుటంగానే కన పడుతున్నాయి. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా తీవ్రవ్యతిరేకత వ్యక్తమౌతోంది. ఈనెల 23న ఆలిండియా పవర్ ఇంజి నీర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలకు పిలుపునిచ్చారు. సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చాలు కూడా సంఘీభావం ప్రకటిస్తున్నాయి. బిల్లుఎలాగూ ఆమోదం పొందినందునే నిరసనలు మాత్రం కేంద్రానికి హెచ్చరికగా నమోదై ఉంటాయి. అణు విపత్తులు లేకున్నా మనకుంటూ అణ్వాయుధ కేంద్రాలను నిర్మించుకోవడం అవసరం.

సజ్జనులు ఏది న్యాయమో చూస్తారు,
అల్పులు ఏది లాభమో అని
ఆలోచిస్తారు.



సిసి కాల్టన్

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా
కంటే తమ కష్టాల ద్వారానే
ఎక్కువ నేర్చుకుంటారు.



వివేకానందుడు

# ప్రజావాక్కు



### దేశ భద్రతకు పెను సవాల్

**బంగ్లాదేశ్‌లో** ప్రస్తుత పరిస్థితులు భారతదేశ భద్రతకు పెను సవాలుగా మారుతున్నాయి. ముఖ్యంగా జులై ఐక్య మంచో అనే సంప్రదాయవాద తీవ్రవాద సమూహాల కూటమి ఢాకాలోని భారత హైకమిషన్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించడం అత్యంత ఆందోళనకరమైన పరిణామం. ప్రస్తుతం భారతదేశంలో ఆశ్రయం పొందుతున్న మాజీ ప్రధాని షేక్ హసీనాను తిరిగి అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఈ శక్తులు చెలరేగిపోతున్నాయి. ఈ క్రమంలో వారు భారతదేశాన్ని ఒక శత్రు దేశంగా అభివర్ణించడమే కాకుండా, భారత ఈశాన్య రాష్ట్రాలను ప్రధాన భూభాగం నుండి వేరు చేస్తామంటూ దేశ సార్వభౌమాధికారానికి భంగం కలిగించేలా హెచ్చరికలు జారీ చేశారు. నేషనల్ సిటిజన్ పార్టీ నాయకులు కూడా ఈ భారత వ్యతిరేక ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### హెల్మెట్ తప్పనిసరి

**ఇటీవల** సంభవిస్తున్న రోడ్ ప్రమాదాల్లో హెచ్చు శాతం మోటార్ వాహన చోదకులు సరైన హెల్మెట్ ధరించక, లేక ఉన్నప్పటికీ ఎదుటి వాహనాన్ని ఢీకొట్టడంవల్ల తలభాగం మరణానికి కారణంగా ఉన్నది. ఇది ఒక రక్షణకు ముఖ్య వస్తువు. దాన్ని ధరించడం తప్పనిసరిచేయాలి. అందరూ విధిగా చేస్తే ట్రాఫిక్ పోలీసులు లేనివారికి తనిఖీ అవసరమే లేదు. తిరుపతిలో దీన్నిప్రత్యేకంగా ప్రచారం భాగంలో ప్రత్యేకంగా తయారుచేసిన హెల్మెట్ను బంక్ ద్వారా అమ్మకం చేశారు. ఇది రెండులాభాలు ఇస్తుంది. ఇదే మిగిలిన జిల్లాల్లో కూడా చేస్తే దాన్నే కొని ధరిస్తారు.

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

### అప్రమత్తతే మన రక్షణ కవచం

ఔషధతయారీ, పంపిణీ వ్యవస్థల్లో పారదర్శకత లేకపోతే ప్రజారోగ్యంఎంత ప్రమాదంలో పడుతుందో కోల్డ్రిఫ్ దగ్గు సిరప్ ఈ ఘటనస్పష్టంగా చూపించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండటం అత్యవసరం. ఇంట్లో లేదా ఫార్మసీలలో కోల్డ్రిఫ్ సిరప్ నిల్వఉంటే వెంటనే తొలగించాలి. పిల్లలకు వైద్యుల సూచన లేకుండా ఏ సిరప్ ఇవ్వకూడదు. ప్రతి మందువాడే ముందు దానిలేబుల్, తయారీసంస్థ, బ్యాచ్ నంబర్ వంటివివరాలు పరిశీలించడం అలవాటు కావాలి.

- వి. కృష్ణ కుమార్, హైదరాబాద్

### మగ్గం రంగంలో విప్లవాత్మక మార్పు

**నూలుబట్టలు** నెయ్యడం భారతదేశపు సంప్రదాయ వృత్తుల్లో ఒకటి. తరతరాలుగా లక్షలాది కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిన ఈ రంగం, కాలానుగుణంగా మార్పులను స్వీకరిస్తూ నేటి ఆధునిక సాంకేతికత వైపు అడుగులు వేస్తోంది. నూలు నెయ్యడంలో తాజాగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్ మగ్గాలు ఈ రంగ భవిష్యత్తుపై కొత్త ఆశలను రేకెత్తిస్తున్నాయి. సాంప్రదాయ జక్కట్ మగ్గాలను నడపాలంటే నేయువాడు రెండు కాళ్ళ, రెండు చేతులను ఒకేసారి ఉపయోగించాల్సి వచ్చేది. ఈ ప్రక్రియ శారీరకంగా ఎంతో కష్టసాధ్యమైనది. దీర్ఘకాలం ఇలా పని చేయడంవల్ల మోకాళ్ల నొప్పులు, వెన్నునొప్పులు, చేతి కీళ్ల సమస్యలు వంటి ఆరోగ్య సమస్యలు నేయువాళ్లను వేధించేవి. ఈ కారణాల వల్లకొందరు నేయువాళ్లు వృత్తినే వదిలేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈపరిస్థితులకు పరిష్కారంగా రూపొందించిన ఎలక్ట్రానిక్ జక్కట్‌మగ్గం నేయువాళ్లకు వరంగా మారుతోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### ఉపాధి రోజులకు పెంచితే లాభం ఏమిటి?

**కొత్తగా**వచ్చిన ఉపాధిహామీ బిల్ హక్కులకు శరాఘాతంలా కనిపిస్తుంది. ఒకటి కేంద్రం తమ బాధ్యతలు నుండి తప్పుకోవడం మాత్రమేకాదు ఎటువంటి ఆబ్లిగేషన్స్ లేకుండా కేంద్రం పక్కకు తప్పుకోవడం విచారకరం అయితే 2005లో బిల్ వచ్చినప్పుడు పార్టీలకు అతీతంగా కళ్యాణ్ సింగ్ నేతృత్వంలో వేసిన సలహా కమిటీ ఈ బిల్‌డ్రాఫ్ట్ తయారుచేసింది. ఈబిల్ చట్టంగా మారడానికి ముందు ఒకసంవత్సరంపాటు చర్చజరిగింది కానీ ఇప్పుడు అంత క్షణాల్లో అయిపోయింది. కేవలం లోక్‌సభలో అధికార పక్షానికి ఉన్న సంఖ్యా ఆధిపత్యం వల్లనే సుమా. తెలంగాణ ఎలా వెనుకబడిన ప్రాంతంగా మారిందో ఉపాధి హామీ చట్టం కూడా నిర్వీర్యం చేయబడిన చట్టంగా తయారు అయింది.

- భారత అవినాష్, జనగామ

### దర్శనానికి నిర్ణీత సమయం కేటాయించాలి

ప్రముఖఆలయాలున్న భద్రాచలం, కొండగట్టు, యాదగిరిగుట్ట, అన్నవరం, శ్రీశైలం ఆదిగాగల పుణ్యక్షేత్రాలలో పండుగులనాడే గాక మామూలు రోజుల్లో కూడా భక్తుల రద్దీ సాధారణం కంటే ఎప్పుడూ ఎక్కువగా ఉంటోంది. ఈ కారణంగా అరవైఏళ్ళు పైబడిన వృద్ధులు క్యూలలోగంటల తరబడి నిలబడి దైవ దర్శనం చేసుకోవడం కష్టతరంగా ఉంది. తిరుపతిలో మాదిరిగా వృద్ధులదర్శనానికి ప్రతీరోజూఒనిర్ణీత సమయాన్ని కేటాయించాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

# రైతు బతుకులు బాగు పడేదెప్పుడు?

***ఆహార ధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలాచూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటుచేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలికసదుపాయాలను అభివృద్ధి చేయాలి. ప్రతీ రాష్ట్రం లో రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. రైతులకు ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అందిపుచ్చుకోడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి. భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి, సుస్థిరతను ప్రోత్సహించడానికి, ఉత్పాదకతను పెంచడానికి, దేశవ్యాప్తంగా రైతుల జీవనో పాధిని మెరుగుపరచడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి.***

డి జె మోహన రావు

వ్యవసాయ విధానాలను రూపొందించడంలో, రైతుల సాధికారతలో కీలక పాత్ర పోషించిన చౌదరి చరణ్ సింగ్ గౌరవార్థం భారత ప్రభుత్వం 2001లో తొలిసారిగా కిసాన్ దివస్‌ను నిర్వహించింది. గ్రామీణ భారతదేశం సవాళ్లపై అవగాహనకు ప్రసిద్ధి చెందిన సింగ్ రైతుల జీవితాలను మెరుగుపరచడానికి, సుస్థిర వ్యవసాయ అభివృద్ధిని నిర్ధారించడానికి అనేక విధానాలను ప్రవేశపెట్టారు. గ్రామీణ సమాజాల సాధికారత, స్వావలంబన వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను పెంపొందించాలని విశ్వసించారు. రైతుల జీవితాలను మెరుగుపరచడానికి అలుపెరగని కృషికి పేరుగాంచిన భారతదేశంలో భూసంస్కరణలు, గ్రామీణ రుణ ఉపశమనంలో కీలక పాత్ర పోషించారు. అందుకే ఆయనను 'ఛాంపియన్ ఆఫ్ ఇండియాస్ ఫార్మర్స్' అని పిలుస్తారు. రైతు శ్రేయస్సే జాతి శ్రేయస్సు. రైతులు జాతికి ఆత్మ. అందరి కడుపులు నింపేవాడు. వ్యవసాయం తప్ప ఇంకో పని తెలియనివాడు. తన కష్టాన్ని మాత్రమే నమ్ముకున్నోడు. నిత్య కృషీవలుడు. పండించడం మాత్రమే తెలిసినోడు. చలైనా, ఎండైనా, వర్షమైనా రైతుకు ఒక్కటే ! కాలంతో పనిలేకుండా తన పొలంలో విత్తడం, దున్నడం, కోయడం చేసుకుంటాడు. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయయోగ్యమైన భూమిని కలిగి ఉన్న మన దేశ ఆర్థికవ్యవస్థలో ముఖ్యపాత్ర పోషిస్తూ ప్రజల ఆహారవసరాలు తీర్చే వ్యవసాయంగ్రామీణ ప్రజానీకానికి వెన్నెముక. దేశ మొత్తం భూభాగంలో వ్యవసాయ అవసరాల కోసం దాదాపు 60శాతం భూభాగం వినియోగించబడుతున్నది. ఉపాధి, ఉత్పత్తిపరంగా ఆర్థికవ్యవస్థకు ప్రధానమైనది. యాభై ఎనిమిది శాతానికి పైగా గ్రామీణ కుటుంబాలకు వ్యవసాయమే ఆధారం. గ్రామాలలో నివసిస్తున్న 72.8 మంది జనాభాలో ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ ఏభై శాతానికి పైగా ప్రజలకు జీవనోపాధిని అందిస్తుంది. మొత్తం శ్రామిక శక్తిలో యాభై ఎనిమిది శాతం ఈ రంగంలోనే ఉన్నారు. దేశ జిడిపిలో వ్యవసాయ వాటా సుమారు పద్దెనిమిది శాతం. వ్యవసాయం ఆహారపరిశ్రమల ముడిపదార్థాలకు మూలం. అధిక జనాభాతో అభివృద్ధి చెందుతున్న దేశంలో ప్రజల ఆహార భద్రతను నిర్ధారించడంలోను, పరిశ్రమలు సేవారంగాల వృద్ధికి వ్యవసాయం ఎంతగానో దోహదపడుతుంది. గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి, జీవవైవిధ్యాన్ని రక్షించడానికి వ్యవసాయంసహాయపడుతుంది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన వ్యవసాయరంగానికి రైతన్నే కీలకం. వ్యవసాయం పర్యావరణ, ఆర్థిక, సంస్థాగత, సాంకేతికతపరంగా ఎన్నో ఆటుపోట్లకు గురవుతున్నది. రైతులు వ్యవసాయంలో ఉత్పాదకత, లాభదాయక జీవన నాణ్యతకు ఆటంకం కలిగించే అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. విత్తు నుండి కోత వరకూ రోజూ రైతుకు ఒత్తిడే. సాగుభూమి చిన్నాభిన్నంగా చిన్న కమతాలుగా మారడం, నాణ్యమైన విత్తనాల కొరత, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు పంట ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపి దిగుబడి తగ్గి వ్యవసాయ ఉత్పాదకత తగ్గుతుంది. సరైన పంట ఉత్పత్తి కాక రైతులు ఉసూరుమంటున్నారు. ఎక్కువ శాతం వ్యవసాయం వర్షాధారమే! 14.1కోట్ల హెక్టార్ల స్థూల విత్తన విస్తీర్ణంలో 52 శాతం అంటే 7.3 కోట్ల హెక్టార్లు నీటిపారుదల సౌకర్యాన్ని కలిగి ఉందని నీతి ఆయోగ్ తెలిపింది. అరవై ఐదు శాతం వ్యవసాయం ఋతుపవన వర్షపాతమే ఆధారం. మొత్తం నీటిపారుదల ప్రాంతంలో 40 శాతం కాలువల మీద, మిగిలినది భూగర్భ జలాల మీద ఆధారపడి ఉంది. ఋతుపవనాలలో ఏమాత్రం తేడా వచ్చి సరైన సమయంలో వర్షంపడకపోతే కాలువల మీద ఆధారపడిన ప్రాంతంలో కూడా పంటలు పండవు. ఇకకాలువేతర ప్రాంతాలలో కేవలం భూగర్భజలాలే ఆధారం. అతివృష్టి, అనావృష్టి, పంట ఉత్పత్తిపై ప్రభావం చూపి ఫలితంగా



ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏటా అస్థిరత్వానికి గురవుతోంది. భూ వనరులపై అధిక జనాభా ఒత్తిడి కారణంగా వర్షాధార ప్రాంతాలు, ముఖ్యంగా పొడి భూములు తక్కువ దిగుబడిని ఎదుర్కొంటున్నాయి. వరి, గోధుమలు, పత్తి, నూనె గింజలతో సహా భారతీయ పంటల దిగుబడులు అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. హరితవిప్లవం, అస్తవ్యస్త నీటిపారుదల వ్యవసాయ పద్ధతులు భూమి క్షీణతకు దారితీశాయి. మానవ కార్యకలాపాల వల్ల వర్షాధార ప్రాంతాలు కూడా నేల కోతను క్షీణతను ఎదుర్కొంటుంది. ఒకే పంటను పదేపదే సాగుచేయడం వల్ల నేల పోషకాలను కోల్పోయి నిస్సారంగా మారింది. ఎరువులు, పురుగుమందులు, విత్తనాల ధరతో పాటుగా లేబర్ ఛార్జీలు కూడా పెరుగుతున్నాయి. పంట పెట్టుబడికి రైతులు అధిక వడ్డీకి రుణాలు వాడుతున్నారు. పంట నష్టపోవడం, పంటలకు గిట్టుబాటుధర లేకపోవడం, అధిక ఖర్చులు వలన సగానికి పైగా వ్యవసాయ కుటుంబాలు అప్పుల పాలవుతున్నారు. చాలా మంది అనధికారిక వనరుల నుండి రుణాలు పొందుతున్నారు. వాణిజ్యపంటలు సాగుచేసే రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. కరవు, పంట నష్టాలు వలన అప్పుల ఊబిలో కూరుకుపోయి ఒక్కోసారి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అసమర్థమైన వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలు ధరల అస్థిరతకు దారితీస్తాయి. సరైన నిల్వ, రవాణా సౌకర్యాలు లేకపోవడం వలన రైతులు వెంటనే తక్కువ ధరకే ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఇది పంట అనంతర నష్టాలను మరింత పెంచుతుంది. వీరు పండించే పంటలను విక్రయించడానికి ఇప్పటికీ దళారులపైనే ఆధారపడుతున్నారు. దళారులు రైతులను మోసం చేస్తున్నారు. ఇంకా కొన్ని రాష్ట్రాలలో ఇప్పటికీ నేరుగా మార్కెటింగ్ విధానం లేకపోవడం వలన వచ్చేఆదాయంలో కొంత భాగం మధ్యవర్తుల పాలవుతున్నది. ప్రస్తుతం ఉన్న పంటల విధానం కొన్ని ప్రధాన పంటల వైపు మాత్రమే మొగ్గుచూపే విధంగా ఉన్నాయి. పంటలలో వైవిధ్యం లేకపోవడం వల్ల వ్యవసాయ రంగం తెగుళ్లు, వ్యాధులు, మార్కెట్ ఒడిదుడుకుల బారినపడుతుంది. సాగులో ఆధునిక సాంకేతికలు అమలు పరచడం లేదు. అందరూ స్వంతవ్యవసాయ కమతాలు కలిగిఉండరు. ఇంకొక పెద్ద రైతుదగ్గర వ్యవసాయ క్షేత్రాన్ని కౌలుకుతీసుకుంటారు. పంట సరిగా పండకపోతే వీరు మరింత పేదరికంలోనికి నెట్టబడుతున్నారు. సవాళ్లను పరిష్కరించడానికి బహుముఖ విధానం అవసరం. వ్యవసాయంలో సాంకేతికతను జోడించి ఖర్చులను కనిష్టం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి. వ్యవసాయ పనితీరును మెరుగుపరచడం, ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వం, గ్రామీణాభివృద్ధికి భరోసా ఇవ్వడానికి ఈసవాళ్లను పరిష్కరించడం అత్యవసరం. ఇటు రైతు అటు ప్రభుత్వాలు వ్యవసాయానికి రెండు చక్రాల్లాంటి వారు. రైతులు నేల క్షీణతను అరికట్టడానికి తగుచర్యలు తీసుకోవాలి. పర్యావరణ అనుకూల పద్ధతులు పాటించాలి. డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టంలతో సహా, సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతులు అవలంబించాలి. విభిన్న పంటరకాలు, పద్ధతులను అనుసరించాలి. సేంద్రీయ ఎరువులు వాడాలి. ఇక ప్రభుత్వపరంగా సమర్థవంతమైన నీటిపారుదల పద్ధతులు, వర్షపునీటి సంరక్షణను అమలు చేయాలి. తీవ్రమైన వాతావరణ సంఘటనల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను అందుబాటులోకి తేవాలి. ఆహారోత్పత్తిని పెంచేందుకు ఎప్పటికప్పుడు నిర్ణయించే ఆహార ధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలాచూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటుచేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలికసదుపాయాలను అభివృద్ధి చేయాలి. ప్రతీ రాష్ట్రంలో రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లుచేయాలి. రైతులకు ఆర్థికసహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అందిపుచ్చుకోడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి. భారతీయ వ్యవసాయం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడానికి, సుస్థిరతను ప్రోత్సహించడానికి, ఉత్పాదకతను పెంచడానికి, దేశవ్యాప్తంగా రైతుల జీవనోపాధిని మెరుగుపరచడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. ●

# మానవ హక్కులపై అవగాహన అవసరం


తరిగోపుల నారాయణస్వామి

ప్రతి మనిషి స్వేచ్ఛగా, గౌరవంగా, భయపెట్టబడకుండా, వివక్ష లేకుండా జీవించడానికి ఉన్న అధికారాన్నే మానవ హక్కులు అంటారు, ఈ హక్కులు మనిషి పుట్టుకతోనే వస్తాయి, ఎవరు ఇవ్వాల్సిన అవసరం లేదు, ఎవరు కాజేయకూడదు, మనిషి జీవితం సమానత్వం, న్యాయం, భద్రత, గౌరవం అనే నాలుగు మూలాలపై నిలబడాలి. ఈ నాలుగు విలువలు బలహీనపడితే నాగరికత వెనక్కి తగ్గుతుంది. ప్రపంచంలో ఎన్నో యుద్ధాలు, దోపిడీలు, అణచివేతలు, దాస్యాలు, కులవివక్షలు జరిగిన తర్వాతే మానవ హక్కుల అవసరం ప్రపంచానికి అర్థమైంది. ఒక వ్యక్తి హక్కులు ఉల్లంఘించబడితే అది ఒక్కరికి జీవననష్టం కాదు, అది సమాజానికి నైతిక నష్టం, దేశానికిప్రతిష్టనష్టం, మానవతకు గాయం, అందుకే మానవ హక్కులను రక్షించడం ప్రభుత్వాల పనికాదు, ప్రతి మనిషి బాధ్యత. మన దేశంలో రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ సమాన హక్కులను కల్పించింది, అదివ్యక్తి స్వేచ్ఛ, వ్యక్తిత్వ వికాసం, విద్య, ఉపాధి, ఆస్తి, సంచారం, మతబంధం, భద్రత, చట్టపరమైన రక్షణ ఇవన్నీ ప్రతి పౌరుడి హక్కులు, కానీ హక్కులు ఉన్నంత మాత్రమే సరిపోదు, అవగాహన కూడా ఉండాలి. ఎందుకంటే అవగాహన లేని హక్కులు చేతిలో ఉన్నాలేనట్లే. హక్కులను రక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు చేసింది. మానవ హక్కుల సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి, కానీ సమాజం మార్చుకోవాలనే నైతికత లేకపోతే హక్కులు కేవలం కాగితాలపై మాత్రమే మిగిలిపోతాయి. ప్రత్యేకించి చిన్నారులు, మహిళలు, వృద్ధులు, కార్మికులు, దళితులు, గిరిజనులు, నిరుపేదలు, అణగారిన వర్గాలు, అశక్తులు ఇలా ఎంతోమంది హక్కుల అణచివేతకు గురవుతుంటారు. వీరి హక్కులు రక్షించడంలో సమాజం స్పందించకపోతే అభివృద్ధి అసాధ్యం అవుతుంది. పిల్లలపై హింస, బాల్య వివాహాలు, బాలకార్మికులు, విద్య లేకపోవడం ఇవి మానవ హక్కుల ఉల్లంఘనలు, మహిళలపై వేధింపులు, అసమాన వేతనాలు, అవకాశాల లోపం హక్కుల ఉల్లంఘనలు, వృద్ధుల నిర్లక్ష్యం, కార్మికుల దోపిడీ, కులమత రాజకీయాలు, ఆలోచన స్వేచ్ఛ అణచివేత, ఇవన్నీ మానవ హక్కులకు ఎదురయ్యే ప్రమాదాలు. ఎవరిమీదైనా వివక్ష చేయకుండా జీవించడం మానవత, వారి స్వేచ్ఛ, భావాలు, గౌరవం, కలలు, భావోద్వేగాలు కూడా మనలాంటివేననే భావన పెరగాలి. హక్కులను కేవలం మనకోసమే వినియోగించడం కాదు, ఇతరుల హక్కులను గౌరవించడం నేర్చుకున్నప్పుడే నిజమైన మనిషితనం పుడుతుంది. నా హక్కులు ఎంత ముఖ్యమో, మీ హక్కులు కూడా అంతే ముఖ్యమని మనసులో నిలిపినప్పుడే సమానత్వం సాధ్యమవుతుంది. మానవ హక్కులు సాకారం అయ్యే సమాజంలో ద్వేషం ఉండదు, హింస ఉండదు, దోపిడీ ఉండదు, ఇతరుల బాధను చూసి నిర్లక్ష్యం ఉండదు. పేద, ధనిక మధ్య గోడలుండవు, విద్య, వైద్యం, ఉపాధి, భద్రత అందరికీ చేరుతాయి. మనిషి మనిషిని గౌరవించే సంస్కృతి బలపడుతుంది. దేశం అభివృద్ధి చెందుతుంది, శాంతి పెరుగుతుంది, మానవత్వం వెలుగుతుంది. హక్కులను అర్థం చేసుకోవడం ప్రతి ఒక్కరి అవగాహనగా మారాలి, హక్కులను రక్షించడం మన కర్తవ్యంగా మారాలి, ఇతరుల హక్కులను కాపాడడం మన మానవత్వపు పరీక్షగా మారాలి, మానవ హక్కుల గురించి ప్రతి మనసులో అవగాహన కలిగితేనే సమాజం దయతో, న్యాయంతో, ప్రేమతో, శాంతితో, సమానత్వంతో నిండిన ఆధ్యాత్మిక శక్తిగా నిలుస్తుంది. ●

# విశ్వసనీయత కల్పించే బాధ్యత ఎవరిది?

బైరబోయిన వెంకటేశ్వర్లు

ఏ తల్లి అయిన తన కడుపున పుట్టిన పిల్లలందరినీ సమానంగా చూస్తుంది. కానీ భారతదేశం కడుపున పుట్టిన బిడ్డలకు సమాననైపుణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందుతుందా అంటే అది లేదనే చెప్పాలి. ఎందుకంటే ఉన్న వాళ్ల కడుపున పుడితే కార్పొరేట్, ఇంటర్నేషనల్ స్థాయిలో మధ్యతరగతి, పేదల కడుపున పుడితే సాధారణ ప్రవేట్, ప్రభుత్వ బడులలో విద్య, ఆసుపత్రులలోవైద్యం అందుతున్నాయి. ఆర్థిక అంతరాలను బట్టి అందే విద్య, వైద్యం తీరు మారుతుంది. కానీ ఫిన్లాండ్, డెన్మార్క్, స్వీడన్, కెనడా, నార్వే వంటి అత్యుత్తమ విద్య విధానం కలిగిన దేశాలు అందరికీ సమాన నాణ్యమైన విద్యఅందిస్తున్నాయి. ఈదేశాలలో అందిస్తున్న విద్యలో 98 శాతం బడులు ప్రభుత్వ అధీనంలో నడుస్తే మిగిలిన రెండుశాతం ప్రైవేట్ బడులు ప్రభుత్వ నిధుల ద్వారానే నడుస్తున్నాయి. అక్కడ పిల్లలందరికీ పట్టణ, గ్రామీణ, పేద, ధనిక అనే తేడాలేకుండా ఒకే రకమైన పాఠ్యాంశాలు, మౌలిక వసతులు కల్పిస్తూ పిల్లలందరికీ సమాన నైపుణ్యమైన విద్యను అందిస్తూ సమాన అవకాశాలు కల్పిస్తున్నాయి. ప్రజలకు కావలసిన సంక్షేమంలో కనీస అవసరాలు విద్య, వైద్యం కానీ మన దేశంలో అందే విద్య అంతరాన్ని బట్టి, సామాజిక ఆర్థిక పరిస్థితులను బట్టి మారుతుంది. ఏది నిర్మించాలన్నా దానికి పునాది బలంగా ఉండాలి. వ్యక్తిగత వికాసానికి, మనిషి ఎదుగుదలకుపునాది ప్రాథమిక విద్య. మన దేశంలో కార్పొరేట్, ప్రైవేట్‌తో పోలిస్తే ప్రభుత్వ బడులలో ప్రాథమిక విద్య బలహీనమవుతుంది అనడంలో సందేహం లేదు. ప్రభుత్వం అంటేనే ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు పాలించే నాయకులు, ప్రభుత్వాలు పథకాలను ప్రవేశపడితే ప్రభుత్వ ఉద్యోగులు వాటిని సక్రమంగా ప్రజలకు అందేలా చూస్తారు. దేశంలో అధికారంలో ఉన్న నాలుగు వేలకుపైగా శాసన సభ్యులు, 750కి పైగా లోక్‌సభ రాజ్యసభ సభ్యులు, వేలకు పైగా నామినేటెడ్ పదవుల్లోని సభ్యులు, ఇలా పాలక పక్షం ప్రతి పక్షం కలుపుకొని గల్లీ నుండి ఢిల్లీ వరకు లక్షలకు పైగా రాజకీయ నాయకుల ఆకాంక్ష ప్రజాసేవ ప్రజా సంక్షేమం. అలాగే కేంద్ర ప్రభుత్వంలో 50 లక్షలకు పైగా, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో పది లక్షలకు పైగా, ఇలా దేశ వ్యాప్తంగా కోటి మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు నిరంతరం ప్రజలకు సేవలు అందించడంలో విధులు నిర్వహిస్తుంటారు. వీరిలో ఎంతమంది తమ పిల్లలని ప్రభుత్వ బడులలో చదివిస్తున్నారు? ఎంతమంది ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలను ఉప్పయోగిస్తున్నారో ఆలోచిస్తే సమాధానాలు ఆశ్చర్యంకలిగిస్తాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బోధిస్తున్న చాలామంది ఉపాధ్యాయుల పిల్లలు కార్పొరేట్ స్కూల్లో చదువుతున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 21లక్షల విద్యార్థుల ఆర్థిక స్థితిగతులు పరిశీలిస్తే అర్థం అవుతుంది ఏ వర్గం వారికి ప్రభుత్వ పాఠశాలలు వేదికలవుతున్నాయో. ఏ రంగంలోనైన సాధించిన అంతిమ లక్ష్యాలనే ప్రామాణికంగా తీసుకుంటారు. దేశంలో ఉన్నతస్థాయి ఉద్యోగాలైనఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ లాంటి ఉద్యోగాలకు ఎంపిక అవుతున్న



వారిలో అలాగే ఇటీవలే తెలంగాణలో ఎంపికైన గ్రూప్ 1,2,3,4 ఉద్యోగులలో, ప్రతి సంవత్సరం ప్రభుత్వరంగ సంస్థల్లో, క్యాంపస్ రిక్రూట్మెంట్లో ఎంపికవుతున్నఇంజినీర్లు, డాక్టర్ సీట్లు సాధిస్తున్న వారిలో ఎంత మంది ప్రాథమిక విద్య ప్రభుత్వ బడులలో చదివి ఎంపికయ్యారో తెలిస్తే విద్యపై ప్రభుత్వ లక్ష్యాలు ఎంతవరకు గమ్యం చేరుతున్నాయో తెలుస్తుంది. బడి చదువులు బ్రతుకుదెరువు నేర్పాలి. బ్రతుకు తెరువు నేర్పని చదువులపై ప్రజల్లో నమ్మకం ఉండదు అనేది నిజం. ఒక గ్రామంలో విద్య, విద్యుత్, పంచాయతీరాజ్, వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ, ఆరోగ్య, ఇలా ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు విధులు నిర్వహిస్తుంటారు. ప్రజలకు అందేసేవలలో ఎవరి విధులు వారివే. ఇలా గ్రామంలో చిన్నపాటి మండల స్థాయిలో గ్రూప్ 1 2 3, జిల్లా స్థాయిలో ఐఏఎస్ ఐపీఎస్ వంటి అత్యున్నత స్థాయి ఉద్యోగులుంటారు. సమజంలో గౌరవ ప్రదమైన హోదాలో ఉన్న వీరు ప్రభుత్వ విద్య వైద్యాన్ని ప్రోత్సహిస్తే ప్రజల్లో బలమైన నమ్మకం కలుగుతుంది. రాష్ట్ర ఆదాయంలో మూడోవంతు ఆదాయాన్ని జీతాల రూపంలోతీసుకుంటున్న ఉద్యోగులు ప్రభుత్వ విద్య వైద్యంపై ప్రజల్లో విశ్వసనీయత కల్పించే బాధ్యత ఉందన్నది ఆలోచించాలి. ప్రజల్లో విశ్వసనీయత పెంచకుండా ప్రభుత్వాలు విద్య వైద్యంపై ఎన్ని నిధులు ఖర్చుపెట్టినా ప్రయోజనం లేదన్నదినిజం. 2025-26 సంవత్సరానికి గాను మన దేశం ప్రాథమిక విద్యకు 78,572 కోట్లు, ఉన్నత విద్యకు 50,078 కోట్లు బడ్జెట్లో కేటాయించింది. అలాగే తెలంగాణ ప్రభుత్వం 24 వేలా కోట్లు (రాష్ట్ర బడ్జెట్లో 8 శాతం) విద్యకు కేటాయించింది. మౌలిక వసతుల కల్పన, మధ్యాహ్న భోజనానికి, పుస్తకాలు, యూని ఫార్మ్కు నిధులను ఖర్చు చేస్తున్నాయి. మనం విద్యపై ఎన్ని నిధులు ఖర్చు పెట్టారన్నది ముఖ్యం కాదు నిధులతో పాటు మనం ప్రభుత్వ విద్యపై ప్రజల్లో ఎంత విశ్వాసం కల్పిస్తున్నామన్నది కూడా ముఖ్యం. ఈ విశ్వసనీయత కల్పించే బాధ్యత మొదటగా రాజకీయ నాయకుల, ప్రభుత్వం ఉద్యోగుల అందరి మీద ఉన్నదని గమనించాలి. ఒక జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని విభాగాలకు అధికార అధిపతి. ఇలాంటి స్థాయి అధికారి తమ పిల్లలను ప్రభుత్వ స్కూల్లో చదివిస్తే తమ దిగువ స్థాయి ఉద్యోగులకు, ప్రజలకు ప్రభుత్వ విద్యపై నమ్మకం కలిగించిన అలాగే సామాజిక ఆర్థిక అంతరాలను తొలగిస్తూ సమానత్వ భావాన్ని కల్పిస్తూ ప్రభుత్వ బడులను ప్రోత్సహించిన వారవుతారు. వైద్యం పరంగా నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులుప్రభుత్వ సేవలు సౌకర్యాలు వాడుకున్నప్పుడే ప్రజలకు వాటిపై నమ్మకం కలుగుతుంది. ఉన్నతస్థాయి ఉద్యోగులు ప్రభుత్వ సౌక ర్యాలను వాడుకోవడంవల్ల ప్రజల్లో అసమానతలు తొలగిపోయి ప్రభుత్వఆసుపత్రులపై విశ్వసనీయత పెరుగుతుంది. ఏ పాలకులు ప్రజా సంక్షేమం కోసం సొంత ధనాన్ని ఖర్చుపెట్టారు. ఆదాయం మొత్తం ప్రజలపన్నుల ద్వారా వచ్చేవే. ప్రజాధనంపై అజమాయిషీ వహించిపాలన నిర్వహించే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను నడిపేనాయకులు, ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే ధనాన్ని జీతంగా తీసుకునే ప్రభుత్వఉద్యోగులు ప్రభుత్వం సంక్షేమ రూపంలో అందిస్తున్న పథకాలు విద్య, వైద్యంపై ప్రజల్లో విశ్వవసనీయతపెంచడంలో ముందువరసలో ఉండాలని ఆలోచించాలి. అప్పుడే ప్రభుత్వం ఖర్చుపెట్టే నిధులకి సార్థకత దక్కుతుంది. ●

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)



# శబరిమల ఆలయం చోరీ కేసు

## మరో ఇద్దరి అరెస్టు - రిమాండ్ రిపోర్ట్‌లో కీలక విషయాలు

**కొచ్చిన్, డిసెంబరు 22:** శబరిమల ఆలయం బంగారం చోరీ కేసులో సిట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టిని అరెస్టు చేసిన సిట్ పోలీసులు, తాజాగా చెన్నైకి చెందిన స్మార్ట్ క్రియేషన్స్ సిఇఓ పంకజ్ భండారి, బళ్లారికి చెందిన ఆభరణాల వ్యాపారి గోవర్దన్‌లను అరెస్ట్ చేసింది. కోలాం విజిలెన్స్ కోర్టులో నిందితులను హాజరుపరచగా, రిమాండ్‌కు తరలించారు. సిట్ పోలీసుల రిమాండ్ రిపోర్టులో శబరిమల ఆలయానికి చెందిన బంగారు దొంగతనం కేసులో నిందితుల ప్రమేయం, వారి ముఠా నెట్‌వర్క్‌కు సంబంధించిన కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదిక ప్రకారం చెన్నై కేంద్రంగా పనిచేస్తున్న స్మార్ట్ క్రియేషన్స్ సంస్థ సిఇఓ పంకజ్ భండారి, బళ్లారికి చెందిన ఆభరణాల వ్యాపారి గోవర్దన్ ఈ దొంగతనంలో కీలక పాత్ర పోషించినట్లు తేలింది. కోలాం విజిలెన్స్ కోర్టులో సిట్ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులో ఈ ఇద్దరూ ప్రధాన నిందితులకు సహకరించి నేరాన్ని దాచిపెట్టేందుకు తప్పుడు సాక్ష్యాలు ఇచ్చినట్లు పేర్కొంది. విచారణలో సేకరించిన ఆధారాల ఆధారంగా వీరిద్దరినీ అరెస్టు చేసినట్లు సిట్ వెల్లడించింది. ఈ కేసుకు అంతర్‌రాష్ట్ర సంబంధాలు ఉన్నాయని కూడా దర్యాప్తులో తేలింది. శబరిమల ఆలయ ద్వారపు ఫ్రేమ్, ద్వార పాలకుల విగ్రహాలపై ఉన్న బంగారు పూత పలకలను మరమ్మతుల పేరిట చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్‌కు తరలించినట్లు సిట్ గుర్తించింది. అక్కడి నుంచి బంగారాన్ని వేరు చేసి, దాని ఒక భాగాన్ని బళ్లారి ఆభరణాల వ్యాపారికి విక్రయించినట్లు ఆధారాలు లభించాయి. ఇప్పటికే సిట్ బళ్లారి ఆభరణాల దుకాణం నుంచి సుమారు 400 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకుంది. ఇది దొంగతనంలో భాగమేనని అధికారులు చెబుతున్నారు. మిగిలిన బంగారాన్ని దాని ఆధ్యాత్మిక విలువ కారణంగా అధిక ధరకు విక్రయించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. దర్యాప్తు సమయంలో గోవర్దన్, ప్రధాన నిందితుడు ఉన్నికృష్ణన్ పొట్టి, పంకజ్ భండారి మధ్యవర్తిగా వ్యవహరించినట్లు సిట్ గుర్తించింది. ఆలయానికి చెందిన బంగారు పూత పలకల నుంచి సేకరించిన బంగారంలో సుమారు 100 గ్రాములను మరమ్మతుల పారితోషికం పేరిట స్మార్ట్ క్రియేషన్స్‌కు ఇచ్చినట్లు సమాచారం. ఆ బంగారం శబరిమలదేనని భండారికి తెలుసుననిసిట్ తేల్చింది.

## దేశం వీడింది భయపడి కాదు..

# మారణహోమం ఆపడానికే

## : బంగ్లా మాజీ పిఎం హసీనా



ఢాకా, డిసెంబరు 22: బంగ్లాదేశ్‌లో కొనసాగుతోన్న ఉద్రిక్తతలపై ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనా స్పందించారు. గత యేడాది దేశంలో జరిగిన మారణహోమాన్ని ఆపడానికే తాను దేశం వీడి భారత్‌కు వచ్చానని.. భయపడి కాదన్నారు. అయినప్పటికీ ఆ దేశంలో ఉద్రిక్తతలు చల్లారట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు. యూనస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బంగ్లాలో హింస పెరిగిపోయిందని.. ప్రభుత్వం బలహీనంగా మారిపోయిందని విమర్శించారు. అక్కడ చట్టాలు ఏమీ అమల్లో లేవని.. దేశంలో పాలన సరిగ్గా లేకపోతే అంతర్జాతీయంగా బంగ్లాదేశ్ పేరు దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. అల్లర్లలో 25 యేళ్ల దీపూచంద్రదాస్ అనే మైనారిటీ యువకుడిని ఆందోళనకారులు దారుణంగా కొట్టి చంపి, నిప్పంటించడంపై హసీనా ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో మైనారిటీల భద్రతను కాపాడడంలో తాత్కాలిక ప్రభుత్వం విఫలమైందని ఈ ఘటనతో స్పష్టమైందని అన్నారు. యూనస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే భారత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటోందని.. కానీ పైకి మాత్రం భారత్‌తో స్నేహం కోరుకుంటున్నట్లు బూటకపు మాటలు చెబుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ఎన్ని తాత్కాలిక ప్రభుత్వాలు వచ్చినా భారత్–బంగ్లా మధ్య ఉన్న బంధాన్ని బలహీనపరచలేవన్నారు. యూనస్‌కు అండగా ఉన్న తీవ్రవాదులు దేశ ప్రజల మధ్య వైరాన్ని సృష్టిస్తున్నారని.. వారే తన కుటుంబాన్ని, తనను ప్రాణాల కోసం పారిపోయేలా చేశారని హసీనా ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన ప్రభుత్వం దౌత్య కార్యకలాపాలను రక్షిస్తుందని.. వాటిని దెబ్బతీసే వారిపై చర్యలు తీసుకుంటుందన్నారు. కానీ అందుకు భిన్నంగా యూనస్ ప్రభుత్వం గూండాలకు మద్దతిస్తూ.. వారిని దేశ భక్తులుగా అభివర్ణిస్తోందని మండిపడ్డారు. తమ ప్రభుత్వ పాలనలో తీవ్రవాదులుగా గుర్తించి జైలులో పెట్టిన వారిని యూనస్ ప్రభుత్వం విడుదల చేసి, ప్రజా జీవితంలోకి అనుమతించిందని.. అందువల్లే బంగ్లాలో అల్లర్లు తీవ్రమవుతున్నాయన్నారు

# 27న సిడబ్ల్యూసి భేటీ

## - ఉపాధి హామీ, పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిస్థితులే ప్రధాన అజెండా



**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** కాంగ్రెస్ పార్టీ అత్యున్నత నిర్ణయాత్మక విభాగం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమావేశం ఈ నెల 27న ఢిల్లీలోని ఎఐసిసి కార్యాలయంలో నిర్వహించనుంది. ఈ మేరకు సిడబ్ల్యుసి సభ్యులకు ఎఐసిసి సమాచారం అందించింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ) రద్దు చేసి, ఆ స్థానంలో విబి జి రామ్‌జి పథకాన్ని తీసుకువస్తున్న ప్రభుత్వ నిర్ణయంపై, ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించడమే అజెండాగా ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. బీహార్ ఎన్నికల్లో ఓటమి తర్వాత జరుగుతున్న మొదటి సిడబ్ల్యుసి సమావేశం కావడం వల్ల దీనికి ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. అంతేకాదు, 2026లో జరగనున్న అసోం, తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, బంగాల్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ అనుసరించే వ్యూహంపై సిడబ్ల్యుసి సమావేశంలో చర్చించే అవకాశం ఉందని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. సిడబ్ల్యుసి సమావేశంలో ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎ రద్దు అంశంతో పాటు, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై కూడా సమాలోచనలు చేయనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి మోడీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ దేశవ్యాప్త ఆందోళన చేపట్టే అంశాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ పరిశీలిస్తోందని సీనియర్ నాయకుడొకరు తెలిపారు.

# బిజెపికే అత్యధిక విరాళాలు

## 2024-25లో రూ.6654కోట్ల డొనేషన్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** భారతీయ జనతా పార్టీకి గత ఆర్థిక సంవత్సరంలో భారీ మొత్తంలో విరాళాలు సమకూరాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.6,654 కోట్లు ఆ పార్టీకి విరాళంగా అందినట్లు తెలుస్తోంది. సభ్యత్వం రికార్డుల ఆధారంగా ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా బీజేపీ నిలిచింది. లోక్‌సభ ఎన్నికలు జరిగిన సంవత్సరంలో ఆ పార్టీకి గత ఏడాదితో పోలిస్తే 68 శాతం విరాళాలు పెరిగినట్లు ఎన్నికల సంఘం రిపోర్టులో తెలిసింది. ఈనెల 8వ తేదీన ఆ నివేదికను సమర్పించారు. ప్రస్తుతం ఈసీ వెబ్‌సైట్‌లో ఆ రిపోర్టు ఉన్నది. 20 వేల కన్నా ఎక్కువ విరాళం అందుకున్న పార్టీ వివరాలు మాత్రమే ఆ వెబ్‌సైట్‌లో వెల్లడించారు. ఆ నివేదిక ప్రకారం ఏప్రిల్ 1, 2024 నుంచి మార్చి 30, 2025 వరకు విరాళాలు ముట్టినట్లు తెలుస్తోంది. ఈ సమయంలోనే దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలతో పాటు అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఏపీ, ఒడిశా, జమ్మూకశ్మీర్, హర్యానా, జార్ఖండ్, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించారు. 2023-2024 ఆర్థిక సంవత్సరంలో బీజేపీకి 3,967 కోట్లు విరాళంగా అందాయి. అయితే ఈసారి మాత్రం ఆ విరాళాలు 68 శాతం పెరిగినట్లు రిపోర్టులో తెలిపారు. బీజేపీకి వచ్చిన డోనేషన్లలో సుమారు 40 శాతం విరాళాలు ఎలక్టోరల్ ట్రస్టుల నుంచి వచ్చినట్లు తేల్చారు. ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.2180 కోట్ల విరాళం అందజేయగా, ప్రోగ్రెసివ్ ఎలక్టోరల్ ట్రస్ట్ రూ.757 కోట్లు, న్యూ డెమోక్రాటిక్ ఎలక్టోరల్ ట్రస్టు 150 కోట్లు డోనేట్ చేశాయి. ఇక ఇతర ట్రస్టుల నుంచి సుమారు రూ.3112.5 కోట్లు బీజేపీకి విరాళంగా వచ్చినట్లు తెలిసింది. సీరం ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఇండియా సుమారు వంద కోట్లు విరాళం ఇచ్చింది. రుంగ్తా సన్స్ ప్రైవేటు సంస్థ 95 కోట్లు, వేదాంత 67 కోట్లు, మాక్రోటెక్ డెవలపర్స్ 65 కోట్ల, బజాజ్ గ్రూపు కంపెనీలు 65 కోట్ల, డిరైవ్ ఇన్వెస్టిమెంట్స్ సుమారు 50 కోట్లు విరాళం ఇచ్చాయి. మలాబార్ గోల్డ్ 10 కోట్లు, కళ్యాణ్ జ్వులర్స్ 15 కోట్లు, హీరో గ్రూపు 23 కోట్లు, దిలీప్ బిల్డ్‌ఇకాన్ గ్రూపు 29 కోట్లు, ఐటీసీ లిమిటెడ్ 35 కోట్లు, వేవ్ ఇండస్ట్రీస్ 6 కోట్లు, జిరోదా ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ 1.5 కోట్లు విరాళం అందజేశాయి. బీజేపీ నేతలు కూడా ఆ పార్టీకి భారీగా విరాళాలు అందజేశారు.

అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ 3 లక్షలు, మంత్రి పీయూష్ హజారికా 2.75 లక్షలు, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ లక్ష, ఒడిశా సీఎం మోహన్ చరన్ మాజీ 5 లక్షలు, ఇండోర్ మేయర్ భార్గవ లక్ష, ఆకాశ్ విజయవర్గియా లక్ష రూపాయాలు విరాళం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీకి మాత్రం భారీగా విరాళాలు తగ్గాయి. ఆ పార్టీకి 522.13 కోట్లు మాత్రమే విరాళాల రూపంలో వచ్చాయి. 2023-24 సీజన్‌లో 1129 కోట్లు అందుకున్న కాంగ్రెస్ పార్టీకి గత ఏడాది 43 శాతం తక్కువగా విరాళాలు అందాయి.

## భారత్ ముమ్మాటికీ హిందూ దేశమే..

## రాజ్యాంగ సవరణ అవసరంలేదు..

### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్



**కోల్‌కత్తా, డిసెంబరు 22:** సూర్యుడు తూర్పున ఉదయిస్తాడనేదానికి రాజ్యాంగం నుంచి ప్రత్యేకంగా ఆమోదం అవసరమాఅలాగే భారత్ హిందూ రాష్ట్రం అన్నది కూడా అంతే సత్యమని ఆరెస్సెస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్) చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. కోల్‌కతాలో జరిగిన ఒక సదస్సులో ఆయన మాట్లాడుతూ హిందూ రాష్ట్రం అనే భావనపై తన అభిప్రాయాలను ఆయన స్పష్టంగా వివరించారు. భారత్‌ను హిందూ రాష్ట్రంగా ప్రకటించేందుకు పార్లమెంటు రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం లేదని భగవత్ పేర్కొన్నారు. ఎవరు ఈ దేశాన్ని మాతృభూమిగా భావిస్తారో, ఎవరు ఇక్కడి సంస్కృతిని గౌరవిస్తారో అప్పటి వరకు భారత్ హిందూ రాష్ట్రమే. రాజ్యాంగంలో ఆ పదాన్ని చేర్చినా, చేర్చకపోయినా మాకు అది ముఖ్యం కాదు. ఎందుకంటే ఇది ఒక సత్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే, పుట్టుకతో వచ్చే కుల వ్యవస్థ హిందుత్వ లక్షణం కాదని ఆయన గుర్తుచేశారు. సంఘ్ ముస్లిం వ్యతిరేక సంస్థ అనే ప్రచారాన్ని భగవత్ కొట్టిపారేశారు. ఆర్‌ఎస్‌ఎస్ పారదర్శకమైన సంస్థ. మాపై మీకు అనుమానం ఉంటే ఎప్పుడైనా వచ్చి చూడవచ్చు. మేము కేవలం హిందువులను సంఘటితం చేస్తాం, అంతమాత్రాన మేము ముస్లింలకు వ్యతిరేకం కాదని వివరించారు. హిందుత్వం అనేది ఒక సంకుచిత మతపరమైన గుర్తింపు కాదని, అది ఒక జీవన విధానమని ఆయన పునరుద్ఘాటించారు. బంగ్లాదేశ్‌లో మైనారిటీలైన హిందువులపై జరుగుతున్న దాడుల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. హిందువులకు ఉన్న ఏకైక దేశం భారత్ మాత్రమే. బంగ్లాదేశ్‌లోని హిందువులు తమ రక్షణ కోసం ఐక్యంగా ఉండాలి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులంతా వారికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. సహజీవన వ్యవస్థపై స్పందిస్తూ అది బాధ్యత నుంచి తప్పించుకోవడమేనని విమర్శించారు. వివాహ వ్యవస్థ అనేది కేవలం శారీరక తృప్తి కోసం మాత్రమే కాదని, అది సమాజానికి మూలమని చెప్పారు. దేశ జనాభాను సరిగ్గా నిర్వహించలేకపోయామని, 50 ఏళ్ల ప్రొజెక్షన్‌తో ప్రభుత్వం ఒక విధానాన్ని తీసుకురావాలని సూచించారు. డాక్టర్లు, నిపుణుల సలహా మేరకు ముగ్గురు పిల్లలు ఉంటే కుటుంబంలో అహం తగ్గుతుందని, ఆరోగ్యం బాగుంటుందని తనకు తెలిసిందని భగవత్ పేర్కొన్నారు.



## ఆపరేషన్ సిందూర్‌లో మనకు దైవిక సాయమే అందింది!

### పాక్ సిడిఎస్ ఆసిమ్ మునీర్

**ఇస్లామాబాద్, డిసెంబరు 22:** ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణ గురించి పాకిస్థాన్ త్రివిధ దళాల అధిపతి, ఫీల్డ్ మార్షల్ అసీమ్ మునీర్ మాట్లాడుతూ భారత్‌తో జరిగిన సైనిక ఘర్షణలో తమకు దేవుడు నుంచి మంచి సహాయం అందిందని వ్యాఖ్యానించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాకిస్థాన్ , పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి అనంతరం ఇరు దేశాల మధ్య ఘర్షణ జరిగింది. నాలుగు రోజుల పాటు కొనసాగిన ఉద్రిక్తతలు చివరకు కాల్పుల విరమణ ఒప్పందంతో తగ్గుముఖం పట్టిన సంగతి తెలిసిందే. ఇస్లామాబాద్‌లో నాలుగు రోజుల పాటు జరిగే నేషనల్ ఉలేమా కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న జనరల్ అసీమ్ మునీర్ అఫ్గనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వాన్ని ఉద్దేశించికూడా వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. పాకిస్థాన్ లేదా తెహ్రీక్‌ఇతాలిబన్ పాకిస్థాన్‌లలో ఎవరినో ఒకరిని ఎంచుకోవాలని తాలిబన్లను హెచ్చరించారు. దేశంలోకి చొరబడుతోన్న ఉగ్రవాదులలో ఎక్కువ మంది అఫ్గన్ జాతీయులేనని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో మునీర్ ఖురాన్‌లోని కొన్ని వాక్యాలను పఠిస్తూ భారత్‌తో జరిగిన సైనిక సంఘర్షణ గురించి ప్రస్తావించారు. పాకిస్థాన్ సైన్యం భారత్‌తో పోరాడుతున్నప్పుడు దేవుడి సాయం పొందిందని పాక్ డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ మునీర్ అన్నారు. మేము దానిని అనుభవించాం అని మునీర్ అన్నారు.

పాకిస్థాన్ ఏర్పాటును 1,400 సంవత్సరాల కిందట అరబ్ ప్రాంతంలో (నేటి సౌదీ అరేబియా) ప్రవక్త స్థాపించిన రాజ్యంతో మునీర్ పోల్చారు. ప్రపంచంలో 57 ఇస్లామిక్ దేశాలు ఉన్నాయని, వాటిలో హరమైన్ షరీఫైన్(మక్కా, మదీనా) సంరక్షకులుగా ఉండటం దేవుడు మాకు ఇచ్చిన గౌరవమని పాక్ త్రివిధ దళాధిపతి పేర్కొన్నారు. టీటీపీ లోకి వస్తున్న వారిలో 70 శాతం మంది అఫ్గన్ జాతీయులేనని ఆయన ఆరోపించారు.

అఫ్గనిస్థాన్ మన పాకిస్థానీ పిల్లల రక్తాన్ని చిందించడం లేదా అని అతడు ప్రశ్నించారు. ఈ క్రమంలో పాకిస్థాన్ లేదా టీటీపీలో ఎవరో ఒకరిని తాలిబన్లు ఎంచుకోవాలని ఆయన పునరుద్ఘాటించారు.

## శబరిమల ఎయిర్‌పోర్టు నిర్మాణానికి బ్రేక్

### - భూసేకరణ నోటిఫికేషన్ రద్దు - కేరళ ప్రభుత్వంపై హైకోర్టు ఫైర్

**తిరువనంతపురం, డిసెంబరు 22:** శబరిమల గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. భూసేకరణ కోసం కేరళ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను హైకోర్టు రద్దు చేసింది. అలాగే, సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ (ఎస్ఐఎ), నిపుణుల కమిటీ నివేదికల్లోనూ స్పష్టత లేదని పేర్కొంది. చట్టంలోని నిబంధనలను అతిక్రమించి అవసరానికి మించి భూసేకరణ చేస్తున్నట్లు గుర్తించిన హైకోర్టు, ఆ ప్రక్రియను రద్దు చేసింది. ఈ మేరకు జస్టిస్ జయచంద్రన్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశాలిచ్చింది. తిరువల్లకు చెందిన అయానా చారిటబుల్ సొసైటీ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ మేరకు తీర్పును వెలువరించింది. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అంత భూమి ఎందుకని.. విచారణ సందర్భంగా కోర్టు ప్రశ్నించింది.

భూసేకరణ చట్టం 2013 ప్రకారం ప్రాజెక్టుకు అవసరమైన కనిష్ట భూమిని మాత్రమే సేకరించాలని కోర్టు తెలిపింది. ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం కేరళ ప్రభుత్వం.. 2,570 ఎకరాలు సేకరించాలని భావించగా.. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం భారీ విమానాలైన బోయింగ్ 777 వంటి వాటి కోసం 1,200 ఎకరాలు సరిపోతాయని పేర్కొంది. ప్రస్తుత నోటిఫికేషన్ రద్దు కావడంతో.. కేరళ ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను మళ్లీ ప్రారంభించాల్సిన పరిస్థితి నెలకొంది. విమానాశ్రయ ప్రాజెక్టు మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## హెచ్1బి వీసాదారులకు మరిన్ని చిక్కులు

# అపాయింట్‌మెంట్లు రీషెడ్యూల్

### వెట్టింగ్ పాలసీ, క్రిస్మస్ సెలవులతోనే వాయిదా

### అమెరికా కాన్సులేట్ అధికార ప్రతినిధి స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** హెచ్1బి వీసాదారులకు మరిన్ని చిక్కులు వచ్చాయి. సోషల్ మీడియా వెట్టింగ్ పాలసీ, క్రిస్మస్ సెలవుల కారణంగా డిసెంబర్ 15 నుంచి 26 మధ్య అపాయింట్‌మెంట్లను వాయిదా పడ్డాయి. ఈ మేరకు అమెరికా కాన్సులర్ రీషెడ్యూల్ చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో అమెరికా వర్క్ పర్మిట్ల రెన్యువల్ కోసం ఇండియాకు వచ్చిన హెచ్1బీ వీసాదారులకు ఊహించని షాక్ తగిలింది. అపాయింట్‌మెంట్ తేదీ ముందే ఖరారు కావడంతో భారత్‌కు వచ్చిన రెండు మూడు రోజుల్లోనే పనైపోతే వెళ్లి పోదామని అనుకున్నారు. కానీ, వారి అపాయింట్‌మెంట్లు మార్చికి వాయిదా పడ్డాయి. వందలాది మంది భారత్‌లో చిక్కుకుపోవడంతో ఇమ్మిగ్రేషన్ లాయర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అపాయింట్‌మెంట్స్ రీషెడ్యూల్‌పై అమెరికా రాయబార కార్యాలయం అధికార ప్రతినిధి స్పందిస్తూ.. ఇప్పటికే స్టూడెంట్, ఎక్స్ఛేంజ్ వీసాదారులకు సంబంధించి ఎఫ్, ఎం, జే వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా అకౌంట్లను విదేశాంగశాఖ పరిశీలిస్తోందని చెప్పారు. తాజాగా, హెచ్1బి, హెచ్4 దరఖాస్తుదారులను కూడా ఇందులో చేర్చారని ఆయన పేర్కొన్నారు.

## సంక్షిప్తంగా..

### బంగ్లాదేశ్‌లో మరో విద్యార్థి నాయకుడిపై హత్యాయత్నం



**ఢాకా, డిసెంబర్ 22:** భారత వ్యతిరేకి, ఇంకిలాబ్ మోంచో నేత షరీఫ్ ఉస్మాన్ హాదీ హత్యతో బంగ్లాదేశ్‌లో హింసాత్మక ఆందోళనలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ మరో విద్యార్థి నాయకుడిపై హత్యాయత్నం జరగడం కలకలం రేపుతోంది. బంగ్లాదేశ్ నేషనల్ సిటిజన్ పార్టీ సీనియర్ నేత మోతాలెబ్ సికదార్‌పై గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరిపారు. సోమవారం ఉదయం ఖులానా పట్టణంలోని సికదార్ నివాసం వద్దే ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనలో సికదార్ తల్లోకి తూటా దూసుకెళ్లడంతో ఎడమవైపు తీవ్ర గాయమైంది. అతడి మద్దతుదారులు వెంటనే ఆసుపత్రికి తరలించారు.

### కారుబాంబు దాడిలో రష్యా సైనిక జనరల్ మృతి

**మాస్కో, డిసెంబరు 22:** మాస్కోలో జరిగిన కారు బాంబు దాడిలో కీలక రష్యా సైనిక జనరల్ ఒకరు మృతి చెందారు. ఈ విషయాన్ని రష్యా దర్యాప్తు సంస్థ వెల్లడించింది. రష్యా సాయుధ దళాల జనరల్ స్టాఫ్‌కు చెందిన ఆపరేషనల్ ట్రైనింగ్ డైరెక్టర్ అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ఫనిల్ సర్వరోవ్, బాంబు దాడి ఘటనలో తీవ్ర గాయాలు కావడంతో మరణించినట్లు ఆ సంస్థ తెలిపింది. ఆయన కారు కింద అమర్చిన పరికరం పేలడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. అపార్టుమెంట్ దగ్గర కారు పార్కింగ్ ప్రాంతంలో జరిగిన ఈ దాడి వెనుక ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ హస్తం ఉన్నట్లు రష్యా అధికారులు అనుమానిస్తున్నారు. ఆ దిశగా అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. గత మూడేళ్లుగా రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం కొనసాగుతోంది. ఈ యుద్ధాన్ని ఆపేందుకు వివిధ దేశాలు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఉద్రిక్తతలు మాత్రం తగ్గడం లేదు.

### సాంకేతిక లోపం: తిరిగి వచ్చిన ఎయిరిండియా విమానం




**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** గగనతలంలో ఎయిరిండియా విమానానికి అత్యవసర పరిస్థితి ఎదురైంది. సాంకేతికలోపం కారణంగా ఇంజిన్ ఆయిల్ ప్రెజర్ జీరోకి పడిపోయింది. ఢిల్లీ నుంచి ముంబయికి బయల్దేరిన విమానం టేకాఫ్ అయిన వెంటనే పైల్ ఈ లోపాన్ని గుర్తించారు. ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సోమవారం ఉదయం 3.20 గంటల సమయంలో ఎయిరిండియా బోయింగ్ విమానం టేకాఫ్ అయింది. ఆ వెంటనే కుడిపైవే ఇంజిన్ ఆయిల్ ప్రెజర్ అసాధారణంగా తగ్గిపోవడాన్ని పైలట్ గుర్తించారు. తర్వాత అది జీరోకు పడిపోయింది. దాంతో అప్రమత్తమైన పైలట్ విమానాన్ని వెనక్కి మళ్లించారు. టేకాఫ్ అయినచోటే సురక్షితంగా ల్యాండ్ చేశారు.

### విజయోత్సవ ర్యాలీలో మంటలు - పలువురికి తీవ్ర గాయాలు



**పూణె, డిసెంబరు 22:** మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల విజయోత్సవ ఊరేగింపులో మంటలు చెలరేగాయి. దీంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. గెలిచిన అభ్యర్థులతో సహా పలువురికి కాలిన గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. మహారాష్ట్రలోని పూణే జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జెజురి మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో గెలిచిన ఎన్సీపీ కౌన్సిలర్లు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులతో కలిసి ఆశీర్వాదం కోసం ఖండోబా ఆలయానికి వెళ్లారు. కాగా, ఆలయం ఉన్న కోట ముందు కొందరు మహిళలు సాంప్రదాయ జ్యోతులు వెలిగించారు. కోటపై ఉన్న కొందరు యువకులు స్ప్రేలతో రంగులు చల్లారు. అయితే వెలుగుతున్న జ్యోతులపై ఆ రంగులు పడటంతో మంటలు చెలరేగాయి.

### మహారాష్ట్ర మాజీ మంత్రి మాణిక్‌రావ్‌కు శిక్ష నిలిపివేత

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** మహారాష్ట్ర మాజీ మంత్రి, ఎన్‌సిపి ఎమ్మెల్యే మాణిక్‌రావ్ కోకటేకు సుప్రీంకోర్టులో పాక్షిక ఊరట లభించింది. మోసం, అవినీతి కేసులో కోకటేకు విధించిన శిక్షను నిలిపివేసింది. తర్వాత ఆయన మహారాష్ట్ర అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా అనర్హత వేటు నుంచి కూడా ఊరట లభించినట్టయింది. ఈ యేడాది ఫిబ్రవరిలో ట్రయల్ కోర్టు తనను దోషిగా నిర్ధారిస్తూ ఇచ్చిన తీర్పును కోకటే సుప్రీకోర్టులో సవాల్ చేశారు. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన వెకేషన్ బెంచ్ మాజీ మంత్రి మాణిక్‌రావ్ కోకటే శిక్షను నిలిపివేస్తూ పాక్షిక ఊరట కల్పించింది.

## స్టార్‌లింక్‌కు 'మిల్లీమీటర్' గండం - రష్యా అన్నంత పని చేస్తుందా?

**మాస్కో, డిసెంబరు 22:** అంతరిక్ష రంగంలో పశ్చిమ దేశాల ఆధిపత్యాన్ని అడ్డుకోవాలని చూస్తోన్న రష్యా.. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన 'స్టార్‌లింక్' ఉపగ్రహాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. కక్ష్యలోనే ఈ ఉపగ్రహాలను పేల్చే విధంగా సరికొత్త యాంటీ–శాటిలైట్ ఆయుధాన్ని అభివృద్ధి చేస్తోందని పశ్చిమ దేశాల నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. ఈ సందేహాలు నిజమైతే మాత్రం అంతరిక్ష రంగానికి పెను ముప్పు పొంచి ఉందని హెచ్చరిస్తున్నాయి. ఈ వ్యవహారంపై నాటో, పశ్చిమ దేశాల ఇంటెలిజెన్స్ వర్గాల అధ్యయనాలను ఆధారంగా చేసుకుని అసోసియేటెడ్ ప్రెస్ కథనం రాసింది. దీంతో రష్యా యాంటీ–శాటిలైట్ ఆయుధాన్ని సంబంధించి కీలక విషయాలు బయటికొచ్చాయి. రష్యా అభివృద్ధి చేస్తోన్న ఈ ఆయుధాన్ని 'జోన్–ఎఫెక్ట్'గా పేర్కొంటున్నారు. అంటే ఒక ఉపగ్రహాన్ని మాత్రమే కాకుండా.. కక్ష్యలో ఎక్కువ భాగాన్ని లక్ష్యంగా చేసుకోవడమే దీని ఉద్దేశం. ఒకేసారి వేల సంఖ్యలో పెల్లెట్లను కక్ష్యలోకి పంపించి అనేక స్టార్‌లింక్ ఉపగ్రహాలను కూల్చేసే విధంగా దీన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం.




**'మిల్లీమీటర్'తో భారీ ముప్పు:** ఈ పెల్లెట్లు చాలా చిన్నగా, మిల్లీమీటర్ పరిమాణంలో మాత్రమే ఉంటాయని నిఘా వర్గాలు తమ అధ్యయనంలో పేర్కొన్నాయి. వీటిని భూమ్మీద గానీ.. అంతరిక్షంలో గానీ గుర్తించడం కష్టతరమని తెలిపాయి. వీటిని ట్రాక్ చేసే అవకాశం లేకపోవడంతో ముప్పును ముందే పసిగట్టలేమని అంచనా వేశాయి. అయితే, వీటితో ప్రమాదం మాత్రం తీవ్రంగానే ఉంటుందని హెచ్చరించాయి. ఇలాంటి చిన్న పరిమాణంలో ఉండే శకలం కారణంగా ఇటీవల చైనా చెందిన ఓ వ్యోమనౌక దెబ్బతింది. దీంతో భూమ్మీదకు రావాల్సిన ముగ్గురు వ్యోమగాములు అంతరిక్షంలోనే చిక్కుకుపోయారు. అంతేకాదు.. ఒకవేళ రష్యా ఈ దాడికి పాల్పడితే కక్ష్యలోని ఇతర వ్యవస్థలకూ ప్రమాదం వాటల్లే అవకాశం ఉంది. దాడి తర్వాత పెల్లెట్లు, ఉపగ్రహ శకలాలు భూమి దిశగా కిందకు జారుతాయి. ప్రస్తుతం ఈ స్టార్‌లింక్ ఉపగ్రహాలు భూమికి 550 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న కక్ష్యలో ప్రయాణిస్తున్నాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం, చైనా అంతరిక్ష కేంద్రం దీని కంటే తక్కువ ఎత్తులో ఉండే కక్ష్యలో తిరుగుతున్నాయి. ఒకవేళ శకలాలు కిందకు పడే సమయంలో వీటిని ఢీకొనే ప్రమాదం ఉందని నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. **స్టార్‌లింకే ఎందుకు..?:** స్టార్‌లింక్ ఉపగ్రహాలను రష్యా తమ దేశానికి తీవ్ర ముప్పుగా పరిగణిస్తోంది. యుద్ధంలో ఉక్రెయిన్ నిలదొక్కుకునేందుకు అవి సహకరిస్తున్నట్లు అనుమానిస్తోంది.

23-12Pg6exHMNWJQE.qxd:23-12Pg6exHMNWJQE.qxd 1/1/02 6:07 AM Page 1





కుప్పంలో పరిశ్రమల ఏర్పాటు స్థలాలు పరిశీలిస్తున్న ఎపిఐఐసి ఎండి

## కుప్పంలో పరిశ్రమల నిర్మాణాలు వేగవంతం చేయాలి


**- ఎపిఐఐసి ఎండి అభిషిక్త్ కిషోర్**

**- క్షేత్రస్థాయిలో పర్యటన.. ఎంఎస్ఎంఇ పార్కు పరిశీలన**

కుప్పం, డిసెంబరు 22 ప్రభాతవార్త: కుప్పం నియోజకవర్గంలో జరుగుతున్న పరిశ్రమల నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎపిఐఐసి మేనేజింగ్ డైరెక్టర్ అభిషిక్త్ కిషోర్ సూచించారు. సిఎ ం చంద్రబాబునాయుడు ఆదేశాలతో సోమవారం ఆయన కుప్పంలో పర్యటించారు. ఈసందర్భంగా పొగురుపల్లి వద్దసుమారు 35 ఎకరాల్లో ఏర్పాటైన ఎంఎస్ఎంఇ పార్కును ప్రభుత్వ విప్, కడ పిఎసి ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, కడ పి.డి. వికాస్ మర్మత్, ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్, ఆర్డీఓ శ్రీనివాసులురాజుతో కలసి పరిశీలించారు. ఎంఎస్ఎంఇ పార్కులో ఏర్పాటవుతున్న పరిశ్రమల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాంతిపురం మండలంలో శ్రీజ డెయిరీ, మదర్‌డెయిరీల ఏర్పాటు ప్రాంతాలను పరిశీలించారు. కుప్పం ఎయిర్‌పోర్ట్ వద్ద నిర్మాణంలో ఉన్న ఇ-రాయిస్ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ పరిశ్రమను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిఎం చంద్రబాబునాయుడు రూ.2203 కోట్లతో శంకుస్థాపన చేసిన ఏడు పరిశ్రమలు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. కుప్పంలో ఎంఎస్ఎంఇ పార్కును మరింత విస్తరించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎపిఐఐసి అధికారులను ఆదేశించారు. అంతకుముందు కడ కార్యాలయంలో పరిశ్రమలకు సంబంధించి కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డా॥ బిఆర్ సురేష్‌బాబు, ఎపిఐఐసి చీఫ్ ఇంజనీర్, జోనల్ మేనేజర్, కడ సభ్యులు సుగుణమ్మ, సతీష్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ఫైళ్లూ కదలవు... పనులూ జరగవు

**● నిస్తేజంలో కూటమి పార్టీల కార్యకర్తలు ● హామీలతో సరిపెడుతున్న నాయకులు**



ధర్మవరం, డిసెంబరు 22 ప్రభాతవార్త: ఆంధ్ర ప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో టిడిపి, బిజెపి, జనసేన కార్యకర్తల్లో నూతన ఉత్సాహం, సంతోషం పొంగుకొచ్చింది. నూతన ప్రభుత్వ ఏర్పాటుతో వారి కష్టాలు తొలగిపోతాయి అనుకున్న తరుణంలో ముఖ్యంగా కూటమిలోని మూడు పార్టీల నాయకులు తమ కార్యకర్తలకు ఇచ్చే గుర్తింపు గాని, వారు అడిగిన పనులు ఇటు రెవెన్యూ శాఖలోను, అటు మున్సిపాలిటీల్లోనూ పనులు చేసిపెట్టడంలో చొరవ, చలనం గాని లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కూటమి కార్యకర్తలు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో కూటమి ఏర్పాటులో భాగంగా బిజెపి అభ్యర్థులు పోటీ చేసి గెలిచిన నియోజకవర్గాల్లో కూటమి కార్యకర్తల పరిస్థితి మరీ దయనీయంగా మారిందని చెప్పవచ్చు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆది నుండి టిడిపికి మంచిపట్టున్న నియోజకవర్గాలలో ధర్మవరం ఒకటి. కూటమి పొత్తులో భాగంగా ఈ ధర్మవరం నియోజకవర్గం బిజెపికి కేటాయించగా అత్యధిక మెజార్టీతో బిజెపి పార్టీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ గెలుపొంది మంత్రి పదవి సైతం చేపట్టాడు. దీంతో ఈ మూడు పార్టీల కూటమి కార్యకర్తలు ధర్మవరం నియోజకవర్గ శాసన సభ్యులు, మంత్రి దృష్టికి తమ సమస్యలు చెప్పుకోవాలా... లేక నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తమ సమస్యలు పరిష్కారం చూపుతారా అన్నది అర్థం కాక పరిటాల శ్రీరామ్ వద్దకు ఒకసారి, బిజెపి నాయకుల వద్దకు ఒకసారి వెళ్లి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. అయితే ఎవరికి చెప్పుకున్నా తమ సమస్యలు పరిష్కారం కాకుండా వున్నాయని పరిస్థితి అర్థం కాక నిస్తేజంలో నిలిచిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అయోమయంతో ఆవేదన చెందుతున్నారు. కూటమి గెలుపు కోసం మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసినా గెలుపు తరువాత తమ సమస్యలు గానీ పనులు గాని పరిష్కరించుకునేందుకు ఎవరి వద్దకు వెలితే సక్రమంగా పనులు జరుగుతాయో అర్థం కాని పరిస్థితి నెలకొందని ఆవేదన చెందుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో మూడు పార్టీల నాయకులకు సమన్వయం మెండుగా ఉన్నప్పటికీ ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తల సమస్యల వద్దకు వచ్చేటప్పటికి క్షేత్రస్థాయిలో సమన్వయంగా పనులు జరగడం లేదని అర్థమవుతోంది. పై స్థాయిలో నాయకులు వారి పనులు చక్కబెట్టుకుంటుండగా క్షేత్రస్థాయిలో కూటమి పార్టీల కార్యకర్తలకు ఎటువంటి పనులు జరగడం లేదని అధికారుల వద్దకు ప్రదక్షిణలు చేయాల్సిందే తప్ప పనులు మాత్రం జరగడంలేదని తమ నాయకుల పై నిష్టూరం వెళ్లగక్కుతున్నారు. తమ పనులు చేసుకోవాలంటే ఎట్లాగైనా బిజెపి నాయకుల వద్దకి వెళ్లాల్సిందే కాబట్టి పార్టీని మారితే సరిపోతుందని పార్టీ కండువాని సైతం మార్చి బిజెపిలోకి చేరిపోయారు కొంతమంది టీడీపీ కార్యకర్తలు. ఇక ప్రతిపక్ష పార్టీలో ఉన్న వైసిపి నాయకులు మరి కొంతమంది ఉన్న ఆస్తులు కాపాడుకునేందు కోసమో, లేక పనులు చేసుకోవచ్చున్న ఆశతోనో వైసిపి పార్టీని వీడి బిజెపి తీర్థం పుచ్చుకొని హడావిడిగా నాయకుల వద్దకు, వారు చేసే పార్టీ కార్యక్రమాలకు పరుగులు పెడుతున్నారు. అయితే అధికారం కూటమిలో ఓ పార్టీ నాయకుడిది కావడం, మరో పార్టీ నాయకుడికి తమ పార్టీ అధికారం ఉన్నప్పటికీ తన చేతిలో అధికారం లేక కార్యకర్తలు, నాయకులు అడిగిన పనులు చేసి పెట్టలేక తమ అనుకున్న వారి పనులు మాత్రమే జరుపుకుంటూ ధర్మవరం నియోజకవర్గానికి చుట్టపు చూపుగా వచ్చి వెళ్తున్నారు కూటమి పార్టీ నాయకులు. కూటమి ఏర్పాటుతో తమ సమస్యలు తీరుతాయని ఎదురుచూసిన కూటమి కార్యకర్తలకు ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయి నిచ్చేస్టులై నిస్తేజంలో మునిగిపోయారని చెప్పవచ్చు. రెవెన్యూ పనులు కోసం అధికారులకు కూటమి కార్యకర్తలు ఇచ్చిన దస్త్రాలను టేబుల్ పై ఉంచుకుంటున్నారే గాని పనులు మాత్రం చేయడం లేదని, కాల్లరిగేలా కార్యాలయం చుట్టూ తిరగడమే తప్ప రెవెన్యూ పనులు జరగక ఎవరికి చెప్పుకోవాలో తెలియక, ఏ నాయకుడు ఎప్పుడు అందుబాటులోకి వస్తాడో అర్థం గాక అయోమయంలో మునిగిపోతున్నారు కూటమి కార్యకర్తలు. ఇక ధర్మవరం మున్సిపాలిటీలో అధికారుల పరిస్థితి చూస్తే కూటమి పార్టీ నాయకుల కంటే వీరి రాజకీయ క్రీడలే అధికంగా ఉన్నాయని అనిపిస్తోంది. కూటమిలో ఓ పార్టీ నాయకులు పనుల నిమిత్తం మున్సిపల్ అధికారుల వద్దకు వెళితే మిగిలిన రెండు పార్టీల నాయకులపై చెప్పి ఆ పనులను చేయకుండా కుంటి సాకులు చెప్పి తప్పించుకు తిరుగుతున్నారని కూటమి నాయకులు, కార్యకర్తలు బహిరంగంగానే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి పార్టీలోని మూడు పార్టీల పెద్ద నాయకులకు నిజంగానే సమన్వయం ఉందా లేక తమ పనులు చక్క పెట్టాల్సి వస్తుందని కార్యకర్తలకు సాకులు చెబుతున్నారా అని కూటమి కార్యకర్తలు అర్థం కాక జుట్టు పీక్కునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి పార్టీ నాయకుల మధ్య సమన్వయం ఉంటే మున్సిపల్ సిబ్బందితో వీధుల్లో చెత్తకుప్పలు ఎత్తించడానికి, మురుగు కాలువలు శుభ్రం చేయించడానికి వెళ్లి నియోజకవర్గ స్థాయి నాయకులు ఫోటోలకు ఫోజులు ఇవ్వాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని కూటమి కార్యకర్తలు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా కూటమి పార్టీ నాయకులలో మార్పు వచ్చి కూటమి కార్యకర్తలకు పనులు చేసి పెట్టి న్యాయం జరిగేలా చూడాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు.



## మరిది చేతిలో వదిన హత్య

ఆస్పరి, డిసెంబరు 22 ప్రభాతవార్త: కర్నూలు జిల్లా అస్పరి మండలం తొగలగల్లు గ్రామంలో గొల్ల గంగావతి (26) అను మహిళను రోకలి కట్టెతో కొట్టి హత్య చేసిన ఘటన సోమవారం సంచలనం రేపింది. వివరాల మేరకు కల్లపర్రి గ్రామానికి చెందిన గొల్ల చిన్న ఉరుకుందు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతు. ఆయన కూతురు గంగావతిని ఎనిమిదేళ్ళ క్రితం తొగలగల్లు గ్రామానికి చెందిన గొల్ల అహోబిలంకు ఇచ్చి వివాహం చేశారు. వారికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. కాగా సెప్టెంబరు 4న భర్త హత్య కేసులో గంగావతి జైలుకు వెళ్ళి బెయిల్‌పై అక్టోబరు 28న విడుదలైంది. అన్నను చంపిన వదిన కళ్ళ ఎదుటే ఉంటే మాకు పరువు పోయిందని గొల్ల పెద్దయ్య గొడవ పడుతుండేవాడని, అదే క్రమంలో అన్నను చంపిన వదినపై ప్రతీకారం తీర్చుకోవాలని ఆదివారం రాత్రి రేకుల కొట్టంలో నిద్రిస్తున్న ఆమెను గొల్ల పెద్దయ్య రోకలికట్టెతో కొట్టి ప్రాణాలు తీశాడు. ఘటన అనంతరం నిందితుడు మోటారు సైకిల్‌పై పరారు అయినట్లు సమాచారం. భాధితురాలి తండ్రి గొల్ల చిన్న ఉరుకుందు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నిందితుడు కత్తి దాడిలో గాయపడ్డ సిఐ శ్రీకాంత్



సిఐ కాల్పులలో గాయపడ్డ అజయ్

## అనంతలో కాల్పుల కలకలం

అనంతపురం రూరల్, డిసెంబరు 22 ప్రభాతవార్త: అనంతనగరంలోని విద్యుత్ సర్కిల్‌లో ఆదివారం రాత్రి మద్యం తాగి దేవరకొండ అజయ్ ఒకరిపై కత్తితో దాడిచేయడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. టూ టౌన్ సిఐ శ్రీకాంత్ యాదవ్ కేసు నమోదు చేసి నిందితుడు దేవరకొండ అజయ్ కోసం గాలిస్తుండగా, రూరల్ మండలం ఆకుతోటపల్లి వద్ద ఉన్నారన్న సమాచారంతో అక్కడకు తన సిబ్బందితో వెళ్లిన సిఐ శ్రీకాంత్ యాదవ్‌పై దుండగుడు దేవరకొండ అజయ్ కత్తితో దాడి చేశాడు. సిఐ చేయికి తీవ్ర గాయమైంది. వెంటనే తేరుకుని నిందితుడు దేవరకొండ అజయ్‌పై రెండు రౌండ్లు కాల్పులు జరిపి నిందితుడుని అదుపులోకి తీసుకున్నాడు. అనంతరం నిందితుడితో పాటు సిఐ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేసుకున్నారు.



## అందని ద్రాక్ష పిఎం సూర్యఘర్ యోజన

**గ్రామీణ ప్రజలపై నిబంధనల కొరఢా**

**పిఎం, సిఎం ప్రకటనలు ఉపన్యాసాలకే పరిమితమా?**

చంద్రగిరి, డిసెంబరు 22 ప్రభాతవార్త: భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం నిరుపేదలకు అందని ద్రాక్షగా మిగిలిపోతున్నది. దేశ ప్రదాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోలార్ విద్యుత్‌పై అత్యంత చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నారు. దేశ వ్యాప్తంగా సామాన్యులకు చెందిన కోటి గృహాలపై రూఫ్ టాప్ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం ద్వారా విద్యుత్ ఉత్పత్తిని చేసుకోవడంలో స్వయం సమృద్ధి సాధించే దిశగా ఈ పథకం వీలుకల్పించింది. అదేరీతిన ముఖ్యమంత్రి తన స్వగ్రామం తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, నారావారిపల్లిని యూనిట్‌గా తీసుకుని స్వర్ణ నారావారిపల్లి కార్యక్రమం (ఆరేపల్లి రంగంపేట నుండి భీమవరం వరకు) ద్వారా ఇంటింటికీ ఉచితంగా సోలార్ ప్యానెల్స్ అమర్చేందుకు చర్యలు చేపట్టారు. ఆ మేరకు జిల్లా అధికారులు సైతం రేయింబవళ్ళు శ్రమించి దాదాపుగా లక్ష్య సాధనకు కృషి చేశారు.

సూర్యఘర్ పథకంపై ప్రభుత్వ ఆలోచనను పరిశీలిస్తే పేదలకు కనీసం నెలకు 300 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను అందించేందుకు ఈ పథకం దోహదపడుతుంది. ఈ పథకం ద్వారా విద్యు త్ భారాన్ని గణనీయంగా తగ్గించుకుని సౌరశక్తి వినియోగాన్ని పెంచుకోవచ్చును. ఇటువంటి బృహత్తరమైన పథకం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు ఆసక్తి కలిగిన నిరు పేదలను నిబంధనల కొరఢా వేధిస్తున్నది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాలలో గ్రామ కంఠం, డికెటికి చెందిన స్థలాలోనే ఇల్లు కట్టుకుని నివశిస్తుంటారు. ఇటువంటి వారు సోలార్ అమర్చుకోవాలంటే రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ తప్పనిసరి అంటున్నారు. అదే విధంగా గృహ యజమాని మరణించి నట్లయితే కుటుంబ సభ్యులు విద్యుత్ సర్వీస్‌ను మార్చుకునేందుకు సైతం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ తప్పనిసరి అడుగుతున్నారు. వాస్తవానికి గ్రామకంఠం స్థలానికి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం వున్నప్పటికీ ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని లబ్దిదారులు మిన్నకుండిపోతున్నారు. దీంతో ప్రదాన మంత్రి, ముఖ్యమంత్రి సోలార్ అమర్చుకోవడంపై చేస్తున్న ప్రకటనలు క్షేత్ర స్థాయికి చేరక ఉపన్యాసాలకే పరిమితమవుతున్నట్లు నిరుపేదలు వాపోతున్నారు. ఈ విషయమై తిరుపతి జిల్లా, చంద్రగిరి విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ (ఏఎఓ) శివకుమార్‌ను వివరణగా గ్రామాలలో గ్రామకంఠం, డికెటి నివాసాలకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ లేనందున చేయడం లేదని స్పష్టం చేశారు. వాస్తవానికి ఆర్థికంగా స్థితి కలిగిన వారు ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూసే పరిస్థితి లేదు. పేదలు మాత్రమే ప్రభుత్వం అందించే సబ్సిడీ కొరకు ఎదురుచూస్తారు. ఆ మేరకు ఎంతో కొంత ఆసక్తితో ముందుకు వస్తున్న నిరుపేదలకు ఎదురవుతున్న ఇటువంటి సాంకేతిక సమస్యలపై ప్రభుత్వమే తగిన నిర్ణయం తీసుకోవాల్సి వున్నది. అప్పుడే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆకాంక్షలు నెరవేరగలవు.

## ఏడు సెకండరీ ఆసుపత్రుల్లో టిఫా స్కానింగ్ సౌకర్యం

**- గర్భస్థ శిశువుల్లోని లోపాల గుర్తింపునకు వీలు**

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి**



విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి: గర్భిణిలు, శిశు సంరక్షణ చర్యల్లో భాగంగా కూటమి ప్రభుత్వం తొలిసారిగా రాష్ట్రంలోని 7 సెకండరీ అసుపత్రుల్లో టిఫా స్కానింగ్ సౌకర్యాన్ని అందుబాటు లోకి తెచ్చింది. నర్సీ పట్నం, తుని, నందిగామ ఏరియా ఆసుపత్రుల్లో, ఒంగోలులోని ఎంసీ హెచ్, పార్వతీపురం, తెనాలి, అనకాపల్లి జిల్లా ఆసుపత్రుల్లో టిఫా స్కానింగులను సిద్ధం చేసినట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. ప్రస్తుతం వాటి పనితీరును పరిశీలిస్తున్నా మని తెలిపారు. జనవరి 1నుంచి పూర్తిస్థాయిలో అందుబాటులో వస్తాయని చెప్పారు. ఒక్కొక్క టిఫా స్కానింగ్ ఖరీదు రూ.30.48 లక్షల చొప్పున ఏడింటికి కలిపి రూ.2.13 కోట్ల వరకు వ్యయం చేసినట్లు మంత్రి తెలిపారు. గర్భిణిల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఎంపికచేసిన ఈ 7 అసుపత్రుల్లో 3 ఉత్తరాంధ్రలోనే ఉన్నాయి. దీనివల్ల గిరిజనలకు ఆధునిక వైద్య సేవలు మరింత అందుబాటులోనికి వచ్చినట్లయింది.

### గర్భిణిలకు తప్పిన అవస్థలు శిశువులకు పెరిగిన భరోసా

గర్భం దాల్చిన 1822 వారాల మధ్య శిశువు మెదడు, వెన్నెముక, గుండె, కాళ్లు, కడుపు, మావి, బొడ్డుతాడు వంటి వాటిని నిశితంగా పరిశీలించేందుకు, లోపాలు ఉంటే కనుగొనేందుకు ఈ టిఫా స్కానింగ్ మిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి సత్యకుమార్ చెప్పారు. ఈ 7 టిఫా స్కాన్లవల్ల ప్రతినెలా 1,000 మంది గర్భిణిలు ప్రయోజనం పొందుతారని అంచనా. ప్రస్తుతం ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో మాత్రమే ఈ టిఫా సౌకర్యం ఉంది. దీనివల్ల దూర ప్రాంతాల గర్భిణిలు టిఫా స్కానింగ్ కోసం వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. ఈ సేవలను ప్రైవేట్ ఆసుపత్రుల్లో పొందాలంటే సదరు ప్రాంతాల డిమాండ్ అనుసరించి, రూ.3,000 నుంచి రూ.4,000 వరకు వ్యయమవుతుంది. ఈ పరిస్థితుల్లో గర్భిణిల సమస్యలు దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం సెకండరీ ఆసుపత్రుల్లోనే ఈ సౌకర్యాన్ని కల్పించాలని నిర్ణయించింది. తద్వారా ఆయా ప్రాంతాల గర్భిణిలకు వ్యయప్రయాసలు తగ్గుతాయని, ఆర్థిక భారం కూడా తగ్గుతుందని డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు తెలిపారు.

### ప్రతి వంద మంది శిశువుల్లో ఒకరికి ఏదో ఒక లోపం

శిశువు గర్భంలో ఏ స్థితిలో ఉంది? ఉమ్మనీరు స్థితి వంటి వాటిని టిఫాతో గుర్తిస్తారు. అంతర్జాతీయ నివేదికలు, వైద్య నిపుణుల గణాంకాల ప్రకారం పుట్టిన శిశువుల్లో 7 శాతం లోపాలు ఉంటున్నాయి. ప్రతి వంద మందిలో ఏడుగురికి ఏదో ఒక లోపం ఉంటుందని అంచనా. లోపాలను టిఫా స్కాన్ల ద్వారా ముందుగానే గుర్తించేందుకు, అవసరమైన ఉన్నత వైద్యాన్ని తక్షణమే పొందేందుకు వెసులుబాటు ఏర్పడుతుందని చక్రధరబాబు వివరించారు.



## నరేగా పథకంలో కేంద్రం వాటా తగ్గింపు సమంజసం కాదు

**సిఎం చంద్రబాబుకు సిపిఐ రామకృష్ణ వినతిపత్రం**

విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తొలగించడం సమంజసం కాదని, దీనిపై కేంద్రంతో మాట్లాడి మహాత్మాగాంధీ పేరును కొనసాగించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబును సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. సోమవారం సచివాలయంలో సిఎం చంద్రబాబును సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావుతో పాటు రామకృష్ణ కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటి వరకు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకానికి ఇచ్చే 90 శాతం నిధులను 60శాతానికి కేంద్రం కుదించిందని, 40శాతం నిధులను రాష్ట్రం భరించాలంటే ఎపి సహా పలు రాష్ట్రాలపై ఆర్థిక భారం పడుతుందని అన్నారు. అదేవిధంగా 100 నుంచి 125 రోజులకు పని దినాలు పెంచుతామని కేంద్రం చెబుతున్నప్పటికీ ఇప్పటివరకు కుటుంబానికి సగటున 50 పని దినాలు కూడా కల్పించలేదని తెలిపారు. ఇప్పటి వరకూ హక్కుగా ఉన్న ఈ చట్టంలో సవరణల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కష్టంగా మారుతుందని, వెంటనే సవరణలను వెనక్కి తీసుకునేలా కేంద్రంతో మాట్లాడాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## దుబాయ్‌లో క్రిస్మస్ వేడుకలు

విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త: దుబాయ్‌లో తెలుగుదేశం పార్టీ అభిమానులు సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రత్యేక అతిధులుగా మంత్రి నిమ్మల రామానాయుడు; తెలుగుదేశం పార్టీ పొలిట్యూరో సభ్యులు, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టి.డి. జనార్దన్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో తెలుగు కుటుంబాల వారు పాల్గొన్న ఈ వేడుకలో ముందుగా క్రిస్మస్ కేక్‌ను కట్ చేశారు. ఆ తర్వాత వక్తలు మాట్లాడారు. ప్రపంచ మానవాళికి క్రీస్తు అందించిన గొప్ప వరాలు ప్రేమ, కరుణ, క్షమ, శాంతి, సామరస్యం వంటి మహోన్నతమైన మానవీయ గుణాలని పేర్కొన్నారు.

## సచివాలయంలో పేలిన ఇన్నోవా కారు టైరు

సచివాలయం, డిసెంబరు 22 ప్రభాతవార్త: వెలగపూడి సచివాలయంలో కారు ప్రమాదం ఉద్యోగులు, సందర్శకులను ఉలికిపాటుకు గురిచేసింది. సచివాలయం అవుట్ గేటు నుంచి వేగంగా లోనికి దూసుకు వచ్చిన ఇన్నోవా కారు ప్రమాదానికి గురైంది. సచివాలయం గేటు లోపలికి రాగానే శబ్దంతోపాటు ముందు చక్రం ఒక్కసారిగా పేలింది. దీంతో భద్రతా సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. అదుపు తప్పిన కారు.. వేగంగా ముందుకు కదలి సమీపంలోని కియా ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్‌ను బలంగా ఢీ కొట్టింది. దీంతో చార్జింగ్ స్టేషన్ గోడ ధ్వంసమైంది. ఆ సమయంలో కియా ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్‌లో ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. సిఆర్డీఏలో డైరెక్టర్‌గా ఉన్న ఆర్.గోపాలరెడ్డికి చెందని కారుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదం జరిగినప్పుడు ఆయన కారులోనే ఉన్నారు. అద్దె డ్రైవర్ యార్లగడ్డ కళ్యాణ్ చక్రవర్తి కారును నడుపుతున్నట్లు గుర్తించారు. మార్గంలో సెక్యూరిటీ సిబ్బంది, సందర్శకులు ఎవరూ లేకపోవడం, ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని భద్రతా సిబ్బంది విచారిస్తున్నారు.



## కేజీ మామిడికి రూ.8 ఇవ్వాల్సిందే

**కలెక్టరేట్ ఎదుట మామిడి రైతుల ధర్నా**

చిత్తూరు, డిసెంబరు 22 ప్రభాతవార్త: ఈ సీజన్‌లో పల్ప్ ఫ్యాక్టరీలకు మామిడి సరఫరా చేసిన రైతులకు పల్ప్ ఫ్యాక్టరీలు కేజీకి రూ.8 చెల్లించాల్సిందేనని మామిడి రైతులు డిమాండ్ చేశారు. మామిడి రైతులకు ఫ్యాక్టరీల ఈ సీజన్‌లో సరఫరా చేసిన మామిడి కాయలకు రైతులకు కేజీకి ఇవ్వాల్సిన రూ.8 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట మామిడి రైతులు సోమవారం మామిడి రైతుల సంఘం అధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి జిల్లా మామిడి రైతులు సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మునీశ్వర్‌రెడ్డి, బంగారు మురళీలు మాట్లాడుతూ ఫ్యాక్టరీలు మామిడి రైతులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫ్యాక్టరీలకు రైతులు మామిడి సరఫరా చేసి ఏడు నెలలు పూర్తవుతున్నప్పటికీ ఇప్పటికీ రైతులకు ఫ్యాక్టరీలు చెల్లింపులు చేయకపోవడం దారుణమన్నారు. మామిడి రైతులు మళ్ళీ సీజన్‌కు పెట్టుబడులు పెట్టాల్సిన సమయంలో వారి వద్ద డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారని, సత్వరం రైతులకు ఫ్యాక్టరీలు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్న 40 ఫ్యాక్టరీల వైపా లేక జిల్లాలోని 40 వేల మామిడి రైతుల వైపా! తేల్చుకోవాలని అల్టిమేటంం జారీ చేశారు. కొన్ని ఫ్యాక్టరీలు ఇప్పటి వరకు కేజీపై రూ.2, రూ.3, రూ.4, రూ.5, రూ.6 రైతులకు చెల్లించాయని, మిగిలిన మొత్తంను సైతం సత్వరం చెల్లించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రానున్న సంవత్సరంలో మే నెలలోనే పల్ప్ ఫ్యాక్టరీలు ప్రారంభించాలని, టేబుల్ రకాల కాయలు రైతులు నేరుగా విక్రయించుకోవడానికి ప్రభుత్వం పట్టణాల్లో ఏర్పాట్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం గుజ్జు పరిశ్రమల వద్ద నిల్వ వున్న మామిడి పల్ప్‌ను టిటిడి దేవస్థానం, పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తే పల్ప్ ఫ్యాక్టరీ యాజమాన్యాల వద్ద వున్న పల్ప్ అమ్ముడు పోతుందని దీనికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో పలుమార్లు మామిడి రైతుల సమస్యలపై కలెక్టర్‌తో చర్చలు జరిపినా సమస్యలు పరిష్కరించుకోకపోవడం దారుణహన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రామానాయుడు, జిల్లా ఉపాధ్యక్షురాలు హేమలత, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ఓబుల్ రాజు, జానపద వృత్తి కళాకారుల సంఘ అధ్యక్షులు కెఎస్ రామచంద్రన్, సంజీవరెడ్డి, ఉమాపతినాయుడు, మోహన్‌రెడ్డి, త్యాగరాజులు, పెద్ద ఎత్తున మామిడి రైతులు పాల్గొన్నారు. అనంతరం మామిడి రైతు సంఘ నాయకులు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

### మామిడి రైతులకు రూ.146.84 కోట్ల సబ్సిడీ జమ: కలెక్టర్ సుమిత్‌కుమార్

మామిడి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 31,929 మంది మామిడి రైతుల బ్యాంకు ఖాతాలకు రూ.146.84 కోట్ల రూపాయలను ప్రభుత్వం సబ్సిడీని జమ చేసిందని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ ఎదుట ధర్నా అనంతరం మామిడి రైతులు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను కలిసి తమకు పల్ప్ ఫ్యాక్టరీలు కేజీపై చెల్లించాల్సిన రూ.8 చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మామిడి రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ మామిడి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, జిల్లాలో మామిడి బోర్డు ఏర్పాటుకు సిఎం నారా చంద్రబాబునాయుడు, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావులు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందన్నారు. జిల్లాలో తోతాపురి మామిడి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించిన రైతు నాయకుల్లో మురళీ, విశ్వేశ్వర్‌రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు వున్నారు.



**జగన్ బర్త్‌డే వేడుకల్లో వివాదాస్పద వ్యాఖ్యలు**

## వైసిపి నేతల అరెస్ట్

బ్రహ్మసముద్రం, డిసెంబర్ 22 ప్రభాతవార్త: వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆదివారం బ్రహ్మసముద్రం మండలం బొమ్మగానిపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకలలో భాగంగా జగన్‌మోహన్ రెడ్డి ఫ్లెక్సీ ముందు పొట్టేలు కొట్టి జగన్ ఫ్లెక్సీకి రక్తాభిషేకం చేసి రఫ్ఫా రఫ్ఫా నరుకుతాం ఫోటోలు వీడియోలను సామాజిక మాధ్యమాలలో పంపడంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వీడియోలో పోస్టులు పంపిన వ్యక్తులను బ్రహ్మసముద్రం ఎస్ఐ నరేంద్ర కుమార్ ఆదివారం అర్ధరాత్రి బొమ్మగానిపల్లి సర్పంచ్ ఆదినారాయణ రెడ్డి పలువురు కార్యకర్తలను అరెస్ట్ చేసిన పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న మండల వైసీపీ నాయకులు సోమవారం పోలీస్ స్టేషన్‌కు చేరుకొన్నారు. అటు పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక బలగాలను మోహరించారు. పరిస్థితి చేయిదాటి పోకుండా ఉండేలా అరెస్టు చేసిన నేతలను కళ్యాణదుర్గం డిఎస్పీ ఆఫీస్‌కు తరలించారు. స్టేషన్ బెయిల్ ఇప్పిస్తామని చెప్పిన పోలీసులపై కుటుంబ సభ్యులు కార్యకర్తలు మండిపడ్డారు.



## కేంద్ర మంత్రి రామ్మోహాన్‌కు ఘనస్వాగతం

భీమవరం, డిసెంబరు 22 ప్రభాతవార్త: కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు సోమవారం భీమవరంలో అటల్ మోదీ సుపరిపాలన యాత్రలో పాల్గొని, ఉండి బైపాస్ రోడ్డు కూడలిలో ఏర్పాటు చేసిన అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు వచ్చిన సందర్భంగా ఘన స్వాగతం లభించింది. హెలిపాడ్‌కు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజుతో కలిసి చేరుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుకు కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల జడ్పీ చైర్మన్ గంటా పద్మ శ్రీ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయ్యీ అస్మి, శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, బొలిశెట్టి శ్రీనివాస్, బొమ్మిడి నాయకర్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతా రామలక్ష్మి ్ర, అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, టిడిపి నాయకుడు మెంటే పార్థసారథి, జిల్లా నాయకులు, స్థానిక నాయకులు పుష్పగుచ్ఛాలను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

## లక్ష్యాలను సాధించుకునే శక్తి యువతలోనే

### - రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

రాయదుర్గం, డిసెంబరు 22 ప్రభాతవార్త: అత్యున్నత శిఖరాలను అధిరోహించగల శక్తి మీలోనూ ఉందని విద్యార్థులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఉద్బోధించారు. శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా రాయదుర్గం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన "జాతీయ గణిత దినోత్సవం" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... శారీరక శ్రమ కంటే మేధస్సుకు చాలా విలువ ఉందని పేర్కొన్నారు. ప్రపంచం ఖగోళ శాస్త్రాన్ని తెలుసుకోక ముందే ఆర్యభట్టు చూడగలిగారన్నారు. చిన్నచిన్న పనులు చేస్తూ జీవనం సాగించిన పలువురు వారికున్న తెలివితేటలను అందులోనే కేంద్రీకరించి ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడ్డవారు ఉన్నారు. కేవలం ఐదు, పది సంవత్సరాలలోనే వేలకోట్ల ధనాన్ని ఆర్జించిన వ్యక్తులు మన ముందు ఉన్నారున్నారు. అలాంటి వారి జీవన విధానాన్ని, గమనాన్ని, పడ్డ కష్టాన్ని అధ్యయనం చేయడం వల్ల అనేక విషయాలు తెలుసు కోవచ్చన్నారు. నేడు ఇంటర్నెట్ సేవలు అనేకచోట్ల అందుబాటులోకి వచ్చాయన్నారు. వీటి ద్వారా వారి గురించి తెలుసుకోవడానికి, అధ్యయనం చేయడానికి వీలవుతుందన్నారు. వారు అంత గొప్పగా ఎలా ఎదగగలిగారన్నది వారి జీవిత చరిత్రను చదవగలిగితే స్ఫూర్తి పొందటానికి వీలవుతుందన్నారు. మన వేదాల్లో సాధారణ భాష లేకపోవడం వల్ల అందులోని చాలా విషయాలను అవగాహన చేసుకోలేకపోతున్నామన్నారు. కానీ వారు సాధించిన విజయాలన్నీ అక్షరబద్ధమై ఉన్నాయన్నారు. ఎందులో రాణించగలమో ప్రతి ఒక్కరూ నిర్ధారించుకొని ఆ విషయంపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవచ్చునీ విశదీకరించారు. అందులోనే మరింత లోతైన అధ్యయనం చేయడం వల్ల మరిన్ని అద్భుతాలు సాధించవచ్చని కాలవ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురుబ హనుమంతు, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## విజయవాడలో జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ ప్రారంభమైంది. సోమవారం చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో 78వ జాతీయ అంతర్ రాష్ట్ర, 87వ జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ పోటీలు ఎంపి కేశినేని శివనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ విజయవాడలో జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌లు జరగడం గర్వకారణమన్నారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియం జాతీయ-అంతర్జాతీయ పోటీలకు అనుకూలంగా ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి ఆధునీకరణ చేశామన్నారు. యోనెక్స్ సన్రైజ్ జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్‌లు యువ క్రీడాకారులకు మంచి వేదిక అని చెప్పుకొచ్చారు. పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్ వంటి స్టార్ షట్లర్ల పాల్గొనడం యువతకు ప్రేరణ అని తెలిపారు. రాష్ట్రంలోని క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఎంపీ కేశినేని శివనాథ్ ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, శాప్ చైర్మన్ రవి నాయుడు, స్వచ్ఛంద్రా కార్పొరేషన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ ప్లేయర్ పి.వి.సింధు పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జనవరి 8 నుంచి 10 వరకు ఆవకాయ ఉత్సవాలు

● తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటిచెప్పేలా నిర్వహణ: మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

సచివాలయం, డిసెంబరు 22 ప్రభాతవార్త: తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటిచెప్పేలా కూటమి ప్రభుత్వం విజయవాడ వేదికగా జనవరి 8నుంచి 10వ తేది వరకు ఆవకాయ సినిమా సంస్కృతి, సాహిత్యోత్సవం పేరిట వినూత్న సాంస్కృతిక వేదికను ఏర్పాటు చేసిందని పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సోమవారం వెలగపూడి సచివాలయం 4వ బ్లాక్‌లోని పబ్లిసిటీ సెల్ విభాగంలో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, ఏపిటివి సీఈవో, ఏపిటిడిసి ఎండి అమ్రపాలి కాట, టీమ్‌వర్క్ ఆర్ట్స్ కంపెనీ ప్రొడ్యూసర్ శ్యామ్‌తో కలసి ఆవకాయ సినిమా సంస్కృతి, సాహిత్యోత్సవం పై పలు అంశాలను వివరించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరియు టీమ్ వర్క్ ఆర్ట్స్ సంయుక్తాధ్వర్యంలో 2026 జనవరి 8నుంచి 10వరకు మూడురోజుల పాటు విజయవాడలోని కృష్ణానది ఒడ్డున ఉన్న పున్నమి ఘాట్, భవాని ఐలాండ్‌లలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. రాష్ట్రంలోని సుసంపన్నమైన కథా సాంప్రదాయాలు, సినిమా, సాహిత్యం, ప్రదర్శన కళలను ఘనంగా చాటాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల దార్శనికతలో భాగంగా ఈ ఉత్సవం రూపుదిద్దుకుందన్నారు. సినిమా, సాహిత్యం, సంగీతం, నాటకరంగం, సాంస్కృతిక చర్చలను ఒకే బహిరంగ వేదికపైకి తెచ్చి ఆంధ్రప్రదేశ్‌ను సాంస్కృతిక మార్పిడికి, కళాత్మక భాగస్వామ్యానికి ఒక శక్తివంతమైన గమ్యస్థానంగా మార్చడమే లక్ష్యంగా అమరావతి ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.




### పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఆవకాయ మంచి వేదిక

విజయవాడ ఒక గొప్ప సాంస్కృతిక గమ్యస్థానంగా ఎదగడానికి, అలాగే రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఈ ఉత్సవం ఎంతగానో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి పాత్రికేయులను ఆహ్వానించారు. పాత్రికేయులు తమ పాత్రికేక వృత్తి పరిణామ క్రమాన్ని కార్యక్రమంలో తెలియజేయాలని సూచించారు. గత ప్రభుత్వంలో కళలను నిర్లక్ష్యం చేశారని, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కళా, సాంస్కృతిక రంగాలకు పునరుజ్జీవం కల్పించిందని అన్నారు.

### దీర్ఘకాలిక పర్యాటక లక్ష్యాలకు దోహదం

బహుళ కళారూపాలను బహిరంగ ప్రదేశాలతో మరియు ప్రజా భాగస్వామ్యంతో అనుసంధానించే సమగ్ర సాంస్కృతిక చొరవగా "ఆవకాయ"ను తీర్చిదిద్దామని పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. నదీ తీర ప్రాంతాల్లో విస్తరించి ఉన్న ఈ కార్యక్రమం చర్చలు, ప్రదర్శనలు, అభ్యాసాలను అందరికీ అందుబాటులో ఉండేలా చేస్తుందన్నారు. సమకాలీన సృజనాత్మకతను పెంపొందించడానికి, దీర్ఘకాలిక పర్యాటక లక్ష్యాలకు అనుగుణంగా స్థిరమైన సాంస్కృతిక వ్యవస్థను నిర్మించడానికి ఇటువంటి కార్యక్రమాలు చాలా అవసరమన్నారు. జనవరిలో గండికోట, అరకు, విశాఖ, ఫ్లెమింగో ఉత్సవ్‌లను నిర్వహిస్తామన్నారు.

### పర్యాటక రంగాన్ని బలోపేతంకు ఆవకాయ్ దోహదం

సినిమా, సాహిత్యం, ప్రదర్శన కళలతో కూడిన బహుముఖ కార్యక్రమాల ద్వారా ఆంధ్రప్రదేశ్ యొక్క సాంస్కృతిక, సృజనాత్మక బలాన్ని ప్రదర్శించడానికి "ఆవకాయ" రూపొందించబడిందని ఏపిటిడిసి ఎండి అమ్రపాలి అన్నారు. ఈ సాంస్కృతిక అనుభవాలు పర్యాటక రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా నేటి తరం ప్రేక్షకులకు కూడా ఎంతో ఆసక్తిని కలిగిస్తాయన్నారు.

### ఏపి సాంస్కృతిక చైతన్యాన్ని ప్రతిబింబించేలా...నిర్వహణ

ఆవకాయ ఉత్సవం ఈ ప్రాంతపు ఆలోచనలు, కథలు మరియు ప్రదర్శనలను ఒకచోట చేర్చే ఒక బహిరంగ సాంస్కృతిక వేదిక అని టీమ్ వర్క్స్ ఆర్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ కె.రాయ్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక చైతన్యాన్ని ప్రతిబింబించే వాతావరణంలో సినిమా,సాహిత్యం మరియు కళలను జరుపుకోవడం ఈ పండుగ ప్రత్యేకత అన్నారు. ఆవకాయ ఉత్సవాన్ని సాకారం చేయడంలో ఏపి ప్రభుత్వం మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు.

# కలువాయి మండలాన్ని నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలి

**లేని సమస్యను ప్రభుత్వం సృష్టిస్తోంది**

**వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి**

కలువాయి (నెల్లూరు), డిసెంబరు 22 ప్రభాత వార్త: రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం ఉన్న సమస్యను పరిష్కరించడం మాని లేని సమస్యలను సృష్టించి ప్రజలు రోడ్డు ఎక్కే పరిస్థితులను తీసుకొని వస్తుందని మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఘాటైన విమర్శలు చేశారు. కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో విలీనం చేయడాన్ని వ్యతిరేఖిస్తు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోమవారం కలువాయిలో చేపట్టిన సేవ్ కలువాయి, తిరుపతి జిల్లా వద్దు, నెల్లూరు జిల్లా ముద్దు అనే నినాదంతో పెద్దఎత్తున ర్యాలీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కలువాయి జడ్‌పిటిసి బుల గాకుల అనీల్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, పార్టీశ్రేణులు నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకాణి గోవర్ధన్‌రెడ్డితోపాటు జడ్‌పి చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక బస్టాండ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతు తరతరాలుగా నెల్లూరు జిల్లాతో అనుబంధ సంబందాలుగా ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతి జిల్లాలో మారుస్తు వచ్చిన గెజిట్ ప్రజలకు తీవ్ర అభ్యంతరంగా ఉందన్నారు. కలువాయి మండలం తిరుపతి జిల్లాలో కలిస్తే స్థానిక ప్రజలు పడే ఇబ్బందులు వర్ణనాతీతమని అన్నారు. ఈ విషయంపై ప్రజలకు అన్యాయం జరుగుతున్నా కూటమి పార్టీ నేతలు మౌనం వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు వ్యతిరేఖిస్తున్న పట్టించుకోకుండా చంద్రబాబు సొంత పార్టీ నేతలకు నోరు మెదపకూడదని ఆదేశాలు ఇచ్చారని మొండిగా వ్యవహరించి కలువాయిని తిరుపతి జిల్లాలో కలిపితే పోలీసు తూటాలకు సైతం ఎదురు వెళ్ళి కలువాయి మండల ప్రజల ఆకాంక్షలకు అణుగుణంగా పోరాటం చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు. గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలుపుతామని చంద్రబాబు ఎన్నికలలో ప్రజలకు పదేపదే హామిఇచ్చారు. అది ఏమైందని నిలదీశారు. ఎన్నికల తరువాత నెల్లూరు జిల్లాలో ఉన్న కలువాయి మండలాన్ని తిరుపతిలో కలిపేందుకు మండలంలోని ప్రజల ఎటువంటి అభిప్రాయం లేకుండా నిర్ణయం తీసుకోవడం ఏమిటని అన్నారు. చంద్రబాబు ప్రజాసమస్యలు పట్టించుకోకుండా గాలికి వదిలేసిందని తీవ్ర విమర్శలు చేశారు. రాంకుమార్ రెడ్డి మాట్లా డుతూ జిల్లాల పునర్వ్యభజన చేసే సమయంలో నియోజకర్గ పరిధిలోని సైదాపురం, రాపూరు మండలాలను గూడూరు డివిజన్‌లో ఉంచాలని కోరారు. కలువాయి మండలాన్ని ప్రజా సేకరణ మేరకు నెల్లూరు జిల్లాలోనే కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి, వైస్ ఎంపిపి పంగా పెంచల నరసారెడ్డి, పలు గ్రామల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రజల అర్జీలు వేగంగా పరిష్కరించాలి

### - ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

విజయవాడ (గన్నవరం), డిసెంబరు 22 ప్రభాతవార్త: ప్రజావేదికలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశా అధికారులను ఆదేశించారు. సోమవారం విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఇళ్ళస్థలాలు, ఇళ్ళు మంజూరు చేయాలని, పెన్షన్‌లు, రెవెన్యూ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అర్జీలు అందచేసారు. మొత్తం 229 అర్జీలు రాగా వాటిని సంబందిత అధికారులకు పంపించి వాటిపై ప్రత్యేక దృష్టిపెట్టి సత్వరమే పరష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సప్ గవర్నెన్స్‌పై ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జెసి. ఎస్.ఇలక్కియ, డిఆర్వో నరసింహం, జడ్‌పి సిఇఓ కన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

### మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పిలుపునిచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇగ్నైట్‌సెల్‌ను కలెక్టర సందర్శించారు. స్వయం సహాయక సంఘాల మహిళ లకు అందుబాటులో ఉన్న వివిధ వనరులపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రచార సామాగ్రిని లక్ష్మీశా పరిశీలించారు. మహిళా సంఘాల సభ్యుల పరిశ్రమల్లో ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్ళను తిలకించారు. డిఆర్‌డిఏ పిడి నాంచారరావు, స్వయం సహాయకసంఘాల మహిళలు పాల్గొన్నారు.

## న్యాయవాదుల పెండింగ్ అప్లికేషన్‌లు పరిష్కరించిన రాష్ట్ర బార్ కౌన్సిల్

విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త: న్యాయవాదుల వెల్ఫేర్ ఫండ్ కమిటీ బార్ కౌన్సిల్ చైర్మన్ నల్లారి ద్వారకానాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పెండింగ్‌లో ఉన్న న్యాయవాదులకు సంబంధించిన డెత్ బెనిఫిట్‌ల కోసం నామినీలు ధరఖాస్తు చేసిన దరఖాస్తులతో పాటు, మెడికల్ గ్రౌండ్స్ క్రింద ఆర్థిక సహాయం కోసం న్యాయవాదులు దాఖలు చేసుకున్న అప్లికేషన్లతో పాటు, రిటైర్‌మెంట్ బెనిఫిట్‌ల కోసం న్యాయవాదులు దాఖలు చేసుకున్న ధరఖాస్తులను కూడ కమిటీ పరిష్కరించింది. ఈ సమావేశంలో వెల్ఫేర్ ఫండ్ కమిటీకి సంబంధించి బార్ కౌన్సిల్ మెంబర్లైన ముప్పాళ్ళ సుబ్బారావు, పి,నర్సింగరావులతో పాటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తరపున, లా డిపార్ట్‌మెంటు తరపున ప్రతినిధులు పాల్గొన్నారు. కమిటీ ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న అన్ని దరఖాస్తులను పరిష్కరించింది. మృతిచెందిన న్యాయవాదుల కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం కింద 54 మందికి 3కోట్ల51 లక్షలు, మెడికల్ గ్రౌండ్స్ కింద ఆర్థిక సహాయం కోరుతూ దాఖలైన 137 మంది న్యాయవాదులకు రూ.కోటి 90 లక్షల 60 వేలు, ఏడుగురు న్యాయవాదులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కింద రూ.19లక్షల20వేలను మంజూరు చేస్తూ కమిటీ నిర్ణయం తీసుకుంది.

## గో మాంసం అక్రమ రవాణా కేసు ముగ్గురి అరెస్ట్

### - మిగతా నిందితుల కోసం గాలింపు

### - పట్టుబడిన మాంసం పూడ్చివేత



ఆనందపురం, డిసెంబరు 22 ప్రభాతవార్త: గోవులను వధించి వాటి మాంసాన్ని అక్రమంగా ఇతర దేశాలకు తరలిస్తున్నారనే సమాచారంపై విచారణ జరిపిన ఆనందపురం పోలీసులు ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉంచిన గో మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో డిసిపీ1(శాంతి భద్రతలు) విఎన్ మణికంఠ చందోలు కేసుకు సంబందించిన వివరాలను వెల్లడించారు. గోవులను అక్రమంగా వధించి వాటి యొక్క మాంసాన్ని అక్రమంగా ఇతర దేశాలకు తరలిస్తున్నారు అనే సమాచారంపై దేశవ్యాప్తంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ అధికారులు ఇటీవల దేశంలోని కలకత్తా, గుజరాత్, విశాఖపట్నం తదితర పోర్టులలో తనిఖీ చేసి గోవు మాంసాన్ని సీజ్ చేశారని వివరించారు. అదే సమయంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులకు పలు ఫిర్యాదులు రావటంతో తమ పోలీసులు, రాష్ట్రవిజలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల శ్రీ మిత్ర కోల్డ్ స్టోరేజ్ కు వెళ్లి అక్కడ ఉన్న మాంసాన్ని తనిఖీ చేశారని చెప్పారు. అక్కడ ఉన్నది గేదె మాంసం అని మిస్టర్ ఓవర్ సీస్ కంపెనీ వారు విదేశాలకు ఎగుమతి చేయడానికి తమ కంపెనీలో నిల్వ చేసారని అక్కడ సిబ్బంది చెప్పినప్పటికీ అనుమానం వచ్చి 6 శాంపిల్స్‌ను హైదరాబాద్‌కు పంపగా అందులో 3 సాంపిల్స్‌లో 87,945 కిలోల ఆవు మాంసం గాను, 2 సాంపిల్స్‌లో 37,656 కిలోల ఎద్దు మాంసం గాను, 1 శాంపిల్ 18,720 కిలోల గేదె మాంసం గాను బయట పడిందన్నారు. ప్రాథమికంగా పరీక్షకు పంపిన మాంసంలో ఎక్కువ భాగం ఆవు మాంసం ఉన్నట్టు తేలడంతో ఆవులను చంపడం చట్టరీత్యానేరం కావడంతో ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా అక్రమంగా నిల్వ చేసిన 1,89,737 కిలోల మాంసం సీజ్ చేసామని వివరించారు. విచారణలో భాగంగా మిస్టర్ ఓవర్ సీస్ కంపెనీ ఎండి ఫరాన్‌ను అరెస్టు చేసి విచారించగా ఆవు మాంసం ఇతర దేశాలకు ఎగుమతిచేయడంలో పెద్ద రాకెట్ ఉన్నట్టు గుర్తించామన్నారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించగా దర్యాప్తు అధికారి అయిన ఆనందపురం సిఐ వాసునాయుడు ప్రధాన నిందితులలో ఒకరు అయిన మన్సూర్ అలీ (గోవు మాంసం సరఫరాదారు)ని లోనివాలాలో అరెస్టు చేయగా తదుపరి దర్యాప్తు కోసం కోర్టు ఉత్తర్వులతో పోలీస్ కస్టడీకి తీసుకొని విచారిస్తున్నామన్నారు. రషీద్ ఖురేషి అనే మరో నిందితుడిని ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్‌లో అరెస్ట్ చేసామని తెలిపారు. ఆవు మాంసాన్ని గేదె మాంసంగా చూపి దానిని అమ్ముకునేందుకు తప్పుడు ఇన్వాయిస్లు ఈవే బిల్లులు, హెల్త్ సర్టిఫికెట్‌లను ఆక్రమంగా తయారుచేసినట్టు గుర్తించామని చెప్పారు. 189 టన్నుల అక్రమ మాంసాన్ని ధ్వంసం చేయడానికి కోర్టులో పిటిషన్ వేయగా అనుమతి ఇచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో ఏసీపీ ఎస్. అప్పలరాజు, ఎస్ఐ హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పోటెత్తుతున్న అయ్యప్ప భక్తులు

### శబరిమలలో మండల పూజలు.. యాత్రికులకు మార్గదర్శకాలు జారీ



విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి: మండల పూజలు సమీపిస్తున్న నేపథ్యంలో శబరిమలకు వచ్చే భక్తుల రాక అనూహ్యంగా పెరుగు తోంది. నీలక్కల్, పులిమేడు మార్గాల ద్వారా ఇప్పటికే 27 లక్షల కుపైగా భక్తులు అయ్యప్ప స్వామిని దర్శనం చేసుకు న్నారు. రానున్న రోజుల్లో ఈ రద్దీ మరింత పెరిగే అవకాశ ముండటంతో, భక్తుల భద్రత, రద్దీ నియంత్రణ కొరకు పథనంతిట్ట జిల్లా పోలీస్ కార్యాలయం పలు మార్గదర్శకాలను జారీ చేసింది.

### పులిమేడు అటవీ మార్గం

పులిమేడు అటవీ మార్గం సుమారు 16 కిలోమీటర్లు పొడవు కలిగి... కఠినమైన అటవీ ప్రాంతం గుండా సాగుతుంది. ఈ మార్గంలో తక్షణ వైద్య సదుపాయాలు లేవు. వృద్ధులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు, చిన్న పిల్లలతో వచ్చే భక్తులు ఈ మార్గం ద్వారా అయ్యప్ప సన్నిధానానికి వెళ్ళేందుకు ప్రయత్నించవద్దు. సంపూర్ణ శారీరక దృఢత్వం ఉన్న యాత్రికులే ఈ మార్గాన్ని ఎంచుకోవాలి. వంది పెరియార్ సత్రం ద్వారా పులి మేడు అటవీ మార్గంలోకి రోజుకు 1,000 మంది భక్తులకే అనుమతి ఉంటుంది. వర్చువల్ క్యూ బుకింగ్ లేకుండా సంప్ర దాయ అటవీ మార్గాల ద్వారా అయ్యప్పస్వామి దర్శనా నికి వెళ్లేందుకు ప్రయత్నించ వద్దు. అనధికార, అనుమతిలేని ప్రవేశాలు యాత్రీకులకు ప్రమాదకర మని పోలీసుశాఖ సూచనలు జారీ చేసింది.

### ఎరుమేలి మార్గంపై వదంతులు

ఎరుమేలి సంప్రదాయ అటవీ మార్గం ద్వారా వచ్చే వారికి ప్రత్యేక దర్శన పాస్‌లు ఇస్తున్నారన్న ప్రచారం అవాస్తవం. ప్రస్తుతం ఈ మార్గంలో ఎలాంటి ప్రత్యేక పాస్‌లు జారీ చేయడం లేదని పోలీసు శాఖ స్పష్టం చేసింది.

### బుకింగ్ లేని భక్తులకు సూచన

ముందస్తు వర్చువల్ క్యూ బుకింగ్ లేని భక్తులు ముందుగా నీలక్కల్‌కు చేరుకోవాలి. అక్కడి అధికారిక హెల్ప్‌డెస్క్‌లలో వర్చువల్ క్యూ/స్పాట్ బుకింగ్ పొందిన అనంతరమే పంబకు వెళ్లాలి. చెల్లుబాటు అయ్యే బుకింగ్ లేకుండా ముందుకు సాగితే రద్దీ, భద్రతా సమస్యలు తలెత్తుతాయని పోలీ టసు శాఖ విజ్ఞప్తి చేసింది.. యాత్రీకులు పోలీస్ శాఖ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించి, శబరిమల యాత్రను సురక్షి తంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు సహ కరించాలని పోలీస్ కార్యాలయం విజ్ఞప్తి చేసింది.

## జనవరి 2 నుండి ఆరుద్ర నక్షత్ర ఉత్సవాలు



ఇంద్రకీలాద్రి, డిసెంబరు 22 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో అనంతరం ధూప, దీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. శ్రీ దుర్గమ్మవారి ఆలయంలో జనవరి 2 నుండి ఆరుద్ర నక్షత్ర ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. 2వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీ శివకామ సుందరీ సమేత నటరాజ స్వామి వార్లకు మంగళస్నానాలు, వధూవరులుగా అలంకరణ, సాయంత్రం 4 గంటకు అంకురార్పణ, మంటపారాధన, అగ్ని ప్రతిష్టాపన, ధ్వజారోహణ, బలిహరణ, నీరాజన, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వినియోగం, 3వ తేదీ ఉదయం 8 గంటలకు మూలమంత్ర హవనములు, బలిహరణ, ఔపోసన, మంటపపూజలు, సాయంత్రం 4.30 గంటలకు మూలమంత్ర హవనాలు, బలిహరణ, ఔపోసన, మంటపపూజలు, రాత్రి 6 గంటలకు శ్రీ శివకామసుందరీ సమేత నటజార స్వామివారి దివ్య లీలా కళ్యాణోత్సవ క్రతువు, రాత్రి 10 గంటలకు శ్రీ నటరాజస్వామి వారికి ఆర్ద్రోత్సవము (అభిషేకం, అన్నాభిషేకం), 4వ తేదీ ఉదయం 4 గంటలకు ఉత్తర ద్వార దర్శనం, అనంతరం మూలమంత్ర హవనం, మంటపపూజలు, బలిహరణ, 10 గంటలకు పూర్ణాహుతి నిర్వహిసామన్నారు. కళ్యాణోత్సవంలో పాల్గొనే వారు ఉభయరుసుము రు.1000లతో (ఇరువురికి) ప్రవేశం వుంటుందని, శేషవస్త్రం, రవికముక్క, శ్రీ చక్రలడ్డూ అందిస్తామని ఇఓ తెలిపారు.

### దుర్గమ్మవారి ఆలయంలో సేవకులకు ఆహ్వానం


దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ అమ్మవారి సేవచేయాలనుకునే సేవకులకు సదవకాశం కల్పిస్తామని దెవస్థానం వెబ్సైట్లో (హెచ్‌టిటిపిఎస్.// దుర్గమల్లేశ్వరస్వామి.కాం) సేవకులు నమోదు చేసుకోవాలని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. సేవకులు అన్నప్రసాద వద్దన, మంచినీరు పంపిణీ, ఆన్లైన్ సేవలపై భక్తులకు అవగాహన కల్పించడం, ప్రధాన ఆలయం, ఉపాలయాల్లో క్యూలైన్లు క్రమబద్ధీకరించడం తదితర సేవల్లో పాల్గొనవచ్చన్నారు.

### భక్తులు విరాళాలు:

శ్రీ అమ్మవారి ఆలయంలో జరిగ్నే ఉచిత అన్నప్రసాద వితరణ నిమిత్తం రు.1లక్షను విరాళంగా విజయవాడకు చెందిన ఎం రవీంద్రనాథ్ తమ కుటుంబసభ్యులతో కలిసి విరాళంగా అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

### దుర్గమ్మవారి సేవలో పివి సింధు

శ్రీ దుర్గమ్మవారిని సోమవారం బాడ్మింటన్ స్టార్ పివి సింధు దర్శించుకున్నారు. సాయంత్రం పంచహారతులలో సింధు పాల్గొన్నారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు ఇఓ వికె శీనా నాయక్ అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



# టీమిండియా 'వైస్'కు బ్రేక్



## గిల్ కెరీర్‌కు పెద్ద సవాల్

### పేలవ ఫామ్, స్ట్రైక్ రేట్ సమస్య

**న్యూఢిల్లీ:** టి20 వరల్డ్ కప్ 2026 కోసం ప్రకటించిన భారత జట్టులో టీమిండియా వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పేరు లేకపోవడం సంచలనమైంది. భవిష్యత్తు సూపర్ స్టార్‌గా, టీమిండియా కాబోయే కెప్టెన్‌గా భావించిన గిల్‌ను కనీసం రిజర్వ్ ఆటగాడిగా కూడా పరిగణించక పోవడం వెనుక ఉన్న పరిణామాలను విశ్లేషిస్తే పలు ఆసక్తికర విషయాలు కనిపిస్తున్నాయి. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ జోడీ టీమ్ కాంబినేషన్ విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. పక్కా వ్యూహంతోనే గిల్‌ను పక్కన పెట్టారనేది స్పష్టమవుతోంది. గిల్‌ను వైస్ కెప్టెన్సీ నుంచి తొలగించి, ఆ బాధ్యతలను అక్షర్ పటేల్‌కు అప్పగించడం ద్వారా బిసిసిఐ ఒక స్పష్టమైన సంకేతాన్ని ఇచ్చింది. జట్టులో ఆల్ రౌండ్ సామర్థ్యమున్న ఆటగాళ్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఈ నిర్ణయం చెబుతోంది. అక్షర్ బ్యాటింగ్, బౌలింగ్‌తోపాటు ఫీల్డింగ్‌లోనూ అదనపు బలాన్ని ఇస్తాడు. ఒక స్పెషలిస్ట్ బ్యాటర్ కంటే మ్యాచ్ విన్నర్‌గానిలిచే ఆల్‌రౌండర్లే టి20 ఫార్మాట్‌కు అవసరమని సెలెక్టర్లు గట్టిగా నమ్మడమే గిల్ పక్కన పెట్టబడటానికి అసలు కారణం. గత 15 అంతర్జాతీయ టీ20ల్లో గిల్ ప్రదర్శన ఆశించిన స్థాయిలో లేదు. కేవలం 291 పరుగులు మాత్రమే చేయడం, అందులోనూ ఒక్క ఫిఫ్టీ కూడా లేకపోవడం సెలెక్టర్ల నమ్మకాన్ని దెబ్బతీసింది. ముఖ్యంగా సౌతాఫ్రికా వంటి కీలక సిరీస్‌లో విఫలం కావడం అతని అవకాశాలను దెబ్బతీసింది. ఆధునిక టి20 క్రికెట్‌లో ఓపెనర్లు పవర్‌ప్లేను గరిష్టంగా ఉపయోగించుకోవాల్సి ఉండగా, గిల్ ఇన్నింగ్స్ ఆరంభంలో నెమ్మదిగా ఆడుతున్నాడనే విమర్శలు ఉన్నాయి. ఇక టీమిండియాకు అటాకింగ్ బ్యాటర్ల అవసరం అనేది వెల్లడైంది. 2026 ప్రపంచకప్ వేదికలైన భారత్, శ్రీలంకలోని పిచ్‌లు టోర్నమెంట్ సాగుతున్న కొద్దీ నెమ్మదించే అవకాశం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఇన్నింగ్స్ ఆరంభం నుంచే బౌలర్లపై విరుచుకుపడే బ్యాటర్లు కావాలని భావిస్తోంది. గిల్ క్లాసిక్ ఆటతీరుకంటే, అభిషేక్ శర్మ వంటి విధ్వంసక ఓపెనర్లు లేదా స్పిన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే సంజూ శామ్సన్ వంటి ఆటగాళ్లు జట్టుకు ఎక్కువ ప్రయోజనకరమని సెలెక్షన్ కమిటీ భావించింది. టాప్ ఆర్డర్‌లోనే వికెట్ కీపింగ్ చేయగలిగే సంజూ, ఇషాన్ కిషన్‌ఉంటే, లోయర్ ఆర్డర్‌లో రింకూసింగ్ వంటి స్పెషలిస్ట్ ఫినిషర్‌కు చోటు కల్పించడం ఈజీ అవుతుంది. రింకూ సింగ్ రాకతో బ్యాటింగ్ డెప్త్ పెరగడం కోసం ఒక టాప్ ఆర్డర్ బ్యాటర్‌ను తగ్గించాల్సి రావడం గిల్‌కు ప్రతికూలంగా మారింది. ఈ నిర్ణయం శుభ్‌మన్ గిల్ కెరీర్‌కు ఒక పెద్ద సవాల్ వంటిది. మళ్లీ తన ఫామ్‌ను నిరూపించు కుని జట్టులోకి రావాలంటే దేశీవాళీ, ఐపిఎల్ ప్రదర్శనలపై ఆధారపడాల్సి ఉంటుంది.

# గ్లోబల్ చెస్ లీగ్ మూడో ఫైనల్‌కు త్రివేణి కింగ్స్



## భారత్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి ఓటమి

**న్యూఢిల్లీ:** గ్లోబల్ చెస్ లీగ్ 2025లో హౌ యిఫాన్ పునరాగమనంతో త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ వరుసగా మూడో ఫైనల్‌కు చేరుకుంది. ఈ గ్లోబల్ చెస్ లీగ్‌లో హౌ యిఫాన్ తన పాత ప్రత్యర్థి కోనేరు హంపీని ఓడించింది. ఈ లీగ్ మొదటి అర్ధభాగంలో హౌ యిఫాన్ అద్భుతంగా రాణించింది. ఆమె ఆరు ఆటల్లో ఒకదాన్ని మాత్రమే గెలుచుకోగా, మరో రెండింటిని డ్రా చేసుకుని ఇంకో మూడింటిని కోల్పోయింది. అయితే, తరువాత యిఫాన్ వరుసగా మూడు ఆటలను గెలుచుకుంది. రెండు ఆటల్లోనూ నల్లటి పావులతో ఆమె అద్భుతమైన ప్రదర్శన చేసింది. అప్‌గ్రాడ్ ముంబా మాస్టర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో హౌ తన పాత ప్రత్యర్థి కోనేరు హంపీతో తలపడింది. మాజీ ప్రపంచ రాపిడ్ మరియు బ్లిట్జ్ ఛాంపియన్ అయిన హంపి ఒక్క గేమ్ కూడా ఓడిపోలేదు. కానీ హౌ ఎండ్ గేమ్ ఆమెను ఓడించింది. ఈ రెండు మ్యాచ్‌ల విజయాలతో ఎస్‌జి పైపర్స్ పాయింట్ల పట్టికలో రెండవ స్థానానికి చేరుకుంది. ప్రస్తుతం ఆ జట్టు 15 మ్యాచ్ పాయింట్లు, 78 గేమ్ పాయింట్లతో ఉంది. కానీ త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ కంటే చాలా వెనుకబడి ఉంది. వాస్తవానికి, డిఫెండింగ్ ఛాంపియన్, గంగాస్ గ్రాండ్‌మాస్టర్స్‌పై 14-5 తేడాతో విజయం సాధించిన తర్వాత, ఇంకా ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే మళ్లీ ఫైనల్‌కు చేరుకుంది.

# 3వ టెస్ట్‌లో.. న్యూజిలాండ్ ఘన విజయం



## వెస్టిండీస్‌ను ఓడించి సిరీస్ కైవసం

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఘన విజయం సాధించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. మూడో టెస్టులో కివీస్ 323 పరుగుల తేడాతో వెస్టిండీస్‌ను ఓడించి, 2-0 సిరీస్ విజయాన్ని సాధించింది. 462 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్ సెకండ్ ఇన్నింగ్స్‌లో 138 పరుగులకే కుప్పకూలింది. 43/0 ఓవర్ నైట్ స్కోర్‌తో ఐదో రోజు మోంట్ మోంగనుయ్‌లో సోమవారం ఆటను ప్రారంభించిన కరేబియన్ జట్టు 95 పరుగుల వ్యవధిలోనే మొత్తం 10 వికెట్లు కోల్పోయింది. కివీస్ బౌలర్ల ధాటికి వెస్టిండీస్ బ్యాటర్లు విలవిల్లాడారు. ఓపెనర్ బ్రాండెన్ కింగ్ (67) మినహా మిగిలిన ప్లేయర్లంతా దారుణంగా విఫలమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో జాకబ్ డఫీ మరోసారి 5 వికెట్లతో సత్తా చాటగా, అజాజ్ పటేల్ 3 వికెట్లు పడగొట్టాడు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్లు నష్టానికి 575 పరుగులు చేసింది. ఓపెనర్ దెవాన్ కాన్వే (227) డబుల్ సెంచరీతో చెలరేగగా టామ్ లాథమ్ (137) కదం తొక్కాడు. అనంతరం విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 420 పరుగులకు ఆలౌట్ అయింది. ఓపెనర్లు బ్రాండన్ కింగ్ (63), జాన్ కాంప్‌బెల్ (45) మంచి ఆరంభం ఇవ్వగా, కవేమ్ హాడ్జ్ (123) అజేయ సెంచరీతో ఆకట్టుకున్నాడు. తర్వాత రెండో ఇన్నింగ్స్‌లోనూ కివీస్ ఓపెనర్లు దంచికొట్టారు. కాన్వే (101), లాథమ్స్ (101) సెంచరీలతో మెరిశారు. దీంతో కివీస్ రెండో ఇన్నింగ్స్‌ను 306/2 వద్ద డిక్లేర్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో లభించిన ఆధిక్యాన్ని జోడించి విండీస్ ముందు 452 లక్ష్యాన్ని బ్లాక్ క్యాప్స్ ఉంచింది. ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించలేక కరేబియన్ జట్టు చతికిలపడింది.




## ఆసియా టూర్ ఫైనల్‌లో..

# గోల్ఫ్ రన్నరప్‌గా శౌర్య

**న్యూఢిల్లీ:** ఆసియా టూర్ క్వాలిఫైయింగ్ ఫైనల్ స్టేజ్‌లో భారత్‌కు చెందిన 22 ఏళ్ల రైజింగ్ స్టార్ శౌర్య భట్టాచార్య రన్నరప్‌గా నిలిచి 2026 ఆసియా టూర్ సీజన్‌కు ఆడే హక్కులను పొందాడు. చివరి రౌండ్‌ను ఒక షాట్ ఆధిక్యంతో ప్రారంభించిన శౌర్య ఆఖరి 7 హోల్స్‌లో మూడింటిలో బోగీలను పడగొట్టే ముందు అగ్రస్థానం కోసం గట్టి పోటీ పడ్డాడు. గోల్ఫ్ క్లబ్‌లో సోమవారం జరిగిన ఐదు రౌండ్ల మొత్తం 16-అండర్-పార్‌తో విజయాన్ని సాధించిన చైనాకు చెందిన లిన్ యుక్సిన్ కంటే ముగింపు రౌండ్ 72 అతనికి ఒక స్ట్రోక్ దూరంలో ఉంది. రెండుసార్లు ఆసియాపసిఫిక్ అమెచ్యూర్ ఛాంపియన్ అయిన లిన్, 67తో భట్టాచార్యను ఓడించి, 15-అండర్ వద్ద ముగించాడు. అగ్రస్థానంలో టై కావడానికి పార్‌ఫోర్ 18వ స్థానంలో పార్ అవసరం కావడంతో శౌర్య హోల్‌ను బోగ్ చేసి రెండవ స్థానానికి సరిపెట్టుకున్నాడు. మరో ముగ్గురు భారత్ ఆటగాళ్లు టాప్ 35లో నిలిచి ఆసియా టూర్ కార్డులను కైవసం చేసుకున్నారు. రషీద్ ఖాన్ 68 స్కోరుతో 7అండర్‌లో టై 15వ స్థానంలో నిలవగా, అజీతేష్ సంధు చివరి రౌండ్ 67తో దూసుకెళ్లి 6అండర్‌లో టై 19వ స్థానంలో ముగించాడు. 5అండర్‌లో టై అయిన 12 మంది ఆటగాళ్లతో జరిగిన ఐదుహోల్ ప్లేఆఫ్ తర్వాత శుభం జగ్లాన్ తుది కార్డును పొందాడు. ఖలీన్ జోషి తృటిలో ఈ రేసును కోల్పోయారు. ఫైనల్ హోల్‌ను బోగీ చేసిన తర్వాత 4అండర్ వద్ద ముగించారు. కార్తీక్ సింగ్ (74), హనీ బైసోయా (78) టై57వ, ఎస్ చిక్కరంగప్ప (73) టై64వ స్థానంలో నిలిచారు, ముగ్గురూ పరిమిత హోదాను పొందారు.

## విజయ్ హజారే ట్రోఫీ జట్టులో..

# గిల్, అర్ష్‌దీప్, అభిషేక్‌కు చోటు



**న్యూఢిల్లీ:** భారత ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ మరియు అభిషేక్ శర్మ, పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌తో పాటు, పంజాబ్ 18 మందితో కూడిన విజయ్ హజారే ట్రోఫీ జట్టులో చోటు దక్కించుకున్నారు. ఈ ముగ్గురితో పాటు, జట్టులో ప్రభ్‌సిమ్రాన్ సింగ్, నమన్ ధీర్, అన్మోల్‌ప్రీత్ సింగ్, రమణ్‌దీప్ సింగ్, సన్వీర్ సింగ్, హర్‌ప్రీత్ బ్రార్, గుర్నూర్ బ్రార్ మరియు క్రిష్ భగత్ కూడా ఉన్నారు. గత సీజన్‌లో క్వార్టర్ ఫైనలిస్టులుగా నిలిచిన పంజాబ్, ఎలైట్ గ్రూప్ సిలో ఉంది. ఈ నెల 24న మహారాష్ట్రతో తమ ప్రచారాన్ని ప్రారంభిస్తుంది. జైపూర్‌లో ఏడు లీగ్ మ్యాచ్‌లను ఆడుతుంది. లీగ్‌దశ మ్యాచ్‌లు జనవరి 8న ముగుస్తాయి. అయితే, గిల్, అభిషేక్ మరియు అర్ష్‌దీప్‌ల లభ్యత అస్పష్టంగానే ఉంది, ఎందుకంటే జనవరి 11 నుండి న్యూజిలాండ్‌తో భారత్ మూడు వన్డేలు, ఆ తర్వాత జనవరి 21 నుండి ఐదు టీ20లు ఆడనుంది. టీ20 ప్రపంచ కప్, న్యూజిలాండ్ టీ20 ల కోసం జట్టు నుండి తొలగించబడిన శుభమాన్ గిల్ ఒడిఐ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు, అభిషేక్ మరియు అర్ష్‌దీప్ టీ20 జట్టులో భాగంగా ఉంటారు. కాగా అంతకుముందు, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్ ఇప్పటికే ఢిల్లీ జట్టు ప్రాబబుల్స్ జాబితాలో ఉన్నారు. ఈ జంట జనవరి 11 నుండి 17, 2026 వరకు న్యూజిలాండ్‌తో జరిగే భారత వన్డే సిరీస్ వరకు ఢిల్లీకి అందుబాటులో ఉంటారు. ఇంతలో, మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కూడా విజయ్ హజారే ట్రోఫీ మొదటి రెండు ఆటలకు ముంబై జట్టులో చోటు దక్కించుకున్నాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.




# ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## 'డిజిటల్ లక్ష్మి' ప్రారంభోత్సవంలో చింతకాయల పద్మావతి

నర్సీపట్నం, డిసెంబర్ 21, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్ప్రెన్యూర్' (ఒక కుటుంబం- ఒక పారిశ్రామికవేత్త) విధానంలో భాగంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి 10వ పేజీలో

# నేటి నుంచి విశాఖలో అట్టహాసంగా పీసా మహోత్సవ్



విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

పీసా (ది పంచాయతీస్ ఎక్సటెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్), 1996 చట్టం వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 23, 24వ తేదీల్లో విశాఖ వేదికగా పీసా మహోత్సవ్ వేడుకను నిర్వహించనున్నట్లు కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ మక్తా శేఖర్, ఏపీ పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ వెల్లడించారు. ఈ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేశామని, పది రాష్ట్రాల నుంచి సుమారు 1500 మంది క్రీడాకారులు విచ్చేస్తున్నారని, వారి భాగస్వామ్యంతో కబడ్డీ, ఆర్చరీ పోటీలు, గిరిజన సంస్కృతులను, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ 10వ పేజీలో

**10 రాష్ట్రాల నుంచి 1500 మంది క్రీడాకారులు రాక, వివిధ కార్యక్రమాల నిర్వహణ -వివరాలను వెల్లడించిన పంచాయతీ రాజ్ సంయుక్త కార్యదర్శి ముక్తా శేఖర్, ఏపీ కమిషనర్ కృష్ణతేజ -ఉత్సవ్ మస్కట్ కృష్ణజింక, పీసా రన్ టీషర్ట్లు, టోపీలు, బెలూన్ ఆవిష్కరణ**

# అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు

## చిక్మామగాళురు కాపీ రీఛార్జ్ సెంటర్ శత దినోత్సవ వేడుకల్లో వెల్లడి : జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్




పాడేరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త

కర్ణాటకలోని చిక్కమగళూరు జిల్లాలో ఉన్న సెంట్రల్ కాఫీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన శతాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్. 1925లో స్థాపించబడిన సిసిఆర్ఐ కాఫీ పరిశోధనలో వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారన్నారు. అల్లూరి జిల్లా అరకు కాఫీ అభివృద్ధి, భవిష్యత్తు అనుభవాల కలెక్టర్ కాఫీ సాగులో వస్తున్న ఆధునిక పోకడలుపై సాంకేతికతను వివరించారు. అరకు కాఫీ– ఫ్యూచర్ ప్లాన్ భవిష్యత్తు ప్రణాళికతో అరకు కాఫీని ప్రపంచ స్థాయికి గుర్తింపు ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడేలా అరకు కాఫీ నాణ్యతను మరింత పెంచడంపై దృష్టి సారించామన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లు,కాఫీ గింజల ప్రాసెసింగ్ కోసం అత్యాధునిక యంత్రాలను అందుబాటులోకి తీసుకురావడం. గిరిజన రైతులకు శిక్షణ,సాగు పద్ధతుల్లో మెళకువలు నేర్పించి, దిగుబడి పెంచడం ద్వారా గిరిజన రైతుల ఆదాయాన్ని పెంచడం లక్ష్యంగా గ్లోబల్ బ్రాండింగ్లో అరకు కాఫీ' బ్రాండ్‌ను మరింతగా ప్రమోట్ చేసి, విదేశీ ఎగుమతులను ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. చిక్కమగళూరు రీసెర్చ్ సెంటర్‌లో నేర్చుకున్న కొత్త పద్ధతులను అరకు ప్రాంతంలోని వాతావరణానికి అనుగుణంగా అమలు చేయడంపై దృష్టి పెడతామన్నారు. ఈ పర్యటన ద్వారా అరకు కాఫీ రంగానికి కొత్త ఊపు లభిస్తుందని, పరిశోధనా సంస్థల సహకారంతో స్థానిక రైతులకు మేలు జరుగుతుందని మా జిల్లా తరపున,మా కాఫీ రైతుల తరపున అభినందనలు తెలియజేశారు.

### వైద్య విద్య జీవోల అమలుపై

# అధికారులతో సమీక్ష

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ ఛైర్మన్ తోట త్రిమూర్తులు



విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని మెడికల్ ఎడ్యుకేషన్ విభాగంలో ప్రభుత్వం జారీ చేసిన జీవోల అమలులో ఎటువంటి పొరపాట్లకు తావు ఉండరాదని ఆంధ్రప్రదేశ్ శాసనసభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్, తోట త్రిమూర్తులు అన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ 10వ పేజీలో

### ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో

# ఘనంగా రెండవ ప్రపంచ మెడిటేషన్ దినోత్సవం




విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

రెండవ ప్రపంచ మెడిటేషన్ దినోత్సవం సందర్భంగా సోమవారం విశాఖపట్నంలోని బ్రహ్మ కుమారీస్ పలు కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా విశాఖపట్నం ఈసీహెచ్ఎస్‌లో ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ రైల్వే న్యూ కాలనీ శాఖ మెడిటేషన్ కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 10వ పేజీలో

# సర్వే సర్టిఫికెట్లు ఇకపై ఆన్‌లైన్‌లో జారీ

## ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగనవసరం లేదు -జీవీఎంసీ కమిషనర్ వినూత్న ఆలోచనకు అభినందనలు : నగర మేయర్ పీలా శ్రీనివాసరావు



విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని భవనాలు, ఖాళీ స్థలాలకు ఇకపై సర్వే సర్టిఫికెట్లు జీవీఎంసీ వెబ్సైట్ ద్వారా ఆన్ లైన్ లోనే పొందవచ్చునని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో సర్వే సర్టిఫికెట్ అప్లికేషన్ ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగర పరిధిలో భవనాలు, ఖాళీ 10వ పేజీలో

# ఐటీ హిల్స్‌లో త్వరితగతిన మౌలిక సౌకర్యాలు

## ఏపీఐఐసీ ఇంజనీర్లతో గంటా




# ఐఎన్ఎస్ సర్కార్స్ కమాండర్‌గా మోహన్ బాధ్యతలు స్వీకరణ




# ప్రాణ సంకటంగా మారిన పాములేరు- మారేడుమిల్లి మధ్య రహదారి

## ఆర్ అండ్ బి శాఖ అధికారుల నిర్లక్ష్యమా? -అటవీశాఖ అనుమతులు మంజూరు చేయకపోవడమా?



చింతూరు( మారేడుమిల్లి) డిసెంబర్ 22, ప్రభాతవార్త

ఒక చిన్న నిర్లక్ష్యం నిత్యం వేలాది వాహనాలకు ప్రాణ సంకటంగా మారింది. మారేడుమిల్లి మండల కేంద్రం నుంచి సుమారు పది కిలోమీటర్ల దూరంలో పాములేరు అనే గ్రామం ఉంది. ఆ గ్రామానికి ఆనుకొని ప్రవహిస్తున్న వాగును పాములేరు అని నామకరణం చేశారు అదే పేరు ఆ గ్రామానికి కూడా వర్తించింది. పాములేరు వంతెన నుంచి మారేడుమిల్లి వైపుగా సుమారు 50 మీటర్లు సింగిల్ రోడ్డు ఉంది. ఈ రోడ్డుకు రెండు వైపులా వర్షాకాలంలో వరదనీటి ధాటికి అప్రోచ్ పైన వేసిన మట్టి మొత్తం కొట్టుకొని పోయి మోకాలి లోతు కాలవలు ఏర్పడ్డాయి. పర్యాటక ప్రాంతం కావడంతో పాటు తెలంగాణ, చత్తీస్గడ్ ఒరిస్సా,రాజమండ్రి ప్రాంతాలను కలిపే ఏకైక రహదారి కావడంతో పాటు నిత్యం వేలాది మంది పర్యాటకులు ఈ ప్రాంతానికి వచ్చి వెళుతూ ఉంటారు. ఆ వాగు వద్దకు రాగానే సింగిల్ రోడ్డుపై ఇరువైపులా వచ్చే వాహనాలు ఒకదానికి ఒకటి సైడ్ ఇచ్చుకునే పరిస్థితి లేదు. చిన్న వాహనాలు పొరపాటు రోడ్డు దిగితే స్టీరింగ్ విరిగిపోవటము, చక్రాల యాక్సిల్ విరిగి పోవటంతో వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. ఈ సమస్యను పరిష్కరించడానికి సంబంధిత ఆర్ అండ్ బి అధికారులకు కోట్ల రూపాయల బడ్జెట్ అవసరం లేదు. కేవలం 100 నుంచి 200 క్యూబిక్ మీటర్ల గ్రావెను ఆ ప్రదేశంలో వేస్తే వాహనాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పోతుంది. కానీ ఆర్ అండ్ బి శాఖ అధికారుల నిర్లక్ష్యమో, లేక 50 మీటర్లు రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయడానికి అటవీశాఖ అనుమతులు ఇవ్వటం లేదో తెలియదు కానీ ఈ సమస్య మాత్రం గత ఏడాది కాలంగా ఆ రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులకు మాత్రం ప్రాణ సంకటంగా మారింది. సో అధికారులు ఇప్పటికైనా స్పందించి లేదా స్వచ్ఛంద సంస్థలైన స్పందించి అక్కడ కనీసం ఒక పది 10వ పేజీలో

# అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించొద్దు

## పి జిఆర్.ఎస్.కు 344 అర్జీలు : జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్




# చిల్డ్రన్స్ ఏరీనాలో మరమ్మతులకు గురైన సెట్రల్ ఏసీ

## మూడు రోజులు కేటాయింపులు రద్దు -ప్రాంగణంలో రాజకీయ బ్యానర్లు, పోస్టర్లు నిషేధం -వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్‌భరత్ వెల్లడి

విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

నగరంలోని వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ ఏరీనా ప్రాంగణం కేటాయింపు నిబంధన ప్రకారం రాజకీయ సంబంధమైన బ్యానర్లు, పోస్టర్లు ప్రదర్శించడం నిషేధమని వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్‌భరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో పాటు సెంట్రల్ ఏసీ పనిచేయక పోవడాన్ని గుర్తించిన కారణంగా సోమవారంతో పాటు మరో రెండు రోజులు నిర్వహణ నిమిత్తం చిల్డ్రన్స్ ఏరీనా మొత్తం కేటాయింపులన్నీ రద్దు చేసినట్టు ఆయన వెల్లడించారు. బుక్ చేసుకున్న వారు చెల్లించిన రుసుము మొత్తం, వారికి తిరిగి చెల్లించినట్టు తెలిపారు. ఇది పూర్తిగా నిర్వహణ నిమిత్తం తీసుకున్న నిర్ణయమేకానీ, దీనికి ఎటువంటి రాజకీయపరమైన కారణం లేదని ఆయన వివరించారు. కాగా, వీఎంఆర్డీఏ బాలల ప్రాంగణం ధర్మాన ఆనంద్ పేరిట 'గెట్ టు గెదర్' కార్యక్రమం నిర్వహణకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకొని, మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదినోత్సం సందర్భంగా ఏరీనా ప్రాంగణంలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసినట్టు వివరించారు. బ్యానర్లు, పోస్టర్లు ప్రదర్శించడం కేటాయింపు నిబంధనలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు.

### చింతూరు అడిషనల్ డీఎంఅండ్ హెచ్ఓ అధికార దుర్వినియోగంపై

# విచారణ రిపోర్టును బహిర్గతం చేయాలి

## ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు డిమాండ్



చింతూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త:

అధికారాన్ని అడ్డం పెట్టుకొని డాక్టర్లను వేధింపులకు గురి చేస్తూ, నియంతల వ్యవహరిస్తున్న చింతూరు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ పుల్లయ్యని తక్షణమే సస్పెండ్ చేయాలిని, పుల్లయ్య వ్యవహార శైలిపై అన్ని ఆధారాలతో డాక్టర్లు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎందుకు పట్టించుకోవడం లేదని, ఏజెన్సీలో వైద్య వ్యవస్థని భ్రష్టు పట్టిస్తున్న డాక్టర్ పుల్లయ్యపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ పుల్లయ్య 10వ పేజీలో

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశం



## ఫీల్డ్ అసిస్టెంట్ల ప్రత్యామ్నాయ ఉపాధికి హామీ



**ఆనందపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**

గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారి ప్రత్యామ్నాయ ఉపాధికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం నేపథ్యంలో 50 మందికి పైగా ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంవీపీ కాలనీలోని నివాసంలో సోమవారం ఆయన్ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. విలీనం కారణంగా తాము ఉద్యోగాలు కోల్పోతామని, అర్హతలను బట్టి జీవీఎంసీలో ఉపాధి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కాపులుప్పాడ తదితర ప్రాంతాల విలీన సమయంలో మాదిరిగానే ఉద్యోగ భద్రత కల్పిస్తామని గంటా వారికి భరోసా ఇచ్చారు. విలీనం కారణంగా ఉత్పన్నమయ్యే సమస్యల గురించి ఇప్పటికే మున్సిపల్ మంత్రి నారాయణతో చర్చించానని పేర్కొన్నారు.

## గాజువాక సీతానగరం ఎస్సీ కాలనీలో సెమీ క్రిస్మస్ వేడుకలు

### కేక్ కట్ చేసిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డిలు

**గాజువాక, డిసెంబర్ 22,ప్రభాతవార్త**



జీవీఎంసీ 75వ వార్డు సీతానగరం ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద సీయోను ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ కనితి శ్రీను నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరసోదరీమణులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏసుప్రభువు గొప్ప దేవుడని, ఆయనను నమ్ముకున్న వారికి తప్పక మేలు జరుగుతుందని పేర్కొన్నారు. బైబిల్‌లోని వాక్యాలు ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక బలాన్ని ఇస్తాయని అన్నారు. క్రీస్తు మార్గంలో నడుచుకుంటూ సేవాభావంతో ప్రజలకు తోచిన సహాయం చేయడం దేవుని కృపతో సాధ్యమవుతుందని తెలిపారు. క్రీస్తు ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతూ క్రిస్మస్, నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. మారిటిపూడి పరదేశి, గొండేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి), మారిటిపూడి రాములు, టేకేటి శ్రీను, కనితి ఈశ్వరరావు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో క్రైస్తవ సోదరసోదరీమణులు హాజరై వేడుకలను నిర్వహించారు.

## బిపిసిఎల్ బాటిలింగ్ ప్లాంట్ భూమి కేటాయింపు నిలిపివేయాలి.. కార్పొరేటర్ గుడివాడ అనూష



**గాజువాకడిసెంబర్ 22,ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని మింది, ములగాడ, అక్కిరెడ్డిపాలెం, పంచవటి టౌన్‌షిప్ ప్రాంతాలు ఏళ్ల తరబడి పారిశ్రామిక కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష తెలిపారు. ఇప్పటికే ఉన్న పరిశ్రమల వల్ల గాలి, నీరు కాలుష్యానికి గురవడంతో ప్రజల్లో అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని అన్నారు. నివాస ప్రాంతాలకు సమీపంలోనే ప్రమాదకర గోదాములకు అనుమతులు ఇవ్వడం బఫర్ జోన్ నిబంధనలకు విరుద్ధమని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో గాజువాక ప్రాంతంలో బీపీసీఎల్ బాటిలింగ్ ప్లాంట్‌కు భూమి కేటాయిం చేందుకు పోర్ట్ ట్రస్ట్ చేస్తున్న ప్రయత్నాలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారతాయని హెచ్చరించారు. ఈ చర్యలు పర్యావరణ చట్టాలు, విపత్తుల నిర్వహణ చట్టం, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21కు విరుద్ధమని పేర్కొంటూ బీపీసీఎల్ ప్లాంట్ భూమి కేటాయింపును వెంటనే నిలిపివేయాలని జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. అధికారులు స్పందించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాలకు సిద్ధమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచవటి టౌన్‌షిప్ ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు.

## బలివాడ సత్యారావుకు జాతీయ 'సేవారత్న' పురస్కారం

**గాజువాక,డిసెంబర్ 22,ప్రభాతవార్త**




మానవతా సేవల్లో విశేషంగా కృషి చేస్తున్న గాజువాకకు చెందిన బలివాడ సత్యారావుకు జాతీయ స్థాయిలో సేవారత్న పురస్కారం లభించింది. హైదరాబాద్ యూసఫ్‌గూడలోని ఎన్ఎంఎస్ఇ కళా ప్రాంగణంలో జాతీయ శిష్టకరణ లేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన వార్షిక అవార్డుల కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని ప్రముఖ పారిశ్రామిక వేత్త డి.చక్రపాణి చేతులమీదుగా అందజేశారు. కలం స్నేహితులు కళావేదికను ఏర్పాటు చేసి అనేక మంది కవులను పరిచయం చేయడమే కాకుండా పలు మానవతా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బలివాడ సత్యారావు మాట్లాడుతూ నిష్పక్షపాతంగా ఎంపిక చేసిన జడ్జిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిష్టకరణం రాష్ట్ర సంఘం అధ్యక్షుడు అక్కుమహంతి నాగేశ్వరరావు, ఆల్ ఇండియా శిష్టకరణం ఉపాధ్యక్షుడు పోలుమహంతి ఉమా మహేశ్వరరావు, జె.వి.చంద్రబాబు, డి.నరేష్ పట్నాయక్, ఎస్. నరహరినాథ్, బాలగంగాధర్, నరసింహారావు, సదాశివుని లక్ష్మణరావు, బాసంగి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గో మాంసం అక్రమ రవాణా కేసులో ముగ్గురి అరెస్ట్


### మిగతా వారి కోసం గాలింపు ..పట్టుబడిన 189 టన్నుల మాంసం పూడ్చి వేతకు చర్యలు

**ఆనందపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**



గోవులను వధించి వాటి మాంసాన్ని అక్రమంగా ఇతర దేశాలకు తరలిస్తున్నారనే సమాచారంపై విచారణ జరిపిన ఆనందపురం పోలీసులు ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉంచిన గో మాంసాన్ని స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో డిసిపీ-1(శాంతి భద్రతలు) విఎన్ మణికంఠ చందోలు కేసుకు సంబందించిన వివరాలను వెల్లడించారు. గోవులను అక్రమంగా వధించి వాటి యొక్క మాంసాన్ని అక్రమంగాఇతర దేశాలకు తరలిస్తున్నారు అనే సమాచారం పై దేశవ్యాప్తంగా డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటిలిజెన్స్ అధికారులు ఇటీవల దేశంలోని కలకత్తా, గుజరాత్, విశాఖపట్నం తదితర పోర్టులలో తనిఖీ చేసి గోవు మాంసాన్ని సీజ్ చేశారని వివరించారు. అదే సమయంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులకు పలు ఫిర్యాదులు రావటంతో తమ పోలీస్ లు, రాష్ట్రవిజలెన్స్, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల శ్రీ మిత్ర కోల్డ్ స్టోరేజ్ కు వెళ్లి అక్కడ ఉన్న మాంసాన్ని తనిఖీ చేశారని చెప్పారు. అక్కడ ఉన్నది గేదె మాంసం అని మిస్టర్ ఓవర్ సీస్ కంపెనీ వారు విదేశాలకు ఎగుమతి చేయడానికి తమ కంపెనీలో నిల్వ చేసారని అక్కడ సిబ్బంది చెప్పినప్పటికీ అనుమానం వచ్చి 6 శాంపిల్స్ ను హైదరాబాద్ కు పంపగా అందులో 3 సాంపిల్స్ లో 87,945 కిలోల ఆవు మాంసం గాను, 2 సాంపిల్స్ లో 37,656 కిలోల ఎద్దు మాంసం గాను, 1 శాంపిల్ 18,720 కిలోల గేదె మాంసం గాను బయట పడిందన్నారు. ప్రాథమికంగా పరీక్షకు పంపిన మాంసంలో ఎక్కువ భాగం ఆవు మాంసం ఉన్నట్టు తేలడంతో ఆవులను చంపడం చట్టరీత్యానేరం కావడంతో ఆనందపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశామన్నారు. కేసు దర్యాప్తులో భాగంగాఅక్రమంగా నిల్వ చేసిన 1,89,737 కిలోల మాంసం ను సీజ్ చేసామని వివరించారు. విచారణలో భాగంగా మిస్టర్ ఓవర్ సీస్ కంపెనీ ఎం డి ఫరాన్ ను అరెస్టు చేసి విచారించగా ఆవు మాంసం ఇతర దేశాలకు ఎగుమతిచేయడంలో పెద్ద రాకెట్ ఉన్నట్టు గుర్తించామన్నారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించగా దర్యాప్తు అధికారి అయిన ఆనందపురం సిఐ వాసునాయుడు ప్రధాన నిందితులలో ఒకరు అయిన మన్సూర్ అలీ (గోవు మాంసం సరఫరాదారు)ని లోనివాలాలో అరెస్టు చేయగా తదుపరి దర్యాప్తు కోసం కోర్టు ఉత్తర్వులతో పోలీస్ కస్టడీకి తీసుకొని విచారిస్తున్నామన్నారు. రషీద్ ఖురేషి అనే మరో ప్రధాన నిందితుడిని ఉత్తర ప్రదేశ్ లోని మీరట్‌లో అరెస్ట్ చేసామని తెలిపారు. ఆవు మాంసాన్ని గేదె మాంసంగా చూపి దానిని అమ్ముకునేందుకు తప్పుడు ఇన్వాయిస్లు ఈ-వే బిల్లులు, హెల్త్ సర్టిఫికెట్ లను అక్రమంగా తయారు చేసినట్టు గుర్తించామని చెప్పారు. 189 టన్నుల అక్రమ మాంసాన్ని ధ్వంసం చేయడానికి కోర్టులో పిటిషన్ వేయగా అనుమతి ఇచ్చిందని తెలిపారు. ఈ సమావేశంలో ఏసీపీ ఎస్. అప్పలరాజు, ఎస్ ఐ హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## రామకృష్ణాపురం గ్రామ అధ్యక్షుడిగా వంకర బాబురావు ఎన్నిక



**ఆరిలోవ, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు రామకృష్ణాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రామ అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షుని పదవికి జరిగిన గ్రామ సంఘం ఎన్నికలలో వరుసగా రెండోసారి వంకర బాబురావు గ్రామ అధ్యక్షుడిగా విజయం సాధించారు. మూడేళ్లకు ఒకసారి జరిగే ఎన్నికల్లో ఈ ఏడాది రామకృష్ణాపురం అధ్యక్షుని పదవి కాల పరిమితి ముగియడంతో గ్రామ ప్రజల సారథ్యంలో గ్రామ సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికలలో డోల భవీరుడు, ఈశరి ఆదినారాయణ, వంకర బాబురావు ముగ్గురు పోటీ చేశారు. గ్రామ ఓట్లు 540 కాగా పోలింగ్ అయిన ఓట్లు 521గా తెలిపారు. ఈ ఎన్నికలలో వంకర బాబురావుకు 289, డోలా భవీరుడికి 189, ఈశరి ఆదినారాయణకు 39 ఓట్లు రావడంతో వంకర బాబురావు 100 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు.

## విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ పిజిఆర్ఎస్‌కు 120 ఫిర్యాదులు

**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)**




విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 120 ఫిర్యాదులు అందాయి..సిపి బాగ్చి ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగినచర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## చింతూరు అడిషనల్ డిఎంఅండ్ హెచ్ఓ అధికార దుర్వినియోగంపై..

9వ పేజీ తరువాయి ..

వేధింపులు, అక్రమాలు అవినీతి, అధికార దుర్వినియోగం వలన తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని చింతూరు ఐటీడీఏ పరిధిలోని 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులు పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం విచారణ చేపట్టిన అధికారులు డా.పుల్లయ్యపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ప్రశ్నించారు. ఏజెన్సీలో గిరిజనులకు అందే అంతంత మాత్రం వైద్యం కూడా పుల్లయ్య లాంటి వారి వలన అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పదిమంది డాక్టర్లు కంప్లైంట్ చేసిన అనంతరం విచారణ చేపట్టిన అధికారులు, విచారణ రిపోర్టును ఎందుకు బహిర్గతం చేయడం లేదంటూ ప్రశ్నించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని నియంతల వ్యవహరిస్తూ డాక్టర్లను వేధింపులకు గురి చేస్తున్న డాక్టర్ పుల్లయ్యను తక్షణమే సస్పెండ్ చేయాలని, లోతా రామారావు డిమాండ్ చేశారు. ఏజెన్సీలో గిరిజనులకు వైద్య సేవకు ముందుకు వస్తున్న డాక్టర్లపై వేధింపులకు గురి చేస్తే, కొందరు వేధింపులు తట్టుకోలేక బదిలీ అయ్యారనీ, ఇటువంటి నేపథ్యంలో ఏజెన్సీలో గిరిజనులకు వైద్యం అందరిని ద్రాక్షగానే ఉంటుందని అన్నారు. ఇప్పటికే గిరిజనులకు అంతంతమాత్రంగా అందే వైద్యం ఇటువంటి అధికారి పర్యవేక్షణలో ఉండటం దురదృష్టకరమన్నారు. డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ పుల్లయ్య తన పదవిని అడ్డం పెట్టుకొని ఏజెన్సీలో ఉన్న ఆర్ఎంపీలను, డాక్టర్లను బెదిరిస్తూ పేషెంట్ రిఫరలు తన ప్రైవేట్ క్లినిక్‌కి తరలిస్తూ వ్యాపారం చేసుకుంటున్నారని లోతా రామారావు అన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారణ లో వెలుగు చూసిన అంశాలను బహిరంగపరచాలని, అలాగే డా. పుల్లయ్యపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా మన్నారు. లేనిపక్షంలో ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.




## ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్తను..

9వ పేజీ తరువాయి ..

పేర్కొన్నారు. సోమవారం నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలోని జోగినాథపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'డిజిటల్ లక్ష్మి' (సీఎస్సీ) కేంద్రాన్ని ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. స్థానిక లబ్ధిదారురాలు పైలా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ, స్వయం సహాయక సంఘాల్లో ఉండి, డిగ్రీ పూర్తి చేసిన మహిళలను ఎంపిక చేసి ప్రభుత్వం వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతోందన్నారు. ఇందులో భాగంగా లబ్ధిదారులకు రూ.3 లక్షల బ్యాంకు రుణం మంజూరు చేయడంతో పాటు, మెప్మా ఆధ్వర్యంలో కంటైనర్, కంప్యూటర్, ఇతర సాంకేతిక పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ డిజిటల్ లక్ష్మి కేంద్రం ద్వారా ప్రజలకు ఒకే చోట 36 రకాల సేవలు అందుబాటులో ఉంటాయని ఆమె వివరించారు. ముఖ్యంగా కరెంటు బిల్లుల చెల్లింపు, మొబైల్ రీఛార్జ్, బస్, రైలు మరియు విమాన టికెట్ల బుకింగ్, పోస్టల్ సేవలు, బ్యాంకింగ్ సేవలు, ఇన్సూరెన్స్,ఆధార్ సంబంధిత సేవలు సులభంగా పొందవచ్చని తెలిపారు. ప్రజలందరూ ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలని పద్మావతి పిలుపునిచ్చారు. డిజిటల్ లక్ష్మి సెంటర్ వద్దకు వచ్చే వారు ప్లాస్టిక్ కవర్లు గానీ, ఇతర ప్లాస్టిక్ వస్తువులు గానీ తీసుకురాకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి రమణ, వైస్ చైర్మన్ కన్నం నాయుడు, స్థానిక కౌన్సిలర్ వరహాలమ్మ, సత్తిబాబు, ఇంచార్జి బాబులు, రెడ్డి రాజు బాబు, ఇతర డిజిటల్ లక్ష్మీలు, ఆర్పీలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణ సంకటంగా మారిన పాములేరు- మారేడుమిల్లి మధ్య రహదారి

9వ పేజీ తరువాయి ..

నుంచి 50 ట్రాక్టర్ల మట్టిని పోసి అయినా ఆ గోతులను పూడిస్తే వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పోతుంది. రెండు ఐటీడీఏల పరిధిలో ఉన్న ఈ ప్రాంతంపై అధికారులు ఇంత నిర్లక్ష్యంగా ఉంటే సంబంధిత ఉన్నతాధికారులు ఎందుకు కన్నెర చేయడం లేదనిది స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఒక వైపు రంపచోడవరం ఐటీడీఏ పరిధిలోని ప్రాంతం మరోవైపు చింతూరు ఐటిడిఏ పరిధిలోని ప్రాంతం కావడం గమనార్హం పాములేరు వాగు వంతెన నుంచి మారేడుమిల్లి వైపు ఒక 50 మీటర్లు చింతూరు వైపు ఒక 25 మీటర్లు ఇదే పరిస్థితి దాపురించి ఉంది. సో ఉన్నతాధికారునైనా దీనిమీద కనీసం స్పందించి చర్యలు చేపట్టాలన్నదే ఈ కథనం సారాంశం.

## సర్వే సర్టిఫికెట్లు ఇకపై ఆన్‌లైన్‌లో జారీ

9వ పేజీ తరువాయి ..

స్థలాలకు సర్వే సర్టిఫికెట్ పొందవలసి ఉన్నందున ప్రజలకు ఇబ్బందులు లేకుండా జీవీఎంసీ కమిషనర్ వినూత్న ఆలోచనతో సర్వే సర్టిఫికెట్లను జీవీఎంసీ వెబ్సైట్ ద్వారా ఇకపై సులభంగా ఆన్లైన్ లోనే జారీ చేసేందుకు శ్రీకరం చుట్టారని తెలిపారు. అందుకు సంబంధించిన అప్లికేషను నేడు లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సర్వే సర్టిఫికెట్లు మాన్యువల్ పద్ధతిలో జరుగుతున్నందున ప్రజలు ఎక్కువ సమయం వెచ్చించడంతోపాటు కార్యాలయాలు చుట్టూ తిరగడం జరుగుతుందని, ఈ సర్వే సర్టిఫికెట్లు ఆన్లైన్లో దరఖాస్తు చేయడం వలన వారం రోజుల్లోనే సర్వే సర్టిఫికెట్ను పొందువచ్చునన్నారు . అలాగే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు ఏ స్థాయిలో ఉందో నేరుగా తెలుసుకోవచ్చునన్నారు. అలాగే అధికారులు సర్వే సర్టిఫికెట్లు వారం రోజుల్లో ఆన్లైన్ లోనే జారీ అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు సౌకర్యార్థం జీవీఎంసీ పరిధిలోని భవనాలు, ఖాళీ స్థలాలకు సర్వే సర్టిఫికెట్లు పొందేందుకు మాన్యువల్ పద్ధతి కాకుండా ఇకపై జీవీఎంసీ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ పద్ధతిలో పొందేందుకు నేడు సర్వే సర్టిఫికెట్ అప్లికేషన్ లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సర్వే సర్టిఫికెట్ల కొరకు ప్రజలు జీవీఎంసీ ప్రధాన కార్యాలయం జోనల్ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఇకపై వారం రోజులలో సులభంగా ఆన్లైన్లోనే సర్వే సర్టిఫికెట్ పొందవచ్చునన్నారు.

### సర్వే సర్టిఫికెట్ కొరకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకొను ప్రక్రియ..

పౌరులు అధికారిక జీవీఎంసీ వెబ్‌సైట్ ద్వారా తమ లాగిన్ వివరాలతో ప్రవేశించి లేదా కొత్త వినియోగదారులుగా నమోదు చేసుకుని సర్వేయర్ సర్టిఫికేట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. www.gvmc.gov.in వెబ్సైట్ నందు లాగిన్ అయిన తర్వాత, Citizen Services - e-Request - Surveyor Certificate విభాగాన్ని ఎంపిక చేసుకుని దరఖాస్తుదారుడి వివరాలు, ఆస్తి వివరాలు నమోదు చేసి, అవసరమైన సహాయక పత్రాలను అప్‌లోడ్ చేస్తూ ఆన్‌లైన్ నమోదు ఫారమ్‌ను పూరించాలి. దరఖాస్తు సమర్పించిన వెంటనే, దరఖాస్తు స్థితిని అనుసరించేందుకు ప్రత్యేక రిఫరెన్స్ నంబర్ సృష్టించబడుతుంది. జీవీఎంసీ అదనపు కమిషనర్లు డివి రమణమూర్తి, ఎస్ ఎస్ వర్మ,, చీఫ్ సిటీ ప్రభాకర్ రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇఎన్వి నరేష్ కుమార్ డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్. శ్రీనివాసరావు, వ్యయపరిశీలకులు సి.వాసుదేవ రెడ్డి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విశాఖలో అట్టహాసంగా పీసా మహోత్సవ్



9వ పేజీ తరువాయి ..

ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం స్థానిక పోర్టు స్టేడియంలో విలేకరుల సమావేశం నిర్వహించిన వారు ఉత్సవ్‌కు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ క్రమంలో ముందుగా పీసా మహోత్సవ్ మస్కట్ కృష్ణ జింక, పీసా రన్ టీషర్టులను, టోపీలను ఆవిష్కరించటంతో పాటు, మహోత్సవ్ బెలూన్ ను ఎగురవేశారు. పంచాయతీ రాజ్ జాయింట్ సెక్రటరీ ముక్తా శేఖర్, ఏపీ పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణతేజ మాట్లాడుతూ కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన వెల్లడించారు. 23వ తేదీ ఉదయం 6.00 గంటలకు ఆర్కే బీచ్ రోడ్డులో 10కె పీసా రన్ జరుగుతుందని, తదనంతరం 9.00 గంటలకు పోర్టు ఇండోర్ స్టేడియంలో కబడ్డీ సెమీఫైనల్ మ్యాచ్ లు ప్రారంభమవుతాయని తెలిపారు. 10 గంటల నుంచి క్రికెట్ స్టేడియంలో మహిళలు, పురుషుల జట్ల ఆధ్వర్యంలో ఆర్చరీ పోటీలు జరుగుతాయని వివరించారు. అలాగే మధ్యాహ్నం 2.30 గంటల నుంచి క్రీడాకారులు, అధికారులు, గిరిజన ప్రజల ఆధ్వర్యంలో డెమో క్రీడాపోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. 24వ తేదీ 11గంటల నుంచి కళావాణి స్టేడియంలో వివిధ రాష్ట్రాల సంస్కృతీ, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయని చెప్పారు. రెండు రోజుల కార్యక్రమాల్లో భాగంగా గిరిజనులు తయారు చేసిన వివిధ రకాల వస్తువులతో కూడిన స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పీసా మహోత్సవ్‌లో అందరూ భాగస్వామ్యమై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారిద్దరూ పిలుపునిచ్చారు.

## ప్రజాపిత బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో..

9వ పేజీ తరువాయి ..


బ్రహ్మ కుమారి శాఖ నిర్వాహకురాలు రాజయోగిని బికె శశికళ అక్కయ్య ఎక్స్ డిఫెన్స్ వెట్రన్స్, సిబ్బందికి చక్కని సహజరాజు యోగ అభ్యాసం చేయించారు. ఆమె భారతదేశం ఔన్నత్యం దేవి దేవత సంప్రదాయం, భవిష్యత్తులో వచ్చే రామరాజ్యం గురించి తెలియజేశారు. పాశ్చాత్యులు భారత దేశ యోగా పద్ధతులను అవలంబించటానికి మక్కువ చూపిస్తుంటే మన దేశ వాసులు పాశ్చాత్య సాంప్రదాయాలకు, సిద్ధాంతాలకు లోబడుతూ సనాతన సంస్కృతిని, ధర్మాన్ని మరిచిపోయారని, దైనందిక జీవితంలో కర్మయోగం, రాజయోగం ప్రాముఖ్యత, మెడిటేషన్ పరిభాష, మహత్వం, లాభాల గురించి, నిరోగిగా కావటానికి యోగం ఎంత గానో ఉపయోగపడుతుందని, సైకో సొమాటిక్ రుగ్మతలు నియంత్రించగలరని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వెటరన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ తాను బ్రహ్మ కుమారీస్ ముఖ్యస్థానం అయిన మౌంట్ అబూకు వెళ్లి అక్కడ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నానని, ఎలాంటి అనారోగ్య సమస్యలు అయినా రాజయోగం ద్వారా తగ్గించుకో వచ్చునని, ఉపశమనం పొందవచ్చు అని తెలియజేశారు. పోలీక్లినిక్ అధికారి-ఇన్-చార్జ్ కెప్టెన్ సి.జి.రాజు (రిటైర్డ్) విచ్చేసిన బ్రహ్మ కుమారీలకు, పాల్గొన్న వారందరికీ (సుమారు 60 మందికి), అతిథిగా విచ్చేసిన రిటైర్డ్ బ్రిగేడియర్ కుమార్‌కి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**(అనకాపల్లి/ నక్కపల్లి, ప్రభాతవార్త)**

అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మొత్తం 36 ఫిర్యాదులను స్వీకరించారు. స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు: భూ తగాదాలు - 25, మోసపూరిత వ్యవహారాలు -1, ఇతర విభాగాలకు చెందినవి 10 ఈ సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా ఫిర్యాదు ద్వారా నుంచి స్వీకరించారు అనంతరం స్పందించిన ఎస్పీ పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశిస్తూ ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి వాస్తవాలను నిర్ధారించి 7 రోజుల్లోపు విచారణ పూర్తిచేసి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చేపట్టిన చర్యల నివేదికలను జిల్లా పోలీసు కార్యాలయానికి తప్పనిసరిగా సమర్పించాలని స్పష్టం చేశారు. ఫిర్యాదు దారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను శ్రద్ధగా విన్న ఎస్పీ ప్రజలకు వేగవంతమైన న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత. ప్రజా సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా పరిష్కరించడంలో అనకాపల్లి జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.దేవ ప్రసాద్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బక్కన్నపాలెం జెడ్పీ హైస్కూల్‌లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం




**విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

గణిత దినోత్సవం సందర్భంగా బక్కన్నపాలెం జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం హెచ్ఎం జి.నాగు ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం మాట్లాడుతూ మన జీవితంలో గణితం ఒక భాగమని, విద్యార్థులు గణితంలో రాణించాలని కోరారు. గణిత ఉపాధ్యాయులు దివాకర్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణిత పితామహుడని, 1729ను రామానుజన్ నంబర్ అంటారని, అతని పుట్టిన రోజునే జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకొంటారన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన గణిత ఎగ్జిబిషన్ అందర్నీ ఆలోచింపజేసింది. ఎగ్జిబిషన్‌తో పాటు గణిత క్విజ్‌ల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించొద్దు

**అనకాపల్లి (కలెక్టరేట్ ) డిసెంబర్ 22, ప్రభాతవార్త**

తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో పిజిఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చే అర్జీదారుల సమస్యలను సంబంధిత అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని వివిధ శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, డి.అర్వో., వై.సత్యన్నా రాయణ రావులు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమె చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు అధికారులకు సూచించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్‌లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1 1 0 0 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్ లో 344 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి జిఆర్ఎస్ జిల్లా సమన్వయ అధికారి ఎస్ సుబ్బలక్ష్మి, సి.పి.ఓ. జి.రామారావు, మెప్మా, డిఆర్ డిఎ, ఐసిడిఎస్, గృహనిర్మాణ పథక సంచాలకులు కె సరోజినీ, శచి దేవి, సూర్య లక్ష్మి శ్రీనివాస్, డిఈఓ జి.1అప్పారావు నాయుడు, జిల్లా ఎక్సయిజ్ అధికారి వి.సుదీర్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ హిల్స్‌లో త్వరితగతిన మౌలిక సౌకర్యాలు

**విశాఖపట్నం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:**

మధురవాడ ఐటీ హిల్స్ ప్రాంతంలో యుద్ధ ప్రాతిపదికన రోడ్లు, డ్రెయిన్లు, లైట్లు, బ్యూటిఫికేషన్ వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఐటీ హిల్స్‌లో ప్రతిపాదించిన అభివృద్ధి పనుల గురించి ఆయన ఏపీఐఐసీ ఇంజనీర్లతో ఎంవీపీ కాలనీలోని నివాసంలో సోమవారం సమీక్షించారు. కాగ్నిజెంట్, ఫ్లూయంట్ గ్రిడ్, ఇమాజినేటివ్, సత్వా తదితర ప్రముఖ ఐటీ సంస్థలకు ప్రభుత్వం శంకుస్థాపన చేసిన నేపథ్యంలో మౌలిక వసతుల కల్పన వేగంగా జరగాలని ఆదేశించారు. నాణ్యతతో రాజీ పడకుండా నిర్దేశించిన గడువు లోగానే పనులు పూర్తి కావాలన్నారు. విశాఖను మోడల్ ఐటీ హబ్ గా తీర్చి దిగడానికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అన్ని చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.

### ఫీల్డ్ అసిస్టెంట్ల ప్రత్యామ్నాయ ఉపాధికి హామీ

గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారి ప్రత్యామ్నాయ ఉపాధికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. భీమిలి రూరల్, ఆనందపురం, పద్మనాభం మండలాలను జీవీఎంసీలో విలీనం చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం నేపథ్యంలో 50 మందికి పైగా ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంవీపీ కాలనీలోని నివాసం లో సోమవారం ఆయన్ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. విలీనం కారణంగా తాము ఉద్యోగాలు కోల్పోతామని, అర్హతలను బట్టి జీవీఎంసీలో ఉపాధి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కాపులుప్పాడ ప్రాంతాల విలీన సమయంలో మాదిరిగానే ఉద్యోగ భద్రత కల్పిస్తామని గంటా వారికి భరోసా ఇచ్చారు. విలీనం కారణంగా ఉత్పన్నమయ్యే సమస్యల గురించి ఇప్పటికే మున్సిపల్ మంత్రి నారాయణతో చర్చించానని పేర్కొన్నారు.

### గంటాను కలిసిన లొడగల కృష్ణ

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును విశాఖ జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన లొడగల కృష్ణ సోమవారం ఎంవీపీ కాలనీలో ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కృష్ణను శాలువా కప్పి అభినందిస్తూ.. పార్టీ ప్రతిష్ఠ పెంచేలా పని చేయాలని, రాబోయే జీవీఎంసీ ఎన్నికల్లో తిరుగులేని విజయం దక్కేలా కృషి చేయాలని గంటా చెప్పారు. లొడగల కృష్ణ వంటి క్రమశిక్షణ గల కార్యకర్తకు ఈ పదవి ఇవ్వడం ద్వారా టీడీపీ అధిష్ఠానం గుర్తింపునిచ్చిందని పేర్కొన్నారు.

## ఐఎన్ఎస్ సర్కార్స్ కమాండర్‌గా మోహన్ బాధ్యతలు స్వీకరణ

**విశాఖపట్నం, డిసెంబర్ 22 ప్రభాతవార్త**

ఐఎన్ఎస్ సర్కార్స్ కమాండ్‌కు కమాండర్‌గా హ్యాపీ మోహన్ వీఎస్ఎమ్ కమాండర్ కార్తీక్ మూర్తి వద్ద నుండి బాధ్యతలు సోమవారం స్వీకరించారు. సీఎమ్‌డీఈ కార్తీక్ మూర్తి 1998లో భారత నావికాదంలో నియమితులయ్యారు. గన్నరీ, క్షిపణి నిపుణుడు ఆయన భారత నావికాదళ నౌకలు టి80, విపుల్, కుతార్, సాత్పురాలకు ఆయన నాయత్వం వహించారు. నావికాదళం ప్రధాన కార్యలయంలో పదవీకాలాలు సహా వివిధ సిబ్బంది , బోధనా నాయమాకాలను నిర్వహించారు. ఆయన ఇండోనేషియాలోని జకార్తాలోని భారత రాయబార కార్యాలయంలో డిఫెన్స్ అటాచీగా కూడా పనిచేశారు.


**వార్త VAARTHA CLASSIFIEDS — CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ We Amit Arora and Kavita Arora are Changing our daughter's name to Shayna Arora, previously called as Shayna Amit Arora, R/O Flat No 401, MK Meadows, Pedda Rushikonda, Visakhapatnam, 530045. Now changed our daughters name from Shayna Amit Arora to Shayna Arora. Henceforth she will be called as Shayna Arora for all purposes vide affidavit dated 19th Dec 2025.
(Ro.No.35638)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
**అక్కయ్యపాలెం-II బ్రాంచ్**
ప్లాట్ నెం.4, మెయిన్ రోడ్డు, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016.
ఫోన్: 0891-2546744, ఇ-మెయిల్: UBIN0801852@unionbankofindia.bank.in

**[రూల్ 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54/2002) ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం ప్రాంతీయ కార్యాలయం** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, అందలి రూలు 3 తో కలిపి చదవవలసిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **06.10.2025** వ తేదీన జారీచేసిన డిమాండ్ నోటీసు అందిన తేది నుండి 60 రోజుల లోపు నోటీసులో పేర్కొనబడిన సదరు బకాయి **రూ. 23,02,885/- (అక్షరాల ఇరవై మూడు లక్షల రెండు వేల ఎనిమిది వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే)** మొత్తమును చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): శ్రీ ముక్కి రాంబాబు** వారిని కోరుతూ డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత సదరు బకాయి మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **18.12.2025వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు/ హామీదారులు మరియు ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతను హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తితో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలు జరిపిన అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అక్కయ్యపాలెం-II బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బకాయి **రూ.23,02,885/- (అక్షరాల ఇరవై మూడు లక్షల రెండు వేల ఎనిమిది వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే)** + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సదరు చట్టం నందలి సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను లీజు, అప్పగించుట లేదా విక్రయించుట ద్వారా బదిలీచేయుట కొరకు బహిరంగ వేలం లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరుట లేదా ప్రైవేటు ఒప్పందం కొరకు అమ్మకపు నోటీసు ప్రచురణ తేదీకు ముందుగా ఏ సమయంలోనైనా పైన తెలిపిన మొత్తంతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు మాకు సంభవించిన వ్యయాలు అన్నింటినీ చెల్లించి సెక్యూర్డ్ ఆస్తులను మీరు విడిపించుకోవలసినదిగా కోరడమైనది.

**స్థిరాస్తి వివరములు :**

షెడ్యూల్ : విశాఖపట్నం జిల్లా, పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ యొక్క అధికార పరిధి, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధి, గాజువాక మండలం, వడ్లపూడి గ్రామం యొక్క సర్వే నెం.49/5 & 7 ప్రకారం విస్తీర్ణం 288.5 చ॥గ॥లు లేదా 241.21 చ॥మీ॥లులోని ప్లాట్ నెం.106 తో ఉన్న మొత్తం ఆస్తి. స్థలం హద్దులు : **తూర్పు** : 33 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : ప్లాట్ నెం.107, **పడమర** : ప్లాట్ నెం.108, **ఉత్తరం** : ప్లాట్ నెం.105.

పైన చెప్పబడిన షెడ్యూల్ 'ఎ' ఆస్తి నందు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 41.25 చ॥గ॥లు లేదా 34.49 చ॥మీ॥లు స్థలంతో "అమ్మ సాయి సద్గురు రెసిడెన్సీ" యొక్క రెండవ అంతస్తులోని ఏరియా 900 చ॥అ॥లుతో (అన్ని కామన్ ఏరియాలతో కలిపి) మరియు సెల్లార్/స్టిల్ట్ ఫ్లోర్ నందు 60 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో ఫ్లాట్ నెం.S-2 తో ఉన్న రెసిడెన్షియల్ ఫ్లాట్ డి నెం.28-76-6/4, అసెస్‌మెంట్ నెం.1086311793, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం.1113300 OV 1008951 తో కలదు. ఫ్లాట్ హద్దులు : **తూర్పు** : ఓపెన్ స్పేస్, **దక్షిణం** : ఓపెన్ స్పేస్, **పడమర** : ఉమ్మడి వరండా, **ఉత్తరం** : ఓపెన్ స్పేస్.

(పెదగంట్యాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, డాక్యుమెంట్ నెం.700/2022 తేది.16.02.2022 ప్రకారం ఆస్తి శ్రీ ముక్కి రాంబాబు గారి పేరున గలదు).

తేది : 18.12.2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా




## విద్యార్థులకు బాల్య వివాహ వ్యవహాలపై అవగాహన సదస్సు

**ఎస్ రాయవరం ప్రభాతవార్త**



యలమంచిలి ఏం ఎల్ ఎస్ఏ, చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి టి విజయ అదేశాల మేరకు ఈ రోజు అనగా సోమవారం యలమంచిలి కోర్ట్ ప్యానెల్ లాయర్ టి. నూకరాజు, కోర్టు పి ఎల్ వి లు చిరంజీవి, కుమారి, సియ్యాదుల నాగేశ్వరావు, సురేష్ లతో కలిసి యస్. రాయవరం మండలం , చిన్నగుమ్ములూరు, దార్లపూడి గవర్నమెంట్ హై స్కూల్ ను సందర్శించి మౌలిక సదుపాయాలు, భోజనం పథకం గురించి అడిగి తెలుసుకోడంతో పాటుగా చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ పై అవగాహన కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆయా పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీస్‌లు అంగన్వాడీలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్ద పెద్ద పల్లకిపై స్వామివారి తిరువీధి సేవ

**నక్కపల్లి ప్రభాతవార్త**



మండలంలోని ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతముపై స్వయం వ్యక్తంగా వేంచేసి యున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా సోమవారం ఏడవ రోజు ఉదయం పెద్దపల్లకిపై స్వామివారి ఉత్సవమూర్తులతోనూ చిన్న పల్లకిలో గోదాదేవి అమ్మవారు ఉత్సవమూర్తులతో తిరువీధి సేవ ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో నిత్య కార్యక్రమములు బాల భోగ నివేదనలు తిరుప్పావై సేవా కాలము నిర్వహించారు. తరువాత శ్రీదేవి భూదేవి సమేత కల్కి వెంకటేశ్వర స్వామి వారిని పెద్ద పల్లకిలోను గోదాదేవి అమ్మవారిని చిన్నపల్లకిలోనూ అధిష్ఠింపచేసి మేళతాళములతోనూ మంగళ వాయిద్యములతోనూ గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం గోదాదేవి సన్నిధి వద్ద కీస్ కిసెన్రు ఎంగుం అనై చ్ఛాత్తన్ ఏడవ రోజు పాశురంతో విశేషంగా నిరాజనాలు సమర్పించారు. అనంతరం తీర్థ గోష్టి భక్తులందరకు ప్రసాద్ వినియోగము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు భక్తులు సుధూరు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు హాజరయ్యారు.



## దేవవరపు కుటుంబాన్ని పరామర్శించిన "గెడ్డం బుజ్జి"

**పాయకరావుపేట, ప్రభాతవార్త**



మండలంలోని పాల్తేరు గ్రామంలో ఉన్న దేవవరపు కుటుంబాన్ని జనసేన పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు గడ్డం బుజ్జి పరామర్శించారు. సోమవారం పాల్తేరు లో ఉన్న దేవవరపు లోవరాజు ఇంటికి చేరుకొని ఇటీవల మరణించిన భార్య దేవవరపు అప్పలరాజు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరవశించి ధైర్యం చెప్పారు ఆయనతోపాటు పరామర్శించిన వారిలో నామవరం పిఏసిఎస్ అధ్యక్షులు గడ్డం కన్నబాబు , ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి దేవవరపు రఘు, పాల్తేరు గ్రామ ఎంపీటీసీ మాకినీడి చిట్టిబాబు, పాల్తేరు గ్రామ ఉప సర్పంచ్ దేవవరపు శివరాజు, మాజీ మాజీ ఉప సర్పంచ్ దేవవరపు రాంబాబు, తెలుగుదేశం నాయకులు సుంకరపు సూరిబాబు, మాకినీడి సత్తిబాబు, దేవవరపు బుజ్జి, దేవవరపు సురేంద్ర, దేవవరపు సత్తిబాబులు ఉన్నారు.

## పల్లెల్లో వైయస్ జగన్ జన్మదిన వేడుకలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం రాత్రి మండలంలోని పల్లెల్లో అభిమానులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నక్కపల్లి, యస్ సి కాలనీ ,రేబాక, జి. జగన్నాధపురం, అమలాపురం, వేంపాడు, తదితర గ్రామాల్లో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో రాష్ట్ర పార్టీ కార్యదర్శి వీసం రామకృష్ణ పాల్గొని కేక్ కట్ చేశారు జగన్మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. ఆయనతోపాటు మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు అయినంపూడి బంగార్రాజు, యువ నాయకులు అయినంపూడి సురేష్ రాజు, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి సూరకాసులు గోవిందు, ఉప సర్పంచ్ వీసం రాజు, కాకర వెంకట్రావు, ముద్ద శ్రీను లతోపాటు పలువురు దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గణితాన్ని ఇష్టంగా నేర్చుకోవాలి: యంఇఓ కే.నరేష్

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ప్రతీ విద్యార్థి గణితాన్ని ఇష్టపడి నేర్చుకోవాలని, అప్పుడే సరికొత్త ఆవిష్కరణలు రూపొందించే వీలుంటుందని స్థానిక మండల విద్యాశాఖాధికారి కే.నరేష్ అన్నారు. సోమవారం మండలంలో 13 ఉన్నతపాఠశాలలతో పాటు గురుకులం, కే.జీ.బీ.వి పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో రామానుజన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అంబరాన్నంటేవిధంగా గణితదినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. వేంపాడు హైస్కూల్ లో హెచ్.ఎమ్. యు.వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు స్థానిక యంఇఓ కే.నరేష్, అదనపు విద్యాశాఖాధికారి రుత్తల నాగన్నదొరలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముందుగా గణితం ల్యాబ్‌ను నరేష్‌తో పాటు గ్రామ సర్పంచ్ యేడిద నూకరత్నం రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన వివిధ గణిత నమూనాలు పలువురు చూపరులను ఆకట్టుకున్నాయి.గణితంలో రామానుజన్ చేసిన అద్భుతమైన కృషిని విద్యార్థులకు వివరించారు.ప్రతీ విద్యార్థి గణితంయొక్క ప్రాముఖ్యత తెలుసుకుని గణితంపై పట్టుసాధించాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని చిన్నదొడ్డిగళ్ళు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా సోమవారం నిర్వహించారు. హెచ్‌యంవి.బాలాజీ ఆధ్వర్యంలో గణిత ఉపాధ్యాయులు సాంబశివరావు విజయ్ గణిత నమూనాలతో ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవీంద్రనాథ్ ఠాగూర్ క్లబ్ వ్యవస్థాపకులు వై వి రమణ పాల్గొన్నారు.

## మా గ్రామాలకు ప్రత్యేక పంచాయతీలుగా ఎంపిక చేయండి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పెద్ద తీనర్ల శివారు దొండవాక, రాజయ్యపేట శివారు బోయపాడు, దేవవరం శివారు ఒడ్డిమెట్ట తోపాటు గుడిచర్ల కొత్తూరు దొంకాడ కొత్తూరు కలిపి ప్రత్యేక పంచాయతీలుగా ఏర్పాటు చేయాలంటూ డిప్యూటీ ఎంపీడీవో కే. చలపతిరావు కు సోమవారం ఆయా గ్రామాలకు చెందిన పెద్దలు ప్రతిపాదనలు వినతి పత్రాలు అందజేశారు. స్పందించిన చలపతిరావు జిల్లా అధికారులకు పంపిస్తానని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు వేంపాడు కార్యదర్శి కాకరసత్యం ఉన్నారు.

# బకాయిలు చెల్లించాలి, క్రషింగ్ ప్రారంభించాలి: షుగర్ ఫ్యాక్టరీ వద్ద 25వ తేదీ నుండి రిలే నిరాహార దీక్షలు

**చోడవరం, డిసెంబరు 22, ప్రభాతవార్త:**

రాష్ట్రంలోని సహకార రంగంలో అన్ని విధాల అగ్రగామిగా నడుస్తూ సుమారు 65 సంవత్సరాలకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగి లక్షలాది రైతు కుటుంబాలకు జీవనోపాధిని కల్పిస్తున్న గోవాడ సుగర్స్ లో కార్మికులు, కర్షకులు బకాయిలు తక్షణమే చెల్లించి,ఈ ఏడాది క్రషింగ్ ప్రారంభం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. అఖిలపక్ష నేతలతో సోమవారం గోవాడ సుగర్స్ వద్ద ఆందోళనకు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అలాగే రైతు ప్రతినిధి పప్పల జయదేవ్ మాట్లాడుతూ ప్రజలందరకు తీపిని పంచే చెరకు రైతాంగానికి, కార్మికులకు విధి విపత్కర పరిస్థితుల్లో తన బ్రతికే చేదెక్కిందని కార్మిక కర్షక కుటుంబాలు ఆవేదన చెందుతున్నాయని అన్నారు. కార్మిక సంఘం నాయకుడు సరగడం రామ నాయుడు మాట్లాడుతూగత్యంతరం లేని స్థితిలో గానుగ క్రషర్లే దిక్కయ్యాయిని అన్నారు. ప్రజా సంఘ నాయకులు వరప్రసాద్ మాట్లాడుతూ ఆశ వదలని చెరకు రైతు నేటికీ గోవాడ సుగర్స్ వైపు బిక్కు బిక్కు




మంటూ ఎదురుచూపులు చూస్తూనే ఉన్నాడన్నారు. సేనాపతి సత్యారావు మాట్లాడుతూ రాజ్యానికి రైతే వెన్నుముక అంటూ, అధికారం రాకముందు ఒక మాట, అధికారం వచ్చాక వేరొక మాటలతో... అందలమెక్కిన కూటమి నాయకులు చెరకు రైతు,కార్మికుల కుటుంబాలను నిలువునా మోసం చేశారని తెలిపారు. గోవాడ సుగర్స్‌ను ఆదుకుంటామని, పూర్వ వైభవం తీసుకొస్తామని నమ్మ బలికిన కూటమి నాయకులు రైతాంగాన్ని మోసం చేసారని తెలియజేశారు.రైతు సంఘం నాయకుడు నాయకుడు కర్రి అప్పారావు గోవాడ సుగర్స్‌ను శిధిల స్థితికి, వెంటిలేటరు పై చేర్చిన ఘనత అధికార తెలుగుదేశం నాయకులదే అని అన్నారు. వేచలపు కాసుబాబు మాట్లాడుతూ చోడవరం, మాడుగుల నియోజకవర్గాల్లో లక్ష మందికి పైగా కర్షకులు, కార్మికులు చెరుకు పంట పై ఆధార పడి జీవిస్తున్నారని అన్నారు. రైతు కూలీ సంఘం కోన మోహన్ మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థలకు షుగర్ ఫ్యాక్టరీని అప్పజెప్పాలని ఉద్దేశంతోనే రైతులు కార్మికులు పొట్ట కొట్టే ఫ్యాక్టరీ క్రెస్సింగ్ నిలుపుదల చేయడం జరిగిందని అన్నారు. జనసేన నాయకులు జెర్రిపోతుల నానాజీ మాట్లాడుతూ ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలంటే రేపు 25వ తేదీ నుండి నిరాహార దీక్షలు చేసి చేపట్టి సుగర్ ఫ్యాక్టరీ చెరుకు క్రషింగ్ మొదలుపెట్టే వరకు రైతులకు కార్మికులకు బకాయిలు చెల్లించి వరకు కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మాజీ ఎంపీపీ మల్ల కోటేశ్వరరావు, మూడేడ్ల శంకర్రావు, దేవరపల్లి సత్య, ప్రకాష్,సోమిరెడ్డి నాయుడు కోనచంద్రరావు, సత్యారావు,రైతుకార్మికులు అప్పలరాజు,తాతారావుశీను పాల్గొన్నారు.

## ఉపయోగం లేని చోట గిడ్డంగులు నిర్మాణం

**రాంబిల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త**



గత ప్రభుత్వంలో ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా నిర్మించిన పిఎసిఎస్ గిడ్డంగులు చాలావరకు నిరుపయోగంగా ఉన్నాయి, రైతులకు అందుబాటులో వీటిని నిర్మించలేదు, దిమిలి, రాంబిల్లి పిఏసిఎస్ ల గిడ్డంగులను రూ. 90 లక్షల వ్యయంతో నిర్మించారు, సుమారు 500 మెట్రిక్ టన్నుల సామర్థం ఉన్న వీటిని వినియోగించే అవకాశం లేక అద్దెకు ఇచ్చేందుకు చూస్తున్నారు, దిమిలి రైతులు ఇక్కడ గిడ్డంగిలో పంట ఉత్పత్తులు నిల్వ చేయాలంటే చుట్టూ తిరిగి 30 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంది, రాంబిల్లి పిఏసిఎస్ గిడ్డంగిని మహాలక్ష్మి మెట్ట ప్రాంతంలో నిర్మించారు, ఇది రైతులకు దగ్గరగా ఉన్న దీని వినియోగించడం లేదు, నాబార్డ్ రుణంతో నిర్మించిన వీటికి వడ్డీతో పిఏసిఎస్ లో తీర్చాల్సి ఉంది, పెదకలవలపల్లిలో నిర్మించిన గిడ్డంగిని అద్దెకు ఇచ్చే ఆలోచనలో ఉన్నామని పిఏసిఎస్ చైర్మన్ పొట్నూరి శివశంకర్ మరియు సీఈవో ఎం. లావరాజు తెలిపారు, ఆసక్తి ఉన్నవారు పిఏసిఎస్ లో సంప్రదించాలని వారు కోరారు.

## ఆకట్టుకున్న కవితా తరంగాలు

**చోడవరం, డిసెంబరు 22, ప్రభాతవార్త**



ఎస్‌కెవిటి గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ రాజమహేంద్రవరంలో సోమవారం విశ్వ సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో జరిగిన గోదావరి కవితా తరంగాలు కార్యక్రమం ఆకట్టుకుంది. కవి రచయిత ఉమ్మడి విశాఖ జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి బుర్ర కుమార్ రాజు పాల్గొని తన కవితా గానం చేశారు. విశ్వ సాహితీ కళా వేదిక అధ్యక్షురాలు కొల్లి రమావతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో మాస్ట్రో గజల్ శ్రీనివాస్, రాజా నగరం ఎమ్ ఎల్ ఏ బత్తుల రామకృష్ణ విశ్వ సాహితీ రథ సారథులు రంగిశెట్టి రమేష్, మహమ్మద్ రఫీ జంధ్యాల శరత్ బాబు, పరిమి సత్యమూర్తి,దుబ్బ భాస్కర్ రావు,తురగా సూర్యారావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవి బుర్రి.కుమార్ రాజును పురస్కారంతో ఘనంగా సత్కరించారు.

## పంచాయతీల ఆదాయ వనరులపై ఒక్కరోజు శిక్షణ

**గొలుగొండ డిసెంబర్ 22, ప్రభాతవార్త**



ప్రతి పంచాయతీలో ఆదాయ వనరులను సమకూర్చే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఒక్కరోజు శిక్షణా తరగతుల్లో పంచాయితీ వనరుల సమకూర్పు, ప్రాపర్టీ కార్డు రూపకల్పనపై శిక్షణలో వివరించారు. పంచాయతీలు స్వయం అభివృద్ధి చెందాలంటే స్థానిక వనరులను సద్వినియోగం చేసుకొని ఆదాయం సృష్టించుకోవాలన్నారు. ఇందుకు తగిన వనరులు గుర్తింపు పంచాయతీ స్థలాల్లో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టే విధంగా ప్రణాళిక రచించాలన్నారు. గృహ నిర్మాణాలకు తగిన ఆధారాలు లేక ఇబ్బంది పడుతున్న వారికి ప్రభుత్వం సర్వేనెంబర్ నుంచి ప్రాపర్టీ కార్డు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. ఇంటి కోసం నిర్వహించే సర్వేలో రెవెన్యూ పంచాయతీ ఇంజనీరింగ్ సర్వే శాఖ అధికారులు శ్రావణమాయంగా గుర్తించే కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ సిబ్బంది, సర్వేలు పాల్గొన్నారు.

## కరాటే పోటీల్లో ఎలమంచిలి క్రీడాకారులు ప్రతిభ

**ఎలమంచిలి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ వాడికాయ్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో 14వ ఏపీ స్టేట్ కరాటే పోటీలను గాజువాకలో నిర్వహించారు. పి .ఎన్. ఆర్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ సెన్సెయి నక్క వెంకటరమణ రంగా శిష్యులు విద్యార్థినీ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ పోటీల్లో మూడు బంగారు పతకాలు, ఐదు సిల్వర్, ఐదు బ్రాంచ్ మెడల్స్ సాధించారని వెంకటరమణ రంగా తెలిపారు. 10 సంవత్సరాల బాలుర ఫైటింగ్ విభాగంలో ఎస్ లీలా లోహిత్ బంగారు పథకం సాధించారని, 13 సంవత్సరాల విభాగంలో ఎస్కే అఫ్రీన్ బంగారు పథకం సాధించారని, పది సంవత్సరాల విభాగంలో ఎస్కే ఆయేషా భాను బంగారు పతకం సాధించారని తెలిపారు. పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి శిక్షణ ఇచ్చిన కరాటే మాస్టర్ వెంకటరమణకు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేస్తానని వెంకటరమణ తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి

**ఎస్. రాయవరం ప్రభాతవార్త**



ఎస్.రాయవరం మండలం ధర్మవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అమలకంటి అబద్దం చేతుల మీదుగా రూ. 55 లక్షల 61 వేల 600 చెక్కును ధర్మవరం అగ్రహారం గ్రామానికి చెందిన కందులు రాము దంపతులకు అందజేశారు. ఈ కార్యక్రమం ధర్మవరం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండి నాగేశ్వరావు సమక్షంలో జరిగింది. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుంకర శ్రీనివాస్, నగిరెడ్డి అప్పారావు, కలిగట్ల రాజా, మాడ రమణ, మొండి నాగేశ్వరావు, బత్తిని మాణిక్యం, కలిగట్ల బాబురావు, కర్రీ భాను వెంకట్రావు తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కందులు రాము దంపతులు ముఖ్యమంత్రి సహాయ నిధి అందించినందుకు ధర్మవరం గ్రామం తరఫున తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపమాక గ్రంథాలయాన్ని సందర్శించిన "దమయంతి".!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఉపమాక అగ్రహారం గ్రామీణ గ్రంథాలయాన్ని సోమవారము ప్రధమ శ్రేణి గ్రంథాలయాధికారిని పి.దమయంతి(నర్సీపట్నం) సందర్శించారు. గ్రంథాలయమునకు సంబంధించి, 2024-25 సంవత్సరం, వార్షిక, రికార్డులు, రిజిస్టర్లు తనిఖీ చేశారు. గ్రంథాలయానికి, చదువరులు ఎక్కువమంది వచ్చేలా చూడాలని, గ్రామపంచాయతీ నుండి రావలసిన గ్రంథాలయ పన్ను సకాలంలో జిల్లా గ్రంథాలయ సంస్థ నిధులకు జమ అయ్యేటట్టు చూడాలని, పాఠశాలల విద్యార్థులతో సభ్యత్వాలు చేర్పించాలని దమయంతి సూచించారు. గ్రంథాలయాధికారి కె. జనార్ధన్ విధి నిర్వహణ, రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు.

## జనసేన పార్టీ పదవి బాధ్యత కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**



మంగళగిరి సి కె కన్వెన్షన్ మందిరంలో పార్టీ పిఏసి చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన నిర్వహించిన పదవి బాధ్యత కార్యక్రమంలో జనసేన పార్టీ నుండి నామినేటెడ్ పదవులు పొందిన నాయకులకు దిశా నిర్దేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నామినేటెడ్ పదవులు పొందిన నాయకులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రం నుండి కూటమి ప్రభుత్వంలో జనసేన పార్టీ నుండి మూడు వేల మందికి పదవి బాధ్యత అని పేరిట నిర్వహించిన సమావేశంలో పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పదవులు పొందిన వారు ఎలా ఉండాలి అన్న దానిపై పూర్తిస్థాయిలో దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సమావేశం పాల్గొన్న నియోజకవర్గ జనసేన నామినేటెడ్ పదవి పొందిన వారు ఎమ్మెల్యే సుందరపు విజయ కుమారుని ప్రత్యేకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు ,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు పాల్గొన్నారు.

## శివ సేవలు అభినందనీయం : ధర్మశ్రీ

**ఎలమంచిలి,డిసెంబర్ 22, ప్రభాతవార్త**



మండలంలోని పద్మనాభరాజుపేట గ్రామానికి చెందిన సర్పంచ్ భర్త వైసీపీ సీనియర్ నేత గొన్నాబత్తుల శివ గ్రామానికి అందిస్తున్న సేవలు అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ అన్నారు. వైసీపీ నాయకుడు శివ తన సొంత నిధులతో ప్రతీ ఏటా గ్రామంలో ఉన్న ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన సుమారు 140 మంది మహిళలకు చీరలు, నిత్యవర వస్తువులను సమకూర్చి క్రిస్మస్ కానుకల పేరుతో వితరణగా అందజేస్తూ తన సేవా భావాన్ని చాటుకుంటూ వస్తున్నారు. ఈ కార్యక్రమానికి ధర్మశ్రీ ముఖ్య అతిథి హాజరయ్యారు. కాలనీలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ధర్మశ్రీ శివ తనయుడు బాలుతో కలిసి పలువురుకి క్రిస్మస్ కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు బొద్దపు ఎర్రయ్యదొర, కె త్రినాథ్, సర్పంచ్ ఎం సత్యనారాయణ, ఎంపీటీసీ వి రామ్ గణేశ్, మాజీ సర్పంచ్ మొగ్గ గోవిందరావు, వైసీపీ నాయకులు అడపా అప్పలనాయుడు వై వాసు, వి అనిల్ కుమార్, విజయ్ కుమార్, నక్కన అయ్యప్పస్వామి, మొగిలి పార్వతి, మొగ్గ వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మర్యాద పూర్వకంగా కలిసిన టౌన్ క్లస్టర్ ఇంచార్జ్ రవికుమార్



**ఎలమంచిలి, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

అనకాపల్లి పర్యటనకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మర్యాదగాపూర్వకంగా కలిసిన ఎలమంచిలి టిడిపి పట్టణ క్లస్టర్ ఇంచార్జ్ కరణం రవికుమార్.

## పల్స్ పోలియో ఇంటింటి సర్వేను పరిశీలించిన జాయింట్ డైరెక్టర్ నర్సింగరావు

**కసింకోట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన కసింకోటలో ఇంటింటి సర్వే ను జాయింట్ డైరెక్టర్, నోడల్ అధికారి డాక్టర్ నర్సింగరావు, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ స్థానిక కోసర్ల వీధి సందర్శించి పల్స్ పోలియో కార్యక్రమం జరిగిన సంగతి ను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు కసింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అనంతరం కసింకోట, పిసిన్ కాడ, కొత్తూరు, వెదురుపర్తి, కసింకోట ఇటుక బట్టీలులకు వెళ్లి పల్స్ పోలియో పనితీరును తనిఖీ చేశారు. కసింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు తిరుపతిరావు ఆధ్వర్యంలో చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు యశోద, విజయశాంతి, కే. శాంతిఎంపీ ఏఈఓ సత్యనారాయణ, సి హెచ్ ఓ నవ్య, తదితరులు పాల్గొన్నారు.

## మారుతున్న రూపురేఖలు..అమ్మపేట రోడ్డుకు 50 లక్షలతో ఆధునీకరణ

**గొలుగొండ డిసెంబర్ 22, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల రోడ్లు రూపురేఖలు మారుతున్నాయని మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. అమ్మపేట వెళ్లే రోడ్డు ఆధునికరణకు పిఎసిఎస్ అధ్యక్షులు చిటికెల సాంబమూర్తి తో కలిసి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు ఆధునికరించి మెరుగైన ప్రజా సౌకర్యం కల్పించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుంది అన్నారు. ఇప్పటికే హాలో సిసి రోడ్లు నిర్మాణం జరిగిందని. గ్రామాలకు వెళ్లే తారు రోడ్లు శిథిలమై చిక్కిపోయాయని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు చొరవతో వాటి రూపురేఖలే మారుతున్నాయని తెలిపారు. ప్రజల అభీష్టం మేరకే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని నేడు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఎందుకు నిదర్శనం అన్నారు. ప్రజలు విశ్వసించారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ డి ఈ సత్యనారాయణ,జె ఇ డైజీ, అమ్మపేట సర్పంచ్ నిద్ర దేవుడు నాయుడు, మాజీ సర్పంచ్ గొర్లు రవి, విప్పలపాలెం ఆయకట్టు చైర్మన్ గొర్లి సత్యనారాయణ, గెడ్డం సత్యనారాయణ, కొండలరావు, లింగంపేట టిడిపి పార్టీ అధ్యక్షుడు మరిసా రమణ, అమ్మపేట కొత్త మల్లంపేట కూటమి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా చీపురుపల్లి



అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా చీపురుపల్లి సూర్యనారాయణ నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు పార్టీ కార్యాలయంలో న్యాయవాది చీపురుపల్లి సూర్యనారాయణకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజు ఘనంగా సత్కరించారు. తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు ఎక్స్ ఎంపీపీ పెదబాబు ఘనంగా సత్కరించారు. పార్టీ కార్యాలయం అంతా సందడి వాతావరణం, ఆనందోత్సవాలతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో సిరిసోల్ల సత్యారావు, పసుమర్తి సాంబ, ర్రోగలి రమణ, మత్స్యరాజు, నాలుగు మండలాల ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఆర్. ఇ. సి. ఎస్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు ప్రథమ బహుమతి

**కసింకోట, డిసెంబర్ 22, ప్రభాతవార్త**

అవంతి ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహించిన టెక్నికల్ వర్క్ షాప్ (సృజన 225)లో ఆర్.ఇ.సి. ఎస్ పాలిటెక్నిక్లో ఆఖరి సంవత్సరం చదువుతున్న ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యా ర్థులు చేసిన "స్త్రీ రక్షణ బూట్లు" ప్రాజెక్టుకు ప్రథమ బహుమతి వరించిందన్ ప్రిన్సిపాల్ బి. ఉమాశంకర్ తెలిపారు.



# వైద్య విద్యార్థుల ఆరోగ్యం కోసం..

ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగారు దేవనీ దేవి. అలాంటి ఇంటికే కోడలిగానూ వెళ్లారు. చుట్టూ పనివాళ్లు, విలాస వంతమైన జీవితం. అయినా ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేశారు. దీనికి కారణం వైద్య విద్యార్థుల పరిస్థితులే అంటారీమె. ఈమె గురించి తెలియాలంటే..

పట్నాలో హాతీదహ మాది. సంపన్న కుటుంబం. అయితే పిల్లల చదువుల కోసం పట్నాకు మకాం మార్చాం. ఆయన జీతం కుటుంబ పోషణకు సరిపడేది కాదు. ఇంటి నుంచి డబ్బు అడగడం ఇష్టం లేక, నేనూ సాయం చేయాలనుకున్నా. ఈ క్రమంలోనే ఓ రోజు వైద్య విద్యార్థి లంచ్ బాక్సును చూశాను. నాసిరకం ఆహారంతో విద్యార్థులు పడుతున్న కష్టాలు అర్థమయ్యాయి. వాళ్లకి మంచి భోజనం పెట్టాలని రూ. 20కే డబ్బా సర్వీస్ ప్రారంభించా.

**అడ్డంకుల్ని దాటి..** క్రమేణా మా దగ్గర భోజనం తీసుకు వెళుతున్న వారి సంఖ్య పెరిగింది. దీంతో ఇంటినుంచి వండటం కష్టమైంది. హోటల్‌లా పెడితే బాగుణ్ను అనిపించింది.కానీ ఇంట్లోవాళ్లు వద్దన్నారు. పరువు పోతుంది మా ఇంటి కోడలు ఇలాంటి పనులు చేస్తే అని తిట్టారు. నేను మాత్రం ఎంతమంది ఎన్ని మాటలు అన్నా.. వంట చేయడం ఆపలేదు. దీనివల్ల నా భర్త నాతో 6 నెలలు మాట్లాడలేదు. నా పెద్ద కొడుకు కూడా నన్ను విసుక్కునేవాడు. అయినా పట్టు వదల్లేదు. ఓ పెద్దింటి కోడలు అన్న గుర్తింపు కన్నా.. తన కాళ్ల మీద తాను నిలబడిన మహిళగా వచ్చిన గుర్తింపే నాకు నచ్చింది అందుకే వెనకడుగు వేయలేదు. క్రమంగా ఆదాయం పెరగడం మొదలైంది. దాన్ని వివిధ వ్యాపారాల్లో పెట్టా. రూ.80వేలతో రిక్షాలు కొని, వాటిని అద్దెకు ఇచ్చేదాన్ని తర్వాత 2009లో 'సమృద్ధి గర్ల్స్ హాస్టల్'ను ప్రారంభించా. ఈ లోపు కరోనా బారిన పడ్డాను. హాస్టళ్ల మూతపడి, వ్యాపారం దెబ్బ తింది. అయినా వైద్య విద్యార్థులకు భోజనం అందించడం ఆపలేదు. కరోనా బారిన పడిన నాకు వాళ్లు ఎన్ని సేవలు చేశారో. ఇంట్లో వాళ్లు దగ్గరికి రావడానికి కూడా వీలులేకపోతే.. ఈ విద్యార్థులే నాకు సపర్యలు చేసేవారు. నేను కోలుకునేదాకా నాతోనే ఉన్నారు. వాళ్ల సేవలు ఎప్పటికీ మరచిపోలేను.

**అమ్మ కిచెన్..** కరోనా తర్వాత నా చిన్న కొడుకు క్లౌడ్ కిచెన్ ప్రారంభించమంటూ సలహా ఇచ్చాడు. దాంతో 2022లో 'అమ్మ కిచెన్' ప్రారంభించమంటూ సలహా ఇచ్చాడు. దాంతో 2022 'అమ్మ కిచెన్'న ప్రారంభించా. ఇప్పుడు ఆన్‌లైన్‌లోనూ మా సేవలు అందుబాటులో ఉన్నాయి. రూ.20తో మొదలైన నా వ్యాపార ప్రయాణం ఇప్పుడు రూ.2.5 కోట్ల టర్నోవర్‌కు చేరుకుంది. ఏ పనీ చిన్నదికాదు. సంకల్పబలం ఉంటే మనం సాధించలేనిదంటూ ఏదీ ఉండదు. అందుకు నా ప్రయాణమే నిదర్శనం. ◻

# కనుబొమ్మలో చుండ్రు.. వీటితో చెక్ !

చుండ్రు చలికాలంలో చాలా మందిని వేధిస్తుంటుందీ సమస్య. సాధారణంగా చుండ్రు అంటే కుదుళ్ల లోనే వస్తుంటుంది. కానీ కొంత మందిలో ఇది కనుబొమ్మల్లోనూ వస్తుందంటున్నారు నిపుణులు. ఈ సమస్యను దూరం చేసుకోవడానికి కొన్ని సమాజసిద్ధమైన చిట్కాలు మేలు చేస్తాయని చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందాం..

**బాదంనూనెతో...** కనుబొమ్మల్లో చుండ్రు రావడానికి పొడిచర్మతత్వం కూడా ఓ కారణమే అంటున్నారు నిపుణులు. ఇలాంటి వారు కొద్దిగా బాదం నూనె తీసుకొని గోరువెచ్చగా చేసి.. దాంతో కనుబొమ్మలకు రోజూ కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. మరుసటి రోజు ఉదయాన్నే చల్లటి నీళ్లతో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. ఇలా క్రమం తప్పకుండా చేస్తే ఫలితం ఉంటుందంటున్నారు. అయితే ఈ చిట్కాను రోజూ రాత్రి నిద్రపోయే ముందు పాటించడం వల్ల మెరుగైన ఫలితాలు పొందచ్చని చెబుతున్నారు నిపుణులు.



**వేపనూనెతో....** వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఎక్కువగా ఉంటాయి. వివిధ రకాల చర్మ సమస్యలను ఇవి నివారిస్తాయి. కొద్దిగా వేపనూనెను చుండ్రు ఉన్న కనుబొమ్మలపై అప్లై చేసుకోవడం వల్ల సమస్య నుంచి ఉపశమనం పొందచ్చు.

**ఇవి కూడా..** ✦. రాత్రంతా నానబెట్టిన మెంతులను మెత్తటి పేస్ట్‌ల చేసి ఆ మిశ్రమాన్ని కనుబొమ్మలకు అప్లై చేసుకోవాలి. కాసేపు ఆరనిచ్చి తర్వాత గోరువెచ్చటి నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.

✦ కొద్దిగా కలబంద గుజ్జు తీసుకొని కనుబొమ్మలపై అప్లై చేసి మృదువుగా మర్దన చేసుకోవాలి. తర్వాత గోరువెచ్చటి నీటితో శుభ్రం చేసుకోవాలి.

**.. ఈ జాగ్రత్తలు తప్పనిసరి...**

- కనుబొమ్మలకు ఏ పదార్థాలు అప్లై చేసినా అవి కళ్లలోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.
- కనుబొమ్మల్లో చుండ్రు సమస్య ఉన్నప్పుడు మేకప్‌కి వీలైనంత దూరంగా ఉండడమే మంచిదంటున్నారు నిపుణులు.
- అలాగే విటమిన్ 'సి' అధికంగా ఉన్న పదార్థాలను డైట్‌లో భాగం చేసుకోవాలి.
- రోజూ సరిపడినన్ని నీళ్లు తాగాలి.

ఈ చిట్కాలు జాగ్రత్తలతో పాటు నిపుణుల సలహాలు, సూచనలు పాటిస్తే త్వరగా సమస్య నుంచి విముక్తి పొందచ్చు. ◻

# తిరుప్పావై

## 8వ పాశురము



కీళ్‌వానమ్ వెళ్ళెన్ల ఎరుమై
శిరువీడు
మేయ్‌వాన్ పరన్దనకాణ్ మిక్కుళ్ళ
పిళ్ళైకళుమ్
పోవాన్ పోకిన్దారై ప్పో'గామల్
కాత్తు, ఉన్నై
క్కూవువాన్ వందు నిన్టోమ్,
కోదుకలముడైయ
పావాయ్ ! ఎళున్దిరాయ్
పాడిప్పఱైకొండు
మావాయ్ పిళన్దానై మల్లరై
మాట్టియ
దేవాదిదేవనై చ్చెన్ఱు నాం
శేవిత్తాల్
ఆవావెన్ఱారాయ్‌న్దు అరుళేలో
రెమ్బావాయ్

ఆకాశము తూర్పుదిక్కున తెల్లబడుచున్నది. గోపాలురు మేతమేయుట కొరకు గేదెలను వదిలినారు. పిల్లలు పనులు చేయడానికి వెళ్తున్నారు. వారిని నీ ఇంటిముందు నిన్ను పిలుచుటకు ఆపినాము.కేశియను రాక్షసుని నోటిని చీల్చిన, చాణూర మల్లుల జంటను చంపిన, సర్వదేవత లకు దేవుడైన వానిని, కృష్ణా అని పాటలు పాడి వ్రతమునకు కావలసిన 'పర' యను సాధనమును పొంది. మనమంతా కలిసి సేవిం చుదాం.అప్పుడు కృష్ణుడు అయ్యో, మీరే వచ్చితిరని మనపై జాలిపడి మన మంచిచెడ్డలు ఆలోచించి మనపై కృపచూపుతాడు. అనుచు వెలుపలి గోపికలు లోపల నిదురించు చున్న మరొక గోపికను మేల్కొలుపుతున్నారు.

ఫలం: 'పర' జ్ఞానం కలుగుతుంది



# బరువులెత్తగలరా ?

**'బరువులు ఎత్తితే లావైపోతాం.. మగాళ్లలా కనిపిస్తాం' అన్న భయం ఇప్పటికీ చాలామంది ఆడవాళ్లను జిమ్‌లో డంబెల్స్, బార్‌బెల్స్ తాకనివ్వడం లేదు. కానీ, నిపుణుల అభిప్రాయం ప్రకారం సెంత్‌వింగ్ వ్యాయామాలు అవసరం.**

◆ మహిళలకు 30 ఏళ్లు దాటాయంటే చాలు.. ఈస్ట్రోజన్ హార్మోన్ క్రమంగా తగ్గుతుంది. దీంతో ఎముకలు బలహీనపడతాయి. ఫలితంగా కాళ్ల నొప్పులు, అలసట వంటి ఎన్నో ఇబ్బందులు తప్పవు. మరోపక్క ఆస్టియోపోరోసిస్ ముప్పు పొంచి ఉంటుంది. వీటనిననంటికీ చెక్ పెటాలంటే స్ట్రెంత్ నింగ్ వ్యాయామాలు చేయాల్సిందే. ఇవి కండరాల్నీ, ఎముకల్నీ బలంగా మారుస్తాయి.

◆ 30 ఏళ్లు దాటిన తర్వాత ప్రతి పదేళ్లకూ 3-8 శాతం కండరాలను కోల్పోతామట. మెనోపాజ్ తర్వాత ఈ ప్రక్రియ వేగం అవుతుంది. దీంతో మెట్లు ఎక్కలేరు. సామాన్లు ఎత్తలేరు. అంతెందుకు ఏ పనిచేయా లన్నా కష్టమే ఈ పరిస్థితిని ఎదుర్కోవాలంటే స్ట్రెంత్‌నింగ్ రసరత్తులు చేయడం తప్పనిసరి.

◆ ఈ వ్యాయామాలు వల్ల మెటబాలిజం రేటు మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థ పనితీరూ బాగుంటుంది. ముఖ్యంగా బరువులు ఎత్తడం వల్ల ఇనునసలిన్ సెన్సిటివిటీ మెరుగుపడుతుంది. హార్మోన్ల అసమ తుల్యత ఎదురుకాదు.

◆ స్ట్రెంత్ ట్రెయినింగ్ వల్ల మెదడులో ఎండార్ఫిన్, సెరటోనిన్‌లు విడుదల అవుతాయి. ఇవి మెనోపాజ్ మూడ్‌స్వింగ్స్‌ని అదుపులో ఉంచుతాయి.

**ఇంట్లోనే చేయొచ్చు...** స్ట్రెంత్‌నింగ్ వ్యాయామాలు అనగానే బరువులు ఎత్త డమే అనుకుంటారు చాలామంది కానీ స్క్వాట్స్, పుష్-డెడ్‌లిఫ్ట్, లాంజెస్, ప్లాంక్, షోల్డర్ ప్రెస్ వంటివి వారంలో కనీసం 2-3 రోజులు, ప్రతి వ్యాయామం 10-15 సార్లు మూడు సెట్లు చొప్పున చేస్తే చాలు.

# బొమ్మలు సర్దడం లేదా?

**ఇంట్లో పిల్లలు ఉన్నప్పుడు బొమ్మలన్నీ చిందరవందరగానే ఉంటాయి. వాటిని సర్దడం ఒక్కోసారి తలకు మించిన భారంగా మారుతుంది. అలాకాకుండా గది ఎప్పుడూ శుభ్రంగా, అందంగా ఉండాలంటే..**

- కేటగిరీలుగా విభజించండి. ఉడ్ బ్లాక్స్, కార్లు, పజిల్స్, సాఫ్ట్ టాయ్స్, ఆర్ట్ మెటీరియల్స్.. ఇలా వేటికవే వేరు చేసి పెట్టండి. వీటిని అలానే ప్లాస్టిక్ షూ బాక్సులు, జిప్ బ్యాగుల్లో సర్దండి. వీలైనంతవరకూ అవి పారదర్శకంగా ఉండేలా చూసుకుంటే సరి. లోపల ఏమున్నాయో తెలుస్తుంది తీయడం, పెట్టడం సులువు.
- మీరు ఏయే బాక్సుల్లో ఏమి సర్దారో తెలియడానికి లేబుల్స్ అతికించండి. దాన్ని పిల్లలు చూసినా అర్థం చేసుకోవడానికి ఓ బొమ్మ ఫొటో పెడితే సరి. వీటిని పిల్లలకు చేయి అందే ఎత్తులో పెడితే.. కావలసినప్పుడు తీసుకుని మళ్లీ అక్కడే పెట్టే అలవాటవుతుంది.
- చిన్నారులు అన్ని బొమ్మల్నీ ఒకేసారి తీసి కింద వేయకుండా.. ఒక బొమ్మ తీసి ఆడుకున్నాకే మరో బొమ్మ అనే రూల్‌ని అమలు చేయండి. దీనివల్ల ఇల్లు చిందరవందర కాదు. వాళ్లకీ బోర్ కొట్టదు.



అవి పాడవ్వవు కూడా. పిల్లలతో కలిసి అర్నెల్లకోసారి వాటిని రివ్యూ చేయాలి. ఆడుకోని బొమ్మలను ఎవరికైనా ఇవ్వడమో, సెకండ్ సేల్‌లో సెకండ్ సేల్‌లో అమ్మడమో చేస్తే ఇంటి నిండా చెత్త పేరుకోదు. అంతేకాదు రోజూ పడుకునే ముందు ఐదు నిమిషాలు వాళ్ల బొమ్మలు వాళ్ల సర్దుకునేలా చూడండి. వాళ్లకి క్రమశిక్షణా అలవడుతుంది. ◻



గరిమెళ్ల పద్మావతి
విశాఖపట్నం





25 చుక్కలు
13 వచ్చే వరకు
సందు చుక్కలు

**కొత్త ముగ్గులకు ఆహ్వానం:** మా చిరునామాఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.Gmail: cheli@vaartha.com మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు

# 'టాక్సిక్' కియారాఅద్వానీ ఫస్ట్‌లుక్



2026లో ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తోన్న భారీ చిత్రాల్లో రాకింగ్ స్టార్ హీరోగా నటిస్తోన్న 'టాక్సిక్' ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్ ఒకటి. ఈ సినిమాపై రోజు రోజుకీ అంచనాలు భారీగా పెరిగిపోతున్నాయి. తాజాగా ఈ మూవీ నుంచి నాడియా పాత్రలో నటిస్తోన్న హీరోయిన్ కియారా అద్వానీ ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేయటంతో ఫ్యాన్స్‌లో మరింత ఉత్సాహం పెరిగింది. ఎమోషనల్, హై వోల్టేజ్ కమర్షియల్ మూవీస్ ఇలా... వైవిధ్యమైన సినిమాలు, పాత్రల్లో నటిస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకుంది కియారా అద్వానీ . ఇప్పుడు గీతూ మోహన్ దాస్ రూపొందిస్తోన్న శక్తివంతమైన ప్రపంచంలోకి నాడియా పాత్ర ద్వారా ఎంట్రీ ఇచ్చింది. ఈ పాత్ర ఆమె ఫిల్మోగ్రఫీ రేంజ్‌లో మరింత పెంచేలా సరికొత్తగా ఉంది. నాడియాగా కియారా అద్వానీ పస్ట్ లుక్ ఆసక్తికరంగా ఉంది. పోస్టర్‌ను గమనిస్తే కలర్‌ఫుల్ బ్యాక్ డ్రాప్ కనిపిస్తోంది. కియారా అందరి కంటే ముందు నిలుచుకుని ఉంది. ఆమె పాత్రలో లోతైన భావోద్వేగాలు కనిపిస్తున్నాయి. ఈ హంగామా వెనుక బాధ, విషాదం ఏదో ఉన్నట్లుగా అనిపిస్తోంది. ఆమె పాత్ర పెర్ఫామెన్స్‌కు ప్రాధాన్యతనిచ్చేలా కనిపిస్తోంది. లుక్ చూస్తుంటే ఇదేదో సాధారణమైన పాత్ర కాదని, ఆమె కెరీర్‌ను మలుపు తిప్పేలా ఉందనిపిస్తోంది.నాడియా పాత్ర, కియారా అద్వానీ గురించి డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ మాట్లాడుతూ కొన్ని పాత్రల్లో నటించినప్పుడు అవి సినిమాకే పరిమితం కావు. యాక్టర్‌కు సరికొత్త గుర్తింపును తీసుకొస్తాయి.

## తెర

# 'ఈషా' హారర్ థ్రిల్లర్స్‌లో సరికొత్తగా ఉంటుంది

**బన్నీవాస్, వంశీ నందిపాటి**

ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి లాంటి సూపర్‌హిట్ కల్ట్ చిత్రాలను ప్రేక్షకులకు అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటి ద్వయం తాజాగా 'ఈషా' పేరుతో ఓహారర్ థ్రిల్లర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుక రాబోతున్నారు. ఇటీవల రాజు వెడ్స్ రాంబాయి చిత్రంతో సూపర్‌హిట్ కొట్టిన అ ఖిల్‌రాజ్‌తో పాటు త్రిగుణ్ హీరోలుగా నటిస్తున్న ఈ చిత్రంలో హెబ్బాపటేల్ కథానాయిక. సిరి హనుమంతు, బబ్లూ, పృథ్వీరాజ్ ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని హెచ్‌వీఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



**వరుసగా మీ ఇద్దరూ రెండు బ్లాక్‌బస్టర్‌లు అందుకున్నారు.. ఇది మూడో సినిమా కూడా కంటెంట్ నమ్మకంతో చేస్తున్నారా? అబ్లిగేషన్‌తో చేస్తున్నారా?**

బన్నీవాస్ : ఇది అబ్లిగేషన్ కాదు. ఒకవేళ తీసుకున్నా ఇది కంటెంట్ నచ్చితేనే మాత్రమే తీసుకున్నాం. సినిమా నచ్చకపోతే వెంటనే వాళ్లకు వేరే ప్రత్యామ్నాయ మార్గం చెబుతాం. ఈసినిమా కంటెంట్ మీద నమ్మంతోనే అసోసియేట్ అయ్యాం.


**ఈసారి 'ఈషా'లాంటి హారర్ జోనర్‌లోకి వెళ్లారు ఎందుకని?**

**వంశీ నందిపాటి:** సినిమా బాగుంది. మొదటి పది నిమిషాల్లోనే మీకు మేము ఈ సినిమా ఎందుకు తీసుకున్నామో.. అందరికి అర్థమవుతుంది. సినిమా ఆద్యంతం ఎంతో ఆసక్తిగా భయంగా ఉంటుంది. హారర్ అండ్ థ్రిల్లర్ ఈ సినిమా ఇది. చివరి 15 నిమిషాలు, సినిమా చాలా కొత్తగా ఉంటుంది.: లిటిల్ హార్ట్స్, రాజువెడ్స్ రాంబాయితో కంపేర్ చేయకూడాదు. దానితో పోల్చకూడదు. ఈ రెండు సినిమాల విషయంలో ఏది అనుకున్నామో అదే జరిగింది. ఈషా విషయంలో కూడా మేము అనుకున్నది జరుగు తుంది. తొలిపదిహేను నిమిషాలు అదిరిపోతుంది. పతాక సన్నివేశాలు స్టనింగ్‌గా ఉంటాయి.

**నిజంగా దెయ్యాలు ఉంటాయా?**

ఈ సినిమాలో ఏమీ చెబుతున్నారు.సినిమా చూస్తే తెలుస్తుంది.

# 'ఐ యామ్ ఎ ఛాంపియన్' సాంగ్



సమంత లాంచ్ చేసిన ఛాంపియన్ 'ఐ యామ్ ఎ ఛాంపియన్' సాంగ్ డ్యాన్స్ అదరగొట్టిన రోషన్ ఛాంపియన్ నుంచి ఇప్పటివరకు విడుదలైన రెండు పాటలు భారీ చార్ట్‌బస్టర్‌లుగా నిలిచాయి. గిర గిర సాంగ్ అన్ని ప్లాట్‌ఫామ్‌లలో ట్రెండ్ అవుతూనే ఉండగా, మనసుని కదిలించే సెకండ్ సింగిల్ సల్లంగుడాలే కూడా అద్భుతమైన స్పందన అందుకుంది. రోషన్, అనస్వర రాజన్ లీడ్ రోల్స్‌లో నటించిన ఈ చిత్రం నుంచి మూడవ పాటను ఇప్పుడు మేకర్స్ లాంచ్ చేశారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్‌తో కలిసి స్వప్న సినిమా నిర్మించిన ఈ చిత్రాన్ని జీ స్టూడియోస్ సమర్పించారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందించారు. మూడో సింగిల్ ఐ యామ్ ఎ ఛాంపియన్ సాంగ్ ఒక ప్రత్యేకమైన, పూర్తి స్థాయి డాన్స్ నంబర్‌గా అలరిం చింది. గ్రాండియర్‌తో పాటు రిథ్మిక్ ఎలిగెన్స్‌ను కలిపిన ఈ పాట, భారీ సెట్‌పై, అద్భుతమైన డాన్స్‌లతో కన్నుల పండువైన విజువల్ స్పెక్టాకిల్‌గా నిలిచింది. సీజన్‌కి సరిపోయే జాజ్ సాంగ్‌గా నిలిచిన 'I Am A Champion' ఆల్బమ్‌లోని మొదటి రెండు పాటల్లానే మ్యూజిక్ చార్ట్స్‌ను శాసించడానికి సిద్ధంగా ఉంది. అంతేకాదు, రోషన్ డ్యాన్సింగ్ ప్రావెస్‌ను బలంగా చాటే పాటగా నిలుస్తుంది.

# కిస్మస్ కానుకగా 'మిషన్ శాంటా'



భారతీయ యానిమేషన్ రంగానికి కీలక మైలురాయిగా 'మిషన్ సాంటా' ఇటీవల యానిమేషన్ ఫిలింగా రూపొంది భారతదేశంతో పాటు తెలుగు రాష్ట్రాల్లో విశేష ఆదరణ పొందిన నరసింహా అవతార్ సినిమా గురించి అందరికి తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరో యానిమేషన్ ఫీచర్ ఫిలిం రిలీజ్ కాబోతుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో రూపొందిన ఈ భారీ యానిమేటెడ్ ఫిలిం 'మిషన్ సాంటా'. ఈ అత్యుత్తమ యానిమేషన్ ఫీచర్ ఫిలిం ఈ నెల 25న కిస్మస్ కానుకగా భారత్‌తో పాటు ఫ్రాన్స్, జర్మనీ తదితర దేశాల్లో ఒకేసారి ఈ చిత్రం థియేటర్‌లో సందడి చేయబోతుంది. ఇందులో భాగంగా ఈనెల 25న అంటే అదే రోజు రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా ప్రధాన నగరాల్లోని పలు థియేటర్‌లో 'మిషన్ సాంటా' రిలీజ్ కాబోతుంది. కుటుంబ సమేతంగా చూడదగ్గ కథతో రూపొందిన హై ఎనర్జీ యానిమేటెడ్ అడ్వెంచర్ చిత్రం 20 నెలల పాటు 150కి పైగా భారతీయ యానిమేషన్ నిపుణులు ఈ చిత్ర నిర్మాణంలో పాల్గొన్నారు. ఈ చిత్రాన్ని నిర్మించిన బ్రాడ్‌విజన్ ఇండియా మరియు స్టూడియో 56, భారతీయ యానిమేషన్‌ను కేవలం సేవల స్థాయి నుంచి క్రియేటివ్‌గా, వాణిజ్యపరంగా అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించాయి. ఇంగ్లీష్ భాషలో విడుదలవుతున్న ఈ చిత్రం ప్రేక్షకులకు ఓ ప్రీమియం యానిమేటెడ్ థియేట్రికల్ అనుభవాన్ని అందించనుంది.

# ఆర్.వి.ఫిల్మ్ హౌస్ తొలి చిత్రం 'కొక్కోరొకో'

యంగ్ టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ ప్రముఖ దర్శకుడు రమేష్ వర్మ ఆర్.వి.ఫిల్మ్ హౌస్‌ను స్టార్ట్ చేసి నిర్మాతగా మారారు. అందులో భాగంగా శ్రీనివాస్ వసంతల అనే యంగ్ డైరెక్టర్‌ను పరిచయం చేస్తూ 'కొక్కోరొకో' అనే యాంథాలజీని రూపొందించారు. ఐదు విభిన్నమైన పాత్రల ఆధారంగా ఈ మూవీ తెరకెక్కనుంది. సినీ పరిశ్రమకు యంగ్ టాలెంట్‌ను పరిచయం చేయాలనే లక్ష్యంతో రమేష్ వర్మ...శ్రీనివాస్ వసంతల స్టోరీ టెల్లింగ్ సామర్థ్యాన్ని గుర్తించి అతనికి కొక్కోరొకో సినిమాను తెరకెక్కించే ప్రతిష్టాత్మకమైన బాధ్యతను అప్పగించారు. 'కొక్కోరొకో' సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ఈ విషయాన్ని మేకర్స్ డిఫరెంట్ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేశారు. వినూత్న ఆలోచనలతో డైరెక్టర్ శ్రీనివాస్ వసంతల.. విజువల్ గ్రాండియర్‌గా, బలమైన ఎమోషన్స్ కలగలిపి కొక్కోరొకో సినిమాతో ప్రేక్షకులకు ఓ యూనిక్ సినిమాటిక్ ఎక్స్ పీరియెన్స్‌ను అందించబోతున్నారు.ప్రముఖ రైటర్ జి.సత్యమూర్తి తనయుడు.. ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీప్రసాద్ సోదరుడైన ప్రముఖ ప్లే బ్యాక్ సింగర్ జివి సాగర్



# 'శంబాల'తో ఆదికి చిత్రోత్సాహం, నాకు పుత్రోత్సాహం

టీంకు విజయోత్సాహం రావాలని కోరుకుంటున్నాను.. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సాయి కుమార్.. డిసెంబర్ 25న రాబోతోన్న 'శంబాల' అందరికీ కచ్చితంగా నచ్చుతుంది.. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో కిరణ్ అబ్బవరం.. ..'శంబాల' బ్లాక్ బస్టర్ హిట్ అవ్వాలని కోరుకుంటు న్నాను.. ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి.. ..డిసెంబర్ 25న 'శంబాల'తో హిట్టు కొట్టబోతోన్నాం.. మహీధర్ రెడ్డి నిర్మించిన చిత్రం 'శంబాల'. యగంధర్ ముని దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీలో అర్చన అయ్యర్, స్వసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ తదితరులు కీలక పాత్రల్ని పోషించారు. ఈ సినిమాను డిసెంబర్ 25న భారీ ఎత్తున రిలీజ్ చేయ బోతోన్నారు. ఈ ఈవెంట్‌కు మంచు మనోజ్, కిరణ్ అబ్బవరం, ప్రియదర్శి, తమన్, అనిల్ రావిపూడి, నవీన్ యెర్నేని, టీజీ విశ్వ ప్రసాద్, అశ్విన్ బాబు, మైత్రి శశి వంటి ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ.. .. 'శంబాల' మీద ముందు నుంచీ పాజిటివ్ వైబ్ ఉంది. యుగంధర్ ముని మంచి దర్శకుడు. శ్రీ చరణ్ పాకాల గారి ఆర్ఆర్, మ్యూజిక్ నాకు చాలా ఇష్టం. మంచు మనోజ్ మాట్లాడుతూ.. 'శంబాల' ట్రైలర్ బాగుంది. ఆదికి ఈ చిత్రంతో మంచి విజయం రావాలి. చిన్న సినిమా పెద్ద సినిమా అని ఉండదు.. మంచి చిత్రాల్ని ఆడియెన్స్ ఎప్పుడూ ఆదరిస్తూనే ఉంటారు. .'శంబాల' డిసెంబర్ 25న కచ్చితంగా బ్లాక్ బస్టర్ అవుతుంది. 'శంబాల'తో ఆదికి చిత్రోత్సాహం, నాకు పుత్రోత్సాహం, టీంకు విజయోత్సాహం రావాలని కోరుకుంటున్నాను. అని అన్నారు. ..తమన్ మాట్లాడుతూ.. .. సాయి కుమార్ గారు, ఆది మంచి మనసు చూసి ఈ రోజు ఇంత మంది ఇక్కడికి వచ్చారు. ఆది చాలా మంచి వ్యక్తి. ఆది 'శంబాల' గురించి ఎప్పుడూ చెబుతూనే ఉంటాడు.





## అవంతీస్ కళాశాలలో ఘనంగా ప్రతిభ పరీక్షల నిర్వహణ

### 926 మంది విద్యార్థులు హాజరు.. విజేతలకు నగదు పురస్కారం

గరివిడి డిసెంబర్,22 ప్రభాత వార్త

గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో కళాశాలలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన ప్రతిభ పరీక్షలకు భారీ స్థాయిలో విద్యార్థులు హాజరయ్యారు. 926 మంది విద్యార్థులు సమీప మండలాల నుండి హాజరై పరీక్షలు రాసి తమ ప్రతిభ ప్రదర్శించుకున్నారు. పరీక్షల్లో గోదావరి దేవి సరాఫ్ పాఠశాలకు చెందిన కె.అవంతిక అనే విద్యార్థి ప్రథమ స్థానాన్ని సాధించగా పది వేల రూపాయలు నగదు ని కళాశాల యాజమాన్యం అందించింది. అదే పాఠశాల కు చెందిన సి హెచ్ నిహారిక ద్వితీయ స్థానంలో నిలవగా ఏడు వేలు రూపాయలు నగదు పురస్కారాన్ని అందజేశారు.తృతీయ స్థానంలో నిలిచిన చీపురుపల్లి బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన జె.హారిణికి మూడు వేలు రూపాయలు నగదు కళాశాల యాజమాన్యం అందించింది. జిల్లా స్కిల్ డవలప్ మెంట్ అధికారి జి.ప్రశాంత్ కుమార్, చీపురుపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రొఫెసర్ డి.స్వామి నాయుడు, మండల విద్యాశాఖాధికారి పి.రామారావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కరరావు, అవంతీ విద్యాసంస్థల ప్రతినిధి ముత్తెంశెట్టి మహేష్,పరిపాలనా ధికారి గరికిపాటి అనీల్ కుమార్ తదితరులు పాల్గొని ప్రతిభ పరీక్షలు వలన విద్యార్థుల కు కలిగే ప్రయోజనాలు వివరించారు.

## సామాజిక న్యాయంతోనే సమాజ సంపూర్ణ అభివృద్ధి.. ఎంఎల్సి డా.వేపాడ చిరంజీవిరావు



విజయనగరం, డిసెంబర్ 21 ప్రభాతవార్త ప్రతినిధి

సామాజిక న్యాయం జరిగినప్పుడే సమాజం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వ విప్, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ వేపాడ చిరంజీవిరావు అన్నారు. 'పూలే అంబేద్కర్ అభ్యుదయ వేదిక' ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో నిర్వహించిన "విజయనగరంలో ప్రజలతో ప్రజాప్రతినిధులు" అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా. హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ పూలే అంబేద్కర్ ఆశయాలను నేటి సమాజంలో చాలావరకు నెరవేరాయని, ముఖ్యంగా స్త్రీలు అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పూలే–అంబేద్కర్ మహనీయుల ఆశయాలకు అనుగుణంగానే పనిచేస్తుందని, పారిశ్రామిక రంగంలో సరికొత్త అభివృద్ధికి అంకురార్పణ చేస్తుందని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ మాట్లాడుతూ నేటి సమాజంలో ఇటువంటి అభ్యుదయ వేదికలు సమాజ చైతన్యాన్ని పెంచేందుకు దోహదం చేస్తాయని, మునుముందు మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అభిలషించారు.శ్రీకాకుళం ఎమ్మెల్యే గోండు శంకర్ మాట్లాడుతూ సమాజంలో విద్యాభివృద్ధికి జ్యోతిరావు పూలే విశేషమైన కృషి చేశారని, భారత రాజ్యాంగమే సమసమాజ నిర్మాణానికి దిక్సూచి అని, అటువంటి భారత రాజ్యాంగ కర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. పూలే అంబేద్కర్ అభ్యుదయ వేదిక మరిన్ని చైతన్యవంతమైన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వేదిక అధ్యక్షులు డాక్టర్ ఎం హనుమంతరావు మాట్లాడుతూ ఈ దేశంలో అసమ సమాజం ఉన్నంతవరకు పూలే అంబేద్కర్ భావజాలమే సరైన పరిష్కారమని, నేటి యువత హక్కుల గురించి కాకుండా బాధ్యతలు గురించి గుర్తెరిగి నడుచుకోవాలని, దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని తెలిపారు. వేదిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ పులపర్తి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ సమాజ సవ్యగమనానికి పూలే అంబేద్కర్ భావజాలమే శరణ్యమని స్పష్టం చేశారు. సభకి నేతృత్వం వహించిన వేదిక ఉపాధ్యక్షులు వావిలాపల్లి సత్యనారాయణ, పలువురు విద్యారంగ ప్రముఖులు,వైద్యులు, న్యాయవాదులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



## క్రీడల్లో గాయత్రి విద్యార్థుల ప్రతిభ..

చీపురుపల్లి,డిసెంబర్ 22 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మై భారత్ కార్యక్రమంలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ యూత్ ఎఫైర్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన చీపురుపల్లి పట్టణానికి చెందిన శ్రీ గాయత్రీ జూనియర్ కళాశాల విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ దాసరి శివప్రసాద్ సోమవారం నాడు క్రీడాకారులను అభినందించారు. కళాశాలకు చెందిన విద్యార్థులు కోకో ఆటలో మొదటి స్థానం పరుగు పందెంలో సిహెచ్ కవిత మొదటి స్థానాన్ని సాధించగా షార్ట్పుట్లో టీ గిరిజ రన్నర్గా నిలిచారు. ఈ మేరకు విద్యార్థులను ప్రశంసిస్తూ విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులు రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం జరిగింది.. హైకోర్టులో అనుకూలంగా తీర్పు : ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట,డిసెంబర్22,ప్రభాతవార్త

జిందాల్ నిర్వాసితులకు హైకోర్టులో న్యాయం జరుగిందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. సోమవారం మండలంలో బొడ్డవరలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ జిందాల్ పరిశ్రమ కోసం భూములిచ్చిన రైతులకు అన్ని విధాలుగా న్యాయం జరిగే వరకు వారి భూములకు వారే హక్కు దారులని హైకోర్టు తీర్పు ఇచ్చిందని ఆయన తెలిపారు. జిందాల్ భూముల్లో ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎం ఎఈ పార్కుల ఏర్పాటు, అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదని ముందు రైతుల సమస్యలను పరిష్కారించాలని కోరుతున్నామన్నారు. జిందాల్ యాజమాన్యం 2007లో రైతులకు ఎన్నో హామీలు ఇచ్చిందని వాటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పుతో నైనా ప్రభుత్వం జిందాల్ యాజమాన్యం స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆశిస్తున్నామని తెలిపారు.సమస్యలు పరిష్కరించే వరకు రైతులకు అండగా నిలిచి పోరాటం సాగిస్తామని ఎమ్మెల్సీ రఘురాజు స్పష్టం చేశారు.

## డొంకాడకు జాతీయ స్థాయి కళారత్న పురస్కారం

గరివిడి డిసెంబర్,22 ప్రభాతవార్త

గరివిడి కి చెందిన రంగస్థల కళాకారులు డొంకాడ రామచంద్రరావు కి జాతీయ స్థాయిలో కళా రత్న పురస్కారం లభించింది. హైదరాబాద్కి చెందిన శిష్ట కరణ లేఖ అనే మాస పత్రిక వార్షికోత్సవం సందర్భంగా కళా రంగంలో విశేష ప్రతిభ కనబరచిన రామచంద్రరావుకి కళా రత్న అనే అవార్డు బహూకరించిన సంస్థ ప్రతినిధులు దుస్సాలువతో సత్కరించి ఆయన సేవలను కీర్తించారు.జ్ఞాపికను అందించారు. జాతీయ స్థాయిలో అనేక అవార్డులు, రివార్డులు అందుకున్న డొంకాడ కు కళా రత్న పురస్కారం లభించడం పట్ల వి.దనుంజయ రావు,బి.సునీల్ కుమార్, వి.వెంకటేష్,బి.శ్రీనివాసరావు తో పాటు పలువురు కళా కారులు, కళాభిమానులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## జీవితంలో అన్నిసమస్యల పరిష్కారానికి ఉపయోగపడేది గణితమే

రామభద్రపురం, డిసెంబర్,22 ప్రభాతవార్త



స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల-రామభద్రపురంలో గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని 200కు పైగా ప్రాజెక్టులను ప్రదర్శించారు. తొలుతగణిత మేధావి శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి చిన్నారులు ఉద్దేశించి మాట్లాడుతూ "జీవితంలో గణిత ప్రమేయం లేని ఏ అంశం లేదని, తెల్లవారింది మొదలుకొని నిద్ర పోయేవరకు అనేక సమస్యలు గణితంతో ముడిపడి ఉన్నాయని వారన్నారు. గణితఉపాధ్యాయులు దమయంతి, ఆర్.రామారావు, శర్మ, రాములు ఈ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించారు. సీనియర్ టీచర్స్, కె.దాలి నాయుడు, టీచర్స్, ఎఏ రామారావు, లక్ష్మణ్ మొదలైన వారు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. విద్యార్థులకు బహుమతి ప్రదానంతో ఈ కార్యక్రమం ముగిసింది.

## ఏసు ప్రభువు లోక రక్షకుడు విమోచకుడు : తహశీల్దార్ అజారుఫీజాన్

రామభద్రపురం, డిసెంబర్,22 ప్రభాతవార్త



ఏసు ప్రభువు శాంతి కాముకుడని,ప్రేమను పంచుతూ క్షమాగుణం కలిగిన ప్రభువని స్థానిక మండల తహశీల్దార్ అజారుఫీజాన్ అన్నారు.సోమవారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో రావివలస పంచాయతీ కార్యదర్శి బి.శ్రీనివాస రావు ఆధ్వర్యంలో క్రిస్టస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ శాంతితోనే దేవునిని ఆధిగమించవచ్చని తెలిపారు. స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి యమ్.రత్నం తో కలిసి కేక్ కట్ చేసి క్రిస్టస్ శుభాకాంక్షలు తెలిపారు. మండల విద్యాశాఖాధికారులు ఏ.తిరుమల ప్రసాద్,యమ్ పెంటయ్య, డిప్యూటీ యమ్పీడీఓ వేంకటరమణ, సెస్క్రటి అధ్యక్షుడు మువ్వల తిరుపతిరావు, పత్రికా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు,మండల పరిషత్ ఏఓ సన్యాసిరావు, జూనియర్ సహాయకుడు శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.


## విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహణ

నెల్లిమర్ల, డిసెంబర్ 22, ప్రభాతవార్త

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సహకారంతో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ సంస్థ ఆధ్వర్యంలో నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నివారణలో విద్యార్థుల పాత్ర, బాధ్యతలు తదితర అంశాలపై చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమాలను సంస్థ ప్రతినిధులు సిహెచ్. వి.నారాయణమ్మ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ జిల్లా కో-ఆర్డినేటర్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో సృష్టిత భావాలు పెంపొందించాలనేదే తమ ఉద్దేశమని వారు తెలిపారు.

## మొక్కజొన్నలో వేరుశనగ అంతర పంట ప్రయోగం రైతులకు ఎంతో లాభదాయకం

పాచిపెంట డిసెంబర్ 22 ప్రభాతవార్త



ఏక పంట విధానం కంటే బహుళ పంటల విధానమే ఎంతో మేలని దీనివలన రైతులకు అదనపు ఆదాయం పొందవచ్చని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు సూచించారు. రైతులు అంతర పంట సాగు చేయడం వలన నేల ఆరోగ్యం బాగుంటుందని వ్యవసాయ అధికారి అన్నారు. మండలంలో విశ్వనాధపురం గ్రామంలో రైతు గొర్లె దివాకర్ మొక్కజొన్నలో వేరుశనగ అంతర్పంటగా వేశారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పప్పు దినుసులు, వేరుశనగ వేర్ల పై బుడిపెలు ఉంటాయని ఈ బుడిపెలలో రైజోబియం అనే బ్యాక్టీరియా ఉండడం వలన గాలిలోని నత్రజని భూమిలో మిత్ర పురుగుల అభివృద్ధి జరుగుతుందని నేల పూర్తిగా కప్పి ఉండడం వలన భూమిలో భూసారంగా రైతులు ఏకపంట విధానాలను విడనాడి బహుళ పంటలను పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అశ్విని లావణ్య సిఆర్పి విజయ్ మరియు బసిఆర్పి కుమార్ పాల్గొన్నారు.

## రాష్ట్రానికే ఆదర్శంగా మన్యం జిల్లా : జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



పార్వతీపురం, డిసెంబర్ 22, ప్రభాతవార్త:

పరిపాలనలో, ప్రజా సమస్యల పరిష్కారంలో పార్వతీపురం మన్యం జిల్లా రాష్ట్రానికే దిక్సూచిగా నిలుస్తోందని జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన కలెక్టర్ల కాన్ఫరెన్స్లో జిల్లా సాధించిన ప్రగతిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించిన నేపథ్యంలో సోమవారం జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు గజమాలతో ఆయనను సత్కరించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో పైలట్ ప్రాజెక్ట్గా చేపట్టిన ముస్తాబు కార్యక్రమం అద్భుత ఫలితాలనిచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ముస్తాబు అంటే కేవలం పౌడర్ కొట్టుకోవడం కాదు. అది విద్యార్థులలో పరిశుభ్రతను, క్రమశిక్షణను, సంస్కారాన్ని పెంపొందించే గొప్ప సంకల్పం అని ఆయన వివరించారు. జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, పార్వతీపురం, పాలకొండ సబ్ కలెక్టర్లు వైశాలి, పవర్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా రెవెన్యూ అధికారి హేమలత, డిఆర్డిఎ పిడి, హౌసింగ్ పిడి, రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## లెక్క పక్కగా ఉంటేనే జీవన విధానం సాధ్యమవుతుంది..ప్రిన్సిపాల్ జానకీ దేవి

శృంగవరపుకోట,డిసెంబర్22,ప్రభాతవార్త



ప్రతీ రోజూ దిన చర్యల్లో భాగంగా ప్రతీ వ్యక్తి లెక్క పక్కగా ఉంటేనే తన జీవన విధానం సాధ్యంమవుతుందని డీవీఎల్ స్కూల్ ప్రిన్సిపాల్ జానకీ దేవి తెలిపారు. సోమవారం మండలంలోని భవానీ నగర్ డీవీఎల్ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కూడికలు, తీసివేతలు, కొలతలు,శాతం,కాలం, షాపింగ్,బ్యాంకింగ్ బడ్జెట్ తయారీ తదితర వాటి అంశాలపై గణిత వినియోగాన్ని ప్రదర్శిస్తూ నమూనాలాను రూపొందించారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే విజయచంద్ర



పార్వతీపురం, డిసెంబర్22, ప్రభాతవార్త

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడమే తన ఎజెండా అని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. టిడిపి పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు వినతల రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపారు. మరి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ద్యేయంగా పనిచేస్తుందని అన్నారు. మండల అధ్యక్షుడు బోను చంటి, డైరెక్టర్ గొట్టపు వెంకట్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ గణిత మేధావి రామానుజన్ ఎం.ఎల్.సి శ్రీనివాసులు నాయుడు

నెల్లిమర్ల, డిసెంబర్ 22, ప్రభాతవార్త



ప్రపంచ గణిత మేధావి రామానుజన్ అని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు అన్నారు. మండలంలోని పారసాం ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన గణిత దినోత్సవ వేడుకలకు డాక్టర్ గాదె శ్రీనివాసులు నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు చేసినటువంటి సుమారు 70కి పైగా వివిధ గణిత ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులందరినీ అభినందించి ఆనందవ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను అభినందించారు. ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ దేశానికి చేసినటువంటి సేవలను కొనియాడారు. ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధాంతం త్రినాథరావు ని,గణిత ఉపాధ్యాయులు సీర రాంబాబు, గొర్లె రమణమూర్తిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొలజాన నారాయణరావు, ఎంపీటీసీ సంఘంరెడ్డి జగన్నాథం, గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## శ్రీనివాస్ రామానుజన్ని ఆదర్శంగా తీసుకోవాలి..

గరివిడి డిసెంబర్,22 ప్రభాతవార్త

ప్రతీ విద్యార్థి శ్రీనివాస్ రామానుజన్ని ఆదర్శంగా తీసుకుని విద్యార్జన చేయాలని స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జె.బాల భాస్కరరావు సూచించారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో గణిత మేధావి శ్రీనివాస్ రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించే గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా శ్రీనివాస్ రామానుజన్ ప్రతిభను ఆయన కీర్తించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, గణిత అధ్యాపకులు ఎల్.నవీన్,పరిపాలనాధికారి జి.అనీల్ కుమార్ తదితరులు గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస్ రామానుజన్ గొప్పతనాన్ని, ప్రతిభను వారు మననం చేసుకున్నారు.

## వేడుకగా సత్యసాయి కాలేజ్లో రామానుజన్ జయంతి

సాలూరు డిశంబర్ 22 ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో రామానుజన్ మ్యాథమెటిక్స్ క్లబ్ వ్యవస్థాపకులు డాక్టర్ రంభ రజనీకాంత్ ఆధ్వర్యంలో రామానుజన్ జయంతిని ఘణంగా నిర్వహించారు. సోమవారం సత్యసాయి కాలేజ్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో రజనీకాంత్ మాట్లాడుతూ గణితం పట్ల విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించాలని ఉద్దేశంతో రామానుజన్ మ్యాథమెటిక్స్ క్లబ్ ఏర్పాటు చేశామని క్లారిటీ ఇచ్చారు.అలాగే నియోజకవర్గ స్థాయిలో 10 క్లాస్ స్టూడెంట్స్కు గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించా మన్నారు.అందులో విజేతలైన స్టూడెంట్స్కు ముఖ్య అతిథులుగా హాజరైన డాక్టర్ ఆరిశెట్టి మోహనరావు ఇంకా వాడడ. గణేశ్వరరావు చేతుల మీదగా బహుమ తులు అందజేసా మన్నారు.గణిత క్లబ్ సభ్యులు గౌరీ శంకర్, ప్రసాద్, సంతోష్ కె వి సత్యనారాయణ(మాస్టార్) పాల్గొన్నారు.



## విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసిన బొబ్బిలి ఎమ్మెల్యే

తెర్లాం, డిసెంబర్ 22,ప్రభాతవార్త

తెర్లాం మండలం నందిగాం గ్రామానికి చెందిన బండి సుందరమ్మ, బండి పెనంద(లేటు), వారి కుమార్తె బండి లక్ష్మి తెర్లాం మండల కేంద్రం లో ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజీలో మొదటి సంవత్సరం చదువుతున్నది, మొదటి సంవత్సరం కాలేజీ ఫీజు కట్టలేని పరిస్థితిలో విద్యార్థిని చదువు మానేయాలని నిర్ణయించుకుంది. ఈ విషయాన్ని తెర్లాం మండల జనసేన పార్టీ అధ్యక్షులు మరడాన రవి జనసేన నాయకులు ఎమ్మెల్యే బేబీ నాయన దృష్టికి తీసుకురావడంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే ఈ విషయంపై వెంటనే ఫీజుకు కావల్సిన రూ.10వేలు పంపించారు, ఈరోజు కాలేజీ యాజమాన్యంకి ఫీజు అందించడం జరిగింది. అడిగిన వెంటనే స్పందించి, మంచి మనసుతో, విద్యార్థిని చదువుకు ఆర్థిక సాయం చేసిన మన ఎమ్మెల్యే బేబీ నాయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చందక ఉమా మహేష్, జనసైనికులు, బోను సంగమేష్, రాము పాల్గొన్నారు.

## జరజాపుపేటలో గ్రంథాలయ భవనానికి స్థలం, నిధులు మంజూరు చేయాలి

నెల్లిమర్ల, డిసెంబర్ 22, ప్రభాతవార్త



నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట గ్రామంలో గ్రంథాలయం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని, నిధులను మంజూరు చేయాలని ఆ గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు, పూసపాటిరేగ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం ఎం నాయుడు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన ఎంఎల్ఏ లోకం నాగ మాధవి ని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రంథాలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులతో కలిసి నాయుడు ఎమ్మెల్యేని కలిశారు. జరజాపు పేట గ్రామానికి గ్రంథాలయ ఆవశ్యకత, అధికంగా నిరుద్యోగ యువత, తదితర అంశాలపై ఎమ్మెల్యే నాగ మాధవికి వివరించారు. ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించారని అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు నాయుడు తెలిపారు.

## ఇంటి వద్దకే సీఎం సహాయనిధి:దేశం పార్టీ కార్యదర్శి మల్లిక్ నాయుడు

చీపురుపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త



తెలుగుదేశం కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల వద్దకే పాలన అందించడం జరుగుతుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు అన్నారు. సోమవారం నాడు చీపురుపల్లి పట్టణంలోని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన నిధులను స్థానిక శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు సూచనల మేరకు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు చేరుకొని కిమిడి మల్లిక్ నాయుడు లబ్ధిదారులకు నిధులను అందజేశారు. చీపురుపల్లి పట్టణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మొత్తం ?1,52,000 విలువైన చెక్కులను, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యువనేత కిమిడి రామ మల్లిక్ నాయుడు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు అందజేశారు. వైశ్యరాజు సాంబమూర్తికి 35,000, గవిడి లక్ష్మణ నాయుడుకి 57,100, శనపతి లక్ష్మికి 30,000శంకరపు భారతికి 30,000వేల రూపాయల చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వ పాలకులు, శతశాతం అమలు చేస్తున్నారని అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, గవిడి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులపై ఒత్తిడి చేస్తే చర్యలు తప్పవు.. వ్యవసాయ అధికారి సూర్యకుమారి

చీపురుపల్లి డిసెంబర్ 22 ప్రభాతవార్త

యూరియాతోపాటు అదనముగా క్రిమిసంహారక మందులు, గుళికలు కొనాలంటూ రైతులు పైన ఒత్తిడి చేస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని చీపురుపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారిని సూర్యకుమారి ట్రేడర్స్ను హెచ్చరించారు. సోమవారం చీపురుపల్లి వ్యవసాయ శాఖ కార్యాలయంలో పట్టణంలోని ఎరువులు దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రైతులకు అవసరమైన మేరకు ఎరువులను అందజేయాలని అదనంగా గుళికలు, క్రిమిసంహారక ఇతర మందులు కొనాలంటూ రైతుల పైన ఒత్తిడి తీసుకురావద్దని హెచ్చరించారు. అటువంటి వారి పైన రైతులు ఫిర్యాదు చేస్తే ట్రేడర్స్ పైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె సూచించారు. చీపురుపల్లి పట్టణ పరిధిలోని ఎరువుల దుకాణాల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం పార్వతీపురం మన్యం వార్త

## రైతులపై ఒత్తిడి చేస్తే చర్యలు తప్పవు.. వ్యవసాయ అధికారి సూర్యకుమారి

చీపురుపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

యూరియాతోపాటు అదనంగా క్రిమిసంహారక మందులు, గుళికలు కొనాలంటూ రైతులపైన ఒత్తిడి చేస్తే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని చీపురుపల్లి మండల వ్యవసాయశాఖ అధికారిని సూర్యకుమారి ట్రేడర్స్ను హెచ్చరించారు. సోమవారం చీపురుపల్లి వ్యవసాయ శాఖ కార్యాలయంలో పట్టణంలోని ఎరువులు దుకాణాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రైతులకు అవసరమైన మేరకు ఎరువులను అందజేయాలని అదనంగా గుళికలు, క్రిమిసంహారక మందులు కొనాలంటూ రైతుల పైన ఒత్తిడి తీసుకురావద్దని హెచ్చరించారు. అటువంటి వారి పైన రైతులు ఫిర్యాదు చేస్తే ట్రేడర్స్పైన కఠినచర్యలు తీసుకుంటామని సూచించారు. చీపురుపల్లి పట్టణ పరిధిలోని ఎరువుల దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఏ పథకాన్ని నీరుగర్చే ప్రయత్నంచేస్తున్న ఎన్డీఏ

### ఎన్ఆర్ఈజీఏ రూపకల్పన కమిటీ సభ్యులు, మాజీకేంద్రమంత్రి కిషోర్ చంద్ర దేవ్

కురుపాం,(మన్యం జిల్లా) డిసెంబర్ 22ప్రభాతవార్త

కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాలలో వలసల నివారణతో పాటు నిరు పేదలకు ఆహార భద్రత కల్పించాలని సదుద్దేశ్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తీసుకువచ్చిందని ఈ చట్టం రూపకల్పన కమిటీ సభ్యులు మాజీ కేంద్రమంత్రి వైరిచర్ల కిషోర్ చంద్ర దేవ్ తెలిపారు. సోమవారం ఆయన తెలియజేశారు. ఈ చట్టం రూపకల్పన కమిటీ ఛైర్మెన్గా కళ్యాణ్ సింగ్, సభ్యులుగా కాంగ్రెస్ పార్టీ తరపున కిషోర్ చంద్రదేవ్, సందీప్ దీక్షిత్, ఎం.వామ పక్షాల తరపున హన్నాన్ మోల ఉన్నారన్నారు. ఆ తరువాత తాను గిరిజన వ్యవహారాలు, పంచాయితీ రాజ్ కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో గిరిజన ప్రాంతాల్లో సమస్యలు అక్కడ ఉండే ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా షెడ్యూల్డు పరంతల్లో 150 పని దినాలు చేయటం జరిగిందిన్నారు. ఎంఎన్ఆర్ఈజీఏ పరిరక్షణ కోసం ప్రజా ప్రతి నిధులు, పౌర సమాజిసంస్థలు, మీడియా సమిష్టిగా ముందుకు రావాలని కిషోర్ చంద్రదేవ్ విజ్ఞప్తి చేశారు.

## భోజనశాలను ప్రారంభించిన డా.గుల్ల సూర్యప్రకాష్

### గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం డా. సూర్యప్రకాష్ - తన తల్లిదండ్రులు జ్ఞాపకార్థం నిర్మాణం చేపట్టిన డా.సూర్యప్రకాష్ -సర్పంచ్ మహేష్, కాశినాయుడు, అన్నపూర్ణమ్మలు

గరుగుబిల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని ప్రముఖ కార్డియాలజిస్ట్గా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన, విషనరీ ఇండి యన్స్ అవార్డు గ్రహీత డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ అన్నారు. మండల పరిధిలోని తన స్వగ్రామమైన రావుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు భోజనం చేసేందుకు వీలుగా పాఠశాలలో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సంబంధించి తన తల్లి దండ్రులు గుల్ల లక్ష్మంనాయుడు, రాములమ్మ దంపతుల జ్ఞాపకార్థం నిర్మాణం చేపట్టిన అధునాతన భోజనశాలను సోమవారం డా.సూర్యప్రకాష్ గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) మాజీ సర్పంచ్ గుల్ల కాశినాయుడు, మాజీ ఎంపిటిసి సభ్యురాలు గుల్ల అన్నపూర్ణమ్మలతో కలిసి ప్రారంభించారు. భోజనశాల ప్రారంభోత్సవముకు సంబంధించి గ్రామ పురోహితులు బంకుపల్లి సూర్యనారాయణశర్మ వేద మంత్రాలతో డా.సూర్యప్రకాష్, ప్రత్యేక పూజలు నిర్వ హించారు. సర్పంచ్ బొంతాడ మహేష్, మాజీ సర్పంచ్ కాశినాయుడులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. గుంట్రెడ్డి హరికుమార్, ఉపాధ్యాయులు మూడడ్ల ఉమా మహేశ్వరి, బొంతాడ జానకి, గుల్ల సింహాచలం నాయుడు, పళ్లెం భార్గవరావు, చింతాడ తవిటాచారి, చింతాడ రుద్రకోటేశ్వరరావు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీలో మంచినీటి సమస్య

వేపాడ, డిసెంబర్ 22 ప్రభాతవార్త

మండలంలోని బల్లంకి గ్రామం జగనన్న కాలనీ వాసులు మంచినీటి కోసం అనేక అవస్థలు పడుతున్నారు. ఈ కాలనీలో ఏర్పాటు చేసిన బోరు బావి మరమ్మతులకు గురికావడంతో నాలుగు నెలలుగా మంచినీటి కోసం స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనాభా తక్కువగా ఉందనే కారణంతో త్రాగునీటి సమస్యను అధికారులు పట్టించు కోవడంలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బోరు పనిచేయకపోవడంతో ప్రతిరోజూ కిలో మీటర్ దూరం వెళ్లి నీరు తెచ్చుకోవాల్సి వస్తోందని వాపోయారు. మంచినీటి సమస్యపై పలుమార్లు గ్రామ పంచాయతీ అధికారులకు తెలియజేసినప్పటికీ వారు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే బోరుబావికి మరమ్మత్తులు జరిపించి సహకరించాలని జగనన్న కాలనీవాసులు కోరుతున్నారు.

## తోటపల్లి గ్రామ"ముస్తాబు"కు డిప్యూటీ సీఎం ప్రశంసలు

గరుగుబిల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త

గ్రామ"ముస్తాబు" కార్యక్రమంపై ఇటీవల జిల్లా కలెక్టర్ డా.ఎం.ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో సర్పంచ్ ఆవాల సింహాచలము మ్మ ఆధ్వర్యంలో నిర్వ హించిన భారీ ర్యాలీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించడంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లిని అభినందించారు. తోటపల్లి గ్రామంలో గ్రామ"ముస్తాబు" పై సోమవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆవాల సింహా చలమమ్మ, పార్వపురం మన్యం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఆవాల రామకృష్ణ, ఆవాల కన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీలో గ్రామ ముస్తాబు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావులు పాల్గొన్నారు. గ్రామ "ముస్తాబు" పై నిర్వహించిన ర్యాలీలో భాగముగా కార్యక్రమానికి సంబంధించి పెద్ద ఎత్తున అధికారులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేసిన ఫోటోలు, తదితర వివరాలను పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డా.ఎన్ ప్రభాకరరెడ్డి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు వాట్సప్ గ్రూపు ద్వారా తెలియజేశారు.

## బాల్య వివాహాలు చేయడం నేరం..

కురుపాం,డిసెంబర్22 ప్రభాతవార్త

వివాహ వయస్సురాని అబ్బాయి, అమ్మాయిలకు వివాహము చేయడం చట్టరీత్యా నేరమని కురుపాం జుడిషియల్ కోర్టు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సౌమ్య జోస్పిన్ అన్నారు. సోమవారం సీతంపేట గ్రామంలో మండల న్యాయ సేవ అవగాహన కమిటీ ఆధ్వర్యంలో సదస్సులో ముఖ్య అతిథిగా న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలికలకు 21 సంవత్సరాలు లోపు అబ్బాయిలకు వివాహము చేస్తే చట్టరీత్యా నేరమని ఆమె అన్నారు. బాల్య వివాహాలపై స్వచ్ఛంద సంస్థలు, పోలీసు వారు శిశు సంక్షేమ శాఖ అవగాహన కల్పిస్తున్నప్పటికీ ఇంకా మారుమూల ప్రాంతాల్లో బాల వివాహాలు జరుగుతున్నాయని ఆమె అన్నారు. ఈ మేరకు కోర్టు వారు వంద రోజులు ప్రణాళికలను రూపొందించినట్లు ఈ అవగాహన కార్యక్రమం మార్చి నెల ఆఖరి వరకు జరుగుతుందనిన్నారు. ఇందులో భాగంగానే సీతంపేట గ్రామంలో దీనిపై అవగాహన కార్యక్రమం నిర్వహించామన్నారు.న్యాయవాది బరాటంచంద్రమౌళి లోక్ అదాలత్ సభ్యులు గౌటారి వెంకట్రావు, లీగల్ వాలంటరీ అంతవరకు కోటేశ్వరరావు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కోర్టు సిబ్బంది పాలకొల్లు శ్రీనివాసరావు, సీతంపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ మేళా విజయవంతం: ఇన్స్పెక్టర్ ఉపేంద్ర


గజపతినగరం, డిసెంబర్ 22 (ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ సర్కిల్ స్థాయిలో ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకూ నిర్వహించిన పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రత్యేక మేళా గజపతినగరం సబ్ డివిజన్ పరిధిలో విజయవంతంగా పూర్తి చేసామని సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ బి.ఉపేంద్ర అన్నారు.సోమవారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ " తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ లభించే ఈ బీమా పథకంలో గజపతినగరం సబ్ డివిజన్ పరిధిలో 200పై చిలుకు కుటుంబాలకు 5 కోట్ల 70 లక్షల రూపాయల బీమా భరోసా కల్పించామని అన్నారు. మేళాను విజయవంతం చేసిన సిబ్బంది అందరికీ అభినందనలు తెలిపారు.

## ఘనంగా గణితశాస్త్ర దినోత్సవం

గజపతినగరం, డిసెంబర్ 22, ప్రభాతవార్త

జాతీయ గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా జరిగాయి. విద్యార్థినిలు గణిత శాస్త్రానికి సంబంధించిన ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. ఈ ఎగ్జిబిట్స్ను ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.రమేష్కుమార్, ఉపాధ్యాయులు తిలకించగా, వాటి ఉపయోగాలను విద్యార్థినీలు వివరించిన తీరు ఆకట్టుకుంది. అలాగే విద్యార్థినిలు లెక్కలకు సంబంధించి ప్రదర్శించిన స్కిట్లు శభాష్ అనిపించాయి. ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ మాట్లాడుతూ, గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస్ రామానుజన్ గణితంలో చేసిన గమ్మత్తులను వివరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

మక్కువ డిసెంబర్ 22 ప్రభాతవార్త:

మండలంలో కొయ్యనపేట గ్రామానికి చెందిన బేతనపల్లి సీతం నాయుడు తండ్రి లేటు అప్ప లనాయుడు (75) సంవత్స రాలు ఈనెల 15వ తారీఖున పురుగుల మందు తాగి సోమవారం ఉదయం పార్వతిపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. స్థానిక ఎస్సై వెంకటరమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

కవిటి, డిసెంబర్ 22 ప్రభాతవార్త: జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా ముత్యాల పేట ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు దుప్పట్లు, కంబళ్లను అదే పాఠశాలకు చెందిన తూతిక వెంకటరమణ ఎంటిఎస్ మాస్టారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వడ్డీ రాజేష్ మరియు హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ ఆర్.చిరంజీవి, అమ్మ లోకనాథం, గ్రామస్తులు పాతిన వెంకటరావు ఫాతిన పద్మనాభం, పొల్లాయి హేమారావు, సిఆర్ఎంటి మరియు ఉపాధ్యాయుల బృందం పాల్గొని ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



కంచిలి, డిసెంబర్ 22 ప్రభాతవార్త: కంచిలి మండలం బూరగాం ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకల సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పుష్పాలంకరణ, జ్యోతి ప్రజ్వలన స్థానిక ప్రధానోపాధ్యాయులు సోమేశ్వరరావు చేశారు. విద్యార్థులు అనేక ప్రయోగాలను మైదానంలో ఎగ్జిబిట్ చేశారు. అలాగే మూడు 4, 5 తరగతులు చదువుతున్న విద్యార్థులకు ఎక్కాలు, 3డీ ఆకారాలు, స్థూపము, శంకు ఘనపరిమాణాలు, పోలిక కోణాల రకాలు, పైథాగర సిద్ధాంతం, బ్రాహ్మణ కోణములు, సంఖ్యా రేఖలు, మైండ్ గేమ్స్ వంటి అంశాలు గణిత ఉపాధ్యాయుడు కాంతారావు ద్వారా అనేక చిత్రపటము లను ప్రదర్శింపజేశారు. అలాగే ఇటీవల సిక్కోలు గణిత ఫోరం నిర్వహించిన జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీల్లో పదో తరగతి చదువుతున్న కుమారి హాసిని జిల్లా ర్యాంకును సాధించడంతో జ్ఞాపికను ప్రశంసా పత్రం అందజేశారు. పాఠశాల స్థాయిలో వివిధ అంశాల్లో గెలుపొందిన తీయుక్తి బెహరా. శంకర్ సాహు సాయి హర్షిక అర్చన. కుసుమకుమారి. శాంతిలకు బహుమతులను అందజేశారు. అలాగే గణిత ఉపాధ్యాయులు కాంతారావు, సోమేశ్వరరావు, చంద్రశేఖర్లకు దుశ్శాలువలతో సన్మానం చేశారు. చలపతి చంద్రశేఖర్, ఎంవి రమణ, నిరంజన్ ఖడంగా, గణేష్, సోమేష్, కుషరాజు. కాంతారావులు పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవం



కంచిలి, డిసెంబర్ 22 ప్రభాతవార్త: కంచిలి మండలం ఎంపీపీ పాఠశాల అర్జునాపురంలో గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో హెచ్ఎం బుడ్డెపు కామేష్ రెడ్డి, టీచర్ గౌరినాయుడు, వాలంటీర్ ప్రేమ్ కుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి : ఎమ్మెల్యే కూన




ఆమదాలవలస, డిసెంబర్ 22 (ప్రభాతవార్త) రాష్ట్రంలో ఉన్న విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవి కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని విద్యుత్ సౌధలో ఏపీ విద్యుత్ శాఖ అధికారులతో వార్షిక నివేదికలు మరియు జనరల్ యాక్టివిటీస్పై సమీక్ష సమావేశాన్ని ఆముదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి విద్యుత్ రంగం కీలకమని, ప్రజలకు నిరంతర మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్ణీత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యుత్ రంగంలో అమలు చేస్తున్న పథకాలు, భవిష్యత్ కార్యక్రమం విస్తృతంగా విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగుపరచడం, విద్యుత్ నష్టాలను తగ్గించడం, వినియోగదారులకు మెరుగైన నాణ్యమైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అదేవిధంగా విద్యుత్ రంగం పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, ఆర్థిక స్థితిగతులు, నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లపై సమగ్రంగా సమీక్షించి నివేదిక తయారు చేయాలని విద్యుత్ అధికారులకు ఎమ్మెల్యే రవికుమార్ కోరారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు వసంత్ కృష్ణ ప్రసాద్, తెనాలి శ్రావణ్ కుమార్, గౌతు శిరీష, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సంతబొమ్మాళిలో ఘనంగా గణిత దినోత్సవం



సంతబొమ్మాళి, డిసెంబర్ 22 ప్రభాతవార్త మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సంతబొమ్మాళిలో జాతీయ గణిత దినోత్సవంను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గొప్పతనాన్ని, గణితం యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. గణితంనకు సంబంధించిన బోధనా సామాగ్రిని ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూర్ రామారావు, ఉపాధ్యా యులు నరసింహమూర్తి హరిప్రసాద్, సిమ్మన్న, ఆనందరావు, మయూరి, రోజా రమణి మరియు రజిని పాల్గొన్నారు.

## గణితంలో విద్యార్థులు పట్టు సాధించాలి : ఎంఈఓ ఆనందరావు



వీరఘట్టం, డిసెంబరు 22 ప్రభాతవార్త : గణితంలో విద్యార్థులు నిరంతరం కృషి చేసి, పట్టు సాధించాలని మండల విద్యాశాఖ అధికారి ఆర్.ఆనందరావు అన్నారు. సోమవారం ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ జయంతి, గణిత శాస్త్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని తలవరం జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గణిత శాస్త్రం ప్రాముఖ్యతను ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. రామానుజన్ గణితానికి సంబంధించి గణిత విశ్లేషణ, సంఖ్య శాస్త్రం, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు లాంటి గణిత విభాగాలలో విశేషమైన కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. నేటి సమాజంలో గణిత ప్రాధాన్యత ఎక్కువ ఉన్నందున అందరూ గణితశాస్త్రంపై ఆసక్తి చూపించాలని ఎంఈఓ విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ గణిత పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం గణిత శాస్త్ర టి.ఎల్.ఎం ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్.రాజ్యలక్ష్మి, గణిత ఉపాధ్యాయులు శివప్రసాద్, రాధిక, ప్రసాదరావు, ఇతర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## టీచర్ల క్రికెట్ పోటీల్లో సీతంపేట ప్రథమ స్థానం



సీతంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త టీచర్ల క్రికెట్ పోటీల్లో సీతంపేట మండలానికి చెందిన ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి కప్పు సాధించుకున్నట్టు ఐటీడీఏ స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయానందం సోమవారం తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు క్రికెట్లో ప్రథమ స్థానం సాధించడం పట్ల డీడీ అన్నదొర, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## గణితఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన వ్యక్తి రామానుజన్




కోటబొమ్మాళి, డిసెంబర్ 22 ప్రభాతవార్త: గణిత ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలియజేసిన ఘనత శ్రీనివాస రామానుజన్దేనని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు. సోమవారం మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ డ్రాయింగ్ తదితర పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ముఖ్యంగా ఆదిత్య పాఠశాల విద్యార్థులు గణిత సంఖ్యల ఆకారంలో కూర్చుని ఆకట్టుకున్నారు.

## డీజీ పురంలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

సంతబొమ్మాళి, డిసెంబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని దండుగోపాలపురం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో సోమవారం జాతీయ గణితదినోత్సవం ఘనంగా నిర్వహించారు. తొలుత రామానుజన్ చిత్రపటానికి పుష్పమాలాకృతి చేసి ఆవరణలోని గాంధీ, రాధాకృష్ణన్, అబ్దుల్ కలాం, వివేకానంద, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు మరియు జాతీయనాయకుల విగ్రహాలకు పాఠశాల హెచ్ఎం పి.గంగన్న, కె.లక్ష్మీనారాయణ, ఆర్.నాగేశ్వరరావు పుష్పమాలలు వేసి నివాళులు అర్పించారు. గణితం పట్ల ఆసక్తిని పెంపొందించుకుంటామని విద్యార్థులతో గణిత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రాథమిక గణిత గణిత చిహ్నాలు, కూడిక, తీసివేత, గుణకారం, భాగహారం ఆకారంలో కూర్చుని అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులకు గణితావధానము, గణితంపై క్విజ్, శ్రీనివాసరామానుజన్పై వక్తృత్వం, వ్యాసరచన నిర్వహించారు. ఈ పోటీలో 315మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రతి అంశములోని విజేతలకు బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలు ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు పి.గంగన్న మాట్లాడుతూ గణితం అన్ని సబ్జెక్ట్ కి మూలమని, ప్రతిక్షణ నిత్యజీవితము గణితంపై ఆధారపడి ఉందని, గణితం విద్యార్థుల్లో వివేచనశక్తి, తార్కిక భావనలను పెంపొందిస్తుందని, గణితంలో రాణించిన విద్యార్థి మిగతా విషయాలలో తప్పకుండా రాణిస్తారని తెలిపారు. శ్రీనివాసరామానుజన్ గురించి చెప్తూ అతను ప్రపంచప్రఖ్యాత గణితమేధావి అని, గణితంలో ఎన్నోఆవిష్కరణలు చేశారని, మన భారతదేశం పేరు ప్రఖ్యాతులు ప్రపంచం నలుమూలల ఇనుమడింపచేశారని కొనియాడారు. గణితఉపాధ్యాయులు లక్ష్మినారాయణ, నాగేశ్వరరావు, గణితం గొప్పదనం గురించి విద్యార్థులకు వివరించారు. గణితంనకు సంబంధించిన ప్రాజెక్టులు ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, పి.శ్రీనివాసరావు, శారదాంబ, అన్నాజీరావు, బి.శ్రీనివాసరావు, మురళీధర రావు, రాము, సూర్య ప్రకాష్, ఉమ, శ్రీధర్, విజయలక్ష్మి, డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి మెచ్చిన ముస్తాబుపై కలెక్టర్కు ప్రశంసలు



సీతంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి నిర్వహించిన ముస్తాబు కార్యక్రమం విజయవంతం కావడంతో కలెక్టర్కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసలు కురిపించారు. దీనిలో భాగంగా సోమవారం పాలకొండ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ పడాల భూదేవి ఆధ్వర్యంలో కలెక్టర్కు దుశ్శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గండిరామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో నిర్మూలనకు నడుం కడుదాం : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, డిసెంబర్ 22 (ప్రభాతవార్త) పోలియో నిర్మూలనకు నడుం కడదామని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పోలియో కేంద్రం వద్ద 5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ పోలియో రహిత సమాజం ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేసే వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపడుతున్నాయని అన్నారు. చిన్నారులకు వేసే రెండు చుక్కలు వారి నిండు జీవితానికి ఎంతో మేలు చేస్తాయని అన్నారు. పోలియో వ్యాధిని దూరం చేయడంలో ప్రభుత్వాలు సఫలమయ్యావని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తమ్మినేని గీత, కూన అప్పలనాయుడు, బోనెల అప్పారావు, ధవళ అప్పలనాయుడు, వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇలాంటి వ్యవహారాలు మరల పునరావృతం కాకుండా చర్యలు చేపడుతాం : కమిషనర్

వార్త ప్రభావం

రాజాం, డిసెంబర్ 22 ప్రభాతవార్త : రాజాం మున్సిపాలిటీలో ఓ శానిటేషన్ అధికారి పారిశుద్ధ్యం కార్మికురాలిపై తమ లైంగిక కోరికను తీర్చాలని కోరినట్లు బోగట్టా అనే కథనం వార్త దినపత్రికలో ప్రచురితమైన విషయం తెల్సిందే. ఈ మేరకు రాజాం మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు తక్షణమే స్పందించి ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చేపడుతామని తెలిపారు. అలాగే ఈ విషయంపై శానిటేషన్ అధికారిని మందలించడం కూడా జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా నిబద్ధతతో పనిచేసి తమ కర్తవ్యాన్ని తూచా తప్పకుండా పాటించవలసిందిగా సూచించారు. అలాగే మున్సిపాలిటీలో ప్రతి ఒక్క సిబ్బంది కూడా సమన్వయంతో పనిచేసే విధంగా అందరినీ కలుపుకొని పనిచేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## మండపల్లి అభివృద్ధి నా బాధ్యత



ఇచ్ఛాపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త: మండపల్లి పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దడం తన బాధ్యత అని ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. 16 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మండపల్లి పంచాయతీ నుంచి మెజార్టీ ఇచ్చిన ఓటర్లుకు రుణపడి ఉంటానని అన్నారు. ప్రోటోకాల్ పేరుతో రాద్ధాంతం చేస్తున్న వ్యక్తులు గత ఐదేళ్లు ఏమి చేశారని అన్నారు. పంచాయతీలో నిధులు దుర్వినియోగంతో ఇద్దరు కార్యదర్శులు సస్పెండ్కు గురయ్యారని చెప్పారు. పనులు చేయకుండా బిల్లులు తీసుకోవడంతో మరో ఇద్దరు కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు అందించామని అన్నారు. భీంసముద్రం గెడ్డపై వంతెన నిర్మాణానికి ప్రయత్నిస్తామని అన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు అందిస్తామని చెప్పారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజేశ్వరి, ఎంపీడీఓ ప్రభాకరరావు, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ కొండ శంకర్రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు లోపింటి పద్మనాభం, దక్కత కామేశ్వరరావు, పెదిని బాబ్జీ, ఢిల్లీరావు, మేరుగు సూర్యనారాయణరెడ్డి, కాళ్ల గోపి, కృష్ణ, సహదేవ్రెడ్డి, చంద్రశేఖర్రెడ్డి, ఆశి లీలారాణి పాల్గొన్నారు.

## ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



ఇచ్ఛాపురం, డిసెంబర్ 22 ప్రభాతవార్త: గణిత దినోత్సవం సందర్భంగా అన్ని పాఠశాలల్లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్వర్ణభారతి విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసీదాస్రెడ్డి రామాజనుజన్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శివ, సంతోష్, గోపి, పాల్గొన్నారు. 140 ప్రాజెక్టులు విద్యార్థులు తయారు చేశారు. శాంతి నికేతన్ ఇంగ్లీష్మీడియం స్కూల్లో స్కూల్ చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి అధ్యక్షతన గణిత దినోత్సవ వేడుకలు జరిగాయి. కేసీ పూరి, సురేఖ, శ్రీధర్, పాల్గొన్నారు. రవీంద్ర భారతి స్కూల్లో ప్రిన్సిపాల్ జి.కన్నంనాయుడు ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. పంజావీధి పాఠశాలలో హెచ్ఎం సూర్యారావు ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. బాలుర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శరత్బాబు ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం తమ్మయ్య ఆధ్వర్యంలో గణిత దినోత్సవం జరిగింది. క్విజ్ పోటీలు నిర్వహించారు. గణిత ఉపాధ్యాయులను సన్మానించారు. ధర్మపు రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఎస్.విశ్వనాథం ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడు కలు జరిగాయి. 1729 ఆకృతిలో విద్యార్థులు కూర్చుని ఆకట్టుకున్నారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో హెచ్ఎం ప్రమీలకుమారి ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడుకలు జరిగాయి. జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సెక్రటరీ జోహార్ఖాన్ ఆధ్వర్యంలో గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

## పంచాయతీ విభజన ప్రతిపాదనకు తీవ్ర అభ్యంతరం తెలిపిన గిరిజన గ్రామ ప్రజలు



మెళియాపుట్టి, డిసెంబర్ 22 ప్రభాతవార్త: మండలం జాడుపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న సవర జాడుపల్లి, గొల్లబంజేరు, ఎగువ జాడుపల్లి, పాత రంగడి ఘాటీ గిరిజన గ్రామలను నూతన గిరిజన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయుటకు ప్రతిపాదన కొరకు గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన గిరిజన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయుటకు గిరిజనులు వ్యతిరేకిచడం జరిగింది. జాడుపల్లి గ్రామ పంచాయతీలో మా ఎస్టీ గ్రామాలను యథావిధిగా కొనసాగించాలని గిరిజన గ్రామస్తులందరు ఏకమై గ్రామ సభ తీర్మానాన్ని వ్యతిరేకించారు. వెంటనే పంచాయతీ కార్యదర్శికి విభజన ప్రతిపాదనను వ్యతిరేకించినట్టు రిప్రజెంటేషన్ అందజేశారు. అలాగే మెళియాపుట్టి మండల ఎంపీడీఓకు, టెక్కలి డివిజన్ పంచాయతీ ఆఫీసర్కు విభజన ప్రతిపాదనను వ్యతిరేకించినట్లు రిప్రజెంటేషన్ అందజేశారు.

## నిరంజన్ పట్నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



పాతపట్నం, డిసెంబర్ 22 ప్రభాతవార్త: సీనియర్ పాత్రికేయులు తోనంగి నిరంజన్ పట్నాయక్ ఇటీవల మృతి చెందగా వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి వైసిపి నాయకులతో కలసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మా జీతాలు చెల్లించేదెప్పుడు?




కోటబొమ్మాళి, డిసెంబర్ 22 ప్రభాతవార్త మా జీతాలు చెల్లించేది ఎప్పుడు అని స్థానిక సామాజిక ఆసుపత్రిలో పనిచేస్తోన్న స్యానికేషన్ సెక్యూరిటీ ఉద్యోగులు ప్రశ్నించారు. వారు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఏడు మంది శానిటేషన్ ఉద్యోగులుగా పనిచేస్తున్నామని, తమకు ఏడు నెలలుగా పి.ఎఫ్, పాత కాంట్రాక్టర్ నుంచి ఒక నెల జీతం. కొత్త కాంట్రాక్టు నుండి రెండు నెలల జీతం చెల్లించవలసి ఉందని, అలాగే సెక్యూరిటీ ఉద్యోగులకు రెండు నెలల నుండి జీతాలు చెల్లించవలసి ఉన్నప్పటికీ కాలయాపన చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఈ జీతాలపైనే ఆధారపడి అక్కడ పని చేస్తున్నామని, కుటుంబ సంరక్షణ, పిల్లల చదువులు, ఇతరత్న వ్యవహారాలు చూసుకోవలసిన పరిస్థితులలో జీవనం సాగిస్తున్న తమకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత గుత్తేదారులు స్పందించి తమకు సకాలంలో వేతనాలు చెల్లించాలని వారు కోరారు.

## పీసా అధ్యక్ష కార్యదర్శులకు అవగాహన



సీతంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త సీతంపేట మండలంలో ఉన్న 41 గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 102 గ్రామాలకు చెందిన పిసా ఉపాధ్యక్ష కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో బీబీ మిశ్రా సోమవారం తెలిపారు. గిరిజన గ్రామాలలో చేపట్టవలసిన కార్యక్రమాలు వాటి నిర్వహణ గ్రామ సభలు తీర్మానం వంటి అంశాలపై సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఐటిడిఏ ప్రజా గ్రీవెన్స్కు 27 వినతులు



సీతంపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్కు 27 వినతులు వచ్చినట్లు ఏపీవో చిన్నబాబు తెలిపారు. గ్రీవెన్స్లో ఆర్జీదారులు ఇచ్చిన ప్రతి వినత పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు.

# శ్రీకాకుళం వార్త



## మున్సిపాలిటీలో కుక్కల బెడద నివారణకు చర్యలు ఎక్కడ!



రాజాం, డిసెంబర్ 22 ప్రభాతవార్త రాజాం మున్సిపాలిటీలో వీధి కుక్కలు విచ్చలవిడిగా గుంపులు గుంపులుగా సంచరిస్తూ స్థానికులను భయభ్రాంతు లకు గురి చేస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ఈ వీధి కుక్కల వలన చిన్న పిల్లలు, వృద్ధులు కుక్క కాటుకు గాయాలు పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చాలా ఇబ్బందులు పడవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. తక్షణమే సంబంధింత మున్సిపాలిటీ అధికారులు స్పందించి కుక్కల బెడద నివారణకు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## అమరజ్యోతి స్కూల్లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



పాతపట్నం, డిసెంబర్ 22 ప్రభాతవార్త: స్థానిక అమరజ్యోతి పాఠశాలలో సోమవారం శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని మ్యాథ్స్ ఎగ్జిబిషన్ను అమరజ్యోతి పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.సోమేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ ఇప్పిలి మురళీకృష్ణ రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్లో విద్యార్థులు సుమారు 80 ప్రాజెక్టుల వరకు చేసి పాఠశాలలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మహేంద్ర జూనియర్ కాలేజీ గణిత శాస్త్ర ఉపాధ్యాయులు బి.స్వాతి, రమణ మాస్టారు, బోటనీ ఉపాధ్యాయులు బి.ఉమామహేశ్వరరావు, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఈశ్వరరావు, కిరణ్మయి జూనియర్ కళాశాల నుండి గణిత శాస్త్ర ఉపాధ్యాయులు రాజన్న గంట రమేష్, విశ్రాంత హెచ్ఎం గెంబలి కాంతారావు మాస్టర్ న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సనపల వైకుంఠరావు విచ్చేసి పిల్లలు చేసిన ప్రాజెక్టులను చూసారు. పిల్లలు చాలా అద్భుతంగా ప్రాజెక్టులను చేశారని కొనియాడారు. గణిత ఉపాధ్యాయులు ఖగేశ్వరరావు, గిరిధర్, వెంకటరావు, రామకృష్ణ, బయాలజీ ఉపాధ్యాయులు పూర్ణచంద్రరావు, ఫిజిక్స్ ఉపాధ్యాయులు సాగర్, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు శివశంకర్, కంప్యూటర్ రాము మాస్టారు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అద్భుతంగా పని చేస్తోంది



మెళియాపుట్టి, డిసెంబర్ 22 ప్రభాతవార్త: మంగళగిరిలో పదవి బాధ్యత కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానం మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతల ప్రశాంత్ పాల్గొన్నారు . రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో కూటమి ప్రభుత్వం సూపర్ పాలన విషయంలో చాలా అద్భుతంగా పని చేస్తుందని పవన్ కళ్యాణ్ చెప్పారు. తగు శాఖల విషయాల్లో కూడా మీ యొక్క బాధ్యత సమర్థవంతంగా నిర్వర్తించాలని ఎటువంటి అవకతవకలు జరగకుండా ఇచ్చిన గౌరవాన్ని కాపాడుకోమని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రజలకు అతి సమీపంగా ఉంటూ ప్రజల క్షేమం కోసం పని చేయాలని తగు సూచనలు సూచించారు. స్థానిక ఎలక్షన్లో కూడా జనసేన పాత్ర ముఖ్యంగా ఉండాలని ఆదేశాలు ఇచ్చారు. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరు కూడా స్థానిక ఎలక్షన్లో మరింత బలంగా పని చేస్తూ కూటమి ప్రభుత్వానికి మరింత స్థాయిని బలపరచాలని మనస్ఫూర్తిగా కోరడం జరిగింది. జనసేన పార్టీ తరపున నామినేట్ పదవులు పొందిన ప్రతి ఒక్కరు వచ్చినందుకు మీ అందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుసుకొంటూ పాతపట్నం నియోజకవర్గం నుంచి హిరమండలం ఏఎంసీ చైర్మన్ మామిడి రామకృష్ణ, చింతల ప్రశాంత్, అదపాక అశోక్ కుమార్, పిరియా నగేష్ పాల్గొన్నారు.

## జగన్నాథ స్వామి దేవుడు భూములను రక్షించండి




కవిటి, డిసెంబర్ 22 ప్రభాతవార్త కొజ్జిరియా పంచాయితీ పరిధిలో శ్రీ జగన్నాథ స్వామి దేవుడు పేరు మీద ఎండోమెంట్ రికార్డ్స్ ప్రకారం 32 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిలో గల ఎల్పిఎం 1682, 1956,1957 లలో 2.8 ఎకరాలు భూమిని సర్వే చేసి ఆలయ భూముల్ని రక్షించాల్సిందిగా, భూములు హద్దులు ఫిక్స్ చేయాల్సిందిగా కోరుతూ కవిటీ మండల ఎమ్మార్వో మురళీ మోహనరావుకు వినతిపత్రం అందజేశారు. పంచాయతీ అధ్యక్షులు కూటమి నాయకులు లింగరాజు పనపాన ఈ సందర్భంగా మాట్లాడుతూ 2.8 ఎకరాలలో కేవలం 1.75 ఎకరాల మాత్రమే శ్రీ జగన్నాథ స్వామి దేవుడి పేరు మీద ఎండోమెంట్ రికార్డ్స్లో ఉన్నది, మిగతా 1.05 ఎకరాల భూమి ఆ స్వామి పేరు మీద లేకుండా రైతులు ఇతర వ్యక్తుల పేర్లు పైన ఉన్నాయి. కాబట్టి దానికి ప్రాపర్గా ఎంక్వయిరీ చేసి, సర్వే చేయించి ఆలయ భూములను హద్దులు నిర్ధారించి ఈ రికార్డులను ఎండోమెంట్ డిపార్ట్ మెంట్లో ఆ భూములను చేర్చాలని డిమాండ్ చేస్తూ ఆ భూముల యొక్క హద్దులను పాత రికార్డుల ప్రకారం సర్వే చేయించి వాటి యొక్క హద్దులను చూపిస్తూ ఆ భూములను సంరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గువ్వాడ గణపతి, అర్చకులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వ్యక్తినే కాదు... సమాజాన్నే నాశనం చేస్తాయి : ఎమ్మెల్యే మామిడి గోవిందరావు



పాతపట్నం, డిసెంబర్ 22 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల్లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో అభ్యుదయ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నారు. ఈ సైకిల్ యాత్రలో భాగంగా సోమవారం పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలోని అచ్యుతాపురం నుండి కోర్టు కూడలి వరకు భారీ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొన్నారు. జీవితం చాలా విలువైనది, డ్రగ్స్ బారిన పడకండి అనే నినాదంతో సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, పోలీస్ సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డ్రగ్స్ వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు వ్యక్తిని మాత్రమే కాదు, కుటుంబాన్ని మరియు సమాజాన్ని పూర్తిగా నాశనం చేస్తాయని, డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో యువత, విద్యార్థులు ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. డ్రగ్స్ నిర్మూలనకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేసారు. ప్రజలు ఎక్కడైనా డ్రగ్స్ అక్రమ రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టెక్కలి డీఎస్పీ డి.లక్ష్మణ రావు, పాతపట్నం సిఐ ఎన్.సన్యాసి నాయుడు, కొత్తూరు సిఐ, పాతపట్నం ఎస్ఐ కె.మధుసూదన రావు, కొత్తూరు ఎస్ఐ, బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు, పాతపట్నం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ డాక్టర్ సలాన శరత్ కుమార్, ఐదు మండలాలకు చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పాతపట్నం జెసిపిఈఎం చర్చ్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



పాతపట్నం, డిసెంబర్ 22 ప్రభాతవార్త: పాతపట్నం జెసిపిఈఎం చర్చిలో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని, స్థానిక కమ్యూనిటి హెల్త్ సెంటర్లో రోగులకు పండ్లు, కేక్లను పాస్టర్ జి.ప్రసాద్ నేతృత్వంలో పంపిణీ చేశారు. రోగులందరికీ త్వరగా స్వస్తి చేకూరాలని ప్రార్థించారు.

## మత్తు రహిత సమాజమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు



పాతపట్నం, డిసెంబర్ 22 ప్రభాతవార్త: మత్తు రహిత సమాజమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయని జిల్లా బిజెపి అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. సోమవారం పాతపట్నంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అచ్చుతాపురం నుంచి కోర్టు కూడలి వరకు నిర్వహించిన అభ్యుదయం సైకిల్ యాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పాయకరావుపేట నుండి ఇచ్ఛాపురం వరకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించే ఉద్దేశంతో అభ్యుదయ సైకిల్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని, మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన అభ్యుదయ సైకిల్ యాత్ర గొప్ప సామాజిక ఉద్యమం అని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, ఐదు మండలాలకు చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తరుచూ తాగునీటి పరీక్షలు చేపట్టాలి

● మూడు రీజియన్లల్లో డీఎడిక్షన్ సెంటర్లు ● ప్రజల కోణంలో ఆలోచించే ప్రభుత్వ సేవలందించాలి ● ఆర్టీజీ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్ష

విజయవాడ డిసెంబర్ 22 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజల కోణంలో ఆలోచించేలా అధికారులు వ్యవహరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీ సెంటర్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చంద్రబాబు సమీక్షి ంచారు. క్షేత్ర స్థాయిలో అందుతున్న సేవలు ఏ విధంగా అందుతున్నాయనే అంశంపై ఆరా తీశారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి మాట్లాడుతూ. ప్రజలకు సంతృప్తికరంగా సేవ లందించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిం చాలి. ప్రభుత్వం అమలు చేసే పథకాలు, కార్యక్ర మాలను ప్రజలు ఎలా చూస్తున్నారనే కోణంలో విశ్లేషిం చాలి... దానికి అనుగుణంగా సేవలందించడం లో మార్పులు చేర్పులు చేసుకోవాలన్నారు. గంజాయి కట్టడిపై పూర్తి స్థాయి చర్యలు చేపట్టాలి... రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు మరింతగా అమలు చేయాలన్నారుజ గంజాయి కట్టడిపై మూడు రీజియన్లల్లో చేపట్టే అవగాహన కార్యక్రమాల్లో నేనూ పాల్గొంటాను. గంజాయి నివారణకు, డ్రగ్స్ కట్టడికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు చాలా వరకు మంచి ఫలితాలు వస్తున్నాయి. అందర్నీ భాగస్వాములను చేసేలా అవగాహన కల్పించేలా కార్యక్రమాలు రూపొందించాలి. గంజాయి, డ్రగ్స్ కు సంబంధించి మూడు ప్రాంతాల్లో డీఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేద్దాం. అమరావతి, తిరుపతి, విశాఖల్లో డీఎడిక్షన్ సెంటర్లు పెట్టండి. ప్రభుత్వం చేపట్టే వివిధ పథకాల్లో ప్రజా భాగస్వామ్యం ఉండేట్టుగా చూడాలి. వీధి దీపాలు, తాగునీటి సరఫరా విషయంలో ఎలాంటి ఫిర్యాదులు రాకూడదు. సరఫరా చేసే తాగునీటికి సంబంధించిన పరీక్షలు చేపట్టాలి అన్నారు. వాటిని ప్రజలకూ వివరించాలి. ఎక్కడైనా మంచినీటిలో కలుషి తం జరిగిందని వెల్లడైతే... అలెర్ట్ కావాలి. హాస్టళ్లల్లో తాగునీటి, పారిశుద్ధం వంటి విషయాల్లో ఏ మాత్రం అలక్ష్యం చేయొ ద్దు. ఆర్వో ప్లాంట్లు లేని హాస్టళ్లల్లో త్వరితగతిన ప్లాంట్ల ను ఏర్పాటు చేయండి. క్షేత్ర స్థాయి సిబ్బంది తప్పని సరిగా కార్యాలయాలకు రావాల్సిందే. ఫైళ్ల మానిట రింగ్, అటెండెన్స్ వంటి అంశాలను ఆర్టీజీ సెంటర్ ఎప్పటికప్పుడు నివేదించాలి" అని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమీక్షలో సీఎస్ విజయానంద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పర్యాటకుల భద్రతకు టూరిజం సేఫ్టీ, ప్రొటెక్షన్ పాలసీ



● ఆంధ్రప్రదేశ్ పర్యాటకం సురక్షితం అనే భావన పర్యాటకుల్లో కలగాలి

● అధికారులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశం

విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రానికి వచ్చే పర్యటకుల భద్రతకు 100 శాతం భరోసా ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ అన్ని విధాలా సురక్షి తం అన్న భావన పర్యాట కుల్లో కలగాలి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి. (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖ) పవన్ కల్యాణ్ అన్నారు. అందుకోసం టూరిజం సేఫ్టీ అండ్ ప్రొటెక్షన్ పాలసీ తీసుకురావాల్సిన అవసరం ఉందని చేశారు. రాష్ట్రానికి వచ్చే పర్యటకులు సంతోషంగా తిరిగి వెళ్లాలని తెలిపారు. ముఖ్యంగా కుటుంబ సభ్యులందరూ తరలి వచ్చినప్పుడు వారికి భద్రమైన పరిస్థితులు కల్పించాలనీ, మహిళ పర్యటకుల భద్రతకు ప్రత్యేక విధానం తీసుకురావాలని సూచించారు. సోమవారం రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, ఉపాధి కల్పనపై పర్యటక, దేవాదాయ, రోడ్లు. భవనాల శాఖల మంత్రులు, అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్ధన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యువత, గిరిజన ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగు పర్చేందుకు పర్యాటక శాఖలో అద్భుత అవకాశాలు ఉన్నాయి. టూరిజం హాట్ స్పాట్లను గుర్తించడం, అక్కడ సౌకర్యాలు మెరుగుపర్చడం ద్వారా దేశ, విదేశాల నుంచి పర్యటకులను ఆకర్షించవచ్చు. ఆయా ప్రాంతాల్లో హెలీపోర్టులు ఏర్పాటు చేయవచ్చు. అందుకోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి. నిర్ణీత సమయంలో వాటిని అమలు చేయాలి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తాను చాలా సందర్భాల్లో టూరిజం పాలసీపై చర్చించాం. పర్యాటక అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల్లో అత్యంత ప్రాధాన్య తాంశం భద్రత. రాష్ట్రంలో ఏ మూలకి వెళ్లినా భద్రతకు ఇబ్బంది ఉండదు అన్న భావన టూరిస్టుల్లో కల్పించాలి. ప్రకృతిని ఇష్టపడుతూ అటవీ ప్రాంతాల్లో పర్యటించేవారికి తగిన భద్రత అందించాలి. పర్యటక ప్రదేశాల్లో లా అండ్ ఆర్డర్ పూర్తిగా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఎకో టూరిజం అభివృద్ధి చేస్తున్న ప్రాంతాల్లో మన సంస్కృతి, సామాజిక పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. పర్యటకులతో ఎలా మసలుకోవాలి అనే అంశంపై ఒక ప్రవర్తనా నియమావళి తీసుకువచ్చి, దాన్ని కచ్చితంగా అమలు చేయాలి. ఉల్లంఘనలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి. ముఖ్యంగా హోటల్స్ నిర్వాహకులు, ట్రావెల్స్ నిర్వాహకులు ఈ నియమావళి కచ్చితంగా పాటించే విధంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రకృతి సంపదను వారసత్వ సంపదగా గుర్తించాలి... టూరిజం హాట్ స్పాట్లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో హెలీ టూరిజం అభివృద్ధి చేయాలి. అన్ని పర్యటక ప్రాంతాల్లో ఒక తరహా ఆర్కిటెక్చర్ ఏర్పాటు చేయాలి. మన రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా ఆర్కిటెక్చర్‌ని అభివృద్ధి చేయాలి. అది అంతరించిపోయిన కళలకు పునరుజ్జీవం పోసేదిగా ఉండాలి. రాష్ట్రంలో ఏ మూలకి వెళ్లినా ఆంధ్రప్రదేశ్ లో ఉన్నామన్న భావన పర్యాటకులకు కలగాలి. 974 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతం వెంబడి అడ్వెంచర్ టూరిజం, కృష్ణా, గోదావరి జలాల్లో బోట్ రేసులు వంటి వాటిని నిర్వహించడం ద్వారా ఆకర్షించాలి. మంగళగిరి, కొండపల్లి, సిద్ధవటం తదితర కొండ ప్రాంతాల్లో పర్వతారోహణకు అనువైన పరిస్థితులు కల్పించాలి. పార్వతీపురం మన్యం ప్రాంతానికి వెళ్లిన సమయంలో అద్భుతమైన ప్రకృతి ప్రాసాధిత దృశ్యాలు వీక్షి ంచే అవకాశం దక్కింది. అలాంటి ప్రాంతాలను వారసత్వ సంపదగా గుర్తించి పరిరక్షణకు ఏర్పాట్లు చేయాలి. మరిన్ని శాఖలను భాగస్వాముల్ని చేయాలి. మన కవుల గొప్పదనాన్ని భావితరాలకు అందించేలా గుర్రం జాషువా కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ గురజాడ అప్పారావు మొల్లమాంబ తదితరుల ఇళ్లను పరిరక్షి ంచి, వాటిని సాహితీ సర్క్యూట్‌గా ఏర్పాటు చేయాలి. సమాజాన్ని ఆధ్యాత్మిక, సేవా మార్గం వైపు నడిపిన మన అవధూతలు గొలగమూడి వెంకయ్య స్వామి, కాశీనాయన తదితరుల ఆశ్రమాలను స్పిరిట్యువల్ సర్క్యూట్‌గా తీర్చిదిద్దాలి. అల్లూరి జిల్లా, చింతపల్లి ప్రాంతంలో ఉన్న జంగిల్ బెల్స్ సమస్యను పరిష్కరించాం. పర్యాటక అభివృద్ధిలో టూరిజం, అటవీశాఖలతో పాటు గిరిజన సంక్షేమ శాఖ, నీటిపారుదల శాఖలను కూడా భాగస్వామ్యం చేయాలి. ఎలాంటి ప్రణాళిక రూపొందించినా నిర్ణీత కాల వ్యవధిలో వాటిని పూర్తి చేయాలి" అన్నారు. ఇందుకు సంబంధించి తదుపరి సమావేశం జనవరి 6వ తేదీ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమీక్ష సమావేశంలో రాష్ట్ర పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి, శాంతిప్రియ పాండే, రాహుల్ పాండే, శరవణన్, రామచంద్ర మోహన్, శ్రీనివాస్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కృష్ణబాబు, కాంతిలాల్ దండే, హరి జవహర్ లాల్ పాల్గొన్నారు.

# రాయనపాడు రైల్వేస్టేషన్‌కు మహార్దశ



విజయవాడకు ప్రత్యామ్నాయ టెర్మినల్‌గా చర్లపల్లి తరహాలో అభివృద్ధి

ఇప్పటికే 80శాతం పనులు పూర్తి...

వచ్చే ఏడాది అందుబాటులోకి

విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి: రాజధాని కార్యకలపాలకు కేంద్రం బింధువుగా ఉన్న విజయవాడ మహానగర సమీపంలో ఉన్న రాయనపాడు రైల్వేస్టేషన్‌కు మహర్దశ పట్టింది. సరికొత్తగా రూపుదిద్దు కుంటోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న అమృత్ భారత్ స్టేషన్లల్లో భాగంగా ఇది పునర్నిర్మితమోతోంది. అత్యాధునిక వసతులు సమకూరుతున్నాయి. దీని పునర్నిర్మాణ పనులు దాదాపుగా 80శాతం వరకు పూర్తి అయ్యాయి. వచ్చే ఏడాది ఈ రైల్వే స్టేషన్ ప్రయాణికులకు అందుబాటులోకి రానుంది. ప్రయాణికులకు ఆధునిక, మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం ఈ పథకం ప్రధాన లక్ష్యం. అమృత్ భారత్ కింద ఎంపిక చేసిన స్టేషన్లను డెవలప్ చేస్తోంది. ఇందులో విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, నెల్లూరు, ఆదోని, అనంతపురం, చీరాల, చిత్తూరు, కడప, ధర్మవరం, గుడివాడ, గుత్తి, గుంటూరు, హిందూపురం, కదిరి, కాకినాడ టౌన్, కొత్తవలస జంక్షన్, కుప్పం, కర్నూలు, ఒంగోలు, రాజమండ్రి, రాజంపేట, రేణిగుంట వంటివి ఉన్నాయి. ఇందులో భాగంగా రాయనపాడు స్టేషన్ లో ప్లాట్ ఫామ్ ల నిర్మాణం, వెయిటింగ్ హాళ్లు, టికెట్లు కౌంటర్లు, ప్లాట్ ఫామ్ లపై షెడ్ల నిర్మాణం దాదాపుగా పూర్తయ్యాయి.

రైల్వే స్టేషన్ ఆధునీకరించిన వసతులతో సరికొత్తగా అందుబాటులోకి రానుంది. కొత్త ముఖద్వారం, విశాలమైన సర్క్యులేటింగ్ ఏరియా, సౌకర్య వంతమైన వెయిటింగ్ హాల్, లిఫ్టులు, ఆధునిక టాయిలెట్లు, మెరుగుపరచిన ప్లాట్‌ఫారమ్ ఉపరితలం వంటి సౌకర్యాలు ఇందులో ఉన్నాయి. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత మరిన్ని రైళ్లు ఆగేందుకు అవకాశం ఉంటుంది. ఫలితంగా విజయవాడ రైల్వేస్టేషన్‌పై ఒత్తిడి తగ్గే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం విజయవాడలో నిత్యం వందకు పైగా రైళ్లు ఆగుతుంటాయి. ప్రయాణికుల తాకిడి అధికం. దీనికి ప్రత్యామ్నాయంగా రాయనపాడు స్టేషన్‌ను అభివృద్ధి చేయడం వల్ల మరికొన్ని రైళ్లకు ఇక్కడ హాల్ట్ సౌకర్యం కల్పించడానికి వీలవుతుంది. నిజానికి విశాఖపట్నం వైపు వెళ్లడానికి అటు వైపు నుంచి వచ్చే రైళ్లు విజయవాడకు రాకుండానే రాయనపాడు స్టేషన్ కు వచ్చేలా ట్రాక్ ఉంది. ఇక్కడ వసతులు లేకపోవడం వల్ల రైళ్లు ఆగట్లేదు. విశాఖ- నాందేడ్, కాకినాడ పోర్ట్- లింగంపల్లి, నాందేడ్- సంబాల్‌పూర్, కాకినాడ టౌన్- లింగంపల్లి వంటి పరిమిత రైళ్లు ఇక్కడ ఆగుతున్నాయి. ఈ అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం మరిన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఇక్కడ హాల్ట్ కల్పించే అవకాశం ఉంది. విజయవాడకు ప్రత్యమ్నాయ టెర్మినల్‌గా ఇది అందుబాటులోకి వస్తుంది. చర్లపల్లి తరహాలో దీన్ని డెవలప్ చేయాలని ప్రయాణికులు సైతం చాలాకాలం నుంచీ కోరుకుంటోన్నారు.

# బెంగళూరు టు విజయవాడ డ్రగ్స్

- ఇద్దరు అరెస్ట్... 10 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం చేసుకున్న పోలీసులు

విజయవాడ, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడలో మరోసారి డ్రగ్స్ కలకలం రేగింది. బెంగళూరు నుంచి ఎండీఎంఏ తీసుకొచ్చి విజయవాడలోని ఓ హోటల్లో వాటిని వాడి మత్తులో తూగుతున్న క్రమంలో పోలీసులు దాడి చేసి ముగ్గురిని పట్టుకున్నారు. వీరి నుంచి మత్తుమందును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి, వారు ఉపయోగించిన కారుతో సహా స్టేషన్ కు తరలించారు. పోలీసులకు మస్కా కొట్టి ఓ నిందితుడు కారులో పరారయ్యాడు. పోలీసులు తేరుకుని పరారైన నిందితుడి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. విజయవాడ నగరంలోని మధురానగర్‌కు చెందిన వెంకట జగదీష్ కుమార్, సింగ్‌నగర్ ప్రాంతానికి చెందిన అఖిలేష్ అలియాస్ అఖిల్ ఇంటర్ అయిన తర్వాత చదువు మానేశారు. వీరు చెడు వ్యసనాలకు బానిసలయ్యారు. స్నేహితులు ఇచ్చే పార్టీల్లో ఎండీఎంఏ అలవాటైంది. దీంతో తరచూ బెంగళూరు వెళ్లి అక్కడ కొనుగోలు చేసి విజయవాడ తెచ్చేవారు. ఇక్కడ మత్తుమందును స్నేహితులతో కలిసి తీసుకునేవారు. ఈనెల 19న కారులో వీరిద్దరూ బెంగళూరుకు బయలుదేరారు. 20వ తేదీన అక్కడకు చేరుకున్నారు. మహేష్ వద్దకు వెళ్లి రూ.36 వేలు చెల్లించి 19 గ్రాముల డ్రగ్స్ కొనుగోలు చేశారు. ఇంతలో వీరు బెంగళూరు వెళ్లిన విషయాన్ని జగదీష్ స్నేహితుడు జకీర్ ద్వారా నెల్లూరుకు చెందిన రాజేష్ తెలుసుకున్నాడు. వెంటనే జగదీష్ కుమార్‌కు ఫోన్ చేసి తనకు తెలిసిన తేజ అనే వ్యక్తి నుంచి 2 గ్రాములు ఎండీఎంఏ తీసుకు రావాలని కోరాడు. పాత బకాయి కూడా ఇవ్వాల్సి ఉందని చెప్పి ఇందుకుగాను రూ.20 వేలు జగదీష్ కుమార్ యూపీఐ ఖాతాకు బదిలీ చేశాడు. దీనిని జగదీష్ తొలుత తిరస్కరించాడు. పోలీసుల నిఘా ఉందని చెప్పి, ఆ రూ.20 వేలును తిరిగి రాజేష్ ఖాతాకు వెనక్కి పంపించాడు. తర్వాత బతిమలాడి జగదీష్‌ను ఒప్పించి, డబ్బులు పంపించాడు. తర్వాత తేజ వద్ద రెండు గ్రాములు తీసుకుని కారులో బయలుదేరారు. తిరుగు ప్రయాణంలో నెల్లూరులో దిగి రాజేష్‌కు ఎండీఎంఏ ఇచ్చారు. అక్కడ వారు కొంత డ్రగ్స్ తీసుకున్నారు. జగదీష్ కారు మొరాయించడంతో అక్కడే వదిలేసి, రాజేష్ కారులో ముగ్గురూ విజయవాడ చేరుకున్నారు. విజయవాడకు చేరుకున్న తర్వాత మాచవరం స్టేషన్ పరిధిలోని ఓ హోటల్లో దిగారు. ముగ్గురూ డ్రగ్స్ తీసుకుని మత్తులో మునిగి తేలారు. సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు హోటల్‌పై దాడి చేసి, నిందితులను పట్టుకున్నారు. వీరి నుంచి 10 గ్రాముల ఎండీఎంఏను స్వాధీనం చేసుకున్నారు.

టాస్క్ ఫోర్స్ పోలీసులు నిందితులను తీసుకుని మాచవరం స్టేషన్లో కారుతో సహా అప్పగించారు. కారును బయట పార్క్ చేసే సమయంలో డోర్ లాక్ పడకపోవడంతో రాజేష్‌కు లాక్ వేయమని పోలీసులు చెప్పడంతో అతను కారు ఎక్కి ఇంజిన్ స్టార్ట్ చేసి రెప్పపాటులో స్టేషన్ నుంచి పరారయ్యాడు. పోలీసుల ఏమరుపాటు కారణంగా స్టేషన్ బయట నుంచే పారిపోయాడు. పోలీసులు తేరుకునే సరికే మాయమయ్యాడు. తర్వాత అప్రమత్తమై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రాజేష్ కోసం గాలిస్తున్నారు. మిగిలిన ఇద్దరు జగదీష్ కుమార్, అఖిలేష్‌ను అరెస్టు చేసి పోలీసులు కేసు నమోదు చేశారు. బెంగళూరులో వీరికి ఎండీఎంఏ అమ్మిన మహేష్, తేజ కోసం మరో బృందం బెంగళూరు వెళ్లింది. టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిందితులను తీసుకుని మాచవరం స్టేషన్లో కారుతో సహా అప్పగించారు. కారును బయట పార్క్ చేసే సమయంలో డోర్ లాక్ పడకపోవడంతో రాజేష్‌కు లాక్ వేయమని పోలీసులు చెప్పడంతో అతను కారు ఎక్కి ఇంజిన్ స్టార్ట్ చేసి రెప్పపాటులో స్టేషన్ నుంచి పరారయ్యాడు. పోలీసుల ఏమరుపాటు కారణంగా స్టేషన్ బయట నుంచే పారిపోయాడు. పోలీసులు తేరుకునే సరికే మాయమయ్యాడు. తర్వాత అప్రమత్తమై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి రాజేష్ కోసం గాలిస్తున్నారు. మిగిలిన ఇద్దరు జగదీష్ కుమార్, అఖిలేష్‌ను అరెస్టు చేసి పోలీసులు కేసు నమోదు చేశారు. బెంగళూరులో వీరికి ఎండీఎంఏ అమ్మిన మహేష్, తేజ కోసం మరో బృందం బెంగళూరు వెళ్లింది.



# గంజాయితో అల్జీమర్స్‌కు చెక్!

క్షీణించే జ్ఞాపకశక్తి పునరుద్ధరణ

**మెల్‌బోర్న్, డిసెంబరు 22:** మతిమరుపు వ్యాధి అల్జీమర్స్ తీవ్రస్థాయిలో బాధ పడుతున్న వారికి మంచి ఉపశమనం లభించినట్లయింది. ఈ వ్యాధి కారణంగా క్షీణించే జ్ఞాపకశక్తిని, మేధో సామర్థ్యాన్ని గంజాయి ఆధారిత ఔషధం అడ్డుకుంటున్నట్లు ఒక చిన్న అధ్యయ నంలో తేలింది. తక్కువ మోతాదులో గంజాయి నూనెను వాడటం వల్ల రోగులలో వ్యాధి లక్షణా లు ముదరకుండా నిలిచిపోయినట్లు ఆస్ట్రేలియా పరిశోధకులు గుర్తించారు. ఆస్ట్రేలియాలోని కర్టిన్ యూనివర్సిటీ, పెరాన్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధకులు సంయుక్తంగా ఈ క్లినికల్ ట్రయల్‌ను నిర్వహించారు. ఇందులో భాగంగా, 60 నుంచి 85 ఏళ్ల మధ్య వయసున్న 54 మంది అల్జీమర్స్ రోగులను ఎంపిక చేసుకున్నారు. వారిని రెండు బృందాలుగా విభజించి, ఒక బృందానికి 14 వారాలపాటు రోజూ 5సార్లు గంజాయి నూనె ఇచ్చారు. మరో బృందానికి ఎటువంటి ఔషధం లేని ప్లేసిబో అందించారు. 14 వారాల తర్వాత ఫలితాలను పరిశీలించగా, ప్లేసిబో తీసుకున్న రోగుల జ్ఞాపకశక్తి గణనీయంగా క్షీణించింది. అయితే, గంజాయి నూనె తీసుకున్న వారిలో మాత్రం మేధో సామర్థ్యం స్థిరంగా ఉన్నట్లు, ఎలాంటి క్షీణత కనిపించలేదని పరిశోధకులు తెలిపారు.

ఈ ఔషధం వల్ల వికారం, తల తిరగడం వంటి స్వల్ప దుష్ప్రభావాలు మాత్రమే కనిపించాయని, ఇది సురక్షితమైన చికిత్సా విధానంగా నిరూపితమైందని అధ్యయనానికి నేతృత్వం వహించిన అసోసియేట్ ప్రొఫెసర్ మైఖేల్ ఆర్కిలో పేర్కొన్నారు. ప్రస్తుతం అల్జీమర్స్‌కు అందుబాటులో ఉన్న చికిత్సలు పరిమితంగానే పనిచేస్తున్నాయని, వాటితో దుష్ప్రభావాలు కూడా ఎక్కువేనని చెప్పిన తరుణంలో ఈ తాజా ఫలితాలు కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయని, వీటిని నిర్ధారించేందుకు భవిష్యత్తులో మరింత పెద్ద స్థాయిలో అధ్యయనాలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అధ్యయన వివరాలు జర్నల్ ఆఫ్ అల్జీమర్స్ డిసీజ్‌లో ప్రచురితమయ్యాయి.

# మహిళలకు ఉచిత బస్సుపాస్ కార్డు

ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించిన ఆర్‌టిసి జెఎసి చైర్మన్ ఈదురు వెంకన్న


**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆర్‌టిసిలో అమలు జరుగుతున్న మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్‌పాస్ కార్డు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్టు ఆర్‌టిసి జెఎసి తెలిపింది. ఆర్‌టిసిలో అమలు జరుగుతున్న మహాలక్ష్మీ పథకం ప్రారంభమై రెండేళ్లు కావొస్తున్న విషయం తెలిసిందే. ఈ పథకం వలన మహిళలకు ఆర్టీసీ బస్‌లలో 'పీ' టికెట్‌తో ఉచిత ప్రయాణం అమలుచేయడం వలన కండక్టర్లు మహిలకు జీరో టికెట్, పురుషులకు డబ్బుల టికెట్ ఇచ్చునప్పుడు అధిక రద్దీ కారణంగా ఈ రెండురకాల టికెట్లు ఇస్తున్నప్పుడు అనుకోకుండా పురుషులకు కూడా జీరో టికె ట్ రావడం, వీటిపై టిటిఐలు కేసులు నమోదు చేయడం, ఈ కేసులకు గురైన వారిని అధికారులు నిర్లక్ష్యంగా ఉద్యోగాల నుండి తీసి వేయడం జరుగుతుందని జెఎసి చైర్మన్ ఈదురు వెంకన్న అన్నారు. ఈ విధానాన్ని మొట్టమొదటి నుండి వ్యతిరేకిస్తూ వి టికెట్ బదులు ఉచితబస్సు పాస్‌కార్డు ఇవ్వాలని జెఎసి డిమాండ్ పెట్టిందని.. దీనిపై పలు దఫాలుగా ప్రభుత్వ, యాజమాన్యాల దృష్టికి తీసుక పోవడంపాటు జెఎసి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతి పోరాట కార్యక్రమంలో ఈ డిమాండ్‌ను పెట్టి వివిధ ప్రసారసాధనాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసిందని జెఎసి నాయకులు తెలిపారు. మే 6న రవాణా శాఖ మంత్రి జెఎసితో జరిపిన చర్చలల్లో ఉచిత బస్‌పాస్ గురించి ప్రస్తావించినప్పుడు మంత్రి సానుకూలంగా స్పందించారని గుర్తు చేశారు. కొంత ఆలస్యం అయినప్పటికీ ఆదివారం ఉపముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగిన ఆర్టీసీ సమీక్ష సమావేశంలో ప్రభుత్వం ఎట్టకేలకు మహిళలకు ఉచిత బస్‌పాస్ కార్డు ఇవ్వాలని నిర్ణ యించడం పట్ల జెఎసి హర్షం వ్యక్తం చేస్తుందని తెలిపారు. దాంతోపాటు ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీలైన యూనియన్ పునరుద్ధరణ, 2021-25 వేతన సవరణ, ఉద్యోగ భద్రత, ప్రభుత్వంలో విలీనంతో పాటు పనిభారాల తగ్గింపు, సిబ్బంది ఖాళీల భర్తీ తదితర ప్రధాన అంశాలను కూడా పరిష్కరించాలని జెఎసిగా కోరుతున్నామని చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ థామస్‌రెడ్డి, కన్వీనర్ మౌలానా కోకన్వీనర్లు, యాదయ్య. సుద్దాల సురేష్, బి.యాదగిరి యాజమాన్యాన్ని కోరారు.

రాజకీయాలంటే పదవుల అందలమే కాదు..

# ప్రజలకు సాధికారత కల్పించాలి

గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 22, ప్రభాతవార్త:** రాజకీయాలు అంటే కేవలం పదవులను అనుభవించడం కాదు, ప్రజలకు సాధికారత కల్పించడం అనేది గుర్తుంచుకోవాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. సోమవారం బాగ్ లింగంపల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్య సంస్థల ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ లా కాలేజీ పూర్వ విద్యార్థుల సమావేశానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారై ఆ సంస్థ వ్యవస్థాపకులు, మాజీ కేంద్రమంత్రి కాకా వెంకటస్వామి వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి ప్రసంగించారు. అంబేద్కర్ స్ఫూర్తిని కాకా కొనసాగిస్తున్నాడని ఆయన అన్నారు. కాకా బి.ఆర్. అంబేద్కర్ గొప్ప ఆశయంతో విద్యా సంస్థలను స్థాపిం చారని ఆయన అన్నారు. విద్య ద్వారానే అభివృద్ధి వస్తుందని కాకా బలంగా నమ్మారు. పేదలు, బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు.





కాకా తనయులు వివేక్, వినోద్ కాకా స్ఫూర్తిని కొన సాగి స్తున్నారని, వివిధ హోదాల్లో పని చేస్తున్నప్పటికీ కాకా పేదల పట్ల శ్రద్ధ వహిస్తున్నారని ఆయ న అన్నారు. అంబేద్కర్ విద్యా సంస్థలు ఐదు దశాబ్దాలుగా అనేక మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చా యని ఆయన అన్నారు. ఐదు వేల మంది విద్యా ర్థులతో నడుస్తున్న విద్యా సంస్థలు ఇప్పటి వరకు లక్ష మంది పూర్వ విద్యా ర్థులను కలిగి ఉండటం గొప్ప విషయమని ఆయన అన్నారు. అంబేద్కర్ విద్యా సంస్థలు పేదలు, మంత్రి కాకా వెంకట స్వామి విజన్ అందరికీ ఆదర్శ మని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అన్నారు. వెనుక బడిన విద్యార్థుల కోసం ఎంతో చేస్తున్నా యని ఆయన అన్నారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ కాక స్ఫూర్తితో ముందుకు సాగుతున్నామన్నారు.

# ప్రేమికుడి వేధింపులతో బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య



**హైదరాబాద్ (సరూర్‌నగర్), డిసెంబరు 22, ప్రభాతవార్త:** ప్రేమించిన వ్యక్తి ప్రవర్తన నచ్చక మాట్లాడడం మానేసినా.. తననే పెళ్లి చేసుకోవాలని వేధింపులకు గురి చేయడంతో జీవితంపై విరక్తి చెందిన బిటెక్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది. ఈ విషాదకర ఘటన హైదరా బాద్‌లోని అల్మాస్‌గూడలో జరిగింది. మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి స్థానిక ఇన్‌స్పెక్టర్ శంకర్‌కుమార్ నాయక్ తెలిపిన ప్రకారం.. బాలాపూర్ మండలంలోని అల్మాస్ గూడ ఎస్ఎస్ఆర్ కాలనీలో నివాసముంటున్న అశోక్, రూప దంపతుల కుమార్తె విహారిక (20) అబ్దుల్లాపూర్‌మెట్‌లోని విజ్ఞాన్ ఇంజినీరింగ్ కాలేజీలో బిటెక్ చదువుతున్నది. అల్మాస్‌గూడ రాజీవ్‌గృహకల్ప కాలనీకి చెందిన డెకరేషన్ పను లు చేసే కిశోర్ (32) ఆమెను ప్రేమించగా వివాహానికి కుటుంబసభ్యులు అంగీకరించారు. ఇదిలా ఉండగా కిశోర్ ప్రవర్తన నచ్చక విహారిక కొన్నిరోజులుగా అతనితో మాట్లాడడం మానేసింది. దీంతో కిశోర్ తనతో మాట్లాడాలనీ తననే వివాహం చేసుకోవాలని విహారికను ఫోన్ ద్వారా పదేపదే మెసేజ్‌ల ద్వారా మాన సికంగా ఒత్తిడి చేయడంతోపాటు వేధింపులకు గురిచేశాడు. అవమానించాడు. ఆమె కుటుంబాన్ని కూడా బెదరించాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన విహారిక జీవితంపై విరక్తి చెందిన ఆదివారం రాత్రి పడక గదిలో సీలింగ్‌ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్య సమాచారం అందడంతో ఘటనా ప్రాంతానికి చేరుకున్న మీర్‌పేట్ పోలీసులు విహారిక మృతిపై విచారణ జరిపారు. కిశోర్ వేధింపులతోనే తమ కూతురు ఆత్మహత్య చేసు కుందని మృతురాలి కుటుంబం ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసును నమోదు చేశారు. ఈ మేరకు ఇన్‌స్పెక్టర్ శంకర్‌కుమార్ నాయక్ ఆధ్వర్యంలో ఎస్ఐ జి.శ్రీనివాస్‌రెడ్డి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## వరంగల్‌లో ఎసిపి, సిఐ, ఎస్ఐల సస్పెన్షన్

**హైదరాబాద్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** వరంగల్ కమిషనరేట్‌లో పనిచేసిన ఎసిపితోపాటు ఇన్‌స్పెక్టర్, ఎస్ఐను సస్పెండ్‌చేస్తూ డిజిపి శివధర్‌రెడ్డి సోమవారం ఆదేశాలు జారీచేశారు. వరంగల్‌లో గతంలో ఎసిపిగా పనిచేసిన నందిరాం నాయక్, ప్రస్తుత సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ గోపి, ఎస్ఐ విఠల్‌లు సస్పెండ్ అయ్యారు. గతంలో వీరు మట్టేవాడ పోలీసుస్టేషన్‌లో తప్పుడు కేసులు నమోదు చేసినట్లు ఫిర్యాదులు రావడంతో విచారణ జరిపిన ఉన్నతా ధికారులు డిజిపికి నివేదిక అందజేశారు. దాని ఆధారంగా ముగ్గురిపై వేటు పడింది.




## కరాటే ఛాంపియన్ షిప్‌లో పతకాలు సాధించిన విద్యార్థులను అభినందించిన డీఎస్పీ షేక్ షహబాజ్ అహ్మద్

పాడేరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త



నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025లో 15 మంది పాల్గొన్ని కుమిటే, కాటా విభాగంలో 20 పతకాలు విద్యార్థులు సాధించారు. ఈసందర్భంగా విద్యార్థులను పాడేరు డి.ఎస్.పి : షేక్ షహబాజ్ అహ్మద్ ఆఫ్సీసులో ప్రత్యేకంగా అభినందించారు. కాకినాడ (సామర్లకోట)లో ఈ నెల 21వ తేదీ ఆదివారం 4వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 విక్టరీ షోటోకన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముంచంగిపుట్టు బాయ్స్ 1 స్కూల్, పాడేరు సెంటయిన్స్ స్కూల్, పాడేరు మండలం నుండి పాల్గొన్నారు. గోల్డ్ మెడల్స్ 7, సిల్వర్ మెడల్స్ 5, బ్రాంజ్ మెడల్స్ 8 మంది విద్యార్థులు సాధించారని పాండు కరాటే అకాడమీ చీఫ్.ఇన్ స్ట్రక్టర్.ఎగ్జామినార్ బాకూరు పాండు రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే ఇన్ స్ట్రక్టర్ :కె సురేష్, సూరిబాబు పాల్గొన్నారు.

## పోలవరం జిల్లాలో ఆ ఐదు మండలాలను కలపాలి

పాడేరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త



అల్లూరి సీతారామ రాజు జిల్లా ను విభజిస్తూ నూతనంగా రంపచోడవరం కేంద్రంగా ఏర్పాటు చేస్తున్న పోలవరం జిల్లా నందు పోలవరం నియోజకవర్గం లో ఉన్న షెడ్యూల్ ప్రాంత మండలాలు కుక్కునూరు, వేలేరుపాడు, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, పోలవరంను నూతన పోలవరం జిల్లాలో కలపాలని అల్లూరిసీతారామరాజు పాడేరు కలెక్టర్ కార్యాలయం లో అధికారులను కలిసి ఆయా మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, పీసా సభ్యులు తీర్మానాలతో వినతులు సోమవారం అందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం షెడ్యూల్ ప్రాంత అభివృద్ధి కోసం రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేస్తూ ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చి ఉన్నారు. కానీ పోలవరం జిల్లాలో పోలవరం నియోజకవర్గంలో గల ఐదు షెడ్యూల్ ప్రాంత మండలాలను ఏజెన్సీ గ్రామాల ను కలపకపోవడం ఆదివాసీ గ్రామాలు తీవ్ర నష్టపోతామని వారు వాపోతున్నారు, అలాగే గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయా ప్రాంతాలను సందర్శించి, పోలవరం భూములు కోల్పోయిన ఆదివాసీలకు ప్రత్యేక ఆదివాసీ జిల్లా గా ఏర్పరిచి న్యాయం చేస్తానని మాటిచ్చారు, కావున పై మండలాలను పోలవరం జిల్లాలో కలపాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమం లో పోలవరం లోని ఐదు మండలాల ప్రతినిధులు, పూనెం కన్నాభూపాలుదొర, నాగేశ్వర్రావు, ఊకే భద్రం, మడకం చందు, కంటిపల్లి రాజు, మడకం నాగేశ్వరావు మరియు సర్పంచులు, ఎంపీటీసీలు, పీసా సభ్యులు, వార్డుమెంబర్లు మరియు ఆదివాసి జేఏసీ సభ్యులు మాధవరావు, బాబూజీ, ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

పాడేరు,డిసెంబర్22, ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని వారికి ఘన నివాళులర్పిస్తూ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రసాయన శాస్త్ర అధ్యాపకురాలు ఏజీఎంఎ శ్రీమతి బీపురు రమాదేవి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణిత శాస్త్రం యొక్క విశిష్టతను సామాన్య సంబంధి అన్ని వర్గాల వారికి గణితం యొక్క విలువలను వివరించారు. ప్రాథమిక స్థాయి నుండే గణిత శాస్త్ర మెళకువలను నేర్చుకుని వాటిని విద్యలో వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర అధ్యాపకులు ఎస్ సంజీవరావు ని ఘనంగా సత్కరించారు. అధ్యాపకులు వర్మ క్రాంతి కుమార్,దొర, వేణు,రాంబాబు, జయలక్ష్మి, అరుణ్ కుమార్, మన్మధరావు ప్రభృతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శిరీషాదేవిపై ఎమ్మెల్సీ అనంతబాబు ఆరోపణలు అర్ధరహితం

రాజవొమ్మంగి, డిసెంబరు 22, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండల కేంద్రంలో జగన్ పుట్టినరోజు సందర్భంగా విచ్చేసిన అనంతబాబు మా ఎమ్మెల్యే శిరీషాదేవిపై అర్ధరహిత ఆరోపణలు చేయడం తగదని మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. సోమవారం రాజవొమ్మంగి లో టిడిపి పార్టీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా ముప్పన కేశవ్ మాట్లాడుతూ మీఎమ్మెల్యే ధనలక్ష్మి ఆధ్వర్యంలో మీరు ఎన్ని అభివృద్ధి, అక్రమ కార్యక్రమాలు చేశారో రంపచోడవరం ప్రజానీకానికి తెలుసునని అన్నారు. మా ఎమ్మెల్యే శిరీషాదేవి ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందించడం మీకు కనిపించడం లేదా అని అన్నారు.. ఇలాంటి ఆరోపణలు ఎమ్మెల్సీ అనంతబాబు మానుకోకపోతే రంపచోడవరం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు జెట్టి మధుశేఖర్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, సొసైటీ చైర్మన్ ముప్పన ఢింభకేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావ్, సూరిశెట్టి సురేష్, వినంశెట్టి సత్తిబాబు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## యు టి.ఎఫ్ జిల్లా కార్యవర్గానికి ముగ్గురు ఎంపిక

రాజవొమ్మంగి, డిసెంబరు 22, ప్రభాతవార్త



మారేడు మిల్లి పవిమారు నందు 21 తేదీన జరిగిన యు. టి. ఎఫ్ సమావేశంలో అల్లూరి జిల్లా కార్యవర్గం ఎంపిక జరిగిందని మండల యు. టి. ఎఫ్ అధ్యక్షులు గోలగాని శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి కాకెం శ్రీను తెలిపారు. జిల్లా కార్యవర్గం 25 మందితో నూతనంగా ఏర్పడగా రాజవొమ్మంగి మండలానికి చెందిన ముగ్గురికి యు టి ఎఫ్ సంఘానికి, సంఘ అభివృద్ధికి మరియు ఉపాధ్యాయ సంక్షేమానికి చేసిన సేవలను గుర్తించి వారికి జిల్లా కార్యవర్గం లో కీలక స్థానాలను కేటాయించి వారికి ఈ విధంగా బాధ్యతలను అప్పగించడం జరిగింది . జిల్లా సహ అధ్యక్షులు గా బీరబోయిన వెంకటలక్ష్మీ, జిల్లా కోశాధికారిగా తీగల బొజ్జయ్య, జిల్లా కార్యదర్శిగా పొట్టబోయిన రమణ ఎంపికయ్యారు. ఈ ముగ్గురిని మండల యూటీఫ్ నేతలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## జగన్ పాలన కోసం జనం ఎదురుచూపు..

రాజవొమ్మంగి, డిసెంబరు 22, ప్రభాతవార్త



వైఎస్సార్సీపీ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పాలన కోసం జనం ఎదురుచూస్తున్నారని మారేడు బాక సర్పంచ్ తొంటా అదిరాజు అన్నారు. సోమవారం మాజీ ముఖ్యమంత్రి, వైస్సార్సీపీ పార్టీ వ్యవస్థాపకులు వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను మారేడు బాక పంచాయతీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మారేడుబాక సర్పంచ్ తొంటా అదిరాజు, మంపా సరసింహులు కే కే ను కట్ చేసి గ్రామస్తులకు పంపిణీ చేశారు. చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్స్ ను ఇవ్వడం జరిగింది. మంప సత్యనారాయణ, దడల రామకృష్ణ, దడల శివ, చిట్టోజీ రాంబాబు, రామోజీ రాజు, జర్తా లక్ష్మి, గోవింద చంటమ్మ, దెడ్డల రామయమ్మ, చిట్టోజీ గంగమ్మ, చిట్టోజీ బాలమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

చింతూరు అడిషనల్ డియంఅండ్‌హెచ్ఓ వేధింపులు,అక్రమాలు,అవినీతి,అధికార దుర్వినియోగంపై జరిగిన

# విచారణ రిపోర్టును బహిర్గతం చేయాలి

- ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు డిమాండ్

చింతూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త

అధికారాన్ని అడ్డం పెట్టుకొని డాక్టర్లను వేధింపులకు గురి చేస్తూ, నియంతల వ్యవహరిస్తున్న చింతూరు డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పుల్లయ్యని తక్షణమే సస్పెండ్ చేయాలిని, పుల్లయ్య వ్యవహార శైలిపై అన్ని ఆధారాలతో డాక్టర్లు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎందుకు పట్టించుకోవడం లేదని, ఏజెన్సీలో వైద్య వ్యవస్థని భ్రష్టు పట్టిస్తున్న డాక్టర్ పుల్లయ్యపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని,ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా. రామారావు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ పుల్లయ్య వేధింపులు, అక్రమాలు అవినీతి, అధికార దుర్వినియోగం వలన తీవ్రమైన మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని చింతూరు ఐటీడీఏ పరిధిలోని 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులు పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం విచారణ చేపట్టిన అధికారులు డాక్టర్ పుల్లయ్యపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ప్రశ్నించారు. ఏజెన్సీలో గిరి జనులకు అందే అంతంత మాత్రం వైద్యం కూడా పుల్లయ్య లాంటి వారి వలన అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పది మంది డాక్టర్లు కంప్లైంట్ చేసిన అనంతరం విచారణ చేపట్టిన అధికారులు,విచారణ రిపోర్టును ఎందుకు బహిర్గతం చేయడం లేదంటూ ప్రశ్నించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని నియంతల వ్యవహరిస్తూ డాక్టర్లను వేధింపులకు గురి చేస్తున్న డాక్టర్ పుల్లయ్యను తక్షణమే సస్పెండ్ చేయాలని, లోతా రామారావు డిమాండ్ చేశారు. ఏజెన్సీలో గిరిజనులకు వైద్య సేవకు ముందుకువస్తున్న డాక్టర్లపై వేధింపులకు గురిచేస్తే, కొందరు వేధింపులు తట్టుకోలేక బదిలీ అయ్యారనీ, ఇటువంటి నేపథ్యంలో ఏజెన్సీలో గిరిజనులకు వైద్యం అందరిని ద్రాక్ష గానే ఉంటుందని అన్నారు. ఇప్పటికే గిరిజనులకు అంతంతమాత్రంగా అందే వైద్యం ఇటువంటి అధికారి పర్యవేక్షణలో ఉండటం దురదృష్టకరమన్నారు. డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ పుల్లయ్య తనపదవిని అడ్డం పెట్టుకొని ఏజెన్సీలో ఉన్న ఆర్ఎం పీలను, డాక్టర్లను బెదిరిస్తూ పేషెంట్ రిఫరలు తన ప్రైవేట్ క్లినిక్‌కి తరలిస్తూ వ్యాపారం చేసుకుంటున్నారని లోతా రామారావు అన్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారణలో వెలుగుచూసిన అంశాలను బహిరంగపరచాలని, డాక్టర్ పుల్లయ్యపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆదివాసిగిరిజన సంఘం ఆధ్వర్యంలోడిప్యూటీడిఎంహెచ్ఓకార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు



## మౌలిక వసతుల కల్పనకు కృషి: జడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, డిసెంబర్ 22, ప్రభాతవార్త



గిరిజన ప్రాంతంలో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తున్నట్లు ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్పర్సన్ జల్లపల్లి సుభద్ర అన్నారు. అల్లూరి సీతా రామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం సుజన కోట పంచాయతీ గొడుగుల పుట్టును సోమవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో రూ. 5 లక్షలతో నిర్మాణం కానున్న సిసి రోడ్డు పనులకు ఆమె కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. సుభద్ర మాట్లాడుతూ ఆ గ్రామంలోని పాఠశాలను సందర్శించారు. అక్కడ అసంపూర్తిగా నిర్మాణ దశలో మిగిలిపోయిన పాఠశాల భవనాన్ని పూర్తి చేస్తానని, దీంతోపాటు నూతన అంగనవాడి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రూ 50 లక్షల పైబడి తన జడ్పీ నిధులను ఇప్పటివరకు మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతోపాటు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి, డ్రైనేజీలు నిర్మాణానికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సుజనకోట సర్పంచ్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు వెంగడ. రమేష్, ఎంపిటిసి సుబ్బలక్ష్మి, వైయస్సార్సీపి నాయకులు జే సి ఎస్ జిల్లా కన్వీనర్ జగబంధు, వైసీపీ సీనియర్ నాయకులు జల్లిపల్లి.మూర్తి, పెదగూడ సర్పంచ్ మండి.బాబు రావు, ఎంపీటీసీ తమర్బ గణపతి రావు, సర్పంచ్ మండి బాబురావు, వైఎస్ఆర్సిపి మండలాధ్యక్షులు పద్మారావు, ఉపసర్పంచ్ బీ రుక్మిణి పాల్గొన్నారు.

## అడ్డతీగల ఆశ్రమ బాలికల పాఠశాలలో తీవ్ర లోపాలు

- విద్యార్థినుల ఆరోగ్యంపై ముప్పు - ఎస్టీ కమిషనర్ ఆగ్రహం

అడ్డతీగల డిసెంబర్ 22 ప్రభాతవార్త



రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ కమిషనర్ సోల్లా బోజ్జిరెడ్డి సోమవారం అడ్డతీగల ఆశ్రమ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిపాలన సక్రమంగా లేకపోవడం, మౌలిక సదుపాయాల లోపాలు విద్యార్థినుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయని గుర్తించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాలలో మరుగుదొడ్లు తీవ్రంగా అపరిశుభ్రంగా ఉండటం, డస్ట్‌బిన్లు లేకపోవడం, సానిటరీ ప్యాడ్లు ఎక్కడపడితే అక్కడ పడేయడం, సెప్టిక్ ట్యాంక్ నిండి ఉండటం, మరుగుదొడ్లకు తలుపులు కూడా లేకపోవడం వంటి పరిస్థితులను కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కారణంగా విద్యార్థినులు రోజువారీ అవసరాలకే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొంతమంది విద్యార్థినులు చర్మ వ్యాధులతో బాధపడుతున్నారని తెలిపారు. ఇది కేవలం పరిపాలనా వైఫల్యం మాత్రమే కాకుండా, బాలికల ఆరోగ్య హక్కుల ఉల్లంఘనగా పేర్కొన్నారు. సుమారు 400 మంది విద్యార్థినులు ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారని, అందులో 10వ తరగతి విద్యార్థినులు పరీక్షల సమయంలో ఉన్న నేపథ్యంలో ఇలాంటి పరిస్థితులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని కమిషనర్ అన్నారు. పర్యవేక్షణ లోపమే ఈ సమస్యలకు మూలమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో హెడ్‌మాస్టర్ ను వెంటనే మార్చాలని, సంబంధిత ఏటిడబ్ల్యుఓకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని కమిషనర్ ఆదేశించారు. అలాగే పారిశుద్ధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మరుగుదొడ్ల శుభ్రత, డస్ట్‌బిన్ల ఏర్పాటు, సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరిచే చర్యలు వెంటనే చేపట్టాలని స్పష్టం చేశారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని, ఇది వ్యవస్థాపక వైఫల్యానికి నిదర్శనమని వారు విమర్శించారు.

## వాటర్ షెడ్ పనులను పరిశీలించిన ఐపిడిఏ పిఓ తిరుమాని శ్రీ పూజ

కొయ్యూరు డిసెంబర్ 22 ప్రభాతవార్త



రైతాంగం కోసం ప్రభుత్వాలు ప్రత్యేకంగా అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగ పరుచుకొని, వ్యక్తిగత, తద్వారా సామాజిక అభివృద్ధిని సాధించాలని పాడేరు ఐటీడీఏ పీవో తిరుమాని శ్రీ పూజ అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో నిర్వహించిన వాటర్ షెడ్ పనులను సోమవారం ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాటర్ షెడ్ పనుల వలన సాగునీరు, తాగునీరు అందుబాటులోకి వస్థాయన్నారు. భూగర్భ జలాలు అడుగంటకుండా చెరువులు ఉపకరిస్తాయని అభిప్రాయపడ్డారు. కించవానిపాలెం జలాశయాన్ని వాటర్ షెడ్ నిధులతో పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దే సాధ్యసాధ్యాలను పరిశీలిస్తామన్నారు. గంగవరం గ్రామంలో తాగునీటి సమస్య నివారించేందుకు మంచి నీటి బోరును మంజూరు చేశారు. మంప అల్లూరి పార్కును సందర్శించారు.ఈ సందర్భంగా ఎంపీపీ బడుగు రమేష్‌బాబు మాట్లాడుతూ గంగవరం నుండి కొయ్యూరు అడ్డ రోడ్డును నిర్మించాలని, కించవాని పాలెం జలాశయాన్ని అభివృద్ధి చేయాలని, మంప ఉర్లకొండ గుహను పర్యాటకంగా తీర్చిదిద్దాలని, అలాగే మండలకేంద్రంలో జాతీయ బ్యాంకు నెలకొల్పాలని కోరారు. కార్యక్రమంలో వాటర్ షెడ్ పిఓ శంకర్రావు, మాజీ ఎంపీటీసీ శివరామరాజు, స్థానికులు కోసూరి రాంబాబు, మేడిబోయిన సత్తిబాబు, వాటర్ షెడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న పిల్లలకు హెచ్ ఆర్ ఏ సి ఏ ఉన్ని దుస్తులు పంపిణీ

అరకులోయ డిసెంబర్ 22, ప్రభాతవార్త



అరకులోయ ఏరియా ఆసుపత్రిలో సోమవారం మానవ హక్కుల రాష్ట్ర నేర నిరోధక సంఘం ఆధ్వర్యంలో చిన్నారులకు ఉన్ని దుస్తులను పంపిణీ చేసారు. హెచ్ఆర్ఏసిఏ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కమిడి కృష్ణ కుమారి తన సేవా కార్యక్రమం లో భాగం గా చిన్న పిల్లలకు ఉన్ని దుస్తులను పంపిణీ చేసి తన ఉదారతను చాటుకున్నారు. ప్రస్తుతం చలి కాలం కావడం తో ఆసుపత్రిలో పుట్టిన చిన్న పిల్లలకు దుస్తులను అందజేసినట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ఏసిఏ జిల్లా ఉపాధ్యక్షులు పి సిమాన్, సభ్యులు ఎస్ చాణక్య, ఇబ్బంది పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు ఎస్సైగా పాలకండే నాని బాధ్యతల స్వీకరణ

ముంచంగిపుట్టు డిసెంబర్ 22, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పాలకండే. నాని సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో విజయనగరం జిల్లాలోని, అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి పోలీస్ స్టేషన్లో ట్రైనీ ఎస్సైగా పనిచేశారు. అయితే ట్రైన్ ఎస్సైగా ఉన్న పాలకండే. నానిని పూర్తిస్థాయి బాధ్యతలు అప్పగిస్తూ ముంచంగిపుట్టు పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ప్రభుత్వం నియమించింది.

## నూతన బట్టల షాప్‌ను ప్రారంభించిన రెడ్డి రామకృష్ణ

ఎటపాక, డిసెంబర్ 22, ప్రభాతవార్త



మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో సోమవారం లక్ష్మీ రమ్య నూతన బట్టల షాప్ ను టిడిపి సీనియర్ నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి రామకృష్ణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లిపాక గ్రామంలో ఈషాప్ ఏర్పాటు చేయడం చాలా ఆనందదాయకంగా ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వర రావు, తెలుగు యువత మాజీ జిల్లా నాయకులు నల జాల శ్రీకాంత్, ఇంటి గిరి ప్రసాద్, యర్రా ఉమా మహేశ్వరరావు, రెడ్డిగాంధీ, దుర్గం గణేష్, గుంటుపల్లి హరీష్, గోడేటి నాగరాజు,ఊకె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పీసా చట్టానికి కమిటీలు కీలకం

రాజవొమ్మంగి, డిసెంబరు 22, ప్రభాతవార్త



పీసా చట్టానికి కమిటీలు కీలకమని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు అన్నారు. సోమవారం పీసా శిక్షణ అఖరు రోజున పీసా ఉపాధ్యక్షులు, సెక్రటరీలతో జరిగింది. పీసా చట్టాల విశిష్టతపై డిప్యూటీ ఎంపిడిఓ విజయ్ కుమార్ వివరించారు.ఈసందర్భంగా యం. ఓ టి.నాగేశ్వరరావు మాట్లాడుతూ షెడ్యూల్ తెగల యొక్క సాంస్కృతిక పాలన, సాంప్రదాయాలకు అనుగుణంగా పంచాయితీరాజ్ వ్యవస్థ అనుకూలంగా రూపొందించిన చట్టమే పీసా అని వివరించారు. పీసా చట్టంలో ఆదాయ వనరులు సమీకరణ, సాంప్రదాయాల పరిరక్షణ వంటి అంశాలను యం. ఓ టి. గంగాధర్ వివరించారు. చిన్న తరహా అటవీ సంపదపై పీసాకు ఉన్న అధికారాలు, మధ్యంను అరికట్టడంలో అధికారులు పాత్రను యం. ఓ టి. విజయలక్ష్మీ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, పీసా ఉపాధ్యక్షులు, పీసా సెక్రటరీలు పాల్గొన్నారు.

## గోరాపూర్లో గుర్తు తెలియని మృతదేహం

డుంబ్రిగుడ: డిసెంబర్: 22, ప్రభాతవార్త



మండల పరిధిలోనున్న గోరాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలోని ఆంధ్ర, ఒడిశా రహదారి కిందన తుప్పల చాటున గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించడం జరిగిందని ఎస్సై సురేష్ తెలిపారు. స్థానికుల సమాచారంతో సంఘటన స్థలంలో చేరుకోవడం జరిగిందన్నారు. మృతుడు ప్యాంటు, బ్రౌన్ రంగు బెల్టు, కుడి చేతిపై ఆంజనేయస్వామి బొమ్మ (టుటూ) ఉందన్నారు. మృతుడి వయసు సుమారు 25 ఏళ్లు ఉండవచ్చన్నారు. స్థానికులతోపాటు రైల్వే రోడ్డుకు పనికొచ్చిన వారిని విచారించడం జరిగిందన్నారు. మృతుడు ఎవరనేది పూర్తి తెలుసుకునేందుకు గోరాపుర్, గొడ్డిగుడ గ్రామస్థులను విచారించగా మతిస్థిమితం లేని వ్యక్తిగా గత అయిదు రోజులుగా తిరుగుతున్నారని స్థానికులు తెలిపారన్నారు. మృతదేహాన్ని అరకులోయ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించడం జరిగిందని చెప్పారు బాధిత మృతుడి మృతిపై అనుమానస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## బాల్యవివాహిరహిత ఆంధ్రప్రదేశ్

అరకులోయ, డిసెంబర్ 22, ప్రభాతవార్త



అరకులోయలో స్థానిక ఐసిడిఎస్‌పిఓ లక్ష్మీలావణ్య ఆధ్వర్యంలో సోమవారం ముస్తాబు, బాల్య వివాహరహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెదలబుడుమేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసు బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్ లకు సర్పంచ్ దాసుబాబు, టౌన్ ఎంపీటీసీ దురియా ఆనంద్, ఐసిడిఎస్ పిఓ లక్ష్మి లావణ్య లు 5 జి సెల్ ఫోన్ లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాసుబాబు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలను అందంగా అలంకరించడానికి ప్రభుత్వం ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన ముస్తాబు కార్యక్రమం మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పారు. బాల్య వివాహ రహిత ఏపీకి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు. అంగన్వాడి సేవలను మరింత పారదర్శకంగా విస్తృతం చేసేందుకు 5 జి సేవలో ఉపయోగపడతాయన్నారు. ఐసిడిఎస్ పిఓ లక్ష్మీ లావణ్య మాట్లాడుతూ అన్ని పంచాయతీల్లో సర్పంచుల చేతల మీదగా కొత్త 5 జి ఫోన్ లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఫోన్ తో పాటు ఫోన్ చార్జర్, ఫోన్ కవర్లను కూడా అందజేస్తున్నట్లు చెప్పారు. బాల్య వివాహ రహిత ఏపీలో భాగంగా ఆడపిల్లలకు 18 ఏళ్లు, మగ పిల్లలకు 21 ఏళ్ళు వయసు వచ్చిన తర్వాత పెళ్లి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అరకు మండల అధ్యక్షులు లోకోయి మహదేవ్, మాదల సర్పంచ్ శ్రీనివాసరావు, వార్డు సభ్యులు త్రినాథ్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ స్వర్ణలత, అంగన్వాడీ టీచర్లు నిర్మల, భవాని, లక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నిధులతో పెదవలస ఆసుపత్రికి అంబులెన్స్ మంజూరు

గూడెం కొత్తవీధి డిసెంబర్ 22 ప్రభాతవార్త



గూడెం కొత్త వీధి మండలం లోని పెదవలస ప్రాథమిక ఆసుపత్రి కేంద్రానికి అరుకు పార్లమెంటు సభ్యురాలు గుమ్మ తనుజారాణి ఎంపీ నిధులతో 14 లక్షల వ్యయంతో కొత్త అంబులెన్స్ మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో స్థానిక కూటమి నాయకులు వైసిపి నాయకులు,పిహెచ్సి డాక్టర్ పృథ్వీస ఆధ్వర్యంలో నూతన అంబులెన్స్ ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఆస్పత్రికి అంబులెన్స్ మంజూరు చేయాలని ఎంతోమంది ప్రజా ప్రతినిధులను,అధికారులు వినతులు అందజేసామని ఎట్టకేలకు ఎంపీ తనుజారాణి చొరవతో ఎంపీ నిధులతో పెదవలస ఆసుపత్రికి కొత్త అంబులెన్స్ మంజూరు చేసినందుకు పరిసర మారుమూల గ్రామాల ప్రజల తరఫున ఆమెకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పాంగి కృష్ణారావు,వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనందరావు,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పంద్ర నూకరాజు,వైసిపి పంచాయతీ అధ్యక్షులు కంకిపాటి శ్రీరాములు,వైసిపి మండల కార్యదర్శి సిరిబల రామారావు,లంబసింగి రమేష్, దేసేటి రాము,గెమ్మెల దొరబాబు,కంకిపాటి రామారావు,ఎస్.కె మహమ్మద్,ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మనసున్న మారాజు..ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు..!

కొయ్యూరు డిసెంబర్ 22 ప్రభాతవార్త



మండలంలోని డౌనూరు ఘాట్ వద్ద రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయడపడిన చింతపల్లి మండలం జాజులపాలెం గ్రామానికి చెందిన సత్యనారాయణను,ఆ మార్గంలో వెళ్తున్న ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు వెంటనే కారు దిగి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అక్కడి నుండే 108తో పాటు స్థానిక అంబులెన్స్ లకు ఫోన్ చేసారు. కానీ అంబులెన్స్ లు అందుబాటులో లేక పోవడంతో, క్షతగాత్రుడికి సపర్యలు చేసి తన వాహనంలో డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు. క్షతగాత్రుడికి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని ఆయన వైద్య సిబ్బందికి సూచించారు. తన కళ్ళెదుట ఏదైనా ప్రమాదం జరిగితే తనకెందుకులే అని వెళ్ళిపోకుండా ప్రమాదాన్ని చూసి చలించి మానవతా దృక్పథంతో స్పందించి తానే సొంతకారులో ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు మానవతాదృక్పథాన్ని స్థానికులు ప్రశంసిస్తున్నారు. అటుపై ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన డౌనూరు ఎంపిటీసీ బిడిజన అప్పారావును పరామర్శించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు పొట్టిక పోతురాజు, రాష్ట్ర ఐటీ విభాగ కార్యదర్శి నీలాపు సూరిబాబు, నాయకులు రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## శారదా నికేతన్ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ కార్యక్రమం

ముంచంగి పుట్టు డిసెంబర్ 22 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల శారద నికేతన్ పాఠశాలలో గణిత దినోత్సవంగా ఘనంగా జరిగింది. శ్రీనివాస రామానుజన్ పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల లో శ్రీనివాస రామానుజన్ నేషనల్ మాథెమాటిక్స్ డే నిర్వహించి ముందుగా రామానుజన్ చిత్ర పటానికి పాఠశాల ప్రిన్సిపాల్ మత్స్యరాజు అదేవిధంగా అడ్మిని స్టేట్ ఎస్ దోన్ను సిబ్బంది పూలమాలలతో ఘంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో గణితం ఉపాధ్యాయులు అదేవిధంగా మిగితా ఉపాధ్యాయులు రామానుజన్ గూర్చి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.